ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
గుంటూరు
ఆదివారం 6 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



మహిళలకు బ్యాంక్ లింకేజి రుణాల చెక్కును అందిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

● జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు

19



మోడల్ మార్కెట్‌గా మిర్చి యార్డు

● ఈనామ్ అమలుకు ఎంపికచేసిన కేంద్రం
● నోడల్ అధికారిగా వ్యవసాయ, మార్కెటింగ్ సలహాదారు గంగరాజు

20

బీజీతో.. విపత్తి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి లేదు. అయినా జిల్లాలో బీజీ-3 పత్తి విత్తనాలు యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. ఈ విత్తనాలు రైతుల పాలిట విపత్తుగా మారాయి. అయినా అధికారుల్లో చలనం లేదు. వీటిని అడ్డుకోవాల్సిన వారే వ్యాపారులకు అండగా ఉండటంతో 3-4 ఏళ్ల నుంచి గ్లైజల్ బీటీని తయారు చేస్తూ ఓ కంపెనీ అనధికారికంగా అమ్ముతోంది. ఇప్పటి వరకు బీజీ-3 మార్కెట్‌లోనే లేదంటూ వ్యవసాయశాఖ అధికారులు వాదించారు. అయితే ఇటీవల గుంటూరు, పల్నాడు ప్రాంతాల్లో దాడులు చేసి స్వాధీనం చేసుకున్న విత్తనాలను ల్యాబ్‌లకు పంపితే ఆ ఫలితాలను చూసి కంగు తిన్నారు.



20

● విచ్చలవిడిగా అనుమతి లేని విత్తనాల అమ్మకం
● యథేచ్ఛగా బీజీ-3 పేరుతో గ్లైజల్ బీటీ విత్తనాలు
● వ్యవసాయ శాఖ పరీక్షల్లో గ్లైజల్ బీటీగా నిర్ధారణ
● కలుపు మందు కొడితే ఎండిపోతున్న పత్తి మొక్కలు
● అధికారుల అండతో రెచ్చిపోయిన నకిలీ వ్యాపారులు
● గుంటూరు, పల్నాడులో విజిలెన్స్ పెద్దఎత్తున స్వాధీనం

సిట్‌లో స్థానిక పోలీసులుంటే.. మళ్లీ మాకు అన్యాయమే..

● లేకుంటే సీబీఐ చేత విచారణ జరిపించాలి
● అయేషా కేసు విచారణపై ఆమె తల్లిదండ్రుల డిమాండ్

మెయిన్‌లో..

9 నుంచి రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీలు

20

లాస్.. లాస్..!

● జిల్లాలో విద్యుత్ నష్టం నెలకు రూ. 2.50 కోట్లు
● లైన్ నష్టాలను రైతులపై రుద్దుతున్నారు
● అనధికారిక లైన్ల ఊసే ఎత్తని వైనం
● క్షేత్రస్థాయిలో కొరవడిన పర్యవేక్షణ

పేరుకు మిగులు విద్యుత్ రాష్ట్రమే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం సంస్థకు నష్టాలు తప్పటం లేదు. నష్టాల నివారణకు విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) తీసుకుంటున్న చర్యలేవీ కిందిస్థాయి అధికారులను ప్రభావితం చేయటం లేదు. ఫలితంగా ఒక్క గుంటూరు జిల్లాలోనే కేవలం ఒక్క నెలకు రూ.2.50 కోట్లపైగా నష్టం వాటిల్లుతోంది.

10,11



● పిడుగురాళ్ల - కారంపూడి 33 కేవీ లైన్‌కు అల్లుకున్న పిచ్చిచెట్లు

Sunday Special

● నయా స్టైల్స్‌తో హెయిర్ కటింగ్
● యువతలో అయిదు రకాల మానియా

తలకెక్కిన ఫ్యాషన్



ఆంధ్రజ్యోతి -గుంటూరు
పాదాల మొదలు తల వరకు యువత శరీరం ఫ్యాషన్... ఫ్యాషన్ అంటోంది. ధరించే దుస్తులు, తొడుక్కునే చెప్పులే కాదు... తలలోనూ ఫ్యాషన్ ప్రపంచాన్ని చూపించాలనుకుంటుంది యూత్. ఒకప్పుడు తల బాగా పెరిగితే ఓ సాధారణ బార్బర్ షాపునకు వెళ్లి దాన్ని తగ్గించుకునేవారు. ఇప్పుడు ఆ రోజులు పోయాయి. నాటి స్టైల్ పాతపడిపోయింది. సరికొత్తగా ఎలాంటి హెయిర్ కటింగ్ వచ్చినా యువత బార్బర్ షాపుల ముందు వాలిపోతున్నారు. ప్రస్తుతం ఫంకీ స్టైల్ మాయలో నడుస్తోంది యువతరం. పదో తరగతి మొదలు పీజీ విద్యార్థి వరకు ఇదే బాటలో నడుస్తున్నారు. హెయిర్ స్టైల్‌లో ఫంకీతోపాటు అండర్ కట్, స్పైక్ అప్, సైడ్ కట్, పోంపాడర్ స్టైల్స్‌పై యువకులు మనస్సు పారేసుకుంటున్నారు. తలపై వెంట్రుకలు తక్కువగా ఉన్నా హెయిల్ స్టైల్‌తో బెజవాడ రహదారులపై ఒక లుక్ ఇవ్వాలనుకుంటున్నారు. పదిమంది చూపు తమపై పడేలా చేసుకుంటున్నారు.

- **స్పైక్ అప్ :** తలంతా ఏపుగా ఎదిగిన మొక్కల మాదిరిగా ఉంటుంది. ఎడమ, కుడి వైపున ఉన్న తలను పూర్తిగా తగ్గించి సమాంతరంగా రెండు గీతలు వచ్చేలా కటింగ్ చేస్తారు.
- **సైడ్ కట్ :** పాపిడి ఉండదు. మధ్యలో ఎత్తుగా ఉంటుంది. సైడ్స్‌లో ఉన్న తలను పోలీస్ కటింగ్ మాదిరిగా తగ్గించేస్తారు.
- **పోంపాడర్ :** పక్క పాపిడి ఉంటుంది. సైడ్స్‌లో ఉన్న తలను మొత్తం తగ్గించేస్తారు. మధ్యలో ఉన్న వెంట్రుకలు వెనక్కి ఉంటాయి.
- **ఫంకీ :** తల మొత్తం గజిబిజిగా ఉంటుంది. సైడ్స్‌ను పూర్తిగా తగ్గించేస్తారు. ప్రస్తుతం యువతంతా ఈ స్టైల్‌నే అనుసరిస్తోంది.

చేయూతనిస్తే.. డాక్టర్‌నవుతా!

● కాకినాడ రంగరాయలో ఎంబీబీస్ సీటు సాధించిన గిరిజన ఆణిముత్యం
● వైద్యవిద్యకయ్యే ఖర్చు కోసం దాతల సాయానికి వేడికోలు


తండ్రి శ్రీనునాయక్‌తో దుర్గ

గుంటూరు : గిరిజన కుటుంబంలో ఓ ఆణిముత్యం మెరిసింది. కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటు సాధించింది. మెడికల్‌లో సీటు వచ్చిందనే ఆనందం కంటే ఫీజులెలా కట్టాలనే బాధే ఆమెను వెంటాడుతోంది. దాతలు దయదలిస్తే డాక్టర్‌నై ప్రజలకు సేవచేస్తానంటోంది. వివరాలిలా ఉన్నాయి... జిల్లాలోని నాగార్జునసాగర్‌లోని బ్రహ్మానందపురం తండాకు చెందిన కరంతు శ్రీనునాయక్, లక్ష్మీబాయి దంపతులకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె. నిరుపేద కుటుంబ నేపథ్యం. రెండు దశాబ్దాల క్రితం బతుకుతెరువు కోసం గుంటూరు వలస వచ్చిందీ కుటుంబం. శారదాకాలనీ 23వ లైనులో నివాసం ఉంటూ జీవనోపాధికి ఆటోడ్రైవర్‌గా పనిస్తున్నాడు. పెద్దకుమారుడు డిగ్రీ పూర్తి చేసి పోటీపరీక్షలకు సన్నద్ధమవుతుండగా, చిన్నకుమారుడు పదో తరగతి చదువుతున్నాడు. కుమార్తె దుర్గకు ఎంబీబీఎస్ సీటు వచ్చింది. రెక్కల కష్టంపైనే ముగ్గురినీ చదివించాడు. దుర్గ హైదరాబాద్‌లోని క్రైస్తవ మిషనరీకి చెందిన క్రిస్టల్ హైస్కూల్‌లో పదో తరగతి, శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ మీడియట్ బైపీసీ చదివింది. ఇంటర్ చదువుతున్న సమయంలోనే తల్లి క్యాన్సర్ వ్యాధితో మృతిచెందగా.. ఆ బాధను దిగమింగుకుని 930 మార్కులు సాధించిన దుర్గ వైద్య విద్యనభ్యసించాలనే లక్ష్యంతో లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుంది. ఆటో ద్వారా వచ్చే సంపాదన కుటుంబ పోషణకే కష్టంగా మారింది. అయినా ఆర్థిక ఇబ్బందులను సైతం ఎదుర్కొంటూ రూ. రెండు లక్షల వరకు ఖర్చుచేసి కార్పొరేట్ కళాశాలలో ఇంటర్‌మీడియట్ ఆపై లాంగ్ టెర్మ్ కోచింగ్ ఇప్పించాడు. పడిన కష్టం వృథా కాలేదు. ఇటీవల నిర్వహించిన నీట్‌లో 8,500 ర్యాంక్ సాధించి కౌన్సెలింగ్‌లో కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది. మెడిసిన్‌లో ఉచిత సీటు అయితే వచ్చింది కానీ చదవడానికి కనీసం ఏడాదికి రూ.లక్ష ఖర్చవుతుందని ఆ నిరుపేద కుటుంబం సతమతమవుతోంది. ఈ పరిస్థితుల్లో దుర్గ ఎంబీబీఎస్ చదువు కోసం వదాన్యులు ఆర్థిక సహకారం అందించాలని శ్రీనునాయక్ కుటుంబం వేడుకుంటోంది. దాతలు కార్పొరేషన్ కార్యాలయంలోని ఆంధ్రాబ్యాంక్ అకౌంట్ నెంబర్ 150610100049079కు తమ వంతు ఆర్థిక సహాయం అందించాలని దుర్గ విజ్ఞప్తి చేసింది. వివరాలకు తన తండ్రి శ్రీనునాయక్ సెల్ నం: 96763 59883లో సంప్రదించాలని సూచించింది.

విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయాలి

ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు


గుంటూరు(విద్య): విద్యారంగ సమస్యలుపరిష్కరించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈ నెల 10న ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్, పీడీఎస్‌వో, పీడీఎస్‌యు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే విద్యా సంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు వత్తాసు పలికేలా ఉన్న సెల్ఫ్‌ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ యాక్ట్‌ను రద్దు చేయాలని, మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమానికి సమాతరంగా తెలుగు మాధ్యం ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు,కార్పొరేట్ విద్యపట్ల ఉదారంగా ప్రభుత్వ వ్యహరిస్తోందని ఎద్దేవా చేశారు. నవ్యాంధ్ర రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ వర్శిటీలను ప్రారంభించాలని డి మాండ్ చేశారు. ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా నిర్వహిస్తు న్న బంద్‌ను విజయవంతంచేయాలని కోరారు.



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 21 నుంచి సెప్టెంబర్ 21వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 5వ తేదీకి ఆదివారం జారీ చేస్తారు.

కాటేజీలు: సెప్టెంబర్ 8 నుంచి డిసెంబర్ 1 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



నా భర్తను హత్యచేసి ప్రమాదం అంటున్నారు...

- కేసును పోలీసులు తప్పుదోవ పట్టించారు
- న్యాయం చేయాలంటూ రూరల్ ఎస్పీని ఆశ్రయించిన భార్య




కొత్తపల్లి ఆనందరావు పాతచిత్రం. అతడి భార్య, కుమార్తె

గుంటూరు: తన భర్తది ప్రమాదవశాత్తు జరిగిన మరణం కాదని, పథకం ప్రకారం హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారని సత్తెనపల్లి పాత సుగాలి కాలనీకి చెందిన కొత్తపల్లి వైకింగ్-2 ఆరోపించారు. శనివారం తన కుమార్తె యూటెక్-2తో కలిసి పోలీసు కార్యాలయంలో రూరల్ ఎస్పీని కలిశారు. బాధితుల ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

సత్తెనపల్లికి చెందిన కొత్తపల్లి ఆనందరావు (46) రైల్వే క్యాంటీన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తుంటాడు. గత ఏప్రిల్ 15న రాత్రి 10.40 గంటలకు గురజాల వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి వెళ్ళాడు. తెల్లవారు జామున ఉదయం 7 గంటలకు గురజాల ఎస్‌ఐ ఫోన్ చేసి ఆనందరావు మృతి చెందినట్లు చెప్పాడు. దీంతో భార్య, కుమార్తె ఘటనా స్థలానికి వెళ్ళగా పోలీసులు ఆనందరావుది రోడ్డు ప్రమాదంగా చెప్పారు. భార్య, కుమార్తె అనుమానం వ్యక్తం చేసి క్లూస్ టీమ్, డాగ్‌స్క్వాడ్‌లను తెప్పించాలని కోరారు. అవి రావాలంటే దరఖాస్తు చేసుకున్న తరువాత రెండు రోజులు ఆగాల్సి ఉంటుందని చెప్పి పోలీసులు హడావిడిగా మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపారు. కంటి వద్ద కమిలిన గాయం తప్ప ఆనందరావు ఒంటిపై ఎక్కడా గాయాలు లేవు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయకుండా నేరుగా రోడ్డు ప్రమాదంగా పేర్కొంటూ ఐపీసీ 304 (ఏ) ప్రకారం కేసు నమోదు చేశారు. ఘటనా స్థలంలో రోడ్డు ప్రమాద ఆనవాళ్ళు కూడా లేవు. అయినప్పటికీ పోలీసులు దురుద్దేశంతో కేసును తప్పుదారి పట్టించి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించారు. పోలీసులు ఆటోలో నుంచి ఆనందరావు జారిపడినట్లు చెబుతున్నారన్నారు. కనీసం ఆటోనెంబర్ కానీ, చూసిన ప్రత్యక్ష సాక్షులు కానీ లేరు. సీసీ కెమెరా ఫుటేజ్‌లను పరిశీలించాలని కోరినా పోలీసులు పట్టించుకోలేదు. ఆనందరావుతో పాటు రైల్వేలో క్యాటరింగ్ సర్వర్‌గా పని చేసే ఏసురాజు, నాగరాజులపై బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ రోజు రాత్రి చివరగా వారిద్దరే ఆనందరావుతో మాట్లాడారు.

గురజాలలో ఆనందరావును హత్య చేసి మృతదేహాన్ని తీసుకెళ్ళి రోడ్డు పక్కన పడుకోబెట్టి ఆటోలో నుంచి జారిపడినట్లుగా చిత్రీకరిస్తున్నారని ఆనందరావు భార్య, కుమార్తె ఆరోపించారు. ఈ విషయమై గతనెల 2న రూరల్ ఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. ఆయన ఆదేశించినా నేటికీ కేసులో ఎటువంటి పురోగతి లేదన్నారు. ఈ క్రమంలో భర్త మృతదేహానికి రీ పోస్టుమార్టం నిర్వహించాలనీ, ఫోన్ కాల్స్ ప్రకారం ఏసురాజు, నాగరాజులను విచారించాలనీ వారు రూరల్ ఎస్పీని కోరారు.

ఆర్పని బీడీ... అతడి ఉసురు తీసింది

- మద్యం మత్తులో బీడీని దిండుకింద పెట్టిన హోటల్ కార్మికుడు
- ఒంటికి నిప్పంటుకుని తీవ్రగాయాలతో మృతి



సూరిబాబు మృతదేహం

తెనాలి క్రైం: మద్యం మత్తులో బీడీని ఆర్పకుండా మంచం దిండు కింద ఉంచి అగ్ని ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ సంఘటన శనివారం వన్ టౌన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ శివాజీ తెలిపిన వివరాల ప్రకారం.. పొన్నూరు రైలుపేటకు చెందిన పాటి సూరిబాబు (55) ఏడాదిన్నరగా తెనాలి గాడిబావి సెంటర్ వద్ద గల హోటల్‌లో వర్కర్‌గా పని చేస్తున్నాడు. రాత్రిపూట దగ్గర్లోని లాడ్జిలో నిద్రిస్తుంటాడు. అతడికి మద్యం అలవాటు ఉంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 8 గంటల సమయంలో పీకలదాకా తాగి మంచంపై పడుకుని బీడీ కాల్చాడు. మద్యం మత్తులో బీడీని దిండు కింద ఉంచాడు. కాసేపటికే మంటలు వ్యాపించి సూరిబాబు ఒంటికి తీవ్ర గాయాలయ్యాయి. లాడ్జి ఓనర్ ఫిర్యాదు మేరకు క్షతగాత్రుడిని తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం సమయంలో మృతి చెందాడు. సూరిబాబుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.

కొత్త ఇంటికి నీరుపెడుతూ విద్యుదాఘాతంతో మృతి



చుండ్రు వెంకటరావు మృతదేహం

నరసరావుపేట లీగల్: ఇంటికి నీరు పెట్టడానికి మోటారు స్విచ్ ఆన్ చేస్తూ విద్యుతాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం మండలంలోని గురవాయపాలెంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్‌ఐ ఏవీ బ్రహ్మం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: గురవాయపాలెంకు చెందిన చుండ్రు వెంకటరావు(33) ఇల్లు కట్టుకుంటున్నాడు. ఇంటికి నీరు పెట్టడానికి విద్యుత్ మోటార్‌ను ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుతాఘాతానికి గురై మరణించాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న వెంకటరావుకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఎస్‌ఐ తెలిపారు.


లారీ కింద పడి యువకుడి దుర్మరణం



అబ్బాస్ పాతచిత్రం

తెనాలి క్రైం: ముందున్న వాహనాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న లారీ కింద పడి యువకుడు మృత్యువాత పడిన ఘటన పట్టణ ఓవర్ బ్రిడ్జిపై చోటు చేసుకుంది. త్రీ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక పాండురంగపేట ఇమామ్‌ఖాన్ వీధికి చెందిన షేక్ అబ్బాస్ (17) వెల్డింగ్ వర్కర్‌గా పని చేస్తుంటాడు. శనివారం ఉదయం వెల్డింగ్ వర్కులో ఉండగా గతంలో పని చేసిన షాపు యజమాని పని ఉందని వెంట తీసుకు వెళ్లాడు. రామలింగేశ్వరపేటలోని షాపు వద్ద యజమాని షట్టర్ తీస్తుండగా ఇప్పుడే వస్తానని బైకు తాళాలు తీసుకుని అబ్బాస్ పాత బస్టాండ్ వంతెన వద్ద గల ఓవర్ బ్రిడ్జి ఎక్కాడు. ముందున్న వాహనాన్ని తప్పించబోయి ఎదురుగా వస్తున్న 12 చక్రాల లారీ ముందు టైరు కింద పడ్డాడు. లారీ టైరు ఎక్కడంతో తల ఛిద్రమై అక్కడికక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పి.హజరత్తయ్య తెలిపారు. లారీ డ్రైవర్ పోలీసులు అదుపులో ఉన్నాడని చెప్పారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



గుంటూరు(సంగడిగుంట): రూరల్ మండలం పలకలూరు వద్ద గురువారం గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండగా 108 సిబ్బంది జీజీహెచ్‌లో చేర్పించారు. ఆ వ్యక్తి చికిత్స పొందుతూ అదే రోజు మృతి చెందాడు. అతడి వయసు సుమారు 40 ఏళ్లు ఉండొచ్చు. గుర్తించిన వారు నల్లపాడు హెడ్ కానిస్టేబుల్ రహమాన్‌ను 99089 89904 నంబరులో సంప్రదించాలని కోరారు.

అపార్ట్‌మెంట్‌పై నుంచి పడి వాచ్‌మన్ మృత్యువాత

గుంటూరు(సంగడిగుంట): రూరల్ మండలం రెడ్డిపాలెం వద్ద శనివారం నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌పై నుంచి జారిపడి వాచ్‌మన్ ఇసాక్ (26) మృతిచెందాడు. రొంపిచర్లకు చెందిన ఇసాక్ కొన్నాళ్లుగా నగరంలోనే ఉంటూ నిర్మాణంలో ఉన్న ఓ అపార్ట్‌మెంట్ వద్ద వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. శనివారం గోడలకు నీరు పెడుతుండగా ప్రమాదవశాత్తూ జారిపడ్డాడు. వెంటనే జీజీహెచ్‌కు తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. నల్లపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణానదిలో గల్లంతైన

ఏసురత్నం మృతదేహం లభ్యం



కోట ఏసురత్నం మృతదేహం

అచ్చంపేట: మండలంలోని కస్తల గ్రామం వద్ద కృష్ణానదిలో గల్లంతైన కోట ఏసురత్నం (18) మృతదేహాన్ని శనివారం ఉదయం వెలికితీశారు. శుక్రవారం నిండుజర్ల గ్రామానికి చెందిన పేరిపోగు చిన్న కాశయ్య, కోట ఏసురత్నం నదిలో మునిగిపోగా చిన్న కాశయ్య మృతదేహం శుక్రవారమే వెలికితీశారు. ఏసురత్నం ఆచూకీ కోసం గాలింపు కొనసాగించారు. శనివారం ఉదయం అతడి మృతదేహాన్ని గుర్తించి నది నుంచి వెలికితీశారు. శవ పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మౌలాషరీఫ్ తెలిపారు.

గ్యాస్ సబ్సిడీ రద్దును విరమించుకోవాలి: సీపీఐ

రెంటచింతల: కేంద్ర ప్రభుత్వం దశలవారీగా గ్యాస్ సబ్సిడీని రద్దు చేసే ఆలోచనను వెంటనే విరమించుకో వాలని సీపీఐ మండల కార్యదర్శి కేతావత్ రంగనాయ కులు కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ గ్యాస్ ధరను ప్రతి నెల రూ.4 చొప్పున పెంచడాన్ని తీవ్రంగా ఖండించారు. సబ్సిడీని తొలగించడం వల్ల పేదమధ్య త రగతి వర్గాలు తీవ్రంగా ఇబ్బందులు పడతారన్నారు. ప్ర ధాని నరేంద్ర మోదీ 100 రోజుల్లో నల్లధనాన్ని బయ టకు తీస్తానని ప్రగల్భాలు పలికి ఇప్పటికీ ఏమి చేయ లేకపోయారని విమర్శించారు.

రాహుల్‌పై దాడి బీజేపీ అసహనానికి పరాకాష్ట

మాచర్ల: గుజరాత్‌లో పర్యటిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాం ధీపై జరిగిన దాడిని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచం ద్రారెడ్డి శనివారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాహుల్ పర్యటన బీజేపీపై బ్రహ్మాస్త్రంలా పనిచేస్తుందన్నారు.

ఇల్లు దగ్ధం: రూ.2లక్షల నష్టం

దుర్గి: దుర్గిలో శనివారం విద్యుదాఘా తంతో నక్కా వెంకటేశ్వర్లుకు చెందిన రేకుల ఇల్లు దగ్ధమైంది. ఇంట్లో ఎవరూ లేని సమ యంలో ఈ ప్రమాదం సంభవించింది. రూ. 2 లక్షల మేర ఆస్తినష్టం జరిగి ఉం టుందని అంచనా. రూ. 60 వేల నగదు, మూడు సెవర్ల బంగారు ఆభరణాలు, 40 తులాల వెండి, నిత్యావసర సరుకులు, గృహ సామగ్రి కాలిన వాటిలో ఉన్నాయి.

ఓటమి భయంతోనే జగన్ అనుచిత వ్యాఖ్యలు

నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చలమారెడ్డి

దుర్గి: నంద్యాల ఉప ఎన్నికల్లో ఓటమి భయంతోనే వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలుతున్నారని మాచర్ల నియోజక వర్గ టీడీపీ ఇన్‌చార్జి కొమ్మారెడ్డి చల మారెడ్డి అన్నారు. దుర్గిలో ఆయన శనివారం స్థానిక టీడీపీ నేతలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాల్వండి.. చంపండి లాంటి ఫ్యాక్షన్ పదజాలంతో ఫ్యాక్షని స్టని జగన్ మరోసారి నిరూపించుకు న్నారన్నారు. జగన్ అధికారంలోకి వస్తే 13 జిల్లాల చుట్టూ కంచె వేసి ప్రజలను ఎక్కడికీ కదలనివ్వరేమోనని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదని జోస్యం చెప్పారు. ఇప్పటికైనా ఆయన సద్విమర్శలు చేయడం నేర్చుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, సీని యర్ టీడీపీ నేత శెట్టిపల్లి యల మంద, మండలపార్టీ అధ్యక్షుడు యేచూరి రవి, యెల్లెబోయిన గోపాల్, సింగు నాగేశ్వరరావు, కొప్పుల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చలమారెడ్డి

టీడీపీ కార్యకర్తకు నివాళి

దుర్గిలో శుక్రవారం రాత్రి గుండె పోటుతో మృతిచెందిన షేక్ నాగుల్ మృతదేహానికి చలమా రెడ్డి, మల్లికార్జునరావు నివాళుల ర్పించారు. ఆయన కుటుంబసభ్యు లకు రూ. 5 వేల ఆర్థికసాయాన్ని అందిం చారు. బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని హామీనిచ్చారు.

వంద గజాల్లోపు స్థలాన్ని క్రమబద్ధీకరిస్తాం

తహసీల్దారు వెంకటేశ్వరరావు



మాచర్ల రూరల్: అభ్యంతరం లేని పోరంబోకు భూమిలో ఇల్లు కట్టుకొని నివాస ముంటున్న వంద గజా ల్లోపు భూమిని మీ సేవలో దరఖాస్తు చేసుకుంటే క్రమబద్ధీకరిస్తాం. ప్రభుత్వ భూముల ఆక్రమణకు పాల్పడితే చర్యలు తీసుకుంటాం. రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి.

కోలగుట్లకు రామదండు యాత్ర

దుర్గి: వరుణుడి కటాక్షం కోసం ముటు కూరులో రామదండు యాత్రకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. శ్రీరాముని చిత్రపటాన్ని ఉంచిన పీఠాన్ని మేళతాళాల మధ్య ఊరేగిం పుగా కంచరగుంట గ్రామానికి చేర్చారు. కంచరగుంట గ్రామస్థులు శనివారం రాత్రి ఇదే విధంగా కోలగుట్ల గ్రామానికి తీసుకె ళ్లారు. ఇలా ఊరూరా శ్రీరాముని పీఠం ఊరేగింపుగా తిరుగుతూ చివరకు భద్రా చలం శ్రీరాముని సన్నిధికి చేరడంతో ముగు స్తుంది. వర్షాలు లేని సమయాల్లో ఇలా వస్తే వర్షాలు కురుస్తాయని విశ్వాసంతో అనాదిగా రామదండు యాత్ర చేపడతారని గ్రామస్థులు తెలిపారు.

తల్లిపాలలో మెండుగా రోగ నిరోధక శక్తి

రెంటచింతల: తల్లిపాలలో రోగ నిరోధకశక్తి అధికంగా ఉం టుందని పలువురు ఉపాధ్యాయులు అన్నారు. శనివారం మండలం లోని తుమ్మకోట, కొత్తపాలువాయి, పాత పాలువాయి, పాలువాయిగే ట్, గోలి తదితర గ్రామాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలలో సహజ సిద్ధమైన ప్రోటీన్లు, ల్యాక్టోఫెరన్, లోక్టోస్ట్రమ్, కొన్ని కీలకమైన హార్మోన్లు ఉంటాయని అన్నారు. అతిసార, నెమ్ము, ఎలర్జీ, అంటువ్యాధులు రావ న్నారు. ఈ వారోత్సవాల్లో దాసరి మల్లేశ్వరీ, రాజ్యలక్ష్మి, రేణుక, బత్తి నీటి భాగ్యమ్మ, పార్వతమ్మ, శివపార్వతి, పేరుపోగు మరియమ్మ, కె యాదమ్మ, శ్యామస్వరూపకుమారి, రిహానబేగం తదితరులున్నారు.



తుమ్మకోటలో తల్లి పాల వారోత్సవాలు

అడిగొప్పలలో..

దుర్గి: అడిగొప్పలలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వ హించారు. తల్లిపాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని చెబుతూ అంగన్‌వాడీ టీచర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ సూపర్ వైజర్ నాగేంద్రమ్మ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు రాధా, మాలతి, అక్కులు, రమాదేవి, విజ యమ్మ, జ్యోతి, తులసి పాల్గొన్నారు.

మాచర్ల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9849904027
ఎంపీడీవో	7032983499
ఎంఈవో	9949510713
మున్సిపల్ కమిషనర్	9849905838
మాచర్ల పట్టణ సీఐ	9440796240
రూరల్ సీఐ	9440796229
పట్టణ ఎస్ఐ	8333955962
పట్టణ ఎస్ఐ	8333014489
రూరల్ ఎస్ఐ	9440796241
ఆర్టీసీ డీఎం	9959225432
విద్యుత్ శాఖ డీఈ	9440812260
దేవాదాయ శాఖ ఈవో	9000756497
ఎక్సైజ్ సీఐ	9440902487
అగ్నిమాపక శాఖాధికారి	9701368988
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121419
ఈవోపీఆర్డీ	9848727127
ఏపీవో	8500879340
టౌన్‌ప్లానింగ్ అధికారి	9059190746

మీ పిల్లలయితే ఇలానే చూస్తారా?

ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై ఎస్ఐ ఆగ్రహం

శిరిగిరిపాడు (వెల్దుర్తి): అధ్వానంగా ఉన్న మరుగు దొడ్లను బాలికలు ఎలా ఉపయోగిస్తారు? మీ పిల్లలయితే ఇలా ఉం చుతారా అంటూ ఎస్ఐ రవి కృష్ణ శిరిగిరిపాడు గిరిజన ఆశ్రమ పాఠశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. మరుగు దొడ్లు, భోజన వసతి, హాస్టల్ సముదాయాన్ని పరిశీలించారు. రాత్రి వేళ బాలికలు బహిర్భూమికి వెళితే ఏదైనా జరిగితే ఎవరూ బాధ్యత వహిస్తారంటూ నిలదీశారు. తాగునీటి ట్యాంక్‌లపై కనీసంగా మూతలు కూడా లేకుండా పాచిపట్టి ఉండడాన్ని గమనించారు. శు భ్రంగా ఉండేలా చూడాలని సిబ్బందికి సూచించారు. అనంతరం ఎంతమంది పిల్లలు స్కూల్‌కు వస్తున్నారనే విషయాన్ని ఆరా తీశారు. హాస్టల్‌లో ఉంటున్న విద్యార్థినులకు, హాజరుకు పొంతన లేకుండా ఉండడాన్ని గుర్తించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఏడుగురు రెగ్యులర్ ఉపాధ్యాయులు ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే ఉండటమేంటని ప్రశ్నించారు. విధులకు హాజరుకాని ఉపాధ్యా యులు, తరగతులకు హాజరుకాని విద్యార్థినుల లీవ్ లెటర్లను చూపించాలని సిబ్బందిని కోరాడు. అవి తమ వద్ద లేవని, ప్రిన్సి పాల్ వద్ద బీరువాలో ఉన్నాయని అనడంతో, ఎస్ఐ రవికృష్ణ డీటీడ బ్ల్యూవోతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వివరించారు. త్వరలోనే డీటీ డబ్ల్యూవో హాస్టల్‌ను విజిట్ చేస్తారని ఎస్ఐ రవికృష్ణ తెలిపారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎస్ఐ రవికృష్ణ

మేనేజర్ చెన్నకేశవరావు సేవలు ప్రశంసనీయం

తుమ్మకోట(రెంటచింతల): తు మ్మకోట ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా విశిష్ట సేవలందించిన బి లక్ష్మీ చెన్న కేశవరావు సేవలు ప్రశంసనీయ మని ఫీల్డ్ ఆఫీసర్ కె మనీష్ అ న్నారు. బదిలీపై మాచర్లకు వెళ్తున్న చెన్నకేశవరావును శనివారం బ్యాంక్ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ ఎన్.వెంకటేశ్వర్లు, బిజినెస్ కరస్పాం డెంట్లు మాధవి లత, ఎస్ శ్రీనివా సులు, ఏసురత్నం, మల్లవరం మాజీ సర్పంచ్ బాలునాయక్, రై తులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడండి

విజయపురిసౌత్: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని డాక్టర్ అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు మీసాల వెంకటేశ్వ రరావు అన్నారు. శనివారం స్థానిక గ్రంథాలయంలో అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యాన మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ అధికారి టి కృష్ణ, సేవా సమితి సభ్యులు అమృతరావు, సుబ్బారావు, కోటేశ్వర రావు, అనిల్, వెంకట్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో రక్షాబంధన్

మాచర్లటౌన్: పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం రక్షాబం ధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, నాగేశ్వరరావు, మ జీకంఠ, శ్రీధర్, నాయక్, గురూజీ, కృష్ణకుమారి, గౌరి, కిరణ్, కోటి పాల్గొన్నారు.

తుమ్మకోట ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా వెంకటేష్

రెంటచింతల: తుమ్మకోట ఆంధ్రాబ్యాంక్ మేనేజర్‌గా పి వెంకటేష్ శని వారం బాధ్యతలు చేపట్టారు. ఈయన రాజవరం నుంచి బదిలీపై వచ్చారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	గౌతమ్‌నంద
నాగార్జున	నక్షత్రం
శ్రీరామ	పిదా

మాచర్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.60, పచ్చిమిర్చి: రూ.35, బెండ:రూ.15, దొండ:రూ.15, బంగాళ దుంప: రూ.20, దోస:రూ.15, వంకాయలు: రూ.20, బీర:రూ.20, క్యారెట్:రూ.50, బీట్ రూట్:రూ.40, ఉల్లిగడ్డలు:రూ.30 కీర: రూ.40, కాకర:రూ.40, క్యాబేజి రూ20, మునక్కాయ(1):రూ.4, సొరకాయ:రూ.10.

ఎమ్మార్పీఎస్ నేతల రిలే నిరాహార దీక్ష

రెంటచింతల: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీక రణ బిల్లు చేపట్టాలని కోరుతూ ఢిల్లీలో మంద కృష్ణ నిర్వహిస్తున్న నిరాహార దీక్షకు మద్దతుగా రెంటచింత లలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల ఇన్ చార్జి మాతంగి సత్యానందం మాట్లాడుతూ వర్గీకరణ విషయంలో పాలకులు దాటవేత వైఖరిని అనుసరిస్తున్నా రని విమర్శించారు. దీక్షల్లో గాడిపర్తి శ్రీనివాసరావు, ఆ డెపు అబ్రహాం, పొన్నూరు శేషయ్య తదితరులు ఉన్నారు.



రిలే నిరాహార దీక్షల్లో ఎమ్మార్పీఎస్ నేతలు

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెల పండి. ఆ సమస్య పరిష్కారానికి సంబం ధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజూ సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్: 08642 224949

వివాదాస్పదమైన శ్మశాన స్థలం

రెంటచింతల: తుమ్మకోట శ్మశాన స్థలం వివాదాస్పదమైంది. ఇరు వర్గాలు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ గర్నేపూడి లెవి ఎదుట వాదనలు వినిపించారు. శ్మశానం కొంత స్థలాన్ని ఆక్రమించారని ఒకరిపై మరొకరు ఫిర్యాదు చేసుకున్నారు. రాతపూర్వకంగా ఫిర్యాదు తీసుకున్న తహసీల్దార్ మాట్లాడుతూ బుధవారం సర్వేయర్ శ్రీనివాస్ కొలతలు వేసి నిర్ధారిస్తామని అన్నా రు. 401/2బీ సర్వేనెంబర్ లో 95 సెంట్లు ముస్లిం శ్మశాన వాటిక ఉండగా, 401/2సి లోని 30సెంట్లలో యాదవులు గతంలో ఉపయోగించుకునే వారని అన్నారు. ఈ భూమి రెవెన్యూ పోరంబోకుదని తహసీల్దార్ స్పష్టం చేశారు.

31లోగా ఓపెన్ టెన్త్‌కు దరఖాస్తు చేసుకోవాలి

ఓపెన్ టెన్త్ పరీక్షలకు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని సాయి అకాడమి ఇన్‌చార్జి డైరక్టర్ బరువు రోశిరెడ్డి కోరారు. 5వ తరగతి పాసై ఉండాలని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డుతో 3 పాసుపోర్టు సైజ్ ఫొటోలను తీసుకురావాలన్నారు.

7న ఆలయాలు మూసివేత

రెంటచింతల: చంద్రగ్రహణం వల్ల ఈ నెల 7న మండలంలోని ఆలయాలన్నింటిని మూసి వేస్తున్నట్లు దేవాదాయ శాఖ ఈవో డీ అనిత, రామిరెడ్డి శనివారం తెలిపారు. ఉదయం 11 నుంచి మంగళవారం ఉదయం 6 వరకు మూసి వేస్తామన్నారు. సత్రశాలలోని గంగాభ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో అన్నదానం యథావిధిగా జరుగుతుందన్నారు.

వ్యక్తికి గాయాలు

రెంటచింతల: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైనట్లు ఎస్ఐ వై కోటేశ్వరరావు తెలిపారు. జెట్టిపాలేనికి చెందిన కొమెర వీరాస్వామి గత నెల 31న రాత్రి రహదారిపై నిబడగా గోలి గ్రామానికి చెందిన ద్విచక్ర వాహనం ఢీ కొంది. క్షతగాత్రుడిని గుంటూరుకు తరలించారు. శనివారం అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పెరిగిన పూల ధరలు



అమ్మకానికి సిద్ధంగా పూలు

రెంటచింతల: శ్రావణ మాసం కావడంతో పూల ధరలకు రెక్కలొచ్చాయి. కొనుగోలు చేయడానికి మహిళలు జంకుతున్నారు. ఈ మాసంలో వివిధ రకాల పూజలు చేస్తుంటారు. పూజలకు తప్పనిసరిగా పూలను ఉపయోగిస్తారు. శ్రావణ శుక్రవారం పూజలకు పూలను విరివిగా ఉపయోగిస్తారు. దాంతో ఎంత ధరైనా కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో మల్లెపూలు రూ.150 ఉండగా, ప్రస్తుతం రూ.285 దాకా పలుకుతుంది. విరజాజి పూలు కూడా రూ.250 వరకు అమ్ముతున్నారు. బంతిపూలు మొన్నటి దాకా కిలో రూ.60 ఉండగా, ఇప్పుడు రూ.110లకు, రూ.160 పలికే హైబ్రిడ్ గులాబి ప్రసుతతం రూ.220కు అమ్మకాలు జరుపుతున్నారు. క్వాలీటి పూల దండలు వేలల్లో పలుకుతుంది. రాష్ట్రంలో పూల ఉత్పత్తి తగ్గడంతో ధరలు పెరిగాయి. ఈ మాసమంతా ధరలు అధికంగానే ఉంటాయని వ్యాపారులు పేర్కొంటున్నారు.

ప్రతి పాఠశాల పచ్చదనమవ్వాలి

సంగం డెయిరీ డైరక్టర్ పులుకూరి శ్రీనివాసరావు

రెంటచింతల: ప్రతి పాఠశాల పచ్చదనంతో నిండిపోవాలని సంగం డెయిరీ డైరక్టర్ పులుకూరి శ్రీనివాసరావు అన్నారు. వనం మనం కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, ఉపాధ్యాయుడు ఒక మొక్కను నాటి సంరక్షించాలని అన్నారు. ఎఫ్ఎస్‌వో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 8, 9, 10 తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌బీవో సుబ్బారావు, సర్పంచ్ మంత్రి రమణమ్మ, జి శ్రీనివాసరావు, లింగా మాధవరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం కే శౌర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం గృహనిర్మాణం చేపట్టాలి

రెంటచింతల: రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ద్వారా మంజూరైన ఎన్టీఆర్ గృహ నిర్మాణాల్లో ప్రమాణాలు పాటించకపోతే బిల్లుల నిలుపుదల చేస్తామని ఏఈ హనుమంతరావు హెచ్చరించారు. శనివారం పశర్లపాడులో గ్రామ సభను నిర్వహించారు. ప్రజాసాధికార సర్వేలో గ్రామంలో 170 మంది పూరిపాకలు, మట్టిమిద్దెలు,రేకుల గదుల్లో ఉన్నట్టు తేలిందన్నారు. దాని ఆధారంగా గృహ నిర్మాణ లబ్దిదారులను ఎంపిక చేస్తామన్నారు. తొలి విడతగా గ్రామానికి 20 గృహాలు మంజూరయ్యాయన్నారు. ఇంకో 20 గృహాలు ఈ నెలఖారుకు మంజూరయవుతాయన్నారు.

ఏడుగురు వీఆర్వోల మెడకు

నకిలీ పాస్‌పుస్తకాల ఉచ్చు..!

- తీగలాగితే కదులుతున్న డొంక
- డాక్యుమెంట్ రైటర్లకు లింకు
- పోలీసు కస్టడీలో నకిలీ రాయుళ్లు

పిడుగురాళ్ల: నకిలీ పాస్‌పుస్తకాల డొంకలో చాలా తీగలు బయటికి వస్తున్నాయి. పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లో పనిచేస్తున్న, పనిచేసిన ఏడుగురు వీఆర్వోలు అచ్చంగా నకిలీ పాస్‌పుస్తకాల్లోనే మునిగితేలినట్లు తేలింది. ఆ ఏడుగురి మెడకు ఉచ్చు బలంగానే బిగుస్తోంది. అందిన కాడికి డబ్బు దండుకొని రైతులకు నకిలీ పాస్‌పుస్తకాలను అంటగట్టిన ఉదంతాలు తాజాగా వెలుగుచూస్తున్నాయి.

కొద్దిరోజుల క్రితం పిడుగురాళ్లకు చెందిన ఒక భూమికి ఇదేవిధమైన నకిలీ పాస్‌పుస్తకాన్ని ఇచ్చినట్లుగా తేలింది. నకిలీ పాస్‌పుస్తకాల కేసు లో అరెస్టయిన నిందితులు ప్రస్తుతం పిడుగురాళ్ల పోలీసుల కస్టడీలో ఉన్నారు. శుక్రవారం వారిని కస్టడీలోకి తీసుకున్న అధికారులు కీలకమైన సమాచారాన్ని సేకరించారు. గతంలో నిందితులు వెల్లడించిన నలుగురు వీఆర్వోలతో పాటు, మరో ముగ్గురు అదనంగా వచ్చిచేరారు.

వసూల్‌రాజాలు..!

నకిలీ పాస్‌పుస్తకాల వ్యవహారంలో పాత్ర పోషించిన వీఆర్వోలు వసూళ్లలో ఆరితేరారని చెబుతున్నారు. కొందరి బంధువులు గతంలో రెవెన్యూలో పనిచేసిన అనుభవంతో, భూమికి సంబంధించిన అన్నిరకాల రికార్డులను చేతుల్లో ఉంచుకొని అందిన కాడికి ప్రజలను ఇబ్బందిపెట్టినట్లు తెలుస్తోంది. ఇంకొందరు సాక్షాత్తు తహసీల్దార్లకే సలహాదారులుగా ఉండి వ్యవహారాలను చక్కబెట్టినట్లు చెప్తున్నారు. ఈ ప్రాంతంపై పట్టుండటంతో పిడుగురాళ్ల, మాచవరం మండలాల్లోనే తిష్టవేసినట్లు తెలుస్తున్నది. ఈ విషయంలో మరింత లోతుల్లోకి వెళ్లి నిజానిజాలు తేల్చాలని పోలీసులు కృతనిశ్చయంతో ఉన్నారు.

రెవెన్యూ శాఖకు, రిజిస్ట్రేషన్ శాఖకు నిరంతరం సంబంధ బాంధవ్యాలుంటాయి. ఈ వ్యవహారంలోనూ రెండు శాఖల్లో కొందరి పేర్లు తెరపైకి రావటం చర్చనీయాంశమైంది. ఒకరిద్దరు డాక్యుమెంట్‌రైటర్లు ఇబ్బడిముబ్బడిగా దొంగ పాస్‌పుస్తకాలతో (1బీ, అడంగల్‌తో పని లేనప్పుడు) రిజిస్ట్రేషన్లు చేయించినట్లు తేలింది. పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తులు కూడా తమ దగ్గరకు వచ్చే డాక్యుమెంట్ రైటర్ల పేర్లు వెల్లడించినట్లు సమాచారం.

మక్కెన చినరామయ్యకు ఘననివాళులు

● స్వగ్రామం హస్సన్నాయునిపాలెంలో ముగిసిన అంత్యక్రియలు

వినుకొండ: వినుకొండ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు మక్కెన మల్లికార్జునరావు తండ్రి చినరామయ్య (90) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. దీంతో మక్కెన, ఆయన కుటుంబసభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. చినరామయ్య వినుకొండ మండలంలో కరుడుకట్టిన కాంగ్రెస్‌వాది. గతంలో పెద కంచర్ల సర్పంచ్‌గా పనిచేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆయన కృషి ఎనలేనిది. మల్లికార్జునరావును సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా రూపుదిద్దడంలో చినరామయ్య కృషి అమోఘం. తన తండ్రి మృతిచెందడంతో మక్కెన విషాదంలో మునిగిపోయారు. చినరామయ్య మృతదేహాన్ని పట్టణంలోని రాజీవ్ ఫౌండేషన్ కార్యాలయంలో ప్రజల సందర్శనార్థం ఉంచారు. రాష్ట్ర మహిళా కమిషన్ చెర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, వైసీపీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నన్నపనేని సుధ, జిల్లా కాంగ్రెస్ నేతలు వణుకూరి శ్రీనివాసరెడ్డి, వహీద్, కొండపల్లి వెంకటేశ్వర్లు, నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు, పలువురు నేతలు మక్కెన చినరామయ్య భౌతికకాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్వగ్రామమైన హస్సన్నాయునిపాలెం తరలించారు. బంధువుల దర్శనం అనంతరం మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.



మక్కెన చినరామయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న నన్నపనేని రాజకుమారి, తదితరులు

హైకోర్టు న్యాయమూర్తులను కలిసిన కలెక్టర్ శశిధర్



న్యాయమూర్తులతో చర్చిస్తున్న కోన శశిధర్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరులో నిర్వహిస్తున్న న్యాయవాదుల సదస్సుకు హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సురేష్ కుమార్ ఖైత్, జస్టిస్ ఎం. సీతారామమూర్తి, జస్టిస్ రజనీలను కలెక్టర్ కోన శశిధర్ శనివారం నగరంపాలెంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చించారు



- 20కి పైగా దేశాలలో లైట్ రైల్ పరుగులు
- దేశంలోనే విజయవాడలోనే మొట్టమొదటి లైట్‌రైల్

'లైట్' గా తీసుకోవద్దు! ఒక వ్యవస్థ ఏర్పడితే.. ఆ వ్యవస్థ సుదీర్ఘ కాలం మనగలిగితే అది విజయవంతంగా నడుస్తున్నట్టే లెక్క! లైట్ రైల్ ప్రాజెక్టు రవాణా వ్యవస్థ అన్నది అర్ధ శతాబ్దం కిందటే అభివృద్ధి చెందిన దేశాలలో అక్కడి అత్యుత్తమ రవాణా వ్యవస్థలలో అంతర్భాగంగా ఏర్పాటు కావటం విశేషం. అన్ని రంగాల్లోనూ ప్రపంచ దేశాలతో పోటీలు పడుతున్న చైనా, జపాన్ వంటి దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావటం చూస్తే.. లైట్ రైల్ ప్రాజెక్టుకు భవిష్యత్తు ఉన్నది అన్నది తేటతెల్లమౌతోంది.

ఆ దేశాల్లో లైట్ రైల్.. విజయవంతం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): ప్రపంచవ్యాప్తంగా చూస్తే 20 కి పైగా దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులు విజయవంతంగా నడుస్తున్నాయి. సగటున 13 నుంచి 15 లక్షల జనాభా కలిగిన ప్రాంతాలలో లైట్ రైల్ ప్రాజెక్టులను నడుపుతున్నారు. సగటున 28 నుంచి 35 కిలోమీటర్ల పరిధిలో లైట్ రైల్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. ఒక్క చైనాలో మాత్రమే 66 కిలోమీటర్ల పైబడి లైట్ రైల్స్ ప్రాజెక్టులు నడుస్తున్నాయి. డీసీ 600 వీ - డీసీ 750 వీ విద్యుత్ సామర్థ్యంతో ఇవి పనిచేస్తున్నాయి. ఒక రోజులో సగటున 1.10 లక్షల నుంచి 2 లక్షల వరకు ప్రయాణీకులు అభివృద్ధి చెందిన దేశాలలోని లైట్ రైల్ ప్రాజెక్టుల్లో పయనిస్తున్నారు. ఇవన్నీ అక్కడ లాభదాయకంగానే ఉండటం గమనార్హం. రెండున్నరేళ్ళ నుంచి మూడేళ్ళ కాల వ్యవధిలోనే సింహభాగం లైట్‌రైల్ ప్రాజెక్టులు సాకారం కావటం గమనార్హం. దేశంలో ప్రత్యేక లైట్ రైల్ ప్రాజెక్టు ఎక్కడా లేదు. నోయిడాలో మెట్రో రైల్ ప్రాజెక్టుకు అనుసంధానం చేయటానికి డీఎల్ఎఫ్ కాలనీ నుంచి 5 కిలోమీటర్ల మేర లైట్ రైల్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది మెట్రోకు అనుసంధానం అవుతుంది కాబట్టి.. పూర్తి స్థాయి ప్రాజెక్టుగా చెప్పటానికి వీలు లేదు. దాదాపుగా 16 నగరాల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులు మాత్రమే నడుస్తున్నాయి. దేశంలోనే తొలి లైట్ రైల్ ప్రాజెక్టు నవ్యాం ధ్రప్రదేశ్‌లోని విజయవాడలో ఏర్పాటు కానుండటం విశేషం. లైట్ రైల్ ప్రాజెక్టు విషయానికి వస్తే మీడియం మెట్రో రైల్ ప్రాజెక్టుల కంటే 25 శాతం వ్యయం తక్కువగా ఉండటం, కిలోమీటర్‌కు రూ.80 కోట్ల వ్యయాన్ని తగ్గించుకోగలగటం, నిర్వహణ ఖర్చును తగ్గించుకోగలగటం, మెట్రోకు దాదాపుగా సరిసమానంగా ప్రయాణీకులను చేరవేయగలగటం వంటి సానుకూల అంశాలున్నందున రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేస్తోంది. లైట్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు సంబంధించి ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు? పరిధి ఎంత? ఎంత మంది ప్రయాణిస్తున్నారు? సాంకేతిక వివరాలు ఏమిటో చూద్దాం...

సింగపూర్‌లో



సింగపూర్‌లో మొత్తం 28.8 కి.మీ విస్తీర్ణంలో లైట్ రైల్ ట్రాన్స్‌పోర్ట్ నడుస్తోంది. 1999లో 7.8 కిలోమీటర్ల మేర మొదటగా లైట్ రైల్ ట్రాన్సిట్‌ను ఏర్పాటు చేశారు. 2005లో సెంగ్‌కాంగ్(తూర్పు) 2005లో సెంగ్‌కాంగ్ (పశ్చిమ)లలో 5, 8 స్టేషన్లతో 10.7 కిలోమీటర్ల మేర విస్తరించారు. 2005లోనే పంగోల్ (తూర్పు)లో 7 స్టేషన్లతోనూ, 2014లో పంగోల్ (పశ్చిమ)లో 6 స్టేషన్లతో మొత్తం 10. 3 కిమీ. మేర విస్తరించారు.

చైనాలో



చైనా విస్తృత లైట్ రైల్ నెట్‌వర్క్ కలిగి ఉంది. చాంగ్‌చున్‌లో రెండు కారిడార్లలో అభివృద్ధి చేశారు. ఒక కారిడార్‌లో లైట్ రైల్, మరో కారిడార్‌లో ర్యాపిడ్ ట్రాన్సిట్‌ను అభివృద్ధి చేశారు. మొత్తం 66.09 కి.మీ. అభివృద్ధి చేశారు. కారిడార్-1 లో సగటున రోజూ 1,40,000 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటే.. 2లో రోజుకు 2 లక్షల మంది సగటున రాకపోకలు సాగిస్తున్నారు. దీనికంటే ముందుగా చైనాలోని టియన్‌మన్, యూన్ లాంగ్ జిల్లాల్లో 1988 లోనే ఎంటీఆర్ లైట్ రైల్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చారు. మొత్తం 36.2 కి.మీ మేర, డీసీ 750 వీ విద్యుత్ సామర్థ్యంతో, 1,435 ఎంఎం ట్రాక్‌గేజ్‌తో అభివృద్ధి చేశారు.

తైవాన్‌లో

తైవాన్‌లోని కోషియాంగ్‌లో 22.1 కిలోమీటర్ల నిడివిలో గంటకు 70 కి.మీ. వేగంతో వెళ్ళేలా లైట్ రైల్ ట్రాన్స్‌పోర్టును అభివృద్ధి చేశారు. ఎట్ గ్రేడ్, ఎలివేటెడ్ విధానంలో దీనిని ఏర్పాటు చేశారు. 36 స్టేషన్లకు శ్రీకారం చుట్టారు. 14 స్టేషన్లు ఇంకా నిర్మాణ దశలో ఉన్నాయి. 2018 నుంచి లైట్‌రైల్ ఆపరేషన్స్ ప్రారంభ మౌతాయి. తైవాన్‌లో రెండు ట్రాక్‌లను ఏర్పాటు చేస్తున్నారు. ట్రాక్‌గేజ్ 1,435 ఎంఎంగా ఉంటుంది. రెండు స్టేషన్‌ల దగ్గర టెర్మినల్ బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు.

ఇజ్రాయెల్‌లో

ఇజ్రాయెల్ దేశంలోని జెరూసలేంలో సిటీ పాస్ కన్సార్టియం సంస్థ 13.8 కిలోమీటర్ల దూరంలో ఒక కారిడార్‌లో ట్రామ్ విధానంలో లైట్ మెట్రో రైల్ వ్యవస్థను ఏర్పాటు చేసింది. రెండు ట్రాకుల విధానంలో దీనిని ఏర్పాటు చేశారు. గంటకు 50 కి.మీ వేగంతో, డీసీ 750 వీ విద్యుత్ వ్యవస్థతో ఏర్పాటైన లైట్ రైల్‌ను 2011లో ప్రారంభించారు. ఆగస్టు 19, 20011లో ఫ్రీ ట్రయిల్ వేశారు. రోజూ సగటున 1,30,000 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నారు.

జపాన్‌లో



జపాన్ దేశం లైట్ మెట్రో రైల్స్ కు పెద్ద పీట వేసి ంది. ఒసాకా, సకాయ్, ఒసాకా ప్రిఫెక్చర్, జపాన్ లలో ట్రామ్ వే విధానంలో లైట్ రైల్ వ్యవస్థను అభివృద్ధి. చేయటం జరిగింది. ఫుకోకా ప్రిఫెక్చర్ ప్రాంతంలో 16 కిలోమీటర్ల పరిధిలో ఎలక్ట్రికల్ లైట్ రైల్ వ్యవస్థను అభివృద్ధి చేయటం జరిగింది. మార్చి 21, 1956 లోనే దీనిని ప్రారంభించటం జరిగింది. అప్పట్లోనే 1435 ఎంఎం గేజ్ , డీసీ 600 వీ విద్యుత్ సామర్థ్యంతో ఏర్పాటు చేయటం విశేషం. గంటకు 60 కి.మీ వేగంతో లైట్ రైళ్ళు ప్రయాణిస్తాయి. ఈ నిడివిలోనే మొత్తం 21 స్టేషన్ల నిర్మాణం తలపెట్టారు. కురోసాకి, చికుహో నొగాటాలలో టెర్మినల్ బిల్డింగ్స్‌ను ఏర్పాటు చేశారు.

మరెన్నో దేశాల్లో...

ఫిలిప్పైన్‌లో రెండు ప్రాంతాలలో లైట్ రైల్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. టర్కీలో రెండు చోట్ల, తైవాన్‌లో ఒక చోట, బెల్జియంలో ఒకటి, ఐర్లాండ్‌లో లూస్ ప్రాంతంలో ఒకటి, ఇటలీలో రెండు చోట్ల , నెదర్లాండ్స్, నార్వే, పోలండ్, పోర్చుగల్ , రొమేనియా, స్పెయిన్, స్విట్జర్లాండ్, ఉక్రెయిన్, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి దేశాలలో లైట్ రైల్ ప్రాజెక్టులు విజయవంతంగా నడుస్తున్నాయి.



తైవాన్‌లో లైట్ రైల్

మంగళగిరిలో జపాన్ బృందం పర్యటన

ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై త్వరలో సర్వే

మంగళగిరి టౌన్: రాజధాని ప్రాంతంలో ప్రధాన పట్టణంగా వున్న మంగళగిరిలో భవిష్యత్ అవసరాల మేరకు ట్రాఫిక్‌ను ఎలా క్రమబద్దీకరించాలని అనే విషయమై సమగ్ర సర్వే నిర్వహించేందుకు జపాన్ ప్రతినిధి బృందం శనివారం పట్టణంలో పర్యటించింది. సీఆర్‌డీఏ పరిధిలోని అన్ని పట్టణాల్లో భవిష్యత్ అవసరాలపై సర్వే నిర్వహించి తగిన సలహాలు, సూచనలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జపాన్‌కు చెందిన జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ సొసైటీకి బాధ్యతలను అప్పగించింది. 2050 నాటికి జనాభా ఎంతవరకు పెరగొచ్చు, అలాంటి పరిస్థితులలో ఇప్పుడున్న ఇరుకు రోడ్లను ఎంత మేరకు విస్తరించాలి, ఏయే ప్రాంతాలను విస్తరిస్తే అనుకూలంగా వుంటుంది అనే అంశాలను ఈ సొసైటీ పరిశీలిస్తుంది. ఈ సొసైటీకి రాష్ట్రానికి చెందిన ఆర్వీ అసోసియేట్స్ సహకారం అందించనుంది. సొసైటీ ప్రతినిధి టొనోహిరో టకాతి, ఆర్‌వీ అసోసియేట్స్ మేనేజరు కే జగదీష్‌లు అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదార్లను పరిశీలించారు. వైష్ణవి కల్యాణ మండపం వద్ద నుంచి మిద్దె సెంటరు మీదుగా వడ్లపూడి సెంటరు వరకు తిరిగారు. అనంతరం పట్టణం నుంచి బైపాస్‌ను చేరుకునేందుకు మరోమార్గంగా వున్న ఆత్మకూరు రోడ్డును సందర్శించారు. మునిసిపల్ కమిషనరు ఎన్వీ నాగేశ్వరరావు బృందానికి కావలసిన వివరాలను వెల్లడించారు. ట్రాఫిక్‌తోపాటు మోటరైజ్, నాన్ మోటరైజ్డ్ వాహనాలు, ఇతర అంశాలను సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. మరో వారం పదిరోజుల్లో సర్వే ప్రారంభమవుతుందని, అధ్యయనం అనంతరం తుది నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తారని తెలిపారు. బృందం వెంట మునిసిపల్ డీఈ పంచుమర్తి ఏడుకొండలు, ఏఈ రాము, ప్రణాళికా విభాగం అధికారి మల్లికార్జునరావు, కౌన్సిలర్లు నరేంద్ర, గోలి నాగశ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు వున్నారు.


మంగళగిరి మిద్దె సెంటరును పరిశీలిస్తున్న జపాన్ ప్రతినిధి బృందం


లేఅవుట్ల అభివృద్ధి చకచకా..

● జోన్- 3లోని ఎల్పీఎస్ లేఅవుట్లకు త్వరలో టెండర్లు

● అంచనా వ్యయం సుమారు రూ.841 కోట్లు

● ఈ జోన్‌లో నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి

● ఇప్పటికే 2 జోన్లకు రూ.1331 కోట్లతో టెండర్ల ఆహ్వానం



(ఆంధ్రజ్యోతి, అమరావతి)

రాజధాని ప్రాంతంలోని మరి కొన్ని గ్రామాలకు చెందిన ఎల్పీఎస్ లేఅవుట్లను అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు సీఆర్డీయే ఒకట్రెండు రోజుల్లో టెండర్లను పిలవబోతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. జోన్-3 లో కొంత కొంత చేరి ఉన్న నేలపాడు, శాఖమూరు, కొండమరాజుపాలెం, రాయపూడి లేఅవుట్ల కోసం సుమారు రూ.841 కోట్లతో అంచనాలు రూపొందించిన ఈ సంస్థ ఆ పనులు చేపట్టే కాంట్రాక్టర్ల ఎంపిక కోసం నేడోరేపో బిడ్లను ఆహ్వానించబోతోందని సమాచారం.

గత వారం, 10 రోజుల్లో జోన్-1, జోన్-2 ల అభివృద్ధి కోసం సీఆర్డీయే రూ.1331.11 కోట్ల అంచనా వ్యయంతో టెండర్లను ఆహ్వానించిన సంగతి విదితమే. అంటే.. జోన్-3తో కలిపి ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధికి సీఆర్డీయే మొత్తంమీద రూ.2172.11 కోట్ల విలువైన పనులకు టెండర్లను పిలుస్తున్నట్లవుతోంది!

ఇదే కోవలో.. రాజధానిలోని మిగిలిన అన్ని జోన్లలో ఉన్న ఎల్పీఎస్ లేఅవుట్ల అభివృద్ధి కోసం కూడా వెంటవెంటనే టెండర్లు పిలిచేందుకు ఈ సంస్థ సిద్ధమవుతోంది.

12 జోన్లు- 29 గ్రామాలు..

రాజధాని నిర్మాణం కోసం భూములిచ్చిన 29 గ్రామాలకు చెందిన వారికి బదులుగా కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్లతో కూడిన ఎల్పీఎస్ లేఅవుట్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పరుస్తామని పూలింగ్ సమయంలో ప్రభుత్వం హామీ ఇచ్చిన సంగతి విదితమే. ఈ వాగ్దానాన్ని నెరవేర్చేందుకు సీఆర్డీయే సదరు లేఅవుట్లను 12 జోన్లుగా విభజించింది. అయితే ఇలా చేసేటప్పుడు ఆయా గ్రామాలను కాకుండా ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కల్పనలో భాగంగా రాజధానిలో ఏర్పాటు చేసే సీవరేజ్ లైన్ల లెవెల్స్‌ను పరిగణనలోకి తీసుకుంది. ఫలితంగా.. చాలా గ్రామాల లేఅవుట్లు ఏదో ఒక జోన్‌లో పూర్తిగా రాకుండా, వాటిల్లోని కొన్ని ప్లాట్లు ఒక జోన్‌లో, మరి కొన్ని ఇంకొక జోన్ పరిధిలోకి వచ్చాయి. ఉదాహరణకు.. అనంతవరం లేఅవుట్‌లోని ప్లాట్లు జోన్-1, 2, 4, 5ల్లో రాగా, శాఖమూరుకు చెందినవి 1, 2, 3, 9లలో ఉన్నాయి. కాగా.. 12 జోన్లలో 8 (ఉండవల్లి), 11 (పెనుమాక)లకు టెండర్లు పిలిచే విషయాన్ని సీఆర్డీయే ప్రస్తుతానికి పక్కన పెట్టింది. ల్యాండ్ పూలింగ్‌ను వ్యతిరేకిస్తూ, ఆ విధానంలో తమ భూములను రాజధానికి ఇచ్చేందుకు ఆయా గ్రామాల్లోని మెజారిటీ రైతులు నిరాకరిస్తుండడం ఇందుకు కారణం.

రూ.10 వేల కోట్లు ఇవ్వనున్న 'హడ్కో'

మొత్తం 12లో 8, 11ని మినహాయించి, మిగిలిన 10 జోన్లను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పరచేందుకు మొత్తం సుమారు రూ.14,000- రూ.15,000 కోట్ల వ్యయమవుతుందని సీఆర్డీయే అంచనా వేసినట్లు తెలుస్తోంది. ఈ నిధుల కోసం 'హడ్కో'ను ఈ సంస్థ ఆశ్రయించగా రూ.10,000 కోట్ల వరకూ రుణంగా ఇచ్చేందుకు అంగీకరించింది. దీంతో ఒకపక్క మిగిలిన దాదాపు రూ.5,000 కోట్ల సమీకరణకు మార్గాలను అన్వేషిస్తూనే, మరొకపక్క మంజూరైన హడ్కో రుణంతో ఒకదాని వెంబడి ఒక జోన్ అభివృద్ధికి సీఆర్డీయే టెండర్లను పిలుస్తోంది. ఇప్పటికి జోన్-1 (అనంతవరం, నెక్కల్లు, శాఖమూరు లేఅవుట్లలో కొంతకొంత భాగం- అన్నీ కలిపి 2144.40 ఎకరాలు)కు రూ.632.90 కోట్లతోనూ, జోన్-2 (నేలపాడు, శాఖమూరు, నెక్కల్లు, తుళ్లూరు, అనంతవరంలలో కొంత భాగం- మొత్తం 2085.49 ఎకరాలు)కు రూ.698.21 కోట్లతోనూ బిడ్లను ఆహ్వానిస్తూ నోటిఫికేషన్లు విడుదల చేసింది. ఇదే కోవలో.. నేడో రేపో జోన్-3 (మొత్తం 2138.99 ఎకరాలు)కు కూడా టెండర్లను పిలవనుంది. మిగిలిన 7 జోన్లకు సంబంధించిన బిడ్లను రానున్న కొద్ది నెలల్లో పిలిచేందుకు వీలుగా అధికారులు అంచనాలను రూపొందించే పనిలో నిమగ్నమై ఉన్నారు. నిధుల లభ్యతనుబట్టి వీటి టెండర్లను పిలుస్తారని తెలుస్తోంది.

ఏమేం వసతులు కల్పిస్తారంటే..

ఈ నిధులతో ఎల్పీఎస్ లేఅవుట్లలో అత్యాధునిక రహదారులు, మురుగుకాల్వలు, నీటి సరఫరా, ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, విద్యుత్తు, ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ, పునరుపయోగానికి ఉద్దేశించిన నీరు ఇత్యాది వాటికి సంబంధించిన వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. అమరావతి బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్ లో భాగంగా జలవనరులు, పచ్చదనం పెంపొందిస్తారు. ఎంపికైన సంస్థలు ఈ పను లను ఈపీసీ (ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్) విధానంలో చేయడమే కాకుండా ఆయా మౌలిక వసతులను ఏడేళ్లపాటు నిర్వహించాల్సి ఉంటుంది.

నిర్మాణ పద్ధతులపై అవగాహన

● అర్బన్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ ఆటోమేషన్‌పై శిక్షణ

● హాజరైన దేశ, విదేశాల నిపుణులు



సీఆర్డీయే అధికారులనుద్దేశించి ప్రసంగిస్తున్న డాక్టర్ స్పైరోస్

ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధానిలో నిర్మాణ కార్యకలాపాలు ఊపందుకుంటున్న తరుణంలో 'అర్బన్ ఇంజినీరింగ్, కన్ స్ట్రక్షన్ ఆటోమేషన్ అండ్ సస్టెయినబిలిటీ' అంశంపై విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం వర్క్‌షాపు నిర్వహించారు. దేశ, విదేశాలకు చెందిన నిపుణులు పాల్గొని, ఆయా అంశాల గురించి వివరించారు. సీఆర్డీయే, అమృత యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోడరన్ ప్రికాస్ట్ కన్‌స్ట్రక్షన్, సీస్మిక్ డిజైన్స్ ఫర్ రెసిలియెంట్ ప్రికాస్ట్ కన్‌స్ట్రక్షన్స్ అనే అంశంపై డాక్టర్ స్పైరోస్ ట్సోకంటాస్, డిజాస్టర్ రిసిలియెంట్ సిటీస్‌పై డాక్టర్ టి.ఎం.శ్రీవల్స కొలత్యార్ వివరించారు. ప్రికాస్టింగ్ విధానంలో ప్రత్యేక డిజైన్‌కాన్సెప్ట్, హైరైజ్ ఆఫీస్ భవనాలు, ఆస్ట్రేలియా ప్రిక్యాస్టింగ్ విధానం, ప్రికాస్ట్ బీమ్, రోబోటిక్ షట్టరింగ్ టెక్నాలజీ, ఆటోమేటెడ్ కాంక్రీట్ స్ట్రక్చర్ డబుల్‌వాల్, ఆటోమేటెడ్ వైర్‌మెష్ వెల్డింగ్, అఫర్డబుల్ హౌసింగ్ తదితర అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజెప్పారు. దేశ, విదేశాల్లోని వివిధ ప్రాంతాల్లో అనుసరించే నిర్మాణ విధానాలు, టెక్నాలజీ గురించి వివరించారు. బిల్డింగ్ ఇన్ఫర్మేషన్‌మోడల్ (బీఐఎం)ను ఉపయోగించే జరిపే నిర్మాణాల గురించి జి.భాను, జియో టెక్నికల్ ఇంజినీరింగ్‌లో సస్టెయినబిలిటీ అనే అంశంపై డాక్టర్ అనిల్‌కుమార్‌శర్మ తెలిపారు. రిమోట్ సెన్సింగ్ అండ్ జీఐఎస్ అప్లికేషన్స్ ఫర్ అర్బన్‌ప్లానింగ్‌పై డాక్టర్ ఎ.శ్రీనివాసరెడ్డి, స్మార్ట్ సిటీల్లో హరిత నివాస వాతావరణం అనే అంశంపై పి.స్వాతి, స్మార్ట్ సిటీల్లో మోటారురహిత రవాణాపై డాక్టర్ టి.ఎం.రాహుల్ వివరించారు. ఈ వర్క్‌షాపు సమన్వయకర్తలుగా అమృత యూనివర్సిటీ డైరెక్టర్ (ఎఫ్అండ్ఎ) భూలక్ష్మీ సత్యసాయి, సీఆర్డీయే జాయింట్ డైరెక్టర్ (హెచ్ఆర్) ఎస్.శర్మద వ్యవహరించారు. సీఆర్డీయే ఇంజినీరింగ్, ప్లానింగ్, అర్బన్ ఇన్‌ఫ్రా సర్వీసెస్, ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్టేషన్ హౌస్‌బిల్డింగ్ అధికారులతోపాటు అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ)కి చెందిన అధికారులు కూడా ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు.

అమెరికాలో తెలుగు విద్యార్థులకు సహకరిస్తాం

నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహన కృష్ణ



సదస్సులో మాట్లాడుతున్న నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ

మేడికొండూరు: విద్య, ఉపాధి కోసం అమెరికా వచ్చే తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అన్ని విధాలా తమ వంతు సహకారం అందిస్తామని నాట్స్ అధ్యక్షుడు మన్నవ మోహనకృష్ణ చెప్పారు. మేడికొండూరు మండలంలోని పేరేచర్ల ఎన్ఆర్ఐ ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్నత విద్య-ఉపాధి అవకాశాలపై శనివారం ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మోహనకృష్ణ మాట్లాడుతూ ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లాలనుకుకే విద్యార్థులు సరైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇప్పటి వరకు నాట్స్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు అనేక విధాలుగా సహకారం అందించామని తెలిపారు. భవిష్యత్‌లోను కొనసాగిస్తామని చెప్పారు. సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ వైవిఎస్ఎస్వి ప్రసాదరావు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్య పూర్తి చేసినవిద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను పాటించాలని కోరారు. నాట్స్ ప్రతినిధులను కళాశాల యాజమాన్యం దుశ్శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీహరిరావు, ఏవో బండారు సీతారామయ్య, ప్రొఫెసర్ కె.బాబూరావు తదితరులతో పాటు వివిధ శాఖల అధిపతులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీని అవమానించిన ఘనత వైఎస్‌దే

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి



మాట్లాడుతున్న గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్

విజయవాడ: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై జగన్ అనుచిత వాఖ్యలను రాజకియాలకు అతీతంగా అన్ని పార్టీలు ఖండించాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొట్టిపాటి రామకృష్ణ వరప్రసాద్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గొట్టిపాటి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం నుంచి మాజీ ప్రధాని దివంగత పీవీ నరసింహారావును పార్లమెంట్ స్థానానికి ఏకగ్రీవం చేసిన ఘనత టీడీపీదైతే ఆయనపై చెప్పులు వేయించిన ఘనుడు వైఎస్ అని విమర్శించారు. నంద్యాల సభలో ముఖ్యమంత్రిపై వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి చేసిన వాఖ్యలను సుమోటోగా తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. చిరుమామిళ్ల సుర్యనారాయణ ప్రసాద్, లుక్కా సాయిరాం గౌడ్, శాఖమూరి పూర్ణ చంద్రరావు, కొంగర సాయి, నందమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రహదారుల అభివృద్ధికి రూ.4వేల కోట్ల ప్రతిపాదనలు

● ఆర్అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు

సత్తెనపల్లి: రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి రూ.4 వేల కోట్లు కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. పట్టణంలోని ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవేల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రెండేళ్లకు గాను రూ.94 వేల కోట్ల నిధులను మంజూరు చేయబోతున్నట్లు సంబంధిత కేంద్ర మంత్రి ప్రకటించినట్లు మంత్రి తెలిపారు. నిధులు మంజూరు కాగానే రాష్ట్రంలో ప్రాధాన్యత క్రమంలో రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. రోడ్ల అభివృద్ధికి సంబంధించి 13 జిల్లాల ఆర్అండ్‌బి ఎస్ఈల



నుంచి వివరాలు సేకరించామన్నారు. విశాఖ భూముల కుంభకోణ విషయంలో సిట్ నిజాయితీగా వ్యవహరిస్తుందన్నారు. భూముల కుంభకోణ ఆరోపణలు రుజువైతే చట్టం తనపని తాను చేసుకుపోతుందన్నారు. విచారణలో వాస్తవాలు బయటపడితే మంత్రి అయినా, ఎమ్మెల్యే అయినా చర్యలకు ఒకటేనన్నారు. పేరేచర్ల నుంచి కొండమోడు వరకు కూడా రోడ్డును అభివృద్ధి చేస్తామని తెలిపారు.



ఆయుర్వేద వైద్యం

త్రాగేవారికి తెలియకుండానే మద్యం మాన్పించబడును. కీళ్ళనొప్పులు, సయాటికా, మోకాళ్ళ నొప్పులు మొ॥ వాటికి సంప్ర: మాతృశ్రీ ఆయుర్వేద నిలయం, ఫోన్: 9000597725

RK-916

ఆరోగ్యం

నేనున్నాను

విద్యార్థుల సమస్యలు, నత్తి, గుండెదడ, మానసిక ఒత్తిడి, నిద్రలేమి, వ్యసనాలు, ప్రేమ, సెక్స్, ఎయిడ్స్, ఫోబియా సమస్యల పరిష్కారానికి సంప్ర॥ డా॥పులి శ్రీనివాసులు, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, శ్రీ మైండ్‌కేర్, గుంటూరు. 9440853277.

AJG-400459

జ్యోతిష్యం

శ్రీ దుర్గామల్లేశ్వర జ్యోతిష్యాలయం : కుటుంబ, వివాహ, వ్యాపార, విద్య, ఉద్యోగ, యడబాట్లకు యేలినాటి శనిద్రుష్టులు కుజ, రాహు కేతు, బుధ, గురు, శుక్ర, జాతక లగ్న గోచార అన్ని గ్రహ సమస్యలకు తావీదులో యంత్ర కవచం ఇవ్వబడును. 3 నెలల్లో పరిష్కార మార్గం, షుగరు, నరాల నొప్పులకు మందు ఇవ్వబడును. ఫీజు లేదు. సాదు సాంబశివరావు, సిద్ధాంతి, ఐటిఐ కాలేజి దగ్గర, ప్రగడకోటయ్యనగర్, 7వ లైను, తెనాలి. ఫోన్ : 9396221372

AJG-387414

ఓం శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం, జ్యోతిష్యరత్నం పండిట్ శ్రీ దుర్గా ప్రసాద్ శాస్త్రి గారు హస్తరేఖ ప్రావిణ్యులు దుర్గాదేవి ఉపాసకులు భక్తుల కోరిక పైన గుంటూరు నగరంలో వచ్చి ఉన్నారు. మీ జాతకం కుండలి హస్తరేఖలు జన్మ పత్రిక మీ ఫోటో చూసి మీ జీవిత భవిష్యత్ శాస్వతంగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్, వ్యాపారంలో లాభనష్టాలు, కుటుంబ, ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా స్త్రీ పురుషుల ప్రేమ వివాహం, మానసిక అశాంతి, ఆర్థిక ఇబ్బంది, భార్యభర్తల గొడవలు, లగ్నం సంతానం లేని వారికి, గృహ వాస్తు, శత్రుబాధలు మొ॥ ఎటువంటి సమస్యలకైన దుర్గాదేవి పూజలు చేసి పరిష్కారం చూపబడును. సంప్ర॥ ఉ.9.00 నుండి సా.7.00PM వరకు శివా అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.7, బ్యాంక్ ఆఫ్ బరోడా వెనుక లైను, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్ : 9010376163

AJG-387798

మీ జాతకంలో దోషం ఉన్నదా? మీరు ఏ పని చేసినా కలిసి రావడం లేదా? ఎటువంటి మొండి సమస్యలకైనా శ్రీ దుర్గాదేవి పూజ, హోమం ద్వారా శాశ్వత పరిష్కారం చూపబడును. సంప్ర॥ పండిట్ S.V. శంకరరావు శాస్త్రి, అమరావతి రోడ్, పాత SBI బ్యాంక్ ఎదురు వీధి (సుందరయ్య బిల్డింగ్) P.S. నగర్, ఒకటవ లైన్, గుంటూరు, సెల్: 9866282252

AJO-395264

యాత్రా స్పెషల్

కావేరి పుష్కర యాత్ర

కాణిపాకం, అరుణాచలం, శ్రీరంగం, మధురై, తిరుచందూరు, రామేశ్వరం, తంజావూరు, కంచి మొ॥ 15 యాత్రలు. సంప్ర॥ కె. శ్రీనివాసరావు, నరసరావుపేట. ఫోన్ : 9885597182

AJG-387559

అమ్మకము

గుంటూరు LIC కాలనీ రెండవ లైను వెనుక 292 గజాలు ఇల్లు మరియు ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9032661199, 9640583421

AJG-400308

కొల్లూరులోని 180లోతు X 90 వెడల్పు గల మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్న మోడరన్ రైస్ మిల్ & ఖాళీ స్థలం కలిపి 40 సెంట్లు అమ్మబడును. స్థలం డెవలప్‌మెంట్‌కు మిల్లు విడిగా గాని అమ్మబడును. సంప్ర॥ 8500513758

AJG-387498

ఓంకార్ ఆటో ఫైనాన్స్, ఆటోనగర్, కేబాయ్ హోటల్ ప్రక్కన 2వ క్రాస్ మంగళగిరి, గుంటూరు. అప్పి పాసింజర్ ఆటోలు 2010, 2011, 2012, 2013, 2014, 2015, 2016 మోడల్స్ గల ఆటోలు అమ్మకం. 99495 58181, 93999 65213

AJB-392231

బాయ్స్ హాస్టల్ అమ్మకం

గుంటూరు, బృందావన్‌గార్డెన్స్, 4వ లైను, మెయిన్‌రోడ్ అన్ని వసతులతో కూడిన బాయ్స్ హాస్టల్ అమ్మకానికి కలదు. ఫోన్ : 8125533534, 9948235663

AJG-387953

SHOPS FOR SALE

నరసరావుపేటలోని మార్కెట్ దగ్గరలో శ్రీ కృష్ణ చిత్రాలయ థియేటర్ ప్రక్కన గల షాపింగ్ మాల్ నందు జ్యూయలర్స్, రెడిమేడ్, షూమార్ట్, సూపర్ బజార్, బేకరీలు మరియు ఇతర బిజినెస్ ఆఫీసులకు అనుకూలమైన షాపులు అమ్మకమునకు కలవు. మీ పెట్టుబడికి నిరంతర ఆదాయం. సంప్రదించండి. 9030363553

AJG-387558

వెహికల్ ఫర్ సేల్

కార్లు అమ్మదలచిన/ కొనదలచిన వారు సంప్ర॥ శ్రీ కనకదుర్గా కార్ బజార్, VSR కాలేజి ప్రక్కన, తెనాలి. టాటా సఫారీ VX 2008, GX 2009, టాటా ఇండిగో 2012 LX ECS, 2010 CS, 2009 CS LX, 2008 CL LX, ఇండికా 2005, 2008 DLS, 2009 DLS, 2011 LS CR4, వర్ణ 2007 SX, 2006, Alto 800 2013, 2009 Alto LXI 2011 షిఫ్ట్ డిజైర్, 2009 షిఫ్ట్ LDI, 2002 Zendi Fourd ఫియాస్టా, SX 2007, 2006, Acent హోండాయ్ 2006 DLS, 2002 Zen Petrol VXI, Hondai Elantra 2005, మారుతి 800 2007 A/c, ఇన్నోవా 2009 G4, ఫైనాన్స్ సౌకర్యం కలదు. సెల్ : 8919340904, 7989020400

AJG-387496

రియల్ ఎస్టేట్

22 సెంట్ల భూమి, 104 ఎర్రచందనం మొక్కలు, పట్టాదార్ పాస్‌బుక్, 24గం॥ సెక్యూరిటీ, పూర్తి డ్రిప్ ఇరిగేషన్, 10సం॥ మెయింటెనెన్స్ కేవలం 6,00,000/- మాత్రమే. కనిగిరి. సంప్ర॥ 7901055867

AJG-387970

గుంటూరు సిటి, గోరంట్లలోని, అంజలి, కల్పతరువు, భవానీ, మధురనగర్, లాం, చలపతి, GPR పెదకాకాని, కొత్తబైపాస్, ప్లాట్లు అ/కొ, సంప్ర॥ 9492770739, 9014826262.(జనచైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత).

AJG-387757

స్థలం కావలెను

అమరావతి రాజధానికి దగ్గరలో 40 అడుగుల రోడ్డు మార్గం కలిగిన 1 ఎకరం నుండి 20 ఎకరాల పొలములు అమ్మదలచిన. డైరెక్ట్ పార్టీ మరియు మీడియేటర్లు. సంప్ర॥ 8367244499

RK-931

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

ఇల్లు, గోడౌన్స్, ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్లు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577

RK-933

PLOTS FOR SALE

గుంటూరు, చిలకలూరిపేట రోడ్డు NH-5 ప్రక్కన కెకెఆర్ సాయినివ్య థియేటర్ దగ్గరలో, 196 చ॥గ॥ల స్థలం అమ్మకానికి కలదు. సంప్ర॥ 9885645828

AJG-387976

గుంటూరు కార్పొరేషన్ పరిధిలో గోరంట్ల అమరావతి మెయిన్‌రోడ్ దగ్గరగా 800చ॥గ॥ స్థలం అమ్మకం గాని / డెవలప్‌మెంట్ గాని ఇవ్వబడును మరియు 400చ॥గ॥ స్థలం అమ్మబడును. ఫోన్ : 8142355107

AJG-400465

గుంటూరు సిటీ, అమరావతిరోడ్, ఆంజనేయ స్వామి గుడి దగ్గర, ఆంజనేయపేట 3/2, 140 గజాల ఖాళీ స్థలం అమ్మబడును. గజం రూ. 30,000/- సంప్ర॥ ఫోన్ : 7732087242

AJG-387969

గుంటూరు-చిలకలూరిపేట, కాటూరి మెడికల్ కాలేజీ ఎదురు, గుంటూరు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర 2009లో పంచాయితీ అప్రూవల్ పొందిన 133చ॥గ॥ ప్లాట్లు 2 లక్షలకే & 200చ॥గ॥ ప్లాట్లు 3 లక్షలకే. సంప్ర॥ 9492553405

NAM-285

డ్యూప్లెక్స్ విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్ CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్శిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సెస్ రోడ్‌ని అనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. సంప్ర : 77949 91455

AJB-1713

బిల్డింగ్ అమ్మకము

గుంటూరు నగరంపాలెం మెయిన్ రోడ్డులో అపోలో మెడికల్ షాపు 107చ॥గ॥ రెండు అంతస్థుల బిల్డింగ్ అమ్మకం కలదు. సంప్ర॥ 9490115167, 7993693001

AJG-387016

ఇల్లు అమ్మకం

సత్తెనపల్లిలోని పాలవెంకాయమ్మ బజారు నందు డోర్ నెంబరు (4-2-96) మరియు (20x70) అడుగులు గల ఇల్లు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 9441770106

AJG-380871

గుంటూరు నల్లచెరువు 23/3 లైన్ 100గ॥ దక్షిణం 2BHK ఇండివిద్యూవల్ ఫుల్ ఫినిష్డ్ డాబా అమ్మబడును. 49L, 10AM to 1PM. సెల్ : 8125778385

AJG-387022

గుంటూరు, పండరీపురం 6వ లైనులో పడమర ఫేస్ 171 చ॥గ॥ ఇండివిద్యువల్ 2BHK ఇల్లు అమ్మకానికి కలదు సంప్ర॥ ఫోన్ : 9866115987

AJG-387965

పొలం అమ్మకము

నరసరావుపేట మండలం కేశానుపల్లి గ్రామంలో 75 సెంట్ల మాగాణి పొలం కాలువ, లిఫ్ట్‌కి దగ్గరలో అమ్మకమునకు కలదు. సంప్రదించండి. ఫోన్ : 9030887435

AJG-387765

గుంటూరు జిల్లా, ఈపూరు మండలం, ఆరేపల్లి ముప్పాళ్ళ మేజర్ కాలువ దగ్గరలో రెండు పంటలు పండే మాగాణి పొలం అర ఎకరం అమ్మబడును. సంప్ర॥ 9985327769, 9492747785

AJG-387561

FLATS FOR SALE

2BHK flats ready for sale & Occupation at Sai Nagar, Dwarakangar, Pedapalakaloor, Pedakakani by Satya Constructions. Contact : 9393363145, 9393363149

KC-862

గుంటూరు JKC రోడ్డులో RTO ఆఫీసుకు దగ్గర, 2BHK (913sft) & 3BHK (1350sft) Flats Ready to Occupy అమ్మకానికి కలవు. సంప్ర॥ 9440052033, 9248046075

AJG-387918

గుంటూరు, JKC రోడ్డులో RTO ఆఫీసుకి దగ్గర, శిల్పారామం ఎదురుగా 1370sft, 3BHK, Full finished Flats అమ్మకానికి కలవు. సంప్ర॥ 8790474748, 8309844809

AJG-387919

రూ.17 లక్షలకే, రాజధాని పరిధి, గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్స్, 12 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. సంప్ర॥ 9110371855

AJG-387376

శ్రావణమాస మహా ఆఫర్ భారి డిస్కౌంట్ : New 2BHK, 3BHK, 4BHK Duplex Flats గేటెడ్ కమ్యూనిటీ సుగుణ రియల్ఎస్టేట్, సంప్ర॥ 9490594855

AJG-387021

అమరావతిరోడ్డు, ఇన్నర్ రింగ్ రోడ్డు, ప్రక్కన శ్రీ లలిత హోమ్స్ నందు 3BHK Flats, 1600sft అమ్మకానికి కలవు. ఆసక్తి గలవారు సంప్ర॥ 9000004383

AJG-387383

గుంటూరు, అమరావతిరోడ్డు, హిమనినగర్ 5వ లైనులో నవీన స్కూలు గ్రౌండ్ దగ్గర, గ్రూప్ హౌస్ ఫుల్ ఫినిష్డ్ 1BHK Flats 600sft, 650sft ఒక ఫ్లాట్‌కి 33 గజాలు మరియు బైక్ పార్కింగ్ సౌకర్యం. సంప్ర॥ 9160487789, 7901009169

AJG-387390

స్థలం అమ్మకము

చెరుకుపల్లి మండలం పొన్నపల్లి గ్రామం ఎ॥12.40 సెంట్లు మాగాణి భూమి 4 బోర్లు, 2 రహదారులు, క్లియర్ టైటిల్ 3 పంటలకు అనువైనది అమ్మకం. సెల్ : 9000378478

AJG-400405

తెనాలి పినపాడు డొంకరోడ్డు ఆనుకొని (40అ॥ రోడ్) పడమట ఫేస్ కలిగిన 63 సెంట్ల పొలం, VSR & NVR కాలేజీ కొత్తవంతెన వద్ద 100గ॥ ప్లాట్ అమ్మకం. (మెరక చుట్టూ కాంపౌండ్ వాల్ కలదు) సెల్ : 8143787876

AJG-400402

గుంటూరు సిటిలోని చౌత్రాసెంటర్‌లో, రామాలయం దగ్గర నూకవారి వీధిలో శ్రీ సత్యసాయి ఐడిల్ స్కూల్ ఎదురు తూర్పు ఫేసింగ్ 220 గజాలు (30X66) అమ్మకానికి కలదు. సంప్ర॥ 9290144299, 8328030353

AJG-387017

అద్దెకు

3BHK Fully Furnished flat, 2nd Floor, 107 Seshadri block, Sriharinivas, Amaravathi road, Opp : I.D. Hospital, Ph : 9848090108

AJG-387974

3BHK, flat No. 102, 1st floor, Brindavan towers, Opp : Police Quarters, Vidyanagar 2nd line, Contact : 9440937536

AJG-387975

గుంటూరు, బృందావన్ గార్డెన్స్ 3వ లైన్, శ్రీ వెంకటేశ అపార్ట్‌మెంట్ నందు, 2BHK ప్లాటు, (1450sft) కార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. సంప్ర॥ ఫోన్ : 9397600336

AJG-387967

గుంటూరు, బ్రాడీపేట 6/13, లైనులో, 2BHK, 3BHK, పోర్షన్‌లు అద్దెకు కలవు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9848354587

AJG-387968

గుంటూరు సిటి నందు విద్యానగర్ 3/10 M.G. Value Home 3Bed Room No. 401 Flat అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8897952113, 9490724063

AJG-387018

A.T. అగ్రహారం 7వ లైను చివర నూతనంగా నిర్మించబడిన 3 అంతస్థుల భవనంలో 1వ మరియు 2వ ఫ్లోర్‌లో (2BHK) నార్త్ ఫేసింగ్ అద్దెకు కలదు. ఫోన్ : 9866260557

AJG-387935

తెనాలి ఐతానగర్ NSS కళ్యాణ మండపం దగ్గరలో ఇండివిద్యువల్ హౌస్ 1st ఫ్లోర్, 2nd ఫ్లోర్ లో 2BHK ఫ్లాట్లు అద్దెకు కలవు. 9291902240.

AJG-400401

కమర్షియల్

గుంటూరు, అమరావతిరోడ్డు, మెయిన్‌రోడ్ I.D. హాస్పటల్ ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ 3000sft హోటల్స్, రెస్టారెంట్స్‌కు అనుకూలమైన బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్ర॥ 9866684838, 8099355549

AJG-387940

గుంటూరు అమరావతిరోడ్డు భారత్‌పేట 1వ లైను మానసక్లీనిక్ ప్రక్క బిల్డింగ్ నందు 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్ (each 1000sft) కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 8790247403, 9701220603

AJG-387949

గుంటూరు, సంగడిగుంట, రెడ్లబజారు, డి.నెం.19/675, 7 రూమ్స్ కలిగిన గోడౌన్ ఒక్కొక్కటి (32x17)+పంచ(100x15) అ॥లు. సంప్ర॥ 9440257903, 9440207933

AJG-387754

తెనాలి మార్కెట్ ఏరియా గాడిబావి సెంటర్ దగ్గర 4 షాపులు & డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. సెల్ : 9346690470

AJG-387463

గుంటూరు-అమరావతి రోడ్, రామా బిల్డింగ్స్‌కు దగ్గరలో మెయిన్‌రోడ్‌పై తూర్పు ఫేసింగ్ షాపులు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 7799363645, 9440308961

AJG-387296

గుంటూరు ఏటుకూరురోడ్డు, వెంకటేశ్వర వేబ్రిడ్జి ప్రక్కన నవత ట్రాన్స్‌పోర్టు రోడ్డు ఉత్తర ఫేస్ బిల్డింగ్ 1వ ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర॥ 9885512395, 9885596171

AJG-387957

2 BHK House For Rent 1650 Sq.ft. Venkata Ramana Colony, NGO Colony Road, GUNTUR. Cell : 82478 53833

AJO-395173

లీజుకు

ప్రకాశంజిల్లా గిద్దలూరులో నంద్యాల-ఒంగోలు హైవే ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన న్యూ ప్రవీణ్ హోటల్ కలదు. ఇందులో 10 డబుల్ రూములు, 11 సింగిల్ రూములు, 4 ఎసి రూములు, 2 ఎసి సూట్ రూములు, కాన్ఫిడెన్స్ హాల్, డైనింగ్ హాలు, వంటరూము, పూర్తి వంట సామాగ్రి కలవు. ప్రతి రూముకు ఎసి, టివి, బెడ్స్, ఫర్నిచర్స్, ఫ్యాన్లు, అటాచ్డ్ బాత్‌రూమ్స్ సదుపాయం కలదు. నీటి బోరు, 30 కార్లు పెట్టుకొనే పార్కింగ్, 2 షాపులు వసతులు గల హోటల్ 2సం॥ లీజుకు ఇవ్వబడును. సెల్ : 94400 65345, 98489 82188

AJO-372442

ప్యాకర్స్ & మూవర్స్

Sri Surya Packers & Movers : మీ యొక్క ఇంటి సామాన్లు జాగ్రత్తగా చేరవేయుటలో నమ్మకమైన సంస్థ. అడ్రస్ : అరండల్‌పేట 10/3, ఫోన్ : 9951392013, 9951391812

AJG-387779

బిజినెస్ ఆఫర్

గణేష్ నాగ కుటీర పరిశ్రమ: 23వేల పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడి సరుకు మేమే ఇస్తాము తయారు అయినవి మేము కొంటాం. గుంటూరు. అగ్రిమెంట్ కలదు. 9505688898

AJG-387756

లీకేజీ సమస్యలా?

బాత్‌రూమ్ లీకేజి గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892

AJG-387753

సర్వీసెస్

రొయ్యలు,చేపలు ఆరోగ్యవంతమైన పెరుగుదలకు కావలసిన అన్ని పోషక విలువలు కలిగిన "మల్లిఖార్జున గ్రోత్ ప్రమోటర్" కొరకు సంప్ర : డి.పాపారావు సెల్ : 94419 54675 ఇది 33 సం. కృషి ఫలితం.

AJB-392453

దోమలున్నాయా !

ఫైబర్ మెష్ (ఇంపోర్టెడ్), ఎస్.ఎస్. మెస్, అల్యూమినియం మెష్ డోర్స్ మరియు విండోస్‌కు అమర్చబడును. (దోమలకు గుడ్‌బై చెప్పండి) సంప్ర॥ స్వాతి ఇంటీరియర్స్, ఫోన్ : 9676685700, 9652222786

AJG-387904

బిల్డింగ్ డిమాలిషన్

పాత బిల్డింగ్స్, పాత పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, గోడౌన్స్ డిమాలిష్ చేయబడును. పాత దరవాజులు, కిటికీలు, పాత ఐరాన్ రేకులు, సిమెంట్ రేకులు, పాత కలప కొనబడును. సెల్లర్స్ తీయబడును. SK. వలి. 98494 81424, 8074677449

SAAA-201

ఎగ్‌డోనర్ కావలెను

28 సం.లలోపు పిల్లలు కలిగిన స్త్రీలు IVF ఎగ్‌డోనర్ గా కావలెను. కమ్మ దంపతులు మాత్రమే. 80వేలు వరకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్ : 70937 93174

AJB-398553

మ్యారేజ్ సర్వీసెస్

రాధాకృష్ణ మ్యారేజ్ లైన్స్, 22 సం॥ అనుభవం వున్న సంస్థ కమ్మవారికి మాత్రమే. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. తెనాలి. నాగళ్ళ రాధాకృష్ణ చౌదరి, సెల్ :9347635086. nagallarkm@gmail.com

AJG-387500

కళ్యాణ వైభోగమే.. అమరావతి మ్యారేజి బ్యూరో అనుభవజ్ఞులచే నడుపబడుచున్నది. కమ్మ, కాపు, రెడ్డి కులములకు దేశ, విదేశీ సంబంధములు కలవు. గుజ్జనగుండ్ల సెంటర్, గుంటూరు. సంప్ర॥ 8185999190

AJG-387805

వధువు కావలెను

వైశ్యాస్, 51 సం॥, బిజినెస్, పిల్లలు లేరు. వైశ్యాస్‌లకు ప్రాధాన్యత, మధ్యవర్తులతో సంబంధము లేకుండా అర్జంటుగా సంప్రదించగలరు. సంప్ర॥ 8309382789

AJG-380872

మిగతా 19వ పేజీలో...



నేస్తమా.. సమస్తమా..!

పేద, ధనిక భేదం చూడనిది... కులం, మతం తారతమ్యాలు లేనిది బంధుత్వం కన్నా బలమైనది స్నేహం. అమ్మ ఆలన, నాన్న పాలన, ప్రేమ కలగలిసిన స్నేహమాధుర్యం చవి చూడని వారు లోకాన ఎవరూ ఉండరు. కొవ్వొత్తి ఉంటే మనం ఉండే గది కాంతివంతమవుతుంది. మంచి స్నేహితుడు మన పక్కన ఉంటే యావత్ విశ్వంలోని వెలుగే మన సొంతమవుతుంది. నీకు అన్నీ ఉన్నప్పుడే కాదు.. ఏమీ లేనప్పుడు తోడుగా ఉండేవాడే నిజమైన స్నేహితుడు. మన కష్టాల్లో, సుఖాల్లో సర్వకాల సర్వావస్థల్లో నేనున్నాని నిండుగ పలికే స్నేహితుడుంటే సమస్తం మన వెంట ఉన్నట్లే.. నేడు ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రజ్యోతి అందిస్తున్న కథనం మీకోసం..



ఇదీ నేపథ్యం

గ్రీటింగ్స్ కార్డులు ముద్రించే సంస్థ హాల్‌మార్క్ స్థాపకుడు జోయ్స్ సి.హాల్ ఫ్రెండ్‌షిప్ డే కాన్సెప్ట్‌ను 1919లో ప్రతిపాదించారు. ఏటా ఆగస్ట్ నెల మొదటి ఆదివారాన్ని స్నేహితుల దినోత్సవంగా నిర్వహించేలా చేయాలని అమెరికా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల్లో స్నేహ భావాన్ని పెంపొందింపచేయాలనే లక్ష్యంతో అమెరికన్ కాంగ్రెస్ 1935లో ఈ ప్రతిపాదనను బలపర్చింది. నాటి నుంచి ఇతర దేశాలకు స్నేహితుల దినోత్సవం విస్తరించి ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. మన దేశంలోనూ ఆగస్ట్ మొదటి ఆదివారాన్ని స్నేహితులందరూ ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారు.

ప్రపంచ మేధావులేమన్నారో తెలుసా...

1. ఇచ్చింది మరచిపోవడం..పుచ్చుకున్నది జ్ఞాపకం ఉంచుకున్నవాడే అసలైన స్నేహితుడు - మహాత్మాగాంధీ
2. విశ్వాసం లేకుండా స్నేహం ఉండదు - గౌతమ బుద్ధుడు
3. శత్రువు ఒక్కడైనా ఎక్కువే.. మిత్రులు ఎంత మంది ఉన్నా తక్కువే -- వివేకానందుడు
4. స్నేహం పాతదైనకొద్దీ బాగుంటుంది - చింగ్‌చౌ
5. మనిషికి అవసరంలో ఆదుకున్న మిత్రుడి కన్నా ప్రియమైనది ఏదీ ఉండదు - గురునానక్
6. మీ కష్టకాలంలో మీ మిత్రుడు ఎవరో తెలుస్తుంది - మహాత్మాగాంధీ
7. చెడ్డ మిత్రుల కన్నా మిత్రుడు లేకపోవడమే నయం - మార్టిన్ లూథర్ కింగ్
8. నీ తప్పులను నీ ముందు నిజాయితీగా ఉంచేవాడే నీకు నిజమైన స్నేహితుడు - బెంజిమన్ ఫ్రాంక్లిన్

దోస్త్.. మేరా దోస్త్!

- స్నేహితుడి ఆరోగ్యం మెరుగుపడాలని మొక్కు
- గుంటూరు నుంచి తిరుమలకు పాదయాత్ర
- ముగ్గురు మిత్రుల ముచ్చటైన కథ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: స్నేహాని కన్నా... లోకాన లేదు మిన్న... వంటి గేయాలను ఇటువంటి స్నేహితులను ఉద్దేశించే కవులు రాశారేమో.. ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు రక్తసంబంధీకులు కూడా ముందుకురాని ఈ రోజుల్లో ఒక మిత్రుడి కోసం అతని స్నేహితులు పరితపించిన తీరు ఇతరులకు ఆదర్శనీయంగా నిలుస్తుంది. స్నేహమంటే సినిమాలకు, షికార్లకు వెళ్లేందుకు... లేదా సరదాగా గడిపేందుకే పరిమితం కాదని వీరు చాటారు. కన్నబిడ్డల కోసమో, కని పెంచిన వారికోసమో దేవునికి మొక్కుకోవడం వంటి సంఘటనలే ప్రస్తుతం అరుదుగా కనిపిస్తుంటాయి. అలాంటిది అనారోగ్యం పాలైన స్నేహితుడు ఆరోగ్యం కుదుట పడాలని కోరుకుంటూ ఆ మిత్రులు తిరుమల వెంకటేశ్వరస్వామికి మొక్కుకొని గుంటూరు నుంచి పాదయాత్ర చేసిన ఒక నాటి కథ ఇది. అయితే ఈ ముగ్గురు మిత్రులు కూడా క్రౌర్యానికి ప్రతీకగా నిలిచే శాఖలో పనిచేస్తూ ఖాకీదుస్తులు ధరించేవారే కావడం విశేషం! ఖాకీ మాటున దాగి ఉన్న మంచితనాన్ని చాటుకున్నారు.

ప్రస్తుతం వినుకొండ సీఐగా పని చేస్తున్న జి.శ్రీనివాసరావు ఏడేళ్ల క్రితం గుండెకు సంబంధించిన వ్యాధికి గురయ్యారు. అదే సమయంలో ఆయన పక్కనే ఉన్న మిత్రులు ప్రస్తుతం అరండల్‌పేట సీఐగా పనిచేస్తున్న ఏవీ శివప్రసాద్ (అప్పట్లో వేమూరు ఎస్ఐ), ప్రస్తుతం ఒంగోలు ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న నాదెండ్ల తిరుపతయ్య (అప్పట్లో గుంటూరు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ)లు వెంటనే శ్రీనివాసరావును గుంటూరులోని లలిత సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు పరీక్షలు నిర్వహించి పరిస్థితి విషమించిందని, మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తీసుకువెళ్లాలని సూచించారు. అపస్మారక స్థితిలో ఉన్న శ్రీనివారావును అతని మిత్రులు అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని స్టార్ ఆసుపత్రికి తరలించారు. అక్కడికి తీసుకెళ్లే సమయంలో మిత్రుడు తిరిగి కోలుకుంటే అతనితోపాటు తాము కూడా తిరుమల వెంకటేశ్వరుని సన్నిధికి గుంటూరు నుంచి నడుచుకుంటూ వస్తామని మొక్కుకున్నారు. స్టార్ ఆసుపత్రిలో శ్రీనివాసరావుకు డాక్టర్ మన్నెం గోపిచంద్ చికిత్సలు నిర్వహించి ప్రాణాలు కాపాడారు. కొద్దిరోజుల్లోనే కోలుకుని తిరిగి విధులకు హాజరయ్యారు. స్నేహితుడి ఆరోగ్యం కుదుటపడడంతో మొక్కుతీర్చుకునేందుకు ఈ ముగ్గురు మిత్రులు గుంటూరులోని ఆంజనేయస్వామి విగ్రహం నుంచి అప్పట్లో పాదయాత్ర చేశారు. ప్రత్తిపాడు మీదుగా ఒంగోలు, నెల్లూరు మీదుగా వీరి పాదయాత్ర కొనసాగింది. సుమారు 400కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. ఇప్పటికీ ఈ ముగ్గురూ ఒకరంటే ఒకరికి ప్రాణం. వీరి స్నేహబంధం ఎల్లకాలం కొనసాగాలని ఆశిద్దాం!


పాదయాత్ర నిర్వహిస్తున్న శివప్రసాద్, తిరుపతయ్య, శ్రీనివాస్ (ఫైల్)

పేరుకు మిగులు విద్యుత్ రాష్ట్రమే అయినప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం సంస్థకు నష్టాలు తప్పటం లేదు. నష్టాల నివారణకు విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) తీసుకుంటున్న చర్యలేవీ కిందిస్థాయి అధికారులను ప్రభావితం చేయటం లేదు. ఫలితంగా ఒక్క గుంటూరు జిల్లాలోనే కేవలం ఒక్క నెలకు రూ.2.50 కోట్లపైగా నష్టం వాటిల్లుతోంది.

లాస్.. లాస్..!


పిడుగురాళ్ల - కారంపూడి 33 కేవీ లైన్‌కు అల్లుకున్న పిచ్చిచెట్లు

- జిల్లాలో విద్యుత్ నష్టం నెలకు రూ. 2.50 కోట్లు
- లైన్ నష్టాలను రైతులపై రుద్దుతున్నారు
- అనధికారిక లైన్ల ఊసే ఎత్తని వైనం
- క్షేత్రస్థాయిలో కొరవడిన పర్యవేక్షణ

పిడుగురాళ్ల: గుంటూరు జిల్లాలో రోజుకు సరాసరి 15.64 మిలియన్ యూనిట్ల విద్యుత్ అవసరం ఉన్నప్పటికీ, ప్రస్తుతం 11.63 మిలియన్ యూనిట్లు మాత్రమే వినియోగిస్తున్నారు. అంటే నెలకు జిల్లా మొత్తంగా సుమారు 399మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. మీటర్‌లలో నమోదవుతుంది మాత్రం 359 మిలియన్ యూనిట్లు మా త్రమే. మిగిలిన 40మిలియన్ యూనిట్లు లైన్ లాస్ కింద చూపిస్తూ ఉండగా, ఆ లెక్కన విద్యుత్ శాఖ ఒక్కొక్క నెల కు రూ.2.50 కోట్ల పైగా నష్టం చవిచూస్తున్నట్లు లెక్కలు చెప్తున్నాయి.

బాధ్యులెవరు?

విద్యుత్ నష్టాలకు సవాలక్ష కారణాలు కనిపిస్తున్నాయి. సామర్థ్యం కోల్పోయిన తీగలు, ట్రాన్స్‌ఫార్మర్స్, లోవోల్టేజ్ సమస్య ఇతర విద్యుత్ పంపిణీ నిర్వహణ లోపాలు నష్టానికి మూలకారణమని అధికారులు వాదిస్తుంటారు. ఇందులో కొంతమేర వాస్త వం ఉన్నప్పటికీ, దాగిన మరోకోణం కూడా కనిపిస్తుంది. అధిక శాతం అనధికార విద్యుత్ లైన్‌ల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పా టు వంటివి కూడా విద్యుత్ శాఖ నష్టానికి కారణాలుగా కనిపిస్తున్నాయి. వినియోగదారుడు కాళ్లు అరిగేలా తిరిగినప్పటికీ మీటర్లు బిగించలేని పరిస్థితి ఉండటం ఇందులో దాగిన మరొక కోణం.

వాళ్లే కనెక్షన్ ఇస్తారు

ఈమధ్యకాలంలో కారంపూడి మండలంలో విద్యుత్ శాఖలో జరిగిన ఒక భారీ వ్యవహారం బయటికి వచ్చింది. అక్కడ పనిచేస్తున్న ఒక ఉద్యోగి రైతుల వద్ద నుంచి భారీస్థాయిలో వసూలు చేసి అనధికార లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు బిగించాడు. ఇదంతా జరిగి కొన్ని నెలలు గడిచినా విషయం ఉన్నతాధికారులకు తె లి య ‌క పో వ డ ం గమనార్హం! ఈ విధమైన అనధికార వినియోగం వల్ల విద్యుత్‌శాఖ భారీగా నష్టాలు చవిచూడాల్సి వస్తోంది. ఇటువంటి వాళ్లను వదిలిపెట్టి సంస్థ ఎన్ని పొదుపు వారోత్సవాలు నిర్వహించినా ప్రయోజనం లేదు.

నిర్వహణాలోపం

నిర్వహణాలోపం కూడా విద్యుత్ సంస్థను నష్టాల ఊబిలో నెట్టేస్తోంది. అధికారుల చిన్న చిన్న నిర్లక్ష్యాలు విద్యుత్ నష్టాన్ని రెండంకెలకు (పది శాతం) తీసుకువెళ్తుంది. వాస్తవానికి విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్స్ కొంత విద్యుత్‌ను తీసుకుంటాయి. ఈక్రమంలో వాటికి అల్లుకున్న పిచ్చిమొక్కలు విద్యుత్‌ను ఊబిలోకి ఇంకింపచేస్తాయి. వర్షాకాలంలో ఈ విధమైన చెట్ల వల్ల ప్రాణహాని కూడా జరుగుతుంది. విద్యుత్ చాలకబలం (వోల్టేజ్)కి సరిపడ కొలతలు గల తీగలను వాడకపోవటం, విద్యుత్ నిరోధక బలం (రియాక్టివ్ పవర్) నియంత్రీకరణలేకపోవటం వల్ల హెచ్‌టీ, ఎన్‌టీ, విద్యుత్‌లైన్లు ఎక్కువగా భారీ నష్టాలకు కారణమవుతున్నాయి. ఒక విద్యుత్ స్థంభానికి ఒక పిచ్చిమొక్క తాకటం వలన ఏడాదికి పది మిలియన్ యూనిట్ల కరెంట్ వృథా అవుతుంది.

చర్యలు శూన్యం

ఈ విధమైన పరిస్థితి నివారించేందుకు అధికారులు ప్రతియేటా వేసవిలో తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ పెద్ద ప్రయోజనం ఉండటం లేదు. పీఎంఐ (ప్రీమాన్‌సూన్ ఇన్‌స్పెక్షన్) సరిగా జరిగితే పిచ్చిమొక్కలతో నిండిన విద్యుత్‌లైన్లు ఎందుకు ఉన్నాయన్నది ప్రధానప్రశ్న.

కమర్షియల్ నష్టాలు

అనధికారికంగా విద్యుత్ వాడకం, విద్యుత్ మీటర్లు సక్రమంగా పనిచేయకపోవటం, ఐఆర్‌డీఏ మీటర్ల మా ర్పిడిపై శ్రద్ధ చూపకపోవటం, రైతులచే కెపాసిటర్ బ్యాంకులు వినియోగించేలా చూడకపోవటం కమర్షియల్ నష్టానికి కారణమవుతున్నాయి. విద్యుత్ ఉపకేంద్రాలు చాలాచోట్ల కెపాసిటర్ బ్యాం కులు పనిచేయకపోవటం కనిపిస్తుంది. పల్లెల్లో పట్టపగలు వెలిగే విద్యుత్ దీపాలు, మంచి నీటి పథకాలకు సక్రమంగా మీటర్లు లేకపోవటం వంటివి కూడా విద్యుత్ సంస్థ నడ్డివిరుస్తున్నాయి. అధికారులు శ్రద్ధ పెడితే తప్ప సంస్థకు నెలనెలా వస్తున్న భారీ నష్టాలు తగ్గే పరిస్థితి కనపడటం లేదు.


కారంపూడి మండలం ఒప్పిచర్లలో పట్టపగలే వెలుగుతున్న వీధి దీపం

20 మంది హజ్ యాత్రికులకు ఆర్థికసాయం

- ఒక్కొక్కరికి రూ.లక్ష అందజేత
- నేడు పిడుగురాళ్లలో చెక్కుల పంపిణీ
- ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు



ఆంధ్రజ్యోతి, గుంటూరు : ముస్లిం మైనార్టీల సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తోందని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మైనారిటీల సంక్షేమానికి ఒకప్పుడు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5 కోట్లు మాత్రమే కేటాయింపులుంటే దానిని రూ.500 కోట్లకు పెంచిన ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. గుంటూరులోని తన కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం మసీదులు, షాదీఖానాలు, మదర్‌సాల నిర్మాణా లకు నిధులు, దుల్హన్ పథకం కింద పేద ముస్లింలకు రూ.50 వేలు ఆర్థికసాయంగా ఇస్తోందన్నారు. గత ఏడాది నియోజకవర్గంలో 8మంది పేద ముస్లింలకు రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించి హజ్ యాత్రకు పంపినట్లు తెలిపారు.

గురజాలలో ఈ ఏడాది 20 మందికి రూ.లక్ష చొప్పున మొత్తం రూ.20 లక్షలను అందిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం పిడుగురాళ్లలో జరిగే బహిరంగ సభలో లబ్ధిదారులకు పంపిణీ చేస్తామన్నారు.

బుగ్గవాగు రిజర్వాయర్ ఆధునికీకరణ పనులకు నెలన్నర వ్యవధిలో శ్రీకారం చుడతామని ఎమ్మెల్యే యరపతినేని తెలిపారు. రిజర్వాయర్ సామర్థ్యం 3.5 టీఎంసీలు కాగా పూడికతో కేవలం 1.5 టీఎంసీలు మాత్రమే నిల్వ అవుతున్నాయని చెప్పారు. దీనిని 5 టీఎంసీలకు పెంచడం ద్వారా గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని 11 లక్షల ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలమౌతుందన్నారు. పలు గ్రామ పంచాయతీలు, మునిసిపాలిటీలకు తాగునీరు అందుతుందని చెప్పారు. పల్నాడులో ముఖ్యంగా గురజాల నియోజకవర్గంలో ఖనిజ నిల్వలు అపారంగా ఉన్నాయని, వాటిని వినియోగించి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. 20 వేల ఎకరాల్లో అటవీ భూముల్లో ఉన్న ఖనిజ నిల్వలను డీనోటిఫై చేస్తే 15 సిమెంట్ ఫ్యాక్టరీలు స్థాపించి 25 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించ వచ్చన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా గురజాలకు సీఎం చంద్రబాబు 9 వేల గృహాలను మంజూరు చేశారని చెప్పారు.

జగన్‌కు నీతి, జాతి లేదు

సిగ్గు, శరం.. నీతి, జాతి లేని జగన్ ఎలా రాజకీయాల్లోకి వచ్చాడో తెలియదని యరపతినేని విమర్శించారు. నేర ప్రవృత్తి కలిగిన అతన్ని సభ్య సమాజం నుంచి వెలివేయాలన్నారు. జగన్ లాంటి నీచుల అరుపులకు తాము బెదిరేది లేదన్నారు. ముఖ్యమంత్రి పీఠం అటువంటివారికి కలగానే మిగిలిపోతుందని చెప్పారు. నంద్యాలలో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తుందని, ఈ గెలుపు రాబోయే 2019 సార్వత్రిక ఎన్నికలకు నాంది కాబోతోందన్నారు. తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకొని లక్షల కోట్లు సంపాదించిన జగన్ ఉన్నత విలువలతో రాజకీయ జీవితం గడుపుతున్న సీఎం చంద్రబాబుపై తూలనాడటం సభ్య సమాజాన్ని తలదించుకొనేలా చేశాడన్నారు. రౌడీయిజం చేద్దామనుకొన్న ఆయన తాత రాజారెడ్డి, 2009లో అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం పార్టీని ఖతం చేస్తానన్న తండ్రి రాజశేఖర్‌రెడ్డికి ఏమి గతి పట్టిందో జగన్‌కు కూడా అదే పడుతుందని హెచ్చరించారు.

ముగ్గురు మిత్రులు

- స్నేహబంధానికి చిరునామా
- ఉమ్మడి కుటుంబాన్ని తలపిస్తారు

దుర్గి: ఆ ముగ్గురిది అపూర్వ స్నేహబంధం.. 'స్నేహం రెండక్షరాల పద మధురం.. పూవల్లే నవ్వేను.. హిమవల్లె కురిసేను.. ఎగతాలికైనా బాధించదు.. ఒకసారి కూడా వంచించదు..' ఈ తీయని భావనలతో స్నేహానికే వన్నెతెచ్చారు. దుర్గి, మాచర్లలో విద్యాసంస్థలను నెలకొల్పి విద్యాకుసుమాలు పూయిస్తూ వేర్వేరు సామాజికవర్గాలకు చెందినప్పటికీ ఒకే ఇంట నివాసం ఉంటూ ఉమ్మడి కుటుంబాన్ని మరిపించారు. మూడు దశాబ్దాల క్రితం కంచరగుంటకు చెందిన వేముల వెంకటేశ్వర్లు, అదే గ్రామానికి చెందిన అరిగెల రామారావు, కారంపూడి మండలం పెదగార్లపాడుకు చెందిన బత్తుల వెంకటరెడ్డి.. ముగ్గురూ కలిసి దుర్గిలో శ్రీహర్ష పేరుతో కాన్వెంట్‌ను ప్రారంభించారు. వారి అకుంఠిత దీక్షాదక్షతలు విద్యారంగంలో అగ్రభాగాన నిలిపాయి. ప్రస్తుతం వారు దుర్గిలో శ్రీహర్ష పాఠశాలతోపాటు మాచర్లలో నాలుగు పాఠశాలలు, ఇంటర్, డిగ్రీ కళాశాలలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. ఏడు సంవత్సరాల పాటు ముగ్గురు స్నేహితుల కుటుంబాలు ఒకే ఇంట ఉండి ఉమ్మడి కుటుంబాన్ని మరిపించారు. విద్యాసంస్థలు వేర్వేరు ప్రాంతాల్లో నెలకొల్పడంతో విడివిడిగానే ఉంటున్నా పాఠశాల సెలవు దినాల్లో మళ్లీ ఉమ్మడిగానే ఒకేచోట ఉండడం వీరి మధ్య గల సాన్నిహిత్యానికి నిదర్శనం. పెట్టుబడులు, లాభనష్టాలు ఎప్పుడూ వీరి మధ్య కలతలు రేపలేదు. ఏ కుటుంబానికి ఎంత అవసరమైనా ఆర్థిక అవసరాలను తీర్చుకుంటుంటారు. ఈ విషయంలో ఏవిధమైన ప్రశ్నలు ఉదయించవు. వీరి సమష్టి కృషితో కేజీ నుంచి పీజీ దాకా విద్యాసంస్థలు నెలకొల్పి ఆదర్శ స్నేహితులుగా నిలిచారు. స్నేహం తోడుంటే ఏదైనా సాధించవచ్చనే నమ్మకం వారిది. అందుకే ఆ ముగ్గురి స్నేహబంధం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది.



త్యాగానికి మారుపేరు పోలీస్

- రూరల్ ఎస్పీ అప్పలనాయుడు
- కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

గుంటూరు : పోలీస్ అంటే అర్థం త్యాగమని, ఖాకీ యూనిఫామ్ వేసుకున్న తరువాత ఆదర్శవంతమైన వ్యక్తిగా మెలగాల్సి ఉంటుందని రూరల్ జిల్లా ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు సూచించారు. కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు శనివారం పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియామకపత్రాలు, గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రూరల్ జిల్లా పరిధిలో పురుష సివిల్ విభాగాల్లో 265మంది, ఏఆర్ విభాగంలో 82 మంది, సివిల్ మహిళా విభాగంలో 111 మంది, ఏఆర్ విభాగంలో 12 మంది వెరసి రూరల్ పరిధిలో 470 మంది కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారన్నారు. ఆయా కానిస్టేబుళ్లకు ఒంగోలు డీటీసీ, కర్నూలు డీటీసీ, శ్రీకాకుళం డీటీసీ, రాజమండ్రి డీటీసీ, 11వ బెటాలియన్‌లో శిక్షణకు పంపుతున్నట్లు తెలిపారు. శిక్షణ 9 నెలల పాటు ఉంటుందన్నారు. నేటి ఆధునిక పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానంపై కూడా పట్టు సాధించాలన్నారు. మంచి నడవడిక, అలవాట్లు అలవర్చుకోవాలన్నారు. ఇక నుంచి మనమంతా పోలీసు కుటుంబం అనే విధంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రామాంజనేయులు, సూరిబాబు, డీఎస్పీలు చుండూరి శ్రీనివాసరావు, సత్యనారాయణ, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు. అనంతరం ఆయా కానిస్టేబుల్ అభ్యర్థులు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన వాహనాల్లో తమకు కేటాయించిన శిక్షణ కేంద్రాలకు వెళ్లారు.


కానిస్టేబుళ్ల శిక్షణకు వెళుతున్నవారిని ఉద్దేశించి మాట్లాడుతున్న అప్పలనాయుడు

క్రమశిక్షణతో శిక్షణ పూర్తి చేయండి :అర్బన్ ఎస్పీ

కానిస్టేబుళ్ల శిక్షణకు వెళ్తున్న అభ్యర్థులు క్రమశిక్షణతో మెలగాలని అర్బన్ ఎస్పీ విజయరావు సూచించారు. కానిస్టేబుళ్లుగా ఎంపికైన అభ్యర్థులకు పోలీసు కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ సంద్భంగా అర్బన్ ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శిక్షణ సమయంలో జాగ్రత్తగా మెలగాలన్నారు. చట్టంపై అవగాహన కోసం న్యాయ నిపుణులు, పోలీసు అధికారులు ఇచ్చే సలహాలు సూచనలను పాటించాలన్నారు. దేశంలోనే ఏపీ పోలీస్‌కు మంచి పేరుందని, ఆ పేరును నిలిచేవిధంగా చూసుకోవాలన్నారు. అదనపు ఎస్పీ సాయికృష్ణ, డీఎస్పీలు కండే శ్రీనివాసులు, పాపారావు, మెహర్‌బాబు, దేవరకొండ ప్రసాద్, శ్రీనివాస్, ఆర్ఐలు, సీఐలు పాల్గొన్నారు.

బాధ ముంచుకొస్తుంది.. కన్నీళ్లు ఆగకుండా వచ్చేస్తుంటాయి. అంతలోనే ఓ ఆత్మీయ స్పర్శ భుజంపై మెల్లిగా తడుతుంది. ప్రేమతో మాట్లాడే ఆ నాలుగు మాటలతో.. బాధ సగం తగ్గిపోతుంది.

* * *

లంచ్ బెల్ మోగుతుంది. చెట్ల కింద అందరూ కూర్చొంటారు. గబగబా లంచ్‌బాక్సులు తెరుస్తారు. వాళ్లకు దూరంగా ఓ పిల్లోడు బాధ పడుతూ, ఒంటరిగా కూర్చొంటాడు. అటుగా చూసినా ఓ ఇద్దరు.. ఆ పిల్లోడిని గుంపులోకి తీసుకొస్తారు. ప్రేమగా గోరుముద్దలు పెడతారు. అంతే ఎక్కడలేని సంతోషం ఆ చిన్నోడి పెదాలపై వచ్చి చేరుతుంది.

* * *

జీవితం ఎటు పోతోందో తెలియదు. 'ఏం చేయాలనుకుంటున్నావు?' అని నాన్న రోజూ తిడుతుంటాడు. 'కెరీర్ సెట్ చేసుకో రా' అని అమ్మ మెల్లగా మందలిస్తుంది. ఆత్మీయులు 'నెక్స్ట్ ఏంటి?' అని అడుగుతుంటారు. సరిగా అప్పుడే ఓ చేయి.. ఆ వ్యక్తిని పట్టుకుని.. 'ఇదే నీ దారి! ఇదే నీ జీవితం! కష్టపడు, ఇష్టపడు.. సాధించు' అంటూ దిశానిర్దేశం చేస్తుంది.

* * *

అల్లరి.. ఆనందం.. అనుబంధం

అవసరాల్లో, ఆనందంలో.. ఎప్పుడూ చేయి వీడని స్నేహితులారా! మీ కోసం మళ్లీ వచ్చేసింది.. ఓ పుట్టినరోజు! ఒక పండుగ రోజు! ఏ భేద భావం లేని మనసైన మిత్రుల 'మైత్రీ దినోత్సవం'... ఫ్రెండ్‌షిప్ డే!



జీవితంలో మిత్రులనూ, శత్రువులనూ గుర్తించడం నేర్చుకోవాలి. లేదంటే.. సమస్యల్లో చిక్కుకోవాల్సిందే. కొందరు పైకి గంభీరంగా కనిపించినా అవసరానికి ఆదుకుంటారు. ఇంకొందరు వెన్నంటే ఉంటారు, రాసుకు పూసుకు తిరుగుతారు. కానీ అవసరం వస్తే.. తప్పించుకు తిరుగుతారు. మరికొందరు.. ఆత్మీయ స్నేహితుల మధ్య చిచ్చు పెట్టి, వారిని విడదీయాలని చూస్తుంటారు. అందుకే 'స్నేహితులు తమ మధ్య అపార్థాలు రాకుండా చూసుకుంటూనే.. శత్రువుల వల్ల అనర్థాలు కలగకుండా జాగ్రత్త పడాలి'.


"కలిసిమెలిసి ఉండగలగడం, ఒకరి కోసం ఒకరు పోరాడగలగడం, అవసరమైనపుడు తీరిక లేదనో, అలసిపోయాననో అనకుండా, ఆపదలో ఆదుకోవడం - స్నేహంలో ముఖ్య లక్షణాలు."

ఐక్యరాజ్య సమితి మాజీ ప్రధాన కార్యదర్శి కోఫీ అన్నన్ భార్య నానే అన్నన్ 1998లో 'ఫ్రెండిషిప్ డే'గౌరవార్థం 'విన్నీ ద పూ' అనే కార్టూన్ క్యారెక్టర్‌ని ప్రపంచపు స్నేహదూతగా (ఫ్రెండ్‌షిప్ డే అంబాసిడర్)గా ప్రకటించారు.


2011లో ఐక్యరాజ్య సమితి జూలై 30వ తేదీని 'అంతర్జాతీయ మైత్రీ దినోత్సవంగా అధికారకంగా ప్రకటించింది. అయినా, మన దేశంతో పాటు, మరికొన్ని దేశాలు మాత్రం ఆగస్టు మొదటి ఆదివారాన్ని 'ఫ్రెండ్‌షిప్ డే'గా జరుపుకొంటున్నాయి.

స్నేహితుల దినోత్సవం' పుట్టింది అమెరికాలో.. 1935లో అయినా.. స్నేహం పుట్టుక మాత్రం మనిషి పుట్టుకంత ప్రాచీనమైంది.

స్నేహమంటే పాత పరిచయం కాదు. ఎప్పుడూ వీడని అనుబంధం.'



చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

సూక్తి

వందమంది స్నేహితులు ఉండక్కర్లేదు...
వంద సమస్యలు వచ్చినా అండగా ఉండే స్నేహితుడు ఒకరు ఉంటే చాలు!

నవ్వుల్ నవ్వుల్

సోని : నాన్నా! శిఖరాగ్ర సమావేశాల్లో అంతా శిఖరాలపై కూర్చొని మాట్లాడుకుంటారా? పడిపోరా మరి?
మిస్టర్ మేధావి : అప్పుడు అక్కడ చదును చేస్తారు రా!
సోని : అవునా!

* * *

పార్థు : నాకు వంద రూపాయలు దొరికాయోచ్!
సోము : ఆ వంద నాదే రా!
పార్థు : నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు.
సోము : అవునా! నా వంద కింద పడినప్పుడు రెండు ముక్కలైనట్లు ఉంది.
పార్థు : !!!!!!!!!!!!!

చెప్పగలరా?

పాతికలో ఉన్నాను, కానీ రతికలో లేను
పావులో ఉన్నాను కానీ, పాకలో లేను
రంగంలో ఉన్నాను కానీ, గంగలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. హవానం ▸ ....
2. స్వాతంగ ▸ ....
3. కిపల్ల ▸ ....

పదాలు గుర్తించండి

buddy caring forever friends laughter
listen love share together trust

f	r	i	e	n	d	s	k	f	l	n	s
o	t	o	g	e	t	h	e	r	u	s	n
r	o	m	r	w	a	a	b	v	y	u	i
e	g	j	l	l	t	r	u	s	t	r	e
v	h	m	u	r	t	e	v	f	w	q	b
e	b	v	t	e	h	j	n	r	e	p	u
r	p	o	l	h	c	b	n	l	d	i	d
l	i	s	n	y	a	u	c	o	z	z	d
p	r	e	w	n	r	d	m	v	v	c	y
l	o	y	e	l	i	s	t	e	n	s	s
b	e	c	z	i	n	s	h	a	m	u	l
t	t	l	a	u	g	h	t	e	r	n	e

a cupcake for the teacher

జవాబులు

జంతర్‌మంతర్ : 1. వాహనం 2. స్వాగతం 3. పల్లకి
చెప్పగలరా? : పావురం

What was the time taken by car..

QUANTITATIVE APTITUDE

Direction (1-5) : What approximate value should come in place of the question mark (?) in the following questions? (You are not ex-pected to calculate the exact value.)

1. 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
(1) 415 (2) 435 (3) 485 (4) 205 (5) 465

2. 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
(1) 512 (2) 664 (3) 774 (4) 744 (5) 894


3. $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899} = ?$
(1) 55 (2) 56 (3) 48 (4) 52 (5) 45

4. $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9) = ?$
(1) 2015 (2) 1112 (3) 1965 (4) 1895 (5) 1785

5. $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
(1) 42 (2) 59 (3) 48 (4) 33 (5) 53

Direction (6-10): Study the following line graph and table carefully and answer the given questions.

Line graph shows the speed of two Cars P and Q in five different days and table shows the distance covered by two Cars in five different days.



Distance travelled in kms.		
Days	**P**	**Q**
Mon	100	200
Tues	140	120
Wed	150	160
Thur	120	180
Fri	90	180

6. How much time did Car P take to complete its journey on Friday?
(1) 1 hr (2) 3 hrs (3) 5 hrs (4) 2 hrs
(5) None of these

7. What was the time taken by Car Q on Wednesday?
(1) 16 hrs (2) 15 hrs (3) 19 hrs (4) 17 hrs
(5) None of these

8. What was the average time taken by Car P in all the five days?
(1) 10 hrs (2) 21 hrs (3) 15 hrs (4) 12 hrs
(5) None of these

9. What was the average distance travelled by Car P and Q on Thursday?
(1) 120 km (2) 180 km (3) 300 km (4) 150 km
(5) None of these

10. What was the difference between time taken by Car Q on Wednesday and Car P on Friday?
(1) 30 hrs (2) 11 hrs (3) 6 hrs (4) 12 hrs
(5) None of these

Direction (11-15) : What should come in place of the question mark (?) in the following number series ?

11. 16 37 75 140 ? 416
(1) 240 (2) 247 (3) 250 (4) 230 (5) 220

12. 50 44 52 80 134 220 ?
(1) 344 (2) 264 (3) 256 (4) 244 (5) 324

13. 1115 608 355 229 166.5 ?
(1) 134.50 (2) 135 (3) 135.30
(4) 135.75 (5) None of these

14. 220 219 223 196 212 (?)
(1) 138 (2) 87 (3) 127 (4) 327
(5) None of these

15. 62 74 98 134 182 ?
(1) 232 (2) 233 (3) 222 (4) 223
(5) None of these

16. Ramesh sells 56 litre milk and water mixture, where ratio between milk and water is 5 : 2. He replaces 21 litre milk and water are mixture with a milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2, then he pours the newly formed mixture completely in a container that contains some water and honey mixture, where ratio between water and honey is $a : b$. If the final ratio between milk, water and honey is 17 : 9 : 4, then what is the value of $a : b$?
(1) 7 : 2 (2) 1 : 1 (3) 3 : 2 (4) 3 : 1
(5) None of these

17. Javed and Bipin started a business in partnership investing ₹ 30,000 and ₹ 25,000 respectively. After five months, Deepak joined them with ₹ 12,000. If Bipin's share in total profit is ₹ 15,000 at the end of 10 months from the starting of the business, then find the share of Deepak in profit.
(1) ₹ 3500 (2) ₹ 3600 (3) ₹ 4200 (4) ₹ 4500
(5) None of these

18. A tank of capacity 60 litres has two inlets(of same capacity) and one outlet pipes . When all the three are opened together, it takes 8 min to fill the cistern. If the outlet flow rate is increased 1.5 times, the tank is never filled. Find the minimum flow rate of the outlet for this to happen.
(1) $\frac{45}{4}$ litres/min (2) 15 litres/min
(3) 12 litres/min (4) 16 litres/min
(5) $\frac{27}{2}$ litres/min



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

Hints & Solutions

(1-5) :

1. (4) 34.95% of 499.99 – 20.24% of 1599 + ? = 59.99
$\Rightarrow \frac{35}{100} \times 500 - \frac{20}{100} \times 1600 + ? \approx 60$
$\Rightarrow 175 - 320 + ? = 60$
$\Rightarrow ? = 320 + 60 - 175 = 205$

2. (4) 7839.03 ÷ 6.99% of 879.9 + 618.14 = ?
$\Rightarrow ? = 7839 \div \frac{7}{100} \times 880 + 618$
$= 7839 \times \frac{100}{880 \times 7} + 618$
$= 127.25 + 618 = 745.25 \approx 744$

3. (5) $\sqrt{2499} \times \sqrt{730} \div \sqrt{899}$
$\approx 50 \times 27 \div 30 = 45$

4. (2) $\frac{1}{7}(6785.2 \div 9.999 \times 9.5 + 8967.89 \div 9)$
$\approx \frac{1}{7}(6785 \div 10 \times 10 + 8968 \div 9)$
$= \frac{1}{7}(6785 + 996.44)$
$= \frac{1}{7} \times 7781.44 = 1111.63 \approx 1112$

5. (5) $\sqrt[3]{5831} \times 39.86 + \sqrt{15129} + 22022.2 \div 11 = ?^2$
$\Rightarrow ?^2 \approx 18 \times 40 + 123 + 22022 \div 11$
$\Rightarrow ?^2 = 720 + 123 + 2002$
$\Rightarrow ?^2 = 2845 = 53.33 \approx 53$

(6-10) :

6. (3) Required time $= \frac{90}{18} = 5$ hrs.

7. (1) Required time $= \frac{160}{10} = 16$ hrs.

8. (2) Required average
$= \frac{\frac{100}{5} + \frac{140}{7} + \frac{150}{3} + \frac{120}{12} + \frac{90}{18}}{5}$
$= \frac{20 + 20 + 50 + 10 + 5}{5} = \frac{105}{5} = 21$ hrs.

9. (4) Required average
$= \frac{120 + 180}{2} = \frac{300}{2} = 150$ km

10. (2) Required difference
$= \frac{160}{10} - \frac{90}{18} = 16 - 5 = 11$ hrs.

(11-15) :

11. (2) The number series is :
16 37 75 140 **247** 416
+21 +38 +65 +107 +169
+17 +27 +42 +62
+10 +15 +20

12. (1) The number series is :
$1^3 + 7^2 = 50$
$2^3 + 6^2 = 44$
$3^3 + 5^2 = 52$
$4^3 + 4^2 = 80$
$5^3 + 3^2 = 134$
$6^3 + 2^2 = 220$
$7^3 + 1^2 = \mathbf{344}$

13. (4) The number series is :
1115 608 355 229 166.5 **135.75**
–507 –253 –126 –62.5 –30.75
+254 +127 +63.5 +31.75

14. (2) The number series is :
$220 + (1)^3 = 219$
$219 + (2)^3 = 223$
$223 + (-3)^3 = 196$
$196 + (4)^3 = 212$
$212 + (-5)^3 = \mathbf{87}$

15. (5) The number series is :
62 + 12 = 74
74 + (12 × 2) = 98
98 + (12 × 3) = 134
134 + (12 × 4) = 182
182 + (12 × 5) = **242**

16. (2) Ramesh sells 56 litre milk and water mixture, where milk: water = 5 : 2.
∴ Amount of milk = 40 litre & water = 16 litre
He replaces 21 litre milk and water mixture.
Amount of milk removed = 15 litre & water removed = 6 litre.
New amount of milk = (40 – 15) = 25 litre
New amount of water = (16 – 6) = 10 litre
He adds milk, water and honey mixture in the ratio of 3 : 2 : 2 (21 litre).
Amount of milk added = 9 litre
Amount of water added = 6 litre
Amount of honey added = 6 litre
New amount of milk, water and honey are respectively 34 litre, 16 litre, 6 litre.
It is poured in a container that contains some water honey mixture where water: honey = $a : b$.
Then we can say, the container initially contains ak litre & bk litre of water & honey respectively.
So, 34 : (16 + ak): (6 + bk) = 17 : 9 : 4 = 34 : 18 : 8
$\Rightarrow ak$ = 2 litre & bk = 2 litre
$\Rightarrow a : b = 1 : 1$

17. (2) Ratio of share in profit = 3000 × 10 : 25000 × 10 : 12000 × 5
Total amount $= \frac{61}{25} \times 15000 = ₹\ 36600$
Share of Deepak in profit $= \frac{6}{61} \times 36600$
= ₹ 3600

18. (2) Given, tank of capacity 60 litres has two inlets and one outlet.
Let the flow rate of inlet be 'a' litres/min and flow rate of outlet be 'b' litres/min
Now, when all the three are opened together, it takes 8 min to fill the cistern.
$\Rightarrow 8(2a - b) = 60$
$\Rightarrow 2a - b = \frac{15}{2}$ ....(i)
Given, if the outlet flow rate is increased 1.5 times, the tank is never filled.
Thus, the flow rate of outlet becomes greater than the inlet.
$\Rightarrow 1.5\ b \geq 2\ a$
$\Rightarrow b \geq \frac{4a}{3}$
Thus, minimum $b = \frac{4a}{3}$
Substituting in equation (i)
$\Rightarrow 2a - \frac{4a}{3} = \frac{15}{2}$
$\Rightarrow \frac{2a}{3} = \frac{15}{2}$
$\Rightarrow a = \frac{45}{4}$ litres/min
$= 4 \times \frac{45}{12} = 15$ litres/min
Thus, $b = \frac{4a}{3}$

ఉద్యోగాలు

హెచ్ఎఎల్

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్)- **గ్రాడ్యుయేట్ ఇంజనీర్ అప్రెంటిస్‌షిప్ & డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్‌షిప్** కోసం దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ విభాగాలు: ఏరోనాటికల్/ ఏరోస్పేస్ / కెమికల్/ సివిల్/ కంప్యూటర్ ఇంజనీరింగ్/ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ / ఇన్ఫర్మేషన్ & ఇంజనీరింగ్/ ఐటి/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రికల్ & కమ్యూనికేషన్/ ఏవియోనిక్స్/ ఎలక్ట్రానిక్స్& టెలి కమ్యూనికేషన్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ టెలికమ్యూనికేషన్) /మెకానికల్/ ఇండస్ట్రియల్/ ఇండస్ట్రియల్ ప్రొడక్షన్/ ప్రొడక్షన్ / మెటలర్జీ & మెటీరియల్ సైన్స్/ ఫౌండ్రీ టెక్నాలజీ
అర్హత: సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.
డిప్లొమా టెక్నీషియన్స్ అప్రెంటిస్ విభాగాలు: ఏరోనాటికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/సివిల్/ కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ /ఇన్ఫర్మేషన్ సైన్స్ & ఇంజనీ రింగ్/ కమర్షియల్ ప్రాక్టీస్ / మెటలర్జీ ఇంజనీరింగ్
అర్హత: ఇంజనీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణత + ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: http://115.254.50.170/tti

ఎంజిఎన్ఆర్ఇజిఎ

మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ (ఎంజిఎన్ఆర్ఇజిఎ) పథకం కోసం కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.
మొత్తం ఖాళీలు: 77
పోస్టుల వారీ ఖాళీలు: జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్ 69, అకౌంట్ అసిస్టెంట్ 8
అర్హత: డిప్లొమా/ గ్రాడ్యుయేషన్/ ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
వయసు: 21 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం(నెలకు): జూనియర్ టెక్నికల్ అసిస్టెంట్‌కు రూ.8,000, అకౌంట్ అసిస్టెంట్‌కు రూ.13,000
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
వెబ్‌సైట్: dungarpur.rajasthan.gov.in

రైల్‌టెల్ కార్పొరేషన్

రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 50
పోస్టులు: ప్రాజెక్ట్ డైరెక్టర్/ ఎంటర్‌ప్రైజ్ ఆర్కిటెక్ట్ 2, సీనియర్ ఆర్కిటెక్ట్(ఒఎస్/ సర్వర్/ హార్డ్‌వేర్) 2, సీనియర్ ఆర్కిటెక్ట్ 1 (డేటాబేస్ అడ్మిన్), సీనియర్ ఇఆర్‌పి టెక్నో ఫంక్షనల్ (ఒరాకిల్) 1, టెక్నికల్ లీడ్(శాప్/ డాట్‌నెట్/ ఆండ్రాయిడ్ అప్లికేషన్స్/ జావా డెవలపర్/ నెట్ వర్క్ బ్యాండ్ విడ్త్) 14, టెక్నికల్ కన్సల్టెంట్ 25, ఆఫీస్ అడ్మిన్ (కో ఆర్డినేటర్ /ట్రైనింగ్ మేనేజర్) 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంసిఎ/ బిసిఎ
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 22, 2017
వెబ్‌సైట్: www.railtelindia.com

అడ్మిషన్స్

గీతం యూనివర్సిటీ



గీతం యూనివర్సిటీ-స్కూల్ ఆఫ్ నర్సింగ్ బిఎస్సీ (నర్సింగ్) కోర్సులో ప్రవేశం కోసం నిర్వహించే **'గీతం నర్సింగ్ అడ్మిషన్ టెస్ట్ (జినాట్)- 2017'**కు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సుకు ఇటీవలే ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు లభించింది.
సీట్ల సంఖ్య: 100
అర్హత: 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ (బైపిసి) లేదా ఇంటర్మీడియెట్ ఒకేషనల్ నర్సింగ్ కోర్సు.
జినాట్-2017 పరీక్ష తేదీ: ఆగస్టు 28, 2017
దరఖాస్తు ఫీజు: రూ.300
దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 14, 2017
వెబ్‌సైట్: www.gitam.edu

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పాక్ ఆపద్ధర్మ ప్రధానిగా అబ్బాసీ

పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా పెట్రోలియం, సహజ వనరుల శాఖ మాజీ మంత్రి షహీద్ ఖాకన్ అబ్బాసీ జూలై 29న నియమితులయ్యారు. ప్రధానమంత్రి నవాజ్ షరీఫ్ మోసం, అవినీతికి పాల్పడ్డారని ఆ దేశ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఫలితంగా అతడిపై అనర్హత వేటు పడింది. పనామా పత్రాల కుంభకోణం వ్యవహారంలో షరీఫ్‌తోపాటు కుటుంబ సభ్యులపై దాఖలైన వ్యాజ్యానికి సంబంధించి అయిదుగురు సభ్యుల ధర్మాసనం ఈ తీర్పు వెలువ రించింది. తదుపరి ప్రధానిగా షరీఫ్ తమ్ముడు, పంజాబ్ రాష్ట్ర ముఖ్యమంత్రి షెహనాజ్ షరీఫ్ బాధ్యతలు చేపట్టనున్నారు. 45 రోజుల పాటు అబ్బాసీ తాత్కాలిక ప్రధానిగా పనిచేస్తారు.

టిబెట్‌లో ఎక్స్‌ప్రెస్ మార్గం ప్రారంభం

ప్రపంచంలోనే ఎత్తయిన పీఠభూమి టిబెట్‌లో చైనా ఎక్స్‌ప్రెస్ రహదారిని ప్రారంభించింది. కింఘై ప్రావిన్స్‌లోని గాంగ్వా కౌంటీని పుష నగరంతో కలుపుతూ దీన్ని నిర్మించారు. 634.8 కి.మీ. పొడవైన ఈ మార్గం నిర్మాణానికి 25.6 వేల కోట్లను చైనా ఖర్చు చేసింది. సగటున 4 వేల మీటర్ల ఎత్తులో ఈ రహదారి ఉంటుంది. రహదారిలో 36 శాతం మంచునేల పెర్మాఫ్రాస్ట్‌పై నిర్మించారు. ఈ మార్గం ద్వారా యుషు, షినింగ్‌ల మధ్య ప్రయాణ సమయం 8 గంటలకు తగ్గింది.

చైనా గోడ కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గం

గ్రేట్ వాల్ ఆఫ్ చైనా కింద హైస్పీడ్ సొరంగ రైలు మార్గాన్ని చైనా నిర్మించనుంది. 2022 శీతాకాల ఒలింపిక్స్‌కు ఆతిథ్యమివ్వనున్న బీజింగ్, ఝూంగ్ జియాకు నగరాలను అనుసంధానించేందుకు ఈ ప్రాజెక్టు చేపట్టింది. ఇందులో భాగంగా మహాకుడ్యానికి చెందిన బాడలింగ్ భాగం కింద 12 కి.మీ. పొడవైన సొరంగాన్ని తవ్వనున్నారు. గోడ కిందే 102 మీటర్ల లోతున 36 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో రైల్వే స్టేషన్‌ను నిర్మించనున్నారు. ఈ మార్గంలో గంటకు 350 కి.మీ. వేగంతో రైళ్లు ప్రయాణించనున్నాయి.

చైనా చేతికి శ్రీలంక రేవు

వ్యూహాత్మక హంబంటోటా రేవులో 70 శాతం వాటాను చైనాకు విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయం తీసుకొంది. ఈ మేరకు 110 కోట్ల డాలర్ల ఒప్పందంపై జూలై 29న శ్రీలంక నౌకాయాన మంత్రి మహింద సమరసింఘే, కొలంబోలో చైనా రాయబారి జియాన్ లియాంగ్‌లు సంతకం చేశారు. నష్టాల్లో ఉన్న ఈ రేవును చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని చైనా మర్చంట్ పోర్ట్ హోల్డింగ్స్‌కు అప్పగిస్తారు. 99 ఏళ్ల పాటు ఈ లీజు ఒప్పందం కొనసాగుతుంది. ఈ ఒప్పందంపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరాన్ అధ్యక్షుడిగా రోహానీ ప్రమాణం



ఇరాన్ అధ్యక్షుడిగా హసన్ రోహానీ ఆగస్టు 3న ప్రమాణ స్వీకారం చేశారు. రోహానీ 2013లో మొదటిసారి అధ్యక్షుడయ్యారు. 2015 అణు ఒప్పందం విషయంలో, ప్రపంచ దేశాల ఆంక్షల తొలగింపులో ఈయన కీలక పాత్ర పోషించారు. 2017 మేలో జరిగిన ఎన్నికల్లో రోహానీ 57 శాతం ఓట్లు సాధించి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.

లష్కరే కమాండర్ దుజానా హతం

లష్కరే తోయిబా టాప్ కమాండర్ అబు దుజానాను ఆగస్టు 1న భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పాకిస్థాన్ జాతీయుడైన దుజానాను, అతని అనుచరుడు ఆరిఫ్ నబీదార్‌ను భద్రతా బలగాలు హతమార్చాయి. దుజానా దక్షిణ కశ్మీర్‌లో లష్కరే తోయిబా చీఫ్ కమాండర్, ఏ+++ హోదా ఉగ్రవాది. 2013లో అబు ఖాసీం మరణించాక దుజానా లష్కరే టాప్ కమాండర్‌గా ఉన్నాడు.

క్రీడలు

హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేత వెటెల్

ఫెరారీ డ్రైవర్ సెబాస్టియన్ వెటెల్ హంగేరియన్ గ్రాండ్‌ప్రి విజేతగా నిలిచాడు. ఈ విజయంతో వెటెల్ ఎఫ్ 1 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో తన ఆధిక్యాన్ని 14 పాయింట్లకు పెంచుకున్నాడు. జూలై 30న బుడాపెస్ట్‌లో జరిగిన రేసులో వెటెల్ మొదటి స్థానంలో, ఫెరారీకే చెందిన రైకోనెన్ రెండో స్థానంలో నిలిచాడు.

2024 ఒలింపిక్స్‌కు పారిస్ ఆతిథ్యం

2024 ఒలింపిక్స్‌కు ఫ్రాన్స్ రాజధాని పారిస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ ఏడాది సెప్టెంబరు 13న పెరూలోని లిమాలో జరిగే సమావేశంలో 2024కి పారిస్, 2028కి లాస్ ఏంజిల్స్‌ను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐఒసి) ప్రకటిస్తుంది. 2020 ఒలింపిక్స్‌కు టోక్యో ఆతిథ్యం ఇవ్వనుంది. 2024 ఒలింపిక్స్‌కు పారిస్, లాస్ ఏంజిల్స్ పోటీ పడగా, 1924లో తొలిసారి ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇచ్చి వందేళ్లవుతున్న సందర్భంగా పారిస్‌కు అవకాశం ఇచ్చారు. వింటర్ ఒలింపిక్స్ 2022లో బీజింగ్‌లో జరుగుతాయి.


అవార్డులు

ఆచార్య కృష్ణకు జాతీయ ప్రతిభా అవార్డు

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో 'సెంటర్ ఫర్ ఎర్త్ అండ్ స్పేస్ సైన్సెస్'లో ఆచార్యుడిగా పనిచేస్తున్న కె.ఎస్.కృష్ణ ప్రతిష్ఠాత్మకమైన జాతీయ ప్రతిభా అవార్డును అందుకొన్నారు. భూశాస్త్ర మంత్రిత్వ శాఖ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జూలై 27న ఈ అవార్డును అందజేశారు. ఈ సంవత్సరం జియో సైన్స్ అండ్ టెక్నాలజీ రంగం నుంచి డా.కె.ఎస్ కృష్ణ ఎంపికయ్యారు. 1984లో గోవాలోని సముద్ర అధ్యయన జాతీయ సంస్థలో శాస్త్రవేత్తగా చేరి, ముఖ్య శాస్త్రవేత్త స్థాయికి ఎదిగిన ఆయన హెచ్‌సియు ఆహ్వానం మేరకు ఇటీవలే ఆచార్యుడిగా చేరారు. ఎన్ఐఓలో చేసిన పరిశోధనలకు కృష్ణ ప్రతిభా అవార్డుకు ఎంపికయ్యారు.

సైన్స్ అండ్ టెక్నాలజీ

ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష



ఉత్తర కొరియా నెల రోజుల్లో రెండోసారి ఖండాంతర క్షిపణిని పరీక్షించింది. 2017 జూలై 28న 'హ్వాసాంగ్-14' అనే క్షిపణిని ప్రయోగించింది. ఉత్తర కొరియా నాయకుడు కిమ్ జోంగ్ ఉన్ దీన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ క్షిపణి 3724.9 కిలోమీటర్ల ఎత్తుకు చేరి 998 కి.మీ. ప్రయాణించింది. తూర్పు తీరానికి చేరువలో సముద్రంలో పడిపోయింది. దీని పరిధి 10 వేల కి.మీ. ఉత్తర కొరియా, రష్యా, ఇరాన్‌లపై ఆంక్షలు విధిస్తూ అమెరికా సెనెట్ ఒక తీర్మానం చేసిన మరుసటి రోజే కొరియా ఈ పరీక్షలను జరిపింది. 750 కిలోల వార్ హెడ్‌తో ఈ క్షిపణి న్యూయార్క్, వాషింగ్టన్ నగరాలను చేరగలదు.

తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'

భారత్ తొలి మానవ రహిత యుద్ధ ట్యాంక్ 'మంత్ర'ను రూపొందించింది. చెన్నై సమీపంలోని అవడిలోని ట్యాంక్ పరిశ్రమలో దీన్ని తయారు చేశారు. అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా 'కంబాట్ వెహికిల్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్'లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీన్ని ప్రదర్శించారు. ఈ యుద్ధ ట్యాంక్‌లు మూడు రకాలు. నిఘా, మందుపాతరల గుర్తింపునకు వీటిని ఉపయోగించనున్నారు.

స్మృతి

ప్రొఫెసర్ పి.ఎం.భార్గవ

ప్రముఖ శాస్త్రవేత్త, సీసీఎంబీ వ్యవస్థాపక



డైరెక్టర్ ప్రొఫెసర్ పుష్పమిత్ర భార్గవ ఆగస్టు 1న హైదరాబాద్‌లో మరణించారు. 1928లో రాజస్థాన్‌లోని ఆజ్మీర్‌లో జన్మించిన ఆయన లక్నో యూనివర్సిటీ నుంచి ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. సింథటిక్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. 1950-53 మధ్య ఐఐసీటీలో, 1953-56 మధ్య విస్కాన్సన్ వర్సిటీలో పనిచేశారు. 1986లో పద్మవిభూషణ్ అవార్డు పొందారు. సీసీఎంబీ వ్యవస్థాపక సంచాలకుడిగా 1977లో బాధ్యతలు స్వీకరించి 1990 వరకూ కొనసాగారు.

స్వయం ఉపాధి

మయోనైజ్



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

మయోనైజ్ అంటే క్రీమీగా చిక్కగా ఉండే సాస్ / డ్రెస్సింగ్ పదార్థమని అందరికీ తెలుసు. దీన్ని వెజిటబుల్ నూనెలు, కోడిగుడ్డు సొన, నిమ్మరసం లేదా వెనిగర్, సీజనింగ్ లేదా ప్రిజర్వేటివ్స్‌తో తయారు చేస్తారు. శాకాహారుల కోసం కోడిగుడ్డు లేకుండా కూడా తయారు చేస్తారు. ఈ సాస్ తెలుపు, పసుపు వర్ణాల మిశ్రమంగా కనిపిస్తుంది. రుచిలో కొంచెం తియ్యదనం ఉంటుంది.

వాడకం

మయోనైజ్‌ను ప్రధానంగా ఆహార పదార్థాల తయారీలో, వినియోగంలో విస్తృతంగా వాడతారు. సలాడ్స్, శాండ్‌విచ్‌లు బర్గర్స్ తయారీలో కూడా ఎక్కువగా ఉపయోగిస్తారు. మందుల తయారీ, పెయింట్స్, కోటింగ్స్,



మేకప్ ఉత్పత్తులు, డిటర్జెంట్స్ తయారీలో కూడా వినియోగిస్తారు. బేకరీ ఉత్పత్తులు, కాన్ఫెక్షనరీ ఉత్పత్తుల తయారీలో విస్తృతంగా వాడుతు న్నారు. ఆహార పదా ర్థాలకు పరిమ ళాన్ని అందించి ఆకర్షణీయంగా కనిపించేందుకు కూడా మయోనైజ్‌ను వినియోగిస్తారు.

చరిత్ర

ఈ సాస్‌ను 1756లో ఫ్రెంచ్ చెఫ్ Due de Richelieu కనుగొన్నారు. ఆ తరవాత ప్రపంచ వ్యాప్తంగా వివిధ ముడిపదార్థాలతో పలు రుచులతో దీన్ని తయారు చేస్తున్నారు. అమెరికాలో అత్యధిక పరిమాణంలో వినియోగించే కండిమెంట్‌గా ఇది గుర్తింపు పొందింది.

ఇండియన్ మార్కెట్

2014 నివేదిక ప్రకారం మన దేశంలో మయోనైజ్ మార్కెట్ పరిమాణం రూ.350 నుంచి 400 కోట్ల వరకు ఉందని తెలుస్తోంది. ఏటా 25 శాతం వరకు వృద్ధి పొందుతోంది.

దేశీయ మార్కెట్ వృద్ధికి కారణాలు

మారుతున్న పట్టణ ప్రజల జీవన విధానం, పట్టణాల నుంచి నగరాలకు పాకుతున్న ఆధునిక జీవన శైలీ, ఆన్‌లైన్ స్టోర్స్, సూపర్ మార్కెట్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉండటం, విదేశీ ప్రయాణాలు పెరగడం వంటి కారణాల వల్ల మయోనైజ్ సాస్‌కు డిమాండ్ పెరుగుతోంది.

తయారీకి కావల్సిన యంత్ర పరికరాలు

● హై స్పీడ్ మిక్సర్ ● ట్రాన్స్‌ఫర్ పంపు ● హోమోజినైజర్ ● న్యూమాటిక్ ఫిల్లర్. ● బ్యాండ్ సీలర్ ● స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ● టేబుల్

ముడి పదార్థాలు

మయోనైజ్ సాస్‌ను మూడు రకాలుగా తయారు చేస్తారు.
● గుడ్డు సొనతో తయారుచేసిన మయోనైజర్ ● ఎగ్‌లెస్ లేదా వెజిటబుల్ మయోనైజర్ ● హెర్బల్ మయోనైజర్. వీటికి ప్రధానంగా సోయాబీన్ ఆయిల్, ఆవనూనె, వైట్ వెనిగర్, ఉప్పు, ఇంగువ, తులసి నూనె, కరివేపాకు నూనె, గుడ్లు, ప్రిజర్వేటివ్ వంటివి అవసరం.

తయారీ విధానం

సహజంగా కలిసే లక్షణాలు లేని రెండు లేదా అంత కంటే ఎక్కువ వంట నూనెలను హైస్పీడ్ మిక్సర్‌లో నిదానంగా కలుపుతారు. మధ్య మధ్యలో ఇతర ముడి పదార్థాలను నిర్ణీత పరిమాణంలో కలుపుతూ గట్టి పేస్ట్ లా తయారు చేస్తారు. ఈ పేస్ట్‌నే మయోనైజర్ లేదా మాయో అని పిలుస్తారు. దీన్ని పెట్ బాటిల్స్, ప్లాస్టిక్ పౌచ్‌ల్లో ప్యాక్ చేసి మార్కెట్‌కు తరలిస్తారు.

ఆరోగ్య ప్రాముఖ్యం

మయోనైజ్ అనేది ఒక సమతులాహార పదార్థం. ఇది పదార్థాలకు రంగు, రుచి, సువాసనలను అదించడమే కాకుండా ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది. ఇందులో ఉండే సోయాబీన్ ఆయిల్, ఆవ నూనెల్లోని ఆల్ఫా లినోలిక్ యాసిడ్, అత్యావశ్యక ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్ బితోపాటు అనేక రకాల విటమిన్లు, ఖనిజాలు శరీరానికి అరోగ్యాన్ని అందిస్తాయి.

మార్కెటింగ్

చైనీస్ రెస్టారెంట్స్, పిజ్జా, బర్గర్ తయారీ సంస్థల్లో నేరుగా మార్కెట్ చేసుకోవచ్చు. గృహ వినియోగదారుల కోసం సూపర్ మార్కెట్లు, కిరాణా దుకాణాల ద్వారా మార్కెటింగ్ చేసుకోవాలి. ఇటీవల ఆన్‌లైన్ వ్యాపారం వృద్ధి చెందుతోంది. కాబట్టి సంబంధిత వ్యాపార సంస్థలతో ఒప్పందాలు చేసుకొన్నట్లయితే లాభదాయకంగా ఉంటుంది.

పరిశ్రమ వివరాలు: పరిశ్రమ సామర్థ్యం: గంటకు 100 కిలోలు
పరిశ్రమ వ్యయం: రూ. 25 లక్షలు

దళారీల భోజ్యం.. బ్యాంకు అధికారుల ఇష్టారాజ్యం..



నేరుగా బ్యాంకులను సంప్రదించిన అర్హులకు చుక్కలు.. దళారీలను ఆశ్రయించి ఆమ్యామ్యాలు అప్పజెప్పినవారికి చిటికెలో రుణాలు మంజూరు.. రుణం కావాలని బ్యాంకుకు వెళ్తే ఆ పత్రాలు కావాలి, ఈ పత్రాలు తీసుకురావాలి అంటూ ముప్పుతిప్పలు పెట్టే బ్యాంకు అధికారులకు దళారీలు ఒక్కమాట చెప్తే చాలు నిబంధనల బంధనాలు ఇట్టే తెగిపోతాయి.. కావాల్సిన రుణం గంటల్లో మంజూరైపోతుంది.. ఇవీ బ్యాంకింగ్ వ్యవస్థలో రోజురోజుకూ పెరిగిపోతున్న దళారీ వ్యవస్థకి అద్దంపడుతున్న వాస్తవాలు..

- బ్యాంకుల్లో దళారీల హవా
- రుణాల మంజూరుకు 5 నుంచి 10 శాతం కమీషన్
- అధికారులే పెంచి పోషిస్తున్న వైనం..
- మామూళ్ల మత్తులో బ్యాంకు అధికారులు, సిబ్బంది

చిలకలూరిపేట అర్బన్ : పథకం ఏదైనా బ్యాంకుల నుంచి రుణం పొందాలంటే ముందుగా దళారీలను ప్రసన్నం చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మామూళ్ల మత్తులో జోగుతున్న బ్యాంకు అధికారులు, సిబ్బందిలో కొందరు దళారీ వ్యవస్థను పెంచి పోషిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మామూళ్లు ముట్టజెప్పిన వారికి అసాధ్యమైన పనిని సైతం క్షణాల్లో చేసి పెడుతుండడం ఇందుకు నిదర్శనం. ఈ పరిస్థితి ఎప్పటి నుంచో ఉన్నా ఇటీవల కాలంలో మరింత పెరిగినట్లు తెలుస్తోంది. ఈ పాత్ర నెరవేర్చేందుకు దళారీలు 5 నుంచి 10 శాతం కమీషన్ వసూలు చేసి, బ్యాంకు మేనేజర్, ఫీల్డ్ ఆఫీసర్లకు వాటాలు ఇస్తుండడం పరిపాటిగా మారింది. దాదాపు అన్ని బ్యాంకుల్లో ఇదే పరిస్థితి ఉన్నా ఎస్‌బీఐ, ఆంధ్రా బ్యాంకు, ఇండియన్, విజయ, యూనియన్ బ్యాంకుల్లో అధికంగా ఉందని ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ వ్యవహారంలో దళారీల రోజువారీ ఆదాయం రూ. 20 వేల నుంచి రూ. 60 వేల వరకు ఉంటోందంటే వారి హవాను అర్థం చేసుకోవచ్చు.

పాత రుణాన్ని రెన్యువల్ చేసుకోవాలంటే...

ప్రస్తుతం బ్యాంకు నుంచి తీసుకున్న పంట రుణాలను రూ. లక్ష వరకు వడ్డీలేని రుణంగా ప్రభుత్వం ప్రకటించింది. పాత రుణాన్ని రెన్యువల్ చేసుకుంటేనే వడ్డీ లేని రుణానికి అర్హత లభిస్తుంది. గత రెండేళ్లుగా కరవు కారణంగా 90 శాతం మంది రైతుల దగ్గర చిల్లిగవ్వ లేని పరిస్థితి. రెన్యువల్ చేసుకోవాలంటే పాత రుణాన్ని వడ్డీతో సహా చెల్లించాలి. చెల్లించిన 48 గంటల్లో తిరిగి అంతే మొత్తంలో గానీ, పెంచి గానీ పంట రుణం ఇస్తారు. రెన్యువల్ చేసుకోకపోతే వడ్డీ భారం ఎక్కువవుతుంది. దీన్ని అవకాశంగా తీసుకొని బ్యాంకర్లే దళారీలను కలవాలంటూ సూచిస్తుండటం నివ్వెరపరుస్తోంది. దళారీలు తమ వద్దకు వచ్చిన వారి రుణాలు చెల్లించేందుకు రూ.2 ప్రకారం నెలసరి వడ్డీ పట్టుకుని అప్పు ఇస్తారు. ఈ మొత్తంతో పాత రుణాన్ని చెల్లించి తిరిగి రుణం మంజూరు చేస్తే అక్కడే దళారీలను సమర్పించుకోవాల్సి ఉంది. పాత రుణం ఎంతుందో తిరిగి అంతే మొత్తం రుణం ఇస్తే రైతులు నెల రోజుల వడ్డీ నష్టపోవాల్సి వస్తోంది.

దళారుల ప్రమేయం లేకుండా చూడాలి..



రైతులకు అందించే రుణాలలో దళారుల ప్రమేయం లేకుండా చూడాలి. అలాగే రుణాల రెన్యువల్‌లో కూడా పారదర్శకత ఉండాలి. ప్రభుత్వం వెబ్ ల్యాండ్‌లో సమాచారం ఉంచినప్పటికీ రుణం అందజేసిన ప్రతిసారీ ఏదో ఒకసాకుతో కాలయాపన చేస్తున్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో అధికారులు కలుగజేసుకుని ముందుగానే బ్యాంకు అధికారులతో మాట్లాడి రుణాలు సక్రమంగా అందించాలి.

– తాళ్లూరి బాబూరావు,
ఏపీ వ్యవసాయ కార్మికసంఘం ఏరియా కార్యదర్శి

కొత్త రుణంలో 5 నుంచి 10 శాతం కమీషన్...

దీర్ఘకాలిక రుణాల మంజూరు, సబ్సిడీ రుణాలకు మంజూరు పత్రాల జారీ, కొత్తగా పంట రుణాలు ఇవ్వడంలో దళారీల హవా నడుస్తోంది. ఇందుకు 5 నుంచి 10 శాతం కమీషన్ ఇచ్చుకోవాల్సి ఉంది. ఇటీవల కాలంలో బ్యాంకు అధికారులు రైతుల రుణాలను సక్రమంగా మంజూరు చేయకపోవడంతో ఎక్కువ మంది రైతులు దళారీలను ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకుల్లో రుణం పొందాలంటే విధిగా భూ యాజమాన్య హక్కు పత్రం(టైటిల్ డీడ్) ఉండాలి. ఇందులో ఆర్‌డీవో సంతకం తప్పనిసరి. టైటిల్‌డీడ్‌లను ప్రభుత్వం రద్దు చేసినా బ్యాంకర్లు మాత్రం వాటిని తీసుకురావాల్సిందేనని ఒత్తిడి తెస్తున్నారు. భూముల వివరాలను వెబ్ ల్యాండ్‌లో పెట్టారు. పంటరుణాలు, ఇతర దీర్ఘకాలిక రుణాలకు వెబ్‌ల్యాండ్ వివరాలే ప్రమాణికం. కానీ భూములకు సంబంధించిన అన్ని డాకుమెంట్లు తీసుకురావాలని ఒత్తిడి తెస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. జిల్లాలో 7.20 లక్షల మంది రైతులు ఉన్నారు. వీరిలో 40శాతం మందికి పట్టాదారులుండగా టైటిల్‌డీడ్‌లో ఆర్‌డీవో సంతకాలు లేవు. ఇందుకు రూ.2వేల వరకు దళారీలు వసూలు చేసున్నట్లు సమాచారం.

పునరావాస కేంద్రానికి పూర్తి సహకారం : కొమ్మాలపాటి



పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌ను కలిసిన పులిచింతల ముంపు గ్రామాల బాధితులు

బెల్లంకొండ: పులిచింతల ముంపు బాధితుల కోసం ఏర్పాటు చేసిన మాచాయపాలెం పునరావాస కేంద్రంలో మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ హామీ ఇచ్చారు. శనివారం ముంపు గ్రామమైన చిట్యాల సర్పంచ్ నూన్‌సావత్ బుజ్జి కుమారిబాయి, హనుమంతరావునాయక్, మాజీ జడ్పీటీసీ తులశానాయక్, టీడీపీ నాయకులు మాచాయపాలెం పునరావాస కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే కొమ్మాలపాటిని కలసి విన్నవించారు. స్పందించిన ఆయన పునరావాస కేంద్రాన్ని అన్ని విధాలా ఆదుకుంటానన్నారు. మాచాయపాలెం పునరావాస కేంద్రంలో కోళ్లూరు, పులిచింతల, చిట్యాల, చిట్యాల తండా, కేతవరం, బోదనం గ్రామాలకు చెందిన ముంపు బాధితులు సుమారుగా 700ల కుటుంబాలు నివాసముంటున్నాయని, వారందరి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు. పునరావాస కేంద్రం నుంచి చంద్రాజుపాలెం మఠం వరకు రోడ్డు నిర్మాణానికి సహకరిస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో పీఎస్‌కే మస్తాన్‌షరీఫ్, వర్ల వెంకటేశ్వర్లు, అక్కల వెంకట్రామిరెడ్డి, గుడిశ కొండయ్య తదితరులు ఉన్నారు.

రేషన్ డీలర్ల కొత్త దందా..!

- బియ్యానికి కిలోకు రూ.6లు తీసుకెళ్లండంటూ హుకుం
- ఆంధ్రజ్యోతికి సమాచారమిచ్చిన లబ్ధిదారులు
- రంగంలోకి డీటీ .. కార్డుదారుల స్టేట్‌మెంట్ రికార్డు



14వ రేషన్ షాపు వద్ద మహిళలను విచారిస్తున్న డీటీ

నరసరావుపేట : పట్టణంలోని కొందరు డీలర్లు కొత్త దందా షురూ చేశారు. అధికార పార్టీ అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కార్డుదారులకు సక్రమంగా సరుకులు పంపిణీ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. బియ్యం ఇచ్చేది లేదు.. కిలోకు ఆరు రూపాయలు చొప్పున డబ్బులిస్తాం పట్టుకుపోండంటూ కొందరు డీలర్లు పట్టణంలో కొత్త దందాకు తెరలేపారు. ఇదంతా బహిరంగంగా జరుగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుండడం గమనార్హం. ఈ విషయమై రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులకు లబ్ధిదారులు ఫిర్యాదులు చేస్తున్నా స్పందిస్తున్న దాఖలాల్లేవు. శుక్రవారం 14వ నెంబర్ రేషన్ దుకాణంలో బియ్యం ఇవ్వడం లేదని, బియ్యానికి బదులు డబ్బు తీసుకెళ్లమంటున్నారని ఆంధ్రజ్యోతి కార్యాలయానికి కార్డుదారులు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఆంధ్రజ్యోతి సిబ్బంది వెంటనే సంబంధిత డిప్యూటీ తహసీల్దార్‌కు సమాచారం చేరవేశారు. ఆయన సదరు షాపు వద్దకు వచ్చి చూడగా షాపు మూసి వేసి ఉంది. అక్కడే వేచి ఉన్న మహిళలను విచారించగా సక్రమంగా బియ్యం అందటం లేదని తెలిపారు. తాము పెదచెరువులో నివాసం ఉంటామని, పాతూరు ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలోని దుకాణంలో డీలర్ సరుకులు పంపిణీ చేస్తున్నాడని తెలిపారు. రెండు మూడు సార్లు తిరిగితేనే బియ్యం ఇస్తున్నాడని ఫిర్యాదు చేశారు. బియ్యం తీసుకొని రెండు కిలోమీటర్లు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అందుబాటులో షాపు ఏర్పాటు చేయాలని కోరారు. మూడు రోజుల క్రితమే తమకు స్లిప్‌లు పంపిణీ చేశాడని, బియ్యం మాత్రం ఇవ్వలేదని డీటీకి ఫిర్యాదు చేశారు. మహిళల వద్ద ఆయన స్టేట్‌మెంట్ నమోదు చేశారు. బియ్యం ఇవ్వమంటే డబ్బు తీసుకువెళ్లమంటున్నాడని మరో కార్డుదారుడు ఫిర్యాదు చేశాడు. షాపు వద్దకు వచ్చిన డీటీ పలుమార్లు సదరు డీలర్‌కు ఫోన్ చేస్తే ఆయన స్వీకరించకపోవటం గమనార్హం. షాపు వద్దకు వచ్చిన మహిళలకు కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. అలాగే 17వ నెంబర్ షాపు డీలర్ కూడా సరుకులు సక్రమంగా పంపిణీ చేయటం లేదని పలువురు మహిళలు డీటీకి ఫిర్యాదు చేశారు. బియ్యం కోసం వస్తే షాపుకు తాళం వేసి ఉందని డీటీ కుటుంబరావుకు వివరించారు. ఇలా కొందరు డీలర్లు అధికార పార్టీ అండదండలతో బియ్యం సక్రమంగా పంపిణీ చేయకుండా కార్డుదారులను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తాము పరిశీలించిన షాపుల డీలర్లపై కార్డుదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామని డీటీ తెలిపారు.

నానో టెక్నాలజీతో పక్కాగా వ్యాధి నిర్ధారణ

- కింగ్ సౌదీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జ్యోతి రామలింగం

నరసరావుపేట రూరల్ : నానో టెక్నాలజీతో వ్యాధిని పక్కాగా నిర్ధారించవచ్చని, తద్వారా సరైన చికిత్స పొందవచ్చని కింగ్ సౌదీ యూనివర్సిటీ ప్రొఫెసర్ జ్యోతి రామలింగం అన్నారు. ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో మండలంలోని ఏఎం రెడ్డి ఫార్మసీ కళాశాలలో శనివారం ఇండో-గల్ఫ్ నానో టెక్నాలజీ సదస్సులో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో పాల్గొన్న పాలమూరు విశ్వవిద్యాలయానికి చెందిన ఫార్మసీ ప్రిన్సిపాల్ పి.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ నానో టెక్నాలజీ ద్వారా రోగ నిర్ధారణ, నివారణ త్వరితగతిన సాధించవచ్చన్నారు. డాక్టర్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధుల చికిత్సలో నానో టెక్నాలజీ ప్రముఖ పాత్ర పోషిస్తుందని, రొమ్ము క్యాన్సర్ చికిత్సలో నానో పార్టికల్ ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రతి విద్యార్థి ఫార్మసీ రంగంలో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకోవాలనే ఉద్దేశంతో సదస్సులు నిర్వహిస్తున్నామని కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం రెక్టార్ కేఆర్ఎస్ సాంబశివరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఎంఎస్ సుధాకర్ బాబు, అధ్యక్షుడు గున్నం చంద్రశేఖరరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'70 ఏళ్ల స్వాతంత్ర్యం-మహిళలు'పై రాష్ట్ర స్థాయి సెమినార్



ప్రశంసాపత్రం అందజేస్తున్న ప్రిన్సిపాల్

నరసరావుపేట రూరల్ : స్థానిక సాయి తిరుమల ఎన్‌వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శ్రామిక మహిళా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో 70 ఏళ్ల స్వాతంత్ర్యం-మహిళలు అనే అంశంపై శనివారం రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రాయింగ్, వక్తృత్వం, అభ్యుదయ, దేశభక్తి గీతాలు, వ్యాస రచన తదితర అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. పోటీల్లో వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో విజేతలకు ఆగస్టు 14న గుంటూరు రెవెన్యూ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.రజని బహుమతులు అందజేస్తారని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారి అన్నారు. పాల్గొన్న విద్యార్థులకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. చంద్రశేఖర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ బి.శౌరిరాజు, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభగల పేద విద్యార్థులను ఆదుకోవాలి

• ఉపవిద్యాశాఖాధికారి రామకృష్ణారావు

పిడుగురాళ్లటౌన్: ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభగల పేద విద్యార్థులను దాతలు ఆదుకుంటే మరింతగా రాణించే అవకాశం ఉందని సత్తెనపల్లి ఉపవిద్యాశాఖాధికారి గాదె రామకృష్ణారావు తెలిపారు. శనివారం జడ్పీ పాఠశాలలో పూర్వవిద్యార్థుల(1990-91) సౌజన్యంతో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, క్రీడా పరికరాలు అందజేశారు. హెచ్‌ఎం రామతులసమ్మ మాట్లాడుతూ, పాఠశాలకు ప్రభుత్వ నిధులతో పాటు దాతలు, పూర్వవిద్యార్థుల సహాయ సహకారాలతో అన్ని వసతులు సమకూరుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో యక్కల భాస్కరరావు, ఉపాధ్యాయులు మల్లారెడ్డి, విజయసారథి, సీహెచ్ నాగరాజు, ఇమ్మానియేల్‌రాజు, కౌన్సిలర్ శ్రీరాం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మురికి కూపాలుగా ఖాళీస్థలాలు

పట్టణంలో ఖాళీ స్థలాలు కంపుకొడుతున్నాయి. స్థలాలు పల్లంగా ఉండడం, రోడ్డు ఎత్తుగా ఉండడం వల్ల వర్షపు నీరు నిల్వ ఉంటోంది. మురుగంతా ఒక్కచోట చేరి దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. చాలా రోజులపాటు నీళ్లు నిల్వ ఉండడం, కంపచెట్లు, పిచ్చి మొక్కలు పెరగడంతో పురుగుపుట్రాకి నిలయా లుగా తయారవుతున్నాయి. దీంతో సమీప గృహాలవారు ఇబ్బంది పడుతున్నారు.

- రోజుల తరబడి నిల్వ ఉండే వాననీరు
- ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు, కంపచెట్లు
- పుట్టలు పెడుతున్న పురుగూ పుట్రా
- తెలియని స్థల యజమానుల చిరునామా
- చుట్టుపక్కలవారికి తప్పని తిప్పలు



డ్రైవర్స్ కాలనీ, బ్రహ్మానందరెడ్డికాలనీలో ఇళ్ల మధ్య ఉన్న ఖాళీస్థలాల్లో పెరిగిన పిచ్చి, కంప చెట్లు

(పిడుగురాళ్లటౌన్)

పురపాలక సంఘ పరిధిలో ప్రైవేటు వ్యక్తులకు చెందిన 471 ఖాళీ స్థలాలను మున్సిపల్ అధికారులు గుర్తించారు. ఈ స్థలాల్లో నిర్మాణం చేసే టప్పుడు మాత్రమే పన్ను చెల్లించి, నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇస్తేనే మున్సిపల్ అప్రూవల్ లభిస్తుంది. అప్పటి వరకు ఏ ఖాళీ స్థలం ఎవరిదో ఎవరికీ అర్థంకాదు. అందువల్ల ఖాళీస్థలాలు శుభ్రం చేయించే పని మున్సిపాలిటీకి కష్టంగా మారింది. సాధారణంగా వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలు నీరు నిల్వఉండి, పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగి చిట్టడివిని తలపించేలా ఉంటాయి.

రోగాలొస్తున్నాయి..



ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీస్థలాల్లో మొక్కలు పెరిగి, మురుగు నిల్వ ఉంటోంది. వర్షాకాలం దోమలు ఎక్కువై, వ్యాధుల బారిన పడతామోనని భయంగా ఉంది.

- నీలం కోటమ్మ , స్థానికురాలు

యజమానుల అడ్రస్‌లు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం




పట్టణంలో ఖాళీస్థలాల యజమానుల వివరాలు తెలుసుకోవడం కష్టంగా ఉంది. స్థలాలు కొనుగోలు చే సినవారు గుంటూరు, హైదరాబాద్ తదితర పట్టణాల్లో నివాసముంటున్నట్లు తెలుస్తున్నది. గుర్తించిన ఖాళీస్థలాల యజమానులకు నోటీసులు అందజేయాలంటూ వారి వివరాలు తెలుసుకునేందుకు కొంత మంది సిబ్బందికి బాధ్యతలు అప్పజెప్పాం.

- శివరామిరెడ్డి, కమిషనర్

పంట మార్పిడి విధానం మేలు

బాపట్ల రైతు శిక్షణ కేంద్రం ఏడీ గయాజ్ అహ్మద్


రైతులనుద్దేశించి మాట్లాడుతున్న అహ్మద్

జానపాడు,(పిడుగురాళ్లటౌన్): రైతులు పంట మార్పిడి విధానం పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని బాపట్ల రైతు శిక్షణ కేంద్రం ఏడీ గయాజ్ అహ్మద్ తెలిపారు. శనివారం జానపాడు పంచాయతీ కార్యాలయం వద్ద రైతులనుద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద రైతులు పంట మార్పిడి విధానం, వ్యవసాయాధికారుల సూచనలతో సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. మొదటగా 25 ఎకరాల్లో కందిపంట సాగుచేసిన 25 మంది రైతులను ఎంపికచేసి వారికి 50శాతం రాయితీతో కంది విత్తనాలు ఇస్తున్నట్లు తెలిపారు. అంతర పంటలు సాగు చేయడం వల్ల రైతుకు రెండు రకాల ఆదాయం సమకూరుతుందని వ్యవసాయాధికారి ఆదినారాయణ తెలిపారు. కాగా, ఈ సమావేశానికి వ్యవసాయాధికారి సీహెచ్ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. సమావేశంలో చింతలపూడి సీతరామయ్య, రాంమూర్తి, ఎంపీఈవో ప్రియాంక, రైతులు పాల్గొన్నారు.


జగన్‌కు ప్రజలే బుద్ధి చెప్తారు

టీడీపీ మండల అధ్యక్షుడు రాము

కారంపూడి: ఫ్యాక్షనిస్టుగా వ్యవహరిస్తున్న జగన్ బాధ్యతాయుతమైన రాష్ట్ర ప్రథమ పౌరుడి హోదాలో ఉన్న వ్యక్తిని కాల్చి చంపండి అని అనడం ఆయన సైకో మనస్తత్వానికి అద్దం పడుతోందని తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు చప్పిడి రాము అన్నారు. స్థానిక చెన్నకేశవ దేవాలయ ఆవరణ వద్ద కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఏది మాట్లాడాలో ఏది మాట్లాడకూడదో తెలియని వ్యక్తి రాష్ట్రానికి దశాదిశ నిర్దేశాలను ఎలా చేస్తాడని ఆయన ప్రశ్నించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పవరపు రత్తయ్య మాట్లాడుతూ, ఎంతో మంది ప్రతిపక్ష నేతలను చూశాం. కానీ, ఇంత దురహంకారంతో మాట్లాడే వ్యక్తి జగన్ ఒక్కడేనన్నారు. అనంతరం ఇటీవల ఉప ఎంపీపీగా గెలిచిన చావా వీరాంజనేయులును పూలమాలలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ పంగులూరి పుల్లయ్య, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు పంగులూరి అంజయ్య, సొసైటీ అధ్యక్షుడు నేలపాటి రామారావు, గ్రామ సర్పంచ్ కాల్వ రత్తయ్య, గాదెవారిపల్లె సర్పంచ్ దోర్నాల బ్రహ్మారెడ్డి, పేటసన్నెగండ్లసర్పంచ్ పూర్ణయ్య, మాజీ సర్పంచ్ వల్లెపు ఏడుకొండలు, తెలుగు యువత మండల అధ్యక్షుడు బొల్నేటి మల్లికార్జునరావు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వల్లెపు ఏడుకొండలు, పట్టణ కార్యదర్శి పలిశెట్టి రాఘవ, బీసీ నేత కటికల బాలకృష్ణ, కాపు సంఘ నేత జక్కా వీరయ్య, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు తండా మస్తాన్ జానీ, ఎంపీటీసీ వి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న రాము

108 సిబ్బంది రివార్డు



ఆపద సమయంలో 108 సిబ్బంది చూపిన పనితీరుకు ఉన్నతాధికారుల నుంచి ప్రసంశలతోపాటు రివార్డు అందింది. పిడుగురాళ్ల 108 సిబ్బంది జూన్‌లో 201 మందికి, జూలైలో 213 మందికి సత్వర చికిత్సలు అందించి, ప్రాణాలు కాపాడారు. అందుకు నర్సరావుపేట 108 డివిజినల్ మేనేజర్ రాంకుమార్ రూ.లక్ష రివార్డును సిబ్బంది ఎం.రాంబాబు, ఎం.శ్రీనివాసరావు, సీహెచ్‌వీ భిక్షమయ్య, వి.జ్ఞానయ్య, వెంకటేశ్వర్లు, ఎంసీహెచ్ వెంగళ్రావులకు అందజేసి, అభినందించారు. **(పిడుగురాళ్లటౌన్)**

'నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి'

పిడుగురాళ్ల: ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని నారాయణ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు. శనివారం పాఠశాలలో ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు అనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటుచేసి, మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నసీరుద్దీన్, గౌసియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

• 175 మంది రైతులకు 3.75లక్షల నగదు అందజేత

శ్రీనగర్ (దాచేపల్లి) : అధికంగా పాలు ఉత్పత్తి చేసిన రైతులకు సంఘం డెయిరీ బోనస్‌గా 3,75,616 రూపాయలు శనివారం పంపిణీ చేసింది. మండలంలోని శ్రీనగర్ గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘంలోని 175మంది రైతులకు సంగం డెయిరీ బోనస్ అందజేసింది. శ్రీనగర్ పాలకేంద్రం పరిధిలో అధి కంగా పాలు ఉత్పత్తిచేసిన పాముల ప్రసాదరావు (ప్రథమం)కు బోనస్‌గా రూ.21వేలు, మేకల వెంకయ్య (ద్వితీయ)కు రూ.18వేలు, కర్నాటి పుల్లారెడ్డి(తృతీయ)కి రూ.13వేలు చొప్పున అందజేశారు. గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ కుర్రె నారాయణమ్మ, శంకరరెడ్డి మాట్లాడుతూ, రైతులు పశుపోషణలో ఆధునిక విధానాలు అవలంభించాలని సూచించారు. కార్యక్రమంలో గురజాల శీతల పాలకేంద్రం మేనేజర్ కేవీకే కిషోర్, శ్రీనగర్ పాలకేంద్రం సొసైటీ అధ్యక్షుడు కరారు సైదులు, గుంటక కోటిరెడ్డి, వేతన కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


బోనస్ అందజేస్తున్న డైరెక్టర్ శ్రీనివాసరావు, గురజాల డెయిరీ బీఎం కిషోర్ తదితరులు

నేటి కార్యక్రమాలు

● గురజాల నియోజకవర్గం నుంచి హజ్‌యాత్రకు వెళ్లే 20మంది ముస్లింలకు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నగదు ఇవ్వనున్నారు. ఇందుకుగాను ఆదివారం ఉదయం పిడుగురాళ్ల మార్కెట్ యార్డులో ఆత్మీయ సదస్సు ఏర్పాటు చేశారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

హైవేపై సీసీ కెమెరాల ఏర్పాటుకు సిద్ధం

రాజుపాలెం: గుంటూరు- మాచర్ల రహదారిపై ఉన్న రాజుపాలెం మండలంలోని ప్రధాన రహదారిపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. దీనిలో భాగంగా శనివారం రెడ్డిగూడెం, రాజుపాలెం, కొండమోడు గ్రామాల్లోని ప్రధాన రహదారిపై సీసీ కెమెరాల ఏర్పాటుకు ఎక్కడ అనువైన ప్రదేశం ఉందో చూసేందుకు ఫొటోగ్రాఫర్ పరిశీలించారు. రాష్ట్ర రహదారిపై సీసీ కెమెరాలు చేయడం వలన దొంగతనాలు నిరోధించేందుకు ఉపయోపడుతుందని పోలీసు శాఖ వాటి ఏర్పాటుకు సుముఖత వ్యక్తంచేసింది. దీనిలో భాగంగానే 360 డిగ్రీల డిజిటల్ సీసీ కెమెరాను రాజుపాలెంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తున్నది.

గోవిందాపురం మంచినీటి పథకం పరిశీలన

పిడుగురాళ్లటౌన్: గోవిందాపురం నుంచి పిడుగురాళ్లకు మంచినీటిని అందించే వాటర్ స్కీమ్ పథకాన్ని శనివారం పబ్లిక్ హెల్త్ ఈఈ నాగమల్లేశ్వరరావు పరిశీలించారు. త్వరితగతిన పట్టణానికి మంచినీళ్లు అందించాలని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎక్కడెక్కడ లోపాలున్నాయో గుర్తించి, వాటికి మరమ్మత్తులుచేసి, త్వరలో పట్టణానికి మంచినీరు అందించేందుకు చూస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కమిషనర్ శివరామిరెడ్డి, భవనాశి యల్లారావు, పబ్లిక్ హెల్త్ డీఈ రామమునిరెడ్డి, మున్సిపల్ డీఈ సుభాని, ఏఈ నాగబ్రహ్మచారి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజుల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మండల సమావేశంలో తీర్మానం

దాచేపల్లి : ముదిరాజుల అభ్యున్నతికి ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ముదిరాజుల మండల సమావేశంలో తీర్మానం చేశారు. శనివారం నారాయణపురంలోని ముదిరాజుల కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. అధ్యక్షుడిగా గుర్రం శ్రీనివాసరావు వ్యవహరించారు. కాయకష్టం చేసుకొని జీవనం సాగించే ముదిరాజుల్లో అక్షర శాతం తక్కువగా ఉందని తెలిపారు. ముదిరాజులు ఐక్యంగా ఉండాలని అన్నారు. త్వరలో ముదిరాజులు సంఘీభావ సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, బొడ్డు కోటేశ్వరరావు, చింతకాయల హనుమంతరావు, ఆర్థల వెంకటేశ్వర్లు, కొరట వెంకటేశ్వర్లు, బొడ్డు నరసింహారావు, రామనబోయిన రామకృష్ణ, నాయ్యవాది శ్యామలాదేవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి కానిస్టేబుల్ ఆర్థిక సాయం

పిడుగురాళ్ల రూరల్: పేదరికంలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినికి పిడుగురాళ్ల పోలీసులు అండగా నిలిచారు. పట్టణానికి చెందిన మీసాల బిందు ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోంది. తల్లిదండ్రులు లేకపోవడంతో కాలేజీ ఫీజులు చెల్లించేందుకు ఇబ్బంది పడుతుండగా, విషయాన్ని తెలుసుకున్న పిడుగురాళ్ల ఐడీ కానిస్టేబుల్ అప్పులూరి గోపాలకృష్ణ బిందు కళాశాల ఫీజుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసేందుకు ముందుకొచ్చారు. శనివారం ఎస్‌హెచ్‌వో ఎం.హనుమంతరావు ద్వారా రూ.5వేలు అందజేశారు. తనకు సహాయపడిన పోలీసులకు బిందు కృతజ్ఞతలు తెలిపింది.

చిన్నారులకు జ్ఞాపకశక్తిపై పోటీలు

కారంపూడి: ప్రభుత్వ గుర్తింపు పొందిన సెయింట్‌జాన్స్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్లో శనివారం నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులకు జ్ఞాపకశక్తిపై పోటీల ౦ నిర్వహించారు.మెదడుకు పదును అనే అంశాల్లో అన్ని వస్తువులను వారందరికీ చూపించి తిరిగి ఆ వస్తువుల పేర్లు, వివరాలు తెలపమని అడుగుతారు. ఈ పోటీల్లో సంతోష్, ప్రవల్లిక విజేతలుగా నిర్ణయించారు. ఫాదర్ భరత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రేష్మీ, పీఈటీ విజయ్ బహుమతులు అందజేశారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి



పిన్నెల్లిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది, తదితరులు

మాచవరం, పిడుగురాళ్ల టౌన్, : బిడ్డలకు తల్లిపాలే శ్రేయస్కరమని పిడుగురాళ్ల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి, కౌన్సిలర్ కొలిశెట్టి ధనలక్ష్మీ తెలిపారు. శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా మండలంలోని పిన్నెలి, గంగిరెడ్డిపాలెం గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్రీదేవి మాట్లాడుతూ బిడ్డలకు పోషకాహారంలో ముఖ్యమైనది తల్లిపాలేనని ఆమె అన్నారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో శనివారం 21వ వార్డు ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ నాగమణి, కొలిశెట్టి సుబ్బారావు, అంగన్‌వాడీ కార్యకర్తలు శైలజ, షేక్ హసినా, ఎస్‌కె షఫియా, లిల్లీఫ్లరెస్, శాంతమ్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా 1వ వార్డులోనూ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో కౌన్సిలర్లు వేముల సాంబయ్య, చిలకా చిన్నా పాల్గొన్నారు.



పిడుగురాళ్ల సభలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

'అమృతంతో సమానం'

బెల్లంకొండ: తల్లిపాలు అమృతంతో సమానమని మండల ఆయుర్వేద వైద్యుడు శ్రీనివాసరావు అన్నారు. శనివారం స్థానిక ఆయుర్వేద వైద్యశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కాలనీల్లోని అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మున్ని, రమాదేవి, అంగన్‌వాడీ టీచర్లు ఆశా, ప్యారీ, పార్వతి, నాగేంద్రం పాల్గొన్నారు.

'విద్యావంతులు కావాలి'

దాచేపల్లి: ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని ఎంపీడీవో తోట వెంకట కృష్ణకుమారి అన్నారు. శనివారం నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నడికూడి గ్రామ పరిధిలోని నడికూడి, నారాయణపురం, యిరికేపల్లి, అలుగుమల్లెపాడు అంగన్‌వాడీ సిబ్బంది తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. యిరికేపల్లికి చెందిన ది మదర్ స్వచ్ఛంద సేవా సంస్థ విద్యార్థులకు ఆరువేల రూపాయల విలువ కల్గిన పుస్తకాలు, ఆట వస్తువులు పంపిణీ చేసింది. నడికూడి సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేసానుపల్లిలోని నాలుగు సెంటర్లలో బాలింతలకు పాలు, గ్రుడ్డును పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాగెండ్ల రత్నం, గుడ్రెడ్డి కోటేశ్వరరావు, ఏసిడీవో అనురాధ, సూపర్‌వైజర్ ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చుక్కల భూముల సమస్య పరిష్కరించాలంటూ 45 అర్జీలు

- వీఆర్వో మీసాల కోటేశ్వరరావు

మాచవరం: మండలంలోని వేమవరం గ్రామంలో శనివారం చుక్కల భూముల సమస్య పరిష్కారం కోసం గ్రామసభ నిర్వహించారు. సమస్య పరిష్కారం కోరుతూ, రైతులు 45 అర్జీలు సమర్పించినట్లు వీఆర్వో మీసాల కోటేశ్వరరావు తెలిపారు. సంబంధిత అర్జీలను పరిష్కరించి, త్వరలో పరిష్కార మార్గాలను చూపుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ షేక్ మాబు సుభాని, మార్కెట్ యార్డు డైరెక్టర్ ఏసుపొంగు ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.

అడిగితే పని కల్పిస్తాం : ఏపీవో

మాచవరం: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలు పని కావాలని అడిగితే వెంటనే కల్పిస్తామని ఏపీవో నాగశ్రీనివాస్ తెలిపారు. శనివారం మాచవరం పంచాయతీ కార్యాలయంలో ఉపాధిహామీ, మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో నాగశ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా పని కావాలని కూలీలు అడిగితే తప్పనిసరిగా పని కల్పిస్తామని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్న మరుగుదొడ్లను త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈవోపీఆర్డీ శేషగిరిరావు మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి, అంటువ్యాధులు ప్రబలకుండా ఆయా గ్రామాల సర్పంచులు, ఏఎన్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ తాడిగిరి జయకుమారి రాంబాబు, ఉపాధిహామీ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో మొక్కలు పెంచాలి : ఎంఈవో



జమునా స్కూల్లో మొక్క నాటుతున్న ఎంఈవో శర్మ, తదితరులు

పిడుగురాళ్లటౌన్: ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటేలా చూడడం ఉపాధ్యాయుల బాధ్యత అని ఎంఈవో మల్లికార్జున శర్మ తెలిపారు. పట్టణంలోని జమునా స్కూల్లో శనివారం మొక్కలు నాటడం, మానవ మనుగడలో మొక్కల పాత్ర అనే అంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు డిబెట్, డ్రాయింగ్ పోటీలు పెట్టి, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖాధికారులు ఎస్‌కె జానీబాషా, ఎం సాంబయ్య, సతీష్‌బాబు, ఏ శివకుమార్, హెచ్‌ఎం శివశంకర్, సీఆర్పీ పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు నారాయణపురంలో ఉచిత వైద్యశిబిరం

దాచేపల్లి: నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచితంగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నడికూడి సర్పంచ్ బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి శనివారం తెలిపారు. ఆదివారం కళాశాలలో మదర్ థెరిస్సా మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నర్సరావుపేట ఆధ్వర్యంలో ఇది జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

మాదిగలను మోసం చేసిన పార్టీలకు బుద్ధి చెపుతాం

- ఎమ్మార్పీఎస్ నేతలు
- 12వ రోజూ కొనసాగిన రిలే దీక్ష

పిడుగురాళ్ల రూరల్: పట్టణంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు చేస్తున్న రిలే దీక్ష శనివారం 12వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాదిగలను మోసం చేసిన పార్టీలకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాట నిలబెట్టుకోవాలన్నారు. లేదంటే మరో కురుక్షేత్రానికి మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో లెనిన్ నగర్‌కు చెందిన రామా ఇజ్రాయిల్, కె.ప్రకాష్, ఎన్.రవిబాబు, జి.సునీల్, కె.ఏసు, ఆర్.రాంబాబు, ఎం.మోషే, జి.శ్యామ్, వి.కాశయ్య, ఎం.లాజరు, జి.ప్రసాద్, ఎస్.బుల్లిస్వామి, ఎం.చిన్నా, బి.సంగీతరావు, పి.చార్లెస్, ఎం.రాంబాబు, వి.సాగర్, ఎం. సులోమన్, బి.రమేష్, తదితరులున్నారు. 29వ వార్డు కౌన్సిలర్ చిలకా చిన్నా, కె.జార్జి, ప్రసాద్ మండలాధ్యక్షుడు డేగల అబ్రహాం, కె.ప్రకాష్ దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు.



దీక్షలో పాల్గొన్న నాయకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. గౌరవ పదవులు లభిస్తాయి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. బదిలీలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. రియల్ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

మిథునరాశి:(మే21-జూన్21): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధు మిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖుల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనా రంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై ఒక నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

డీపీవోగా డాక్టర్ అరుణ

● త్వరలో బాధ్యతల స్వీకరణ

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)గా డాక్టర్ జె.అరుణను నియమిస్తూ రాష్ట్రప్రభుత్వం శనివారం ఆదేశాలిచ్చింది. డీపీవోగా పనిచేసిన శ్రీదేవి ఆరునెలల క్రితం బదిలీ అయ్యారు. అప్పటినుంచి తెనాలి డీఎల్‌పీవో లక్ష్మణరావు ఇన్‌చార్జి డీపీవోగా కొనసాగుతున్నారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన డాక్టర్ జె. అరుణను మన రాష్ట్రానికి కేటాయించారు. త్వరలో డాక్టర్ అరుణ బాధ్యతలు స్వీకరిస్తారని ఇన్‌చార్జి డీపీవో లక్ష్మణరావు తెలిపారు.

7, 8 తేదీల్లో ఆర్‌బీఐ అధికారుల పర్యటన

ఆంధ్రజ్యోతి, గుంటూరు: భారత రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) అధికారుల బృందం ఈ నెల 7, 8 తేదీల్లో జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ మానం సుదర్శనరావు తెలిపారు.. 7న ఉదయం బోయపాలెం డైట్ కాలేజీ, సాయంత్రం వినుకొండ, 8న ఉదయం బాపట్ల వ్యవసాయ కళాశాల, సాయంత్రం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అధికారులు పర్యటిస్తారని ఆయన పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో నగదు రహిత చెల్లింపులు, ఆర్‌పీజీఎస్, ఏటీఎం, వివిధ రకాల బ్యాంక్ పథకాలు ఎలా అందుతున్నాయో వివరాలు సేకరిస్తాని ఎల్‌డీఎం సుదర్శనరావు వివరించారు.

రేపటి నుంచి బీఎస్ఎన్ఎల్ మెగా మేళా

గుంటూరు (విద్య): బీఎస్ఎన్ఎల్ మెగా మేళా ఈనెల 7 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జనరల్ మేనేజర్ కేవీ చౌదరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ ప్రీపెయిడ్ సిమ్‌కార్డులు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నేడు జిల్లా వాసవిసేవాదళ్ కార్యవర్గ సమావేశం

పిట్టలవానిపాలెం: స్థానిక టీటీడీ కల్యాణ మంటపంలో ఆదివారం ఉదయం 10గంటలకు జిల్లా వాసవిసేవాదళ్ చతుర్థ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా వాసవి సేవాదళ్ కార్యవర్గసభ్యుడు వేమూరి శ్రీనివాసరావు శనివారం తెలిపారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెనాలి పురపాలక సంఘ చైర్మన్ పెండ్యాల వెంకట్రావు, వాసవి సత్ర సముదాయముల శ్రీశైలం, దేవకి వెంకటేశ్వర్లు, వివిధ హోదాలో పనిచేస్తున్న ప్రముఖులకు సన్మానం చేస్తామన్నారు. ఈ సమావేశానికి మండలంలోని ఆర్యవైశ్యసంఘ అధ్యక్షులు ,మహిళలు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ప్రత్యేక పిలుపునిచ్చారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి

బ్రాయిలర్ బర్డ్	81.00,88.00,98.00
చికెన్ విత్ స్కిన్	156.00
చికెన్ స్కిన్‌లెస్	166.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	78.00
రిటైల్ లైవ్	92.00
విత్‌స్కిన్	129.00
స్కిన్‌లెస్	152.00

జిల్లాలో నేటి వాతావరణం

గుంటూరు : జిల్లాలో ఆదివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 35 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 27 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 35-27, తెనాలి 35-27, మాచర్ల 32-25, బాపట్ల 35-28, నరసరావుపేట 35-27 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి ఆదివారం రాత్రి బయలుదేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 99590 61597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00- గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 4, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 3, 10.15- గుంటూరు- కేపీహెచ్‌బీ-ఇంద్ర (ఏసీ)- 1, 9.45- గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర(ఏసీ)- 4, 8.30 - గుంటూరు -చెన్నై - సూపర్ లగ్జరీ - 1 ఖాళీలు ఉన్నాయి.

సాగర్‌లో 500.50 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం శనివారం నాటికి 500.50 అడుగులు ఉంది. ఇది 116.10 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 211 క్యూసెక్కులు, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 505 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నీటిమట్టం 778.00 అడుగులుంది. ఇది 19.62 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 2.52 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో శనివారం 2.52 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయిజ్‌ల ద్వారా 4,760 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామన్నారు.

పశ్చిమ డెల్టాకు 3007 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణాపశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 3007 క్యూసెక్కులనీరు శనివారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 9.0అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 110 క్యూసెక్కుల నీరు, తూర్పుకాల్వకు 347 క్యూసెక్కుల నీరు, పశ్చిమ కాల్వకు 220 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 325 క్యూసెక్కుల నీరు, రేపల్లెకాల్వకు 759 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 800 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి కోసం 7న చలో కలెక్టరేట్

గుంటూరు (విద్య): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి కోసం ఈనెల 7న భారత ప్రజాతంత్ర యువజనం సంఘం (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. కమలనాథన్ కమిటీ నివేదిక ప్రకారం 1.42 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని తక్షణమే భర్తీచేయాలన్నారు. విభజన హామీలను కేంద్ర ప్రభుత్వం ఇంకా నేరవేర్చడం లేదన్నారు. బడ్జెట్‌లో రూ. 500కోట్లు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి.లక్ష్మణరావు మాట్లాడుతూ బాబు వస్తే జాబు వస్తుందని యువతకు హామీ ఇచ్చిన టీడీపీ ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఏటా డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి మాట తప్పారని విమర్శించారు. అర్హులకు నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే కార్యక్రమాన్ని యువత విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు టి. హరివెంకట్, ఎం. రవితేజ, పి.గాలిబ్, ఎస్‌కె మున్నా, కె.మల్లికార్జున్, జింకా నరేష్ పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

35 మండలాల్లో 4.7 మీ.మీ. వర్షపాతం

● క్రోసూరులో అధికం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో శనివారం ఉదయం 8 గంటల వరకు 35 మండలాల్లో 4.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. క్రోసూరులో అధికంగా 32.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదుకాగా, తక్కువగా చేబ్రోలో 0.6 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. నెలాఖరు వరకు జిల్లాలో 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదుకావాలి. ఈ నెల 5 తేదీ ఉదయం 8 గంటల వరకు 20.3 మిల్లీమీటర్ల వర్షం కురవాల్సివుండగా 13.1 మిల్లీమీటర్లు కురిసి 35శాతం తక్కువగా ఉంది. నాదెండ్ల, మాచవరం, యడ్లపాడు, గుంటూరు, బాపట్ల, చిలకలూరిపేట, తాడేపల్లి, భట్టిప్రోలు, పత్తిపాడు, చేబ్రోలు, దుర్గి, కాకుమాను, కారంపూడి, కొల్లూరు, నూజెండ్ల, వెల్దుర్తి మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రజాసంక్షేమానికి పెద్దపీట

● జిల్లా ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు



సభలో మాట్లాడుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు, పక్కన స్పీకర్ కోడెల తదితరులు

సత్తెనపల్లి: రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా ప్రజాసంక్షేమంలో ఎక్కడా లోటులేకుండా ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం పట్టణంలో 3.45కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఆర్ అండ్ బీ అతిథి గృహానికి, తహసీల్దార్, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల నూతన భవనాల నిర్మాణాలకు శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డు ఆవరణలో జరిగిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ సత్తెనపల్లి లాంటి వెనుకబడిన నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్-1 నియోజకవర్గంగా తీర్చిదిద్దిన ఘనత కోడెలకే దక్కుతుందన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని విశాఖ జిల్లాలో కూడా పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. మరుగుదొడ్లు, శ్మశానవాటికల నిర్మాణంలో గిన్నిస్ రికార్డు సాధించిన స్పీకర్ రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాలకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారన్నారు.

డాక్టర్ కోడెల మాట్లాడుతూ అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సత్తెనపల్లి లాంటి వెనుకబడిన నియోజకవర్గం ఈరోజు రాష్ట్రంలో ఒకటో స్థానంలో దూసుకుపోతుందంటే అందుకు సీఎం చంద్రబాబునాయుడుతోపాటు మంత్రుల సహకారం ఉందన్నారు. సభలో రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరాం, ఆర్ అండ్ బీ ఎస్ఈ రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, మార్కెట్‌యార్డు కమిటీ మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎంపీపీలు బొర్రా కోటేశ్వరరావు, ఉమాదేవి, లక్ష్మీబాయి, ఎంపీడీవో పద్మాకర్, తహసీల్దార్ శంకరబాబు, భీమినేని వందనాదేవి, మక్కపాటి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై ప్రతిపక్ష నేత జగన్ చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యమని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఎన్ఎస్‌పీ అతిథి గృహంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి కాలేకపోయానన్న కడుపుమంట, బాధ, దోపిడీ చేసే అవకాశం జారిపోయిందన్న బాధతో జగన్ ప్రేలాపనలు చేస్తున్నాడని ధ్వజమెత్తారు. మళ్లీ చంద్రబాబే సీఎం అవుతారనే అక్కసుతో జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నాడని అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. 16 నెలలు జైలులో ఉన్న జగన్‌ను దొంగ అంటారో, దొర అంటారో చెప్పాలన్నారు. జగన్ వెనుక ఉన్న నాయకులంతా దొంగలముఠా అని అన్నారు. జగన్‌లాంటి వ్యక్తికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

బీసీలకు ఇబ్బందిలేకుంటే మద్దతిస్తాం..

బీసీలకు ఉన్న రిజర్వేషన్ పోకుండా, ఇబ్బందులు కలగకుండా కాపులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏంచేసినా మద్దతిస్తామని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. కాపు రిజర్వేషన్లపై కమిషన్ నివేదిక వచ్చాక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఇప్పటికే కాపు కార్పొరేషన్ ఏర్పాటుచేసి 1000 కోట్ల నిధులు కేటాయించారన్నారు. కాంగ్రెస్ హయాంలో పెద్ద పదవులు చేసిన కాపునేతలు కాపు రిజర్వేషన్ల గురించి అప్పుడు ఎందుకు ఆలోచించలేదని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు.

బీజీతో..విపత్తి

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

ఈ ఏడాది జిల్లాలో గ్లైజల్ బీటీ, బీజీ-3 అనే విత్తనాలను పెద్దమొత్తంలో రైతులకు విక్రయించారు. బీజీ-3 మార్కెట్‌లోకి వచ్చినట్లు విజిలెన్స్, ఇంటిలిజెన్స్, ప్రచార సాధనాలు అనేక సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాయి. అయినా అధికారుల్లో చలనం లేదు. ప్రభుత్వ అనుమతి లేని పత్తి విత్తనాలను వ్యాపారులు, కంపెనీలు పెద్ద ఎత్తున అమ్మాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- విచ్చలవిడిగా అనుమతి లేని విత్తనాల అమ్మకం
- యథేచ్ఛగా బీజీ-3 పేరుతో గ్లైజల్ బీటీ విత్తనాలు
- వ్యవసాయ శాఖ పరీక్షల్లో గ్లైజల్ బీటీగా నిర్ధారణ
- కలుపు మందు కొడితే ఎండిపోతున్న పత్తి మొక్కలు
- అధికారుల అండతో రెచ్చిపోయిన నకిలీ వ్యాపారులు
- గుంటూరు, పల్నాడులో విజిలెన్స్ పెద్దఎత్తున స్వాధీనం

బీజీ-3కి అనుమతులు ఇవ్వలేదు. గ్లైఫాసేట్ అనే కలుపు మందు సంస్థ వీటిని తయారు చేసిన ట్లు ప్రచారం చేశారు. బీజీ-3 పేరుతో గ్లైజల్ బీటీగా వీటిని చలామణి చేశారు. పత్తిలో కలుపు మందు చల్లితే మొక్కలకు ఎటువంటి ప్రమాదం లేకుండా బీజీ-3 విత్తనాలు రైతులకు మేలు చేస్తాయని కొన్ని కంపెనీల సిబ్బంది ప్రచారం చేసి అనధికారికంగా అమ్మారు. పత్తి మొక్కలు నాటిన మూడు వారాల నుంచి కలుపు మొక్కలు వస్తాయి. లోతట్టు ప్రాంతాల్లో కలుపు ఎక్కువగా వస్తుంది. కొన్ని సందర్భాల్లో వర్షాలు ఎక్కువగా ఉంటే కలుపు మొక్కలు పత్తి మొక్కలను ఎదగనివ్వవు. వీటిని దృష్టిలో ఉంచుకొని పత్తిలో కలుపు మందు చల్లితే... మొక్కలకు ఎటువంటి హాని ఉండదని... దానికి సంబంధించిన గ్లైఫాసేట్ అనే రసాయనిక మందును విత్తనాలలో కలిపి వీటిని రూపొందించినట్లు ఆయా కంపెనీల ప్రతినిధులు ప్రచారం చేశారు. ఈ విత్తనాలను రశీదులు లేకుండా రైతులకు అమ్మారు. 450 గ్రాముల బీజీ-3 విత్తనాల పాకెట్‌ను రూ.700 - 800 చొప్పున అమ్మారు.

గుంటూరు, కారంపూడి కేంద్రంగా..

కారంపూడిలో బీజీ-3 పత్తి విత్తనాలకు సంబంధించిన వెయ్యి ప్యాకెట్‌లు వ్యాపారులు అమ్మినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. విజిలెన్స్ అధికారులు కారంపూడిలో దాడులు చేసి విత్తనాల ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకొని పరీక్షలకు పంపారు. జన్యు, జర్మినేషన్ పరీక్షల్లో ఈ విత్తనాలు బీటీ-3గా తేలింది. కారంపూడి వ్యాపారి తన స్వగ్రామంలో ఇంట్లోనే వీటిని తయారు చేసి భక్తి బీటీ పేరుతో అమ్మారు. గుంటూరు కుందుల రోడ్డులోని ఓ ప్రైవేట్ ట్రావెల్ కార్యాలయంలో బీజీ-3 లూజు విత్తనాలు సుమారు 250 కిలోలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ విత్తనాలు కర్నూలు నుంచి పర్చూరు వ్యాపారి ద్వారా గుంటూరు వచ్చినట్లు తేలింది. గుంటూరు, కారంపూడిల్లో విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న గ్లైజల్ బీటీ విత్తనాలను నాణ్యత నిర్ధారణ, జర్మినేషన్ (మొక్క) పరీక్షల కోసం వ్యవసాయ శాఖ అధికారులు లేబరేటరీకి పంపారు. ఈ విత్తనాలు గ్లైజల్ బీటీగా నిర్ధారిస్తూ లేబరేటరీ అధికారులు కలెక్టరేట్‌లోని వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయానికి నివేదికలు పంపారు. దీంతో ఇంతకాలం బీటీ పత్తి విత్తనాలు లేవని వాదించిన అధికారులు కంగుతిన్నారు. ప్రధానంగా జిల్లాలో నకిలీ, కల్తీ విత్తన, ఎరువులు, పురుగు మందులు, బయోల వ్యాపారులు వ్యవసాయ శాఖ అధికారుల అండతోనే



రెచ్చిపోతున్నట్లు ఈ రెండు సంఘటనలు రుజువు చేస్తున్నాయి.

కలుపు మందు చల్లితే మొక్కలు చస్తున్నాయి...

గ్లైఫాస్‌పేట్‌ను బీటీ-2లో మిళితం చేసి కలుపు మందు చల్లితే పత్తి మొక్కలు చావవని ప్రచారం చేసి బీజీ-3ని అనధికారికంగా తెరపైకి తెచ్చారు. గ్లైజల్ బీటీగా బీజీ-3ని పిలుస్తున్నారు. అనేక ప్రాంతాల్లో బీజీ-3 చేలో కలుపు మందు చ ల్లితే పత్తి మొక్కలు చనిపోతున్నట్లు వ్యవసాయ శాఖ అధికారుల దృష్టికి వచ్చింది. సత్తెనపల్లి ప్రాంతంలో పత్తి మొక్కలు చనిపోయినట్లు విజిలెన్స్ అధికారుల దృష్టికి వచ్చింది.

శ్రీకాకుళంపై కడప జట్టు విజయం

● అంతర్ జిల్లాల గ్రూప్- బి క్రికెట్ మ్యాచ్



సెంచరీ చేసిన సూర్యకిరణ్

గుంటూరు (క్రీడలు): పేరేచర్లలోని ఏసీఏ క్రికెట్ మైదానంలో అంతర్ జిల్లాల గ్రూప్-బి క్రికెట్ మ్యాచ్‌లో శ్రీకాకుళం జట్టుపై కడప జట్టు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీకాకుళం జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 89 ఓవర్లలో 277 పరుగులు చేసి ఆలౌటైంది. శ్రీకాకుళం జట్టులో సూర్యకిరణ్ 135 పరుగులు చేశాడు. అనంతరం కడప జట్టు 115.2 ఓవర్లలో 305 పరుగులు చేసింది. కడప జట్టులో హరిప్రసాద్ 67, ఆసిఫ్ హుస్సేన్ 63 పరుగులు చేశారు. రెండో ఇన్నింగ్స్‌లో శ్రీకాకుళం జట్టు 113 పరుగులు చేసి ఆలౌటైంది. కడప జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసి శ్రీకాకుళం జట్టుపై విజయం సాధించింది. కడప జట్టులో శ్రీనివాసరెడ్డి 7 వికెట్లు తీసి జట్టు విజయానికి కారకుడయ్యాడు. శ్రీకాకుళం జట్టులో సూర్యకిరణ్ సెంచరీ చేసినా ఫలితం దక్కలేదు.

నిరుద్యోగ యువతకు ఏసి, రిఫ్రిజిరేటర్ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ

గుంటూరు(విద్య): ఆంధ్రాబ్యాంకు గ్రామీణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఏసి, రిఫ్రిజిరేటర్ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ కె సుధాకరరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏడో తరగతి ఆపైన చదివి 19 నుంచి 35 సంవత్సరాలలోపు యువత ఇందుకు అర్హులని పేర్కొన్నారు. 30 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. దూర ప్రాంతాల వారికి ఉచిత హాస్టల్, భోజన సౌకర్యం కల్పించి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఆయా కోర్సులకు దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఇతర వివరాల కోసం కొత్తపేటలోని ఆంధ్రాబ్యాంకు గ్రామీణాభివృద్ధి సంస్థ(0863-2336912, 9676350350)లో సంప్రదించాలని డైరెక్టర్ కె సుధాకరరావు సూచించారు.

9 నుంచి రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీలు

● సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట కళాపురస్కారాల ప్రదానం

తెనాలి కల్చరల్ : పట్టణానికి చెందిన ప్రఖ్య చిల్డ్రన్ ఆర్ట్స్ థియేటర్ నిర్వహణలో సూపర్‌స్టార్ కృష్ణ చిల్డ్రన్ ఆర్ట్స్ అకాడమీ, భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక టీబీ రోడ్డులోని తెనాలి రామకృష్ణకవి కళాక్షేత్రమ్, ఎన్టీఆర్ కళావేదికపై ఈ నెల 9, 10, 11, 13 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి బాలల నాటికల పోటీలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో అకాడమీ అధ్యక్షుడు ఆరాధ్యుల కన్న వివరాలను తెలిపారు. ప్రతి రోజూ ఉదయం 10 గంటల నుంచి కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రముఖ కళాసంస్థలు ఏడు బాలల నాటకాలను



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న అకాడమీ సభ్యులు కన్న, లక్ష్మణ్, శాస్త్రి

ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. ప్రదర్శనలతోపాటు కళాకారులు గోపరాజు రమణ, రావినూతల శ్రీరామమూర్తి, రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి ముమ్మనేని భానుమతి, నటీమణి బి.లక్ష్మిజ్యోతి, బాలనర్తకి వై.రితిక, పౌరాణిక నటుడు ఆరాధ్యుల కోటేశ్వరరావు, అంతర్జాతీయ వెయిట్ లిఫ్టర్ ఘట్టమనేని సాయిరేవతి, నాట్యప్రవీణ చల్లా వేదవల్లిలకు కళారంగంలో కృషిచేసినందుకు గాను సూపర్‌స్టార్ కృష్ణ విశిష్ట వ్యక్తి కళాపురస్కారాలను ప్రదానం చేయనున్నట్లు అకాడమీ కార్యదర్శి అద్దెపల్లి లక్ష్మణశాస్త్రి చెప్పారు. తొలిరోజు బుధవారం ఉదయం భీమవరం ఆదిత్య కళాపరిషత్, ఎఆర్‌కెఆర్ మున్సిపల్ హైస్కూల్ వారి 'మొక్క' నాటిక, సాయంత్రం విశాఖపట్నం నవరస ఆర్ట్ థియేటర్ 'నటులున్నారు జాగ్రత్త', గురువారం తాడేపల్లిగూడెం బీవీఆర్ కళాకేంద్రం వారి 'సృష్టిలో తీయనిది', బాపట్ల ఏవీవీ హైస్కూల్ వారి 'తప్పలెన్నువారు', శుక్రవారం బండ్లమెట్ట కళాప్రియ లిటిల్ చాంప్స్, గవర్నమెంట్ హైస్కూల్ వారి 'భరోసా', నంద్యాల గురురాజ కాన్సెప్ట్ స్కూల్ వారి 'అపురూపం', ఆదివారం గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి 'గుప్పెడంత గుండెలో' నాటక ప్రదర్శనలు జరుగుతాయన్నారు. ప్రతిరోజూ కూచిపూడి, జానపద, నృత్య ప్రదర్శనలు ఉంటాయన్నారు. కార్యక్రమ వివరాలతో కూడిన బ్రోచర్‌ను అకాడమీ సభ్యులు అయినాల మల్లేశ్వరరావు, బీవీవీ ప్రసాద్, మన్నె సత్యనారాయణ, చెరుకుమల్లి సింగారావు, బి.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు.

మోడల్ మార్కెట్‌గా మిర్చి యార్డు

● ఈనామ్ అమలుకు ఎంపికచేసిన కేంద్రం

● నోడల్ అధికారిగా వ్యవసాయ, మార్కెటింగ్ సలహాదారు గంగరాజు



ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఎలక్ట్రానిక్ నేషనల్ ఎగ్రికల్చర్ అండ్ మార్కెటింగ్ (ఈనామ్) అమలుకు రాష్ట్రంలో మోడల్ మార్కెట్‌గా గుంటూరు మిర్చియార్డుని కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసింది. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఈనామ్ విధానాన్ని యార్డులో అమలులోకి తీసుకొస్తారు. దీనివల్ల ప్రపంచంలో ఎక్కడి నుంచి అయినా సరే మిర్చిని ఎలక్ట్రానిక్ బిడ్డింగ్‌లో ట్రేడర్లు పాల్గొని కొనుగోలు చేసే వెసులుబాటు ఉంటుంది. తద్వారా రైతుకు గిట్టుబాటు ధర లభ్యమయ్యే అవకాశం కలుగుతుందని అధికార వర్గాలు చెబుతున్నారు. ఈనామ్‌ని పకడ్బందీగా అమలు చేసేందుకు కేంద్రం ఒక నోడల్ అధికారిని కూడా నియమించింది. ప్రస్తుతం వ్యవసాయ, మార్కెటింగ్ సలహాదారుగా ఉన్న గంగరాజు ఈనామ్ నోడల్ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఆయన వచ్చే వారమే జిల్లా కేంద్రంలోని గుంటూరు ఏఎంసీకి వచ్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు, పాలకవర్గ సభ్యులు, అధికారులు, ట్రేడర్లు, కమీషన్ ఏజంట్లు, వేమెన్లతో సమావేశం కానున్నారు.

కేంద్రప్రభుత్వం రెండేళ్ల క్రితమే ఈనామ్ విధానాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఈ నూతన విధానం అమలులో బాలారిష్టాలు ఎదురుకావడంతో క్రమంగా వాటిని అధిగమిస్తూ వస్తోన్నది. వ్యవసాయ ఉత్పత్తులకు ఏకీకృత జాతీయ మార్కెట్ కల్పించే లక్ష్యంతో ఈనామ్‌ని అమలులోకి తీసుకొచ్చింది. ఈనామ్ పోర్టల్ ఏక గవాక్ష సర్వీసు అందిస్తుంది. ఇందులో వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్ కమిటీలకు రాక, ధరలు, కొనుగోళ్లు, ఆన్‌లైన్‌లో చెల్లింపులువంటి సేవలు అందుబాటులో ఉంటాయి. వేలం విధానంలో పారదర్శకత తీసుకొస్తుంది. రాష్ట్రంలోని అన్ని మార్కెట్లలో ట్రేడింగ్ చేయడానికి ఎక్స్‌పోర్టర్‌కు ఒక్క లైసెన్సు సరిపోతుంది. రైతులకు మేలుచేసే వ్యవసాయ విధానాలు, భూసార పరీక్షలు నిర్వహించేందుకు ఒక ప్రయోగశాలను కూడా నెలకొల్పేందుకు కేంద్రం నిధులు మంజూరుచేస్తుంది.

గుంటూరు యార్డులో ఈ-మార్కెటింగ్ విధానం రెండేళ్ల క్రితం అమలులోకి వచ్చింది. నేటికీ కొన్ని సమస్యలు అలానే కొనసాగుతున్నాయి. తాజాగా ఈనామ్‌లోకి సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి యార్డు వెళ్లబోతోంది. దీంతో గుంటూరు మిర్చికి మంచి డిమాండ్ వస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. కేంద్రప్రభుత్వం మోడల్ మార్కెట్‌గా ఎంపిక చేసిన నేపథ్యంలో రాష్ట్రంలోని ఇతర మార్కెట్లకు ఈ యార్డు ఆదర్శం కానుంది. ఈ నెల ఏడో తేదీ నోడల్ ఆఫీసర్ గంగరాజు యార్డుకు వచ్చి సమావేశం నిర్వహిస్తారు. ఇకపై ఆయన ఇక్కడే ఉండి రైతులు, అధికారులు, వ్యాపారస్తులు, పాలకవర్గ సభ్యులకు అందుబాటులో ఉంటూ ఈనామ్ విధానాన్ని పటిష్టం చేస్తారు.

ఊపందుకున్న వ్యవసాయ పనులు

- మండలంలో 8545 హెక్టార్లలో వరి సాగు
- కళకళలాడుతున్న నారుమళ్లు
- ఇప్పటికే మూడు వేల హెక్టార్లలో వెద పద్ధతిలో వరి నాట్లు
- సాగుకు కలిసొచ్చిన పట్టిసీమ నీరు


వెద పద్ధతిలో వరి నాట్లు వేసిన పొలం


వరి నాట్లు వేసిన పొలం

తెనాలి రూరల్ : ఖరీఫ్ సాగుకు రైతులు సమాయత్తం అయ్యారు. మండలంలో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. అడపదడపా కురుస్తున్న వర్షాలతో పాటు సకాలంలో పట్టిసీమ ద్వారా సాగు నీరు కాల్వల ద్వారా వదలడంతో రైతులు వ్యవసాయ పనులతో బిజీబిజీగా ఉన్నారు. నారు 20 రోజుల దశకు చేరగా, మరికొన్ని చోట్ల 10 రోజుల దశలో ఉన్నాయి. జూలై మొదటి వారంలో కురిసిన వర్షాలు కొంచెం ఇబ్బందిగా మారినా తర్వాత వారంలో దుక్కులకు అనుకూలించడంతో నారుమళ్లు పోసుకున్నారు. మూడేళ్లుగా వ్యవసాయ శాఖ వెద సాగుపై పెద్ద ఎత్తున ప్రచారం చేస్తోంది. రైతులు వెద సాగుపై ఆసక్తి చూపుతున్నారు. మండలంలోని నేలపాడు, బుర్రిపాలెం, కొలకలూరు, నందివెలుగు పలు ప్రాంతాలలో రైతులు సుమారు 3 వేల హెక్టార్లలో వెద పద్ధతిలో వరి నాట్లు పూర్తి చేశారు. కూలీల కొరత, సాగు నీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని, తక్కువ నీటితో నాట్లు వేసే అవకాశం ఉన్న వెద సాగుపై దృష్టి సారిస్తున్నారు. సాధారణ పద్ధతిలో వేసే వరి నాట్లకు, వెద సాగు నాట్లు వేసే కూలీలో సుమారు రూ.3 వేలపై పైబడి ఖర్చు తేడా రావడంతో రైతులు ఈ విధానంపై మక్కువ చూపుతున్నారు. వెద పద్ధతిలో ఎకరాకు 12 కిలోల విత్తనాలు సరిపోతున్నాయి. నారుమళ్ల పద్ధతిలో 20 కిలోల విత్తనం అవసరం ఉంటుంది. అంతే కాకుండా ట్రాక్టర్ వెద గొర్రు ద్వారా నాట్లు వేసేందుకు ఎకరాకు రూ.వెయ్యి నుంచి రూ.1200 వరకు ఖర్చుతో నాట్లు ప్రక్రియ ముగుస్తుండటంతో వెద సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. వెద సాగులో నాటిన మూడో రోజే మొలక రావడం, మొక్క మొలక వచ్చిన నెల రోజుల వరకు నీటి అవసరం లేదు. సుమారు 8545 హెక్టార్లలో ఈ ఏడాది వరి సాగుకు రైతులు సిద్ధం అవుతున్నారు. ఈ ఏడాది పట్టిసీమ ద్వారా వస్తున్న నీటిని సకాలంలో కాల్వలకు వదలడంతో డెల్టాలో ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో నీరు రావడం, దానికి తోడు అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పడటంతో నారుమళ్లు కళకళలాడుతున్నాయి దమ్ము చేయాలా అని రైతులు ఆలోచిస్తున్నారు. నారుమళ్లు తయారవడానికి ఇంకా 10-15 రోజులు సమయం ఉంది. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ముందుగా బోర్ల ద్వారా నీటి సదుపాయం ఉన్న రైతులు ఒకటి, రెండు చోట్ల నాట్లు వేసేందుకు కూడా సిద్ధమవుతున్నారు. ఆగస్టు 10 నుంచి మండలంలో ముమ్మరంగా వరి నాట్లు పడే అవకాశం ఉందని ఏవో వెంకటనరసయ్య చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో పంట పొలాలను పరిశీలించి రైతులకు ఖరీఫ్ సాగుపై సూచనలిస్తున్నట్లు తెలిపారు. ఎంపీఈవో, ఏఈవోల ద్వారా గ్రామ సభలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అదునులో సాగు నీరు అంది వర్షాలు కూడా కురిస్తే గట్టెక్కుతామని పలువురు రైతులు అంటున్నారు.

వెద సాగుతో రైతుకు లాభం



మండలంలో ఇప్పటికే మూడు వేల హెక్టార్లలో వెద పద్ధతిలో వరి నాట్లు వేశారు. దీని ద్వారా రైతుకు సుమారు రూ.5 వేల వరకు ఖర్చులు తగ్గుతాయి. దిగుబడి కూడా అధికంగా వస్తుంది. వెద సాగులో ఒక్కొక్క మొక్క నాటడం వల్ల దుబ్బు బాగా చేసే అవకాశం ఉంటుంది. పల్లపు ప్రాంతాల భూములు వెద సాగుకు పనికి రావు. వెద పద్ధతిలో కలుపు నివారణ చర్యలు ఎంతో ముఖ్యం. తక్కువ నీటితో, తక్కువ ఖర్చులో వెద సాగులో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చు. వెద సాగుపై వ్యవసాయ శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేస్తున్నాం.

- ఏవో వెంకటనరసయ్య

నేడు చక్రవర్తికి బిరుదు ప్రదానం



తెనాలి కల్చరల్ : రాష్ట్ర అర్చక ట్రైనీ అకాడమీ ఛైర్మన్ డాక్టర్ వేదాంతం రాజగోపాలచక్రవర్తికి ఆదివారం శ్రీవైఖానస సేవా సంఘం ఆధ్వర్యంలో బిరుదు ప్రదానం చేయనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. విజయవాడకు చెందిన చక్రవర్తి వైఖానస ఆగమ శాస్త్రం, వాస్తు, జ్యోతిష్య శాస్త్రాలలో పాండిత్యం పొందారు. ఆంధ్ర, ఆంగ్ల, సంస్కృత, కన్నడ భాషల్లో డిగ్రీ పట్టాలు సాధించి, పలు పరిశోధనాత్మక గ్రంథాలు రచించారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలోని చారిత్రక గ్రామాలు, ఆలయాలపై పరిశోధనలు చేసి వాటి ప్రాముఖ్యాన్ని ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నారు. టీటీడీ విజయవాడ దుర్గగుడి, శ్రీశైలం, తదితర ఆలయాలలో ప్రధాన క్రతువులు, దూరదర్శన్, ప్రభుత్వ కార్యక్రమాలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ గుర్తింపు పొందారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అర్చక ట్రైనీ అకాడమీకి ఛైర్మన్‌గా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నియమించారు. సేవా సంఘం వార్షికంగా నిర్వహించే విఖనస ముని జయంతిని పురస్కరించుకుని డాక్టర్ చక్రవర్తిని బిరుదు ప్రదానంతో సత్కరించనుంది. స్థానిక గోవర్ధనస్వామి ఆలయంలో విఖనసాచార్య స్వామికి విశేష పూజలు, గ్రామోత్సవం నిర్వహించనున్నట్లు సంఘీయులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో బారసాల



తెనాలి రూరల్ : రూరల్ మండలం కొలకలూరు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బారసాల నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి తదితరులు చిన్నారులకు నామకరణాలు చేసి, ఉయ్యాలలో వేసి బారసాల చేశారు. వార్డు మెంబర్ శ్రీను, అంగన్‌వాడీ కార్యకర్తలు సరోజిని, హైమావతి, సుభాషిణి, రాహేలు, మంజుల పాల్గొన్నారు.

తల్లి పాల ఆవశ్యకతపై అవగాహన



తెనాలి రూరల్ : స్థానిక సుల్తానాబాద్ వడ్డెరకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా గర్భవతులకు, బాలింతలకు సమావేశం నిర్వహించారు. ఏసీడీపీవో అనురాధ తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తల్లిపాలతోనే శిశువులకు సంపూర్ణ ఆరోగ్యమని ఆమె అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భవతులకు, బాలింతలు, చిన్నారులకు సేవలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శేషుకుమారి, జానకి, జయలక్ష్మి, రాణి, రజని తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు సీఎం కృషి


ప్రదర్శనలో వస్తువులను తిలకిస్తున్న ఛైర్మన్, కమిషనర్

తెనాలి రూరల్ : మహిళా సాధికారతకు కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావు అన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన వచ్చళ్ల, తినుబండారాలు, వివిధ రకాల వస్తువులను తిలకించారు. మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి వారికి బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి రుణాలిచ్చే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు వివరించారు. మున్సిపల్ కమిషనర్ శకుంతల మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి పొందేలా కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని వివిధ ఉత్పత్తులు చేయడం అభినందనీయ మన్నారు. మెప్మా ఆర్పీ జయకుమార్ మాట్లాడుతూ మెప్మా ఎండీ చిన్నతాతయ్య, పీడీ సలీంఖాన్ ఆదేశాల మేరకు మెప్మాబజార్ ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి నెల ఏదో ఒకరోజున మెప్మా సంత నిర్వహిస్తామని చెప్పారు. ఇందులో మహిళా సంఘాలు తయారు చేసిన నాణ్యమైన వస్తువులు తక్కువ ధరలకే లభిస్తాయని అన్నారు. 52 మహిళా సంఘాలతో 52 స్టాల్స్ ఏర్పాటు చేశారని చెప్పారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రదర్శన తిలకించి డ్వాక్రా సంఘాల ఉత్పత్తులు కొనుగోలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విజయసారధి, కౌన్సిలర్లు గాయత్రి, రవీంద్ర, ఆశీర్వాదం, సుధాకర్, గౌసియా బేగం, దుర్గ, కోటేశ్వరరావు, సుబ్బారావు, రిజ్వానా, అఖిల, ఆర్పీలు, సీవోలు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

తెనాలి రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-40, వంకాయ-24, బెండ-10, మిర్చి- 32 కాకర-12, బీర-8, క్యాబేజి- 18, క్యారెట్-64, దొండ-14, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-30, గోరుచిక్కుడు-22, దోస-12, సొర-08, పొట్ల-6, అరటి(1)-5, చామ-22, పెద్దచిక్కుడు-28, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 32, కీర-26, బీన్స్-64, క్యాప్సికం-50, నిమ్మకాయలు (డజను)-10



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉదయం 5.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం సమర్పించి 6 గంటలకు బాల భోగం, నివేదన చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 50 మందికి అన్నదానం చేస్తారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా నివేదన అనంతరం ఒంటి గంటకు ద్వార బంధన చేస్తారు. తిరిగి 3.50 గంటలకు ఆలయం తలుపులు తెరిచి రాత్రి 7.30 గంటలకు బాల భోగం, 8 గంటలకు ద్వార బంధనం నిర్వహిస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- గౌతమ్‌నంద, **స్వరాజ్**- నక్షత్రం, **వీనస్**- నక్షత్రం, **గెయిటీ** - రభస, **ప్రియ**- ఫిదా, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - ముఠామేస్త్రీ **లక్ష్మి**- దర్శకుడు, **శ్రీలక్ష్మి** - వైశాఖం, **సంగమేశ్వర**- గౌతమ్ నంద, **మినీ సంగమేశ్వర**- వాసుకి

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

8 కేసుల విచారణ

తెనాలి క్రైం : స్థానిక ఫ్యామిలీ కౌన్సెలింగ్ కార్యాలయంలో శనివారం 8 కేసులు విచారణకు రాగా ఒకటి పరిష్కారమైందని, మిగిలినవి వాయిదా వేసినట్లు వన్ టౌన్ కానిస్టేబుల్ జి.మల్లేశ్వరరావు తెలిపారు. కౌన్సిల్ సభ్యులుగా రావూరి శివశంకరరావు, ఖాజా సాంబశివరావు, వడ్లమాను వెంకటేశ్వర్లు, డాక్టర్ జీవనలత, మాదినేని వెంకటేశ్వర్లు, ఎం.సౌజన్య, వెచ్చా ఉషారాణి వ్యవహరించినట్లు చెప్పారు.

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ర్యాలీ



తెనాలి కల్చరల్ : మాదక ద్రవ్యాలకు యువత బానిసలు కావొద్దంటూ స్థానిక నన్నపనేని వెంకట్రావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులు శనివారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథి కళాశాల కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించామన్నారు. జేఎన్‌టీయూ కాకినాడ నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని చెప్పారు. వ్యసనాలకు అలవాటు పడితే మానసిక, శారీరక అనారోగ్యాలకు గురవుతారన్నారు. సమాజపరంగా ఎన్నో ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోందన్నారు. వారి కుటుంబాలు నష్టపోతున్నాయని వివరించారు. డ్రగ్స్‌ను వ్యతిరేకించి దేశాభివృద్ధికి దోహద పడాలని సూచించారు. కళాశాల నుంచి ర్యాలీ లింగారావు సెంటర్, ప్రకాశం రోడ్డు, లక్ష్మీ టాకీస్ మీదుగా సాగింది. నన్నపనేని భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం కన్వీనర్ మధుసూదనరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాసాధికార సర్వేపై ప్రత్యేక డ్రైవ్

కొల్లిపర : ప్రజా సాధికార సర్వేలో నమోదు చేసుకోని వారి కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సీహెచ్ వెంకట రమణమూర్తి అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని గ్రామాల ప్రజలు ఎవరైనా ప్రజా సాధికార సర్వేలో పేర్లు నమోదు చేయించుకోక పోతే ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు. సర్వేలో పేర్లు నమోదు కాకపోతే ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు పొందే అవకాశం లేదని తెలిపారు. సర్వే సెప్టెంబర్ 15వ తేదీ వరకు పొడిగించినట్లు చెప్పారు. సర్వేలో పేర్లు నమోదు చేయించుకోకపోతే అనేక ఇబ్బందులు గురి కావాల్సి వస్తుందన్నారు. పల్ సర్వే పూర్తి చేయటానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఆర్ఐ మూర్తి, ఏఎస్‌వో మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

తెనాలి అర్బన్ : మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, డిబేట్ పోటీలలో విజేతలను ప్రకటించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో అమర వీరుల దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో పట్టణంలోని పది పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని హెచ్ఎం శరత్‌బాబు తెలిపారు. విజేతలకు ఈ నెల 12వ తేదీన బహుమతులు అందజేస్తామన్నారు.

విద్యతోనే ఉన్నత స్థానాలు

తెనాలి కల్చరల్ : విద్యతోనే ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని స్థానిక బాలాజీరావు పేటలోని వైష్ణవి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాటిబండ్ల శ్రీనివాసరావు అన్నారు. కళాశాల విద్యార్థిని షేక్ యాస్మిన్ కేంద్ర ప్రభుత్వ జాతీయ స్థాయి ఇన్‌స్పైర్ అవార్డు సాధించింది. 2017 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 983 మార్కులు సాధించినందుకు గాను యాస్మిన్‌కు ప్రభుత్వం అవార్డును ప్రకటించింది. శనివారం కళాశాలలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థిని యాస్మిన్‌కు ఐదు సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ.80 వేలు చొప్పున ప్రభుత్వం బహుమతిగా అందజేస్తుందని చెప్పారు. యాస్మిన్ స్ఫూర్తిగా విద్యార్థులు విద్యలో రాణించాలని ఆయన కోరారు. అవార్డు సాధించిన యాస్మిన్‌ను అధ్యాపకులు మురళి, పురుషోత్తమరాజు, బాబు, శశి, జయలక్ష్మి, ధనలక్ష్మి, వీనా తదితరులు అభినందించారు.


యాస్మిన్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు

తెలుగు పత్రికా రంగంలో 'చక్రపాణి' ముద్ర

తెనాలి కల్చరల్ : తెలుగు పత్రికా రంగంలో చక్ర పాణి చెరగని ముద్ర వేశారని, ప్రత్యేక శైలి ఆయన సొంతమని పలువురు కళాకారులు నివాళులర్పించారు. పట్టణానికి చెందిన సామాజిక, సాంస్కృతిక, సాహిత్య సంస్థ ప్రజ్వలిత ఆధ్వర్యంలో శనివారం చక్రపాణి 109వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఐతానగర్‌లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించు కున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ శకుంతల మాటాడుతూ తెనాలిలో 1908 ఆగస్టు 5న జన్మించిన ఆలూరు వెంకట సుబ్బారావు చక్రపాణిగా గుర్తింపు పొందారన్నారు. బెంగాల్ సాహిత్యాన్ని తెలుగులో అనువదించారని వివరించ్నారు. ఆంధ్రజ్యోతి వారపత్రిక, యువ మాస పత్రిక, సినిమా పత్రిక, చందమామ పలు భాషల్లో నడిపారని తెలిపారు. సంస్థ అధ్యక్షుడు నాగళ్ల వెంకటదుర్గాప్రసాద్ మాట్లాడుతూ విజయ సంస్థను స్థాపించి నాగిరెడ్డితో కలిసి పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించారని వివరించారు. తెలుగు చిత్ర సీమను సుసంపన్నం చేశారని తెలిపారు. కార్యక్రమంలో జేఎస్ఆర్ కృష్ణయ్య, ఎం.రామలింగేశ్వరరావు, రమేష్ బాబు, పందింటి సుబ్బారావు, తెనాలి వినయ్, గంజి దుర్గా తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న కమిషనర్ శకుంతల, దుర్గాప్రసాద్

బూత్ కమిటీలతో పార్టీ బలోపేతానికి కృషి

తెనాలి రూరల్ : బూత్ కమిటీలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ కోరారు. స్థానిక ప్రకాశం రోడ్డు లోని ఓ ప్రైవేట్ కళాశాల ప్రాంగణంలో మండల స్థాయి బూత్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. బూత్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, నాయకులతో చర్చించారు. శివకుమార్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తుందన్నారు. అందులో భాగంగా ప్రధాని మోదీకి ఎన్నికల సమయంలో సలహాదారుగా పనిచేసిన ప్రశాంత్‌కిషోర్ మన పార్టీకి సలహాదారుగా నియమించారని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి 60 రోజుల ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. బూత్ కమిటీ స్థాయి నుంచే పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయన్నారు. పార్టీకి చిత్తశుద్ధితో పని చేసే వారినే బూత్ కమిటీలో సభ్యులుగా చేర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు నల్లమోతు శివనాగేశ్వరరావు, బూరెల దుర్గ, కె.రాజమోహన్, మహ్మద్ అన్సారీ, వేముల మహేష్, అక్కిదాసు కిరణ్, బాలగురవమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ శివకుమార్

11న వ్యాసరచన, క్విజ్ పోటీలు

తెనాలి అర్బన్ : జనవిజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని మారీసుపేటలోని ఎన్‌సీఆర్‌ఎన్ఎం హైస్కూల్‌లో ఈ నెల 11న జరిగే పోటీల వివరాలను హెచ్ఎం వేజళ్ల ఉమామహేశ్వర్ వివరించారు.

తల్లిపాల వారోత్సవాలు

కొల్లూరు : మండలంలోని దోనేపూడిలో తల్లిపాల వారోత్సవాలను సూపర్‌వైజర్ దానమ్మ శనివారం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులకుతల్లి పాల విశిష్టతను వివరించారు. వారోత్సవాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

సంగం డెయిరీల్లో పాలుపోస్తే రాయితీలు

డెయిరీ పాలకవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు


పంపిణీ చేస్తున్న డెయిరీ పాలకవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు

కొల్లిపర : రైతులు సంగం డెయిరీల్లో పాలు పోయడం వలన అనేక రాయితీలు పొందవచ్చని డెయిరీ పాలకవర్గ సభ్యుడు శాఖమూరి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కొల్లిపర శివారు గుదిబండివారిపాలెం పాలకేంద్రంలో బోనస్ పంపిణీలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. సంఘం అధ్యక్షుడు జొన్నల కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామాల్లో పాల ఉత్పత్తి రానురాను తగ్గిపోతుందని వెంకటేశ్వరరావు అన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పశువుల పెంపకంపై దృష్టి పెడితే పాల ఉత్పత్తి పెరగటానికి అవకాశం ఉందని తెలిపారు. డెయిరీ మేనేజర్ అదినారాయణ మాట్లాడుతూ సంగం డెయిరీలో పాలుపోసిన రైతులకు బీమా సౌకర్యం ఉన్నట్లు వివరించారు. రైతులకు సబ్సిడీపై దాణాను ఇస్తున్నట్లు తెలియజేశారు. 2016-17 సంవత్సరానికి గాను సంఘ సభ్యులకు 1,18,419 బోనస్‌గా పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి తియ్యగూర శంకరరెడ్డి, పాల సంఘం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం


ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు,

కొల్లిపర : పుట్టిన బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిపాలు ఇవ్వాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ్రాజ్యం అన్నారు. శనివారం తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. సామ్రాజ్యం మాట్లాడుతూ పిల్లల విషయంతో ఆరోగ్య సూత్రాలను తప్పని సరిగా పాటించాలన్నారు. తల్లిపాలు ఇవ్వడంతో బిడ్డకు, తల్లికి మధ్య అనురాగం పెరుగుతుందని తెలిపారు. కాన్పు అయిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టడం మంచిదని వివరించారు. పిల్లలకు తల్లిపాలు రోజుకు కనీసం 6 నుంచి 8సార్లు పాలు ఇవ్వవచ్చని తెలియజేశారు. కాన్పు అయిన వెంటనే బిడ్డకు తల్లిపాలు పట్టడం మంచిదన్నారు. పిల్లలకు తల్లిపాలు ఇవ్వటం వలన వ్యాధినిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. తల్లిపాలు ఇచ్చినంతకాలం తల్లికి తిరిగి గర్భం రాదన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.సీతమ్మ, ఎల్.నిర్మలా జ్యోతి, ఎం. అరుణ, వసంతకుమారి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకారం

తెనాలి టౌన్ : లయన్స్ క్లబ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం ఉదయం 11.30 గంటలకు నిర్వహించనున్నారు. శశి వేదిక గంగానమ్మ పేటలో 2017-18 సంవత్సరానికి నూతనంగా ఎంపికైన అధ్యక్షుడు కొర్రపాటి శ్రీనివాసరావు, కార్యదర్శి చలువాది వెంకటసుబ్బారావు, కోశాధికారి కంభంపాటి వెంకటకుమార్, కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుందని లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి స్నేహ సభ్యులు తెలిపారు. ముఖ్య అతిథిగా పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ నూతలపాటి వీరప్రకాశరావు పాల్గొంటారని వివరించారు.

తల్లిపాలలో పోషక విలువలు

సీడీపీఓ అనూరాధ



వేమూరు : తల్లి పాలతో పిల్లలకు పోషక విలువలు పెరిగి ఆరోగ్యవంతులవుతారని సీడీపీఓ అన్నవరపు అనూరాధ అన్నారు. శనివారం స్థానిక అంబేడ్కర్‌నగర్‌లో ఏరియా సూపర్‌వైజర్ హిమబిందు అధ్యక్షతన తల్లి పాల వారోత్సవ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథి అనూరాధ తల్లి పాల ప్రయోజనాన్ని గర్భిణులు, బాలింతలకు వివరించారు. వేమూరు, బలిజేపల్లి అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎం జయమణి, ఆయాలు తదితరులు హాజరయ్యారు.

11న ఐఏఎఫ్ ర్యాలీ

వేమూరు : వింగ్ కమాండర్, కమాండింగ్ ఆఫీసర్, 12 ఎయిర్‌మెన్ సెలక్షన్ సెంటర్, ఎయిర్‌ఫోర్స్ బోయినపల్లి, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో ఈ నెల 11న విజయవాడ ఇందిరా గాంధీ స్టేడియంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కె.నరసింహారావు తెలిపారు. ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇస్తారని వివరించారు. అభ్యర్థులు 1998 జనవరి 13 నుంచి 2001 జూన్ 27 మధ్య జన్మించి, ఇంటర్మీడియ ట్‌తో సమానమైన విద్యలో 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. డిప్లొమో కలిగిన వారు అనర్హులు. 1.6 కిలోమీటర్ల పరుగు, పుల్‌అప్స్‌లో పాల్గొనాలి. ఆసక్తిగలవారు స్టెప్, స్వశక్తి కార్యాలయంలో 0863-2234176 సంప్ర దించాలని ఆయన సూచించారు.

ఆమోద పత్రాలు అందజేత



వేమూరు : రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు చెందిన గృహ నిర్మాణ శాఖ ద్వారా సొంత ఇంటి నిర్మాణం చేసుకునేందుకు మండలంలోని జంపనిలో 51 మంది లబ్ధిదారులకు శనివారం అనుమతి పత్రాలను సర్పంచ్ గవిని అరుణకుమారి పంపిణీ చేశారు. ప్రత్యేక అధికారి, తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. గ్రామసభలో లబ్ధిదారులకు అనుమతి పత్రాల పంపిణీ జరిగింది. 2011 గణాంకాల ప్రకారం ప్రభుత్వం గుర్తించిన రెండు పథకాల ద్వారా లబ్ధిదారులకు అనుమతులు లభించాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు రామకృష్ణప్రసాద్, మరియమ్మ, వీఆర్వోలు శర్మ, లక్ష్మి, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భేషుగ్గా బయోమెట్రిక్ అమలు

- క్రమపద్ధతిలో పాఠశాలల తీరు
- ప్రతి సెక్షన్‌కు యంత్రం కావాలి: విద్యార్థులు
- ఆధునిక యంత్రాలు కోరుతున్న ఉపాధ్యాయులు



హాజరు వేస్తున్న ఉపాధ్యాయులు

వేమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టిన బయోమెట్రిక్ విధానం వేమూరు మండలంలో భేషుగ్గా అమలు అవుతోంది. ముఖ్యంగా పాఠశాలల పనితీరు క్రమ పద్ధతిలో కొనసాగుతుంది. గతంలో చాలా మంది ఉపాధ్యాయులు సమయ పాలన పాటించే వారు కారు. అలాగే విద్యార్థుల తీరు, మధ్యాహ్న భోజనం అమలులో అవినీతి చోటు చేసుకునేది. కానీ, బయోమెట్రిక్ విధానం ద్వారా ఆ తీరు మారింది. ఉపాధ్యాయుల గైర్హాజరు శాతం పూర్తిగా తగ్గింది. సమయ పాలనతో పరుగుపెడుతూ పాఠశాలలకు వస్తున్నారు. విద్యార్థులు కూడా ఫుల్ ప్రజెంట్ పలుకున్నారు. ఉపాధ్యాయులతో పాటుగా విద్యార్థులు కూడా బయోమెట్రిక్ హాజరు తెలపడం ద్వారా పాఠశాలల పర్యవేక్షణను ప్రభుత్వం నేరుగా ఆన్‌లైన్ ద్వారా తెలుసుకునే అవకాశం లభించింది. మండల స్థాయి అధికారులకు కూడా పర్యవేక్షణ భారం తగ్గింది. ముఖ్యంగా మధ్యాహ్న భోజనం అమలులో అవినీతి పోయి ప్రభుత్వ ఖర్చు కూడా తగ్గడం విశేషం. అయితే ప్రస్తుతం సరఫరా చేసిన బయోమెట్రిక్ యంత్రాలు ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా, సామర్థ్యం కలిగినవి కాకపోవడంతో కొన్నిచోట్ల అది పని చేయడం లేదు. హైస్కూల్స్‌లో ప్రతి ఒక్కరికి హాజరు తెలిపేందుకు కనీసం ఒక నిమిషం సమయం తీసుకుంటుంది. అలాగే విద్యార్థులకు కూడా, అయితే ప్రభుత్వం తక్కువ సంఖ్యలో యంత్రాలు ఇవ్వడం వల్ల ప్రతి వంద మంది విద్యా ర్థులకు 100 నిమిషాల సమయం పడుతోంది. దీంతో వారికి బోధనా సమయం తగ్గుతోంది. కాబట్టి ప్రభుత్వం దీనిపై సరైన ఆలోచన చేసి ఆధునిక పరికరాలను ప్రతి సెక్షన్‌కు ఒకటి చొప్పున సరఫరా చేయాలని ఉపాధ్యా యులు కోరుతున్నారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశా లలకు కూడా విద్యార్థుల సంఖ్య ఆధారంగా యంత్రాలు సరఫరా చేయాల్సి ఉంది.

లబ్ధిదారులకు చంద్రన్న బీమా పత్రాల పంపిణీ



పత్రాలు అందజేస్తున్న ఎంపీపీ మధుసూదనప్రసాద్

కొల్లూరు : చంద్రన్న బీమా పథకం పత్రాలను ఎంపీపీ డాక్టర్ కనగాల మధుసూదన ప్రసాద్ లబ్ధిదారులకు అందజేశారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 16 మందికి మంజూరైన బీమా పత్రాలను ఏపీఎం కృపాసాగర్, ఎంపీపీ చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ, ప్రమాదవశాత్తు కుటుంబ పెద్దలు మరణిస్తే చంద్రన్న బీమా పథకం ఎంతో తోడ్పాటుతుందన్నారు. పేద కుటుంబాలకు ఆపదలు సంభవిస్తే ఆ లోటు తీర్చలేనిదని, వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం చంద్రన్న బీమా పథకం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, వెలుగు సిబ్బంది హనోక్, జ్ఞానేశ్వరరావు, బీమామిత్రులు అనూషా, వీఏవోలు తదితరులు పాల్గొన్నారు.

100 గజాల ఆక్రమణలకు పట్టాలు

కొల్లూరు : 100 గజాల ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న పేదలకు ఉచితంగా పట్టాలు అందజేస్తామని తహసీల్దార్ ఎ.శేషగిరిరావు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని పోతార్లంక, తిప్పలకట్ట గ్రామాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గృహ నిర్మాణ పథకంలో భాగంగా గ్రామ సభలు నిర్వహించారు. పోతార్లంకలో 185, తిప్పలకట్టలో 106 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని నివాసాలు ఏర్పరచుకున్న వారు పట్టాల కోసం మీ సేవలో దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ సూచించారు. ఎంపీడీవో జీవీ సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలలో ఈపూరులో 347, చిలుమూరులో 316, పెదలంకలో 126 మంది లబ్ధిదారులను ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఎంపిక చేశారు. ఆయా గ్రామ సభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

డీఆర్‌డీఏ పథకాలపై సమీక్ష



వివరాలు అడుగుతున్న ట్రైనీ కలెక్టర్ స్వప్నిల్ దినకర్

అమృతలూరు : డ్వాక్రా సంఘాల పనితీరుని శిక్షణ కలెక్టర్ స్వప్నిల్ దినకర్ శనివారం పరిశీలించారు. స్థానిక మండల వెలుగు ప్రాజెక్టు కార్యాలయంను శిక్షణలో భాగంగా మండల సమాఖ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సంఘాల పనితీరు, డీఆర్‌డీఏ పథకాలను సమీక్షించారు. పలు విషయాలపై ఆరా తీశారు. మండల సమాఖ్య ఆధ్వర్యంలో జనరల్ స్టోర్సు ఆయన పరిశీలించారు. పీడీ హబీబ్ బాషా మాట్లాడుతూ లోపాలు లేకుండా పథకాలను అమలు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు పాముల రజని, ఐబి ఏపీఎం సాంబశివరావు, సీసీలు నాంచారయ్య, బుల్లిబాబు, బలరాం పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న ఏఎంసీ చైర్మన్ విజయబాబు

వేమూరు : మండల పరిధిలో మూడు పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు శనివారం సంబంధిత చెక్కులు పంపిణీ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు చేతుల మీదుగా వాటిని అందించారు. చంద్రన్న బీమా పథకం ద్వారా 11 మంది మృతుల కుటుంబాలకు సాయం పంపిణీ చేశారు. వారిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరికి ఒక్కొక్కరికి రూ.5 లక్షలు, సాధారణంగా మృతి చెందిన 9 మందికి ఒక్కొక్కరికి రూ.30 వేలు చొప్పున మొత్తం రూ.12.70 లక్షలు అందించారు. కాపు కార్పొరేషన్ ద్వారా అబ్బనగూడవల్లికి చెందిన ఎ.కస్తూరి, జంపనికి చెందిన బి.సుగుణ, యు.సరస్వతిలకు పాడి పరిశ్రమ నిర్వహణ నిమిత్తంగా ఒక్కొక్కరికి రూ.1.20 లక్షలు చొప్పున సాయం పంపిణీ చేశారు. జీడీసీసీ బ్యాంకు వేమూరు బ్రాంచి ద్వారా బీసీ కార్పొరేషన్ నిధి నుంచి వరహాపురానికి చెందిన టీవీ వెంకటేశ్వరరావుకు ఆటో కొనుగోలుకు ఎంపిక చేసి సంబంధిత చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహారావు, ఏపీఎం జయశ్రీ, టీడీపీ నాయకులు అమిరినేని రవి, సురేంద్ర, ప్రసాద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ భవిష్యత్‌కు గొడ్డలిపెట్టు



మాట్లాడుతున్న ఎస్ఐ మురళి

దుగ్గిరాల: ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులు భవిష్యత్ చేజేతులా నాశనం చేసుకున్నట్లేనని ఎస్ఐ ఎం.మురళి పేర్కొన్నారు. డాక్టర్ కొత్త రఘురామయ్య మెమోరియల్ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ నిరోధంపై విద్యార్థులకు అవగాహన శనివారం నిర్వహించారు. కంభంపాటి నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు, సాటి విద్యార్థులతో సోదర భావం, స్నేహభావంతో మెలగాలన్నారు. కొత్తగా కళాశాలకు వచ్చే విద్యార్థుల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేలా సీనియర్ల ప్రవర్తన ఆదర్శవంతంగా ఉండాలని హితవు పలికారు. మానసికంగా, మాటలతో, శారీరకంగానూ సాటి విద్యార్థులతో అనుచితంగా ప్రవర్తించిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఒక పర్యాయం ఎఫ్ఐఆర్ నమోదైతే, భవిష్యత్‌లో వారు ఉద్యోగాలు పొందేందుకు అర్హత కోల్పోతారని గుర్తుచేశారు. సత్ప్రవర్తనతో ప్రతి విద్యార్థి కుటుంబం, కళాశాల, దేశానికి ఉపయోగపడే పౌరుడిగా ఎదగాలన్నారు. డిగ్రీ, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సత్యప్రభ, బి.జవహర్‌బాబు, పీడీ రవికిరణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

9న సామూహిక ఎలుకల నివారణ

కొల్లూరు : సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ఈ నెల 9వ తేదీ నిర్వహిస్తున్నట్లు ఏవో ప్రేమ్‌సాగర్ తెలిపారు. మండల పరిధిలోని 11 గ్రామాల్లోని రైతులు ఒకే దఫా సామూహికంగా ఎలుకల నివారణ కోసం వరి పొలాల్లోని రంధ్రాల్లో మందు వేసు కోవాలని సూచించారు. బ్రోమోడమోలిన్ మందును వ్యవసాయ శాఖ రైతులకు ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. 9వ తేదీన ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ఎలుకల నివారణ మందును పంపిణీ చేయనున్నట్లు ఏవో తెలిపారు. హెక్టారుకు 480 గ్రాముల నూకలు, 10 గ్రాముల మంచి నూనెను రైతులు తమ వెంట తీసుకు రావాలని ఆయన కోరారు.

ఆంధ్రజ్యోతి
16
చిలకలూరిపేట
గుంటూరు । ఆదివారం 6 ఆగస్టు 2017
చిలకలూరిపేట । యడ్లపాడు । నాదెండ్ల

నేడు హ్యాపీ సండే

చిలకలూరిపేట :ప్రభుత్వ ఆదేశాల మేరకు చిలకలూరిపేట పురపాలకసంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7 గంటలకు ఎన్ఆర్‌టిఈ సెంటర్ మోడరన్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద హ్యాపీ సండే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ నామా కనకరావు ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌లు, జన్మభూమి కమిటీ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొనాలని కోరారు.

అభివృద్ధికి ఆమడదూరంలో రజకకాలనీ

- కనీస సదుపాయాలకు నోచని వైనం
- ఇబ్బందుల్లో కాలనీవాసులు

నాదెండ్ల : మేజరు పంచాయతీ నాదెండ్లలోని రజకకాలనీలో కనీస మౌలిక వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీ ఏర్పడి మూడు దశాబ్దాలు గడచినా అభివృద్ధిలో ఇంకా వెనుకబడి ఉంది. కనీస సౌకర్యాలు లేకపోవడంతో కాలనీ ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 200లకు పైగా నివాస గృహాలున్న ఈ కాలనీలో 20 వీధుల వరకు ఉన్నాయి. సుమారు వెయ్యి మంది ప్రజలు కాలనీలో నివసిస్తున్నారు.

సమస్యలివే...

- ప్రధాన రహదారి మినహా అంతర్గత రహదారులన్నీ కంపచెట్లతో, పిచ్చిమొక్కలతో నిండి పోయాయి.
- రాత్రి వేళల్లో కాలనీవాసులు పాముల భయంతో బాధపడుతున్నారు.
- సీసీ రోడ్లు, కాల్వలు లేకపోవడంతో వర్షాకాలం వస్తే ఎక్కడి నీరు అక్కడే నిలిచి దోమల బారినపడి అనారోగ్యం పాలవుతున్నారు.
- వీధులలో విద్యుత్తు దీపాలు లేక, ఉన్నవి వెలగక అగచాట్లు పడుతున్నారు.
- తాగునీరు కాలనీకి సక్రమంగా సరఫరా కావడంలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. పేరుకు కుళాయిలు ఉన్నా చుక్కనీరు రాని పరిస్థితి నెలకొంది.


కాలనీలో కాల్వలు, సీసీ రోడ్డు లేక అధ్వానంగా ఉన్న వీధి


పిచ్చిచెట్లతో నిండిన ఇంటి పరిసరాలు

నీటికి అల్లాడుతున్నాం

కాలనీలో సగం మందికి నీరు రావడంలేదు. వచ్చిన నీరు కూడా శుభ్రంగా లేదు. కాలనీలో ఉన్న ఉప్పునీటి బోరు, బావినే ఆధారంగా చేసుకొని కాలం గడుపుతున్నాం. సమస్యను అధికారులకు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కాలేదు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలి


\- మెంతుల లక్ష్మి, కాలనీవాసి



ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నాం

గ్రామంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేస్తున్నాం. సర్పంచ్‌గా నేను బాధ్యతలు స్వీకరించిన తర్వాత 4 వేల మీటర్ల సీసీ రోడ్లు ఏర్పాటు చేయించా. 30 ఎకరాలలో చెరువు తవ్వి తాగునీటి సమస్య పరిష్కరించాం. కొత్త చెరువు కావడం వలన నీరు మట్టిగా కనిపిస్తున్నది. 90 శాతం సిమెంటు రోడ్లు ఏర్పాటు చేస్తాం. అన్ని సమస్యలను పరిష్కరిస్తా.

\- గోరంట్ల సుబ్బారావు, సర్పంచ్, నాదెండ్ల



మహిళల నిరసన

- వైన్‌షాపు ఏర్పాటుకు వ్యతిరేకంగా...

గణపవరం(నాదెండ్ల) : మండలంలోని గణపవరం గ్రామ పరిధిలోగల కుప్పగంజివాగు సమీపాన వైన్‌షాపు ఏర్పాటును వ్యతిరేకిస్తూ స్థానిక మహిళలు శనివారం ఆందోళన వ్యక్తం చేశారు. షాపు ఏర్పాటు చేస్తున్న ప్రాంతం వద్దకు వచ్చి వారు తమ నిరసన వ్యక్తంజేశారు. ఈ ప్రాంతంలో వైన్‌షాపులు ఏర్పాటు చేస్తే తాము నివాసం ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. వినాయకుడి గుడి ఉండగా సమీపంలో వైన్‌షాపుకు అధికారులు ఎలా అనుమతి ఇచ్చారని వారు నిలదీశారు. తాము అభ్యంతరం తెలుపగా సంబంధిత వ్యక్తులు ఎట్టి పరిస్థితిలోనూ షాపును ఏర్పాటు చేసి తీరుతామని చెప్పారని వాపోయారు.

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా 46, వంకాయ 44, బెండకాయలు28, పచ్చిమిర్చి 45, కాకరకాయలు 40, బీరకాయలు 22, దొండకాయలు 36, గోరుచిక్కుళ్లు 30, దోసకాయలు 20, పొట్లకాయ 25(ఒక్కటి), సొరకాయ 10(ఒక్కటి), మునగకాయ 5(ఒక్కటి), అరటి 8(ఒక్కటి), బంగాళ దుంప 18, క్యారెట్ 60, క్యాబేజి 18, క్యాలీఫ్లవర్ 32, బీట్‌రూట్ 40, చేమదుంప 36, ఉల్లిపాయలు 15.



ఉపాధ్యాయులకు సత్కారం

గణపవరం(నాదెండ్ల) : మండలంలోని గణపవరం గ్రామం రాజీవ్‌గాంధీ కాలనీలోగల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీ అయ్యారు. బదిలీ అయిన కృష్ణకుమారి, నాగరాణి, ద్రాక్షాయణిలను ప్రధానోపాధ్యాయులు గురులింగం, ఉపాధ్యాయులు సాంబశివరావు, రూన్సీలక్ష్మి, సీతారావమ్మ, విద్యార్థులు సత్కరించారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి

చిలకలూరిపేట అర్బన్ : పార్లమెంటు సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా చూడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు బందెల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చిలకలూరిపేట శాఖ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగ విద్యార్థులపై ప్రభుత్వం పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అఖిలపక్షం ఏర్పాటు చేసి ప్రభుత్వం ఢిల్లీ తీసుకువెళ్లేలా చూడాలన్నారు. కార్యక్రమంలో బండారు దేవసహాయం, ప్రార్థనరాజు, బొంతా సుబ్బారావు పాల్గొన్నారు.

వాడవాడలా పచ్చదనమే లక్ష్యం

- మొక్కలు నాటిన విద్యార్థులకు 5 మార్కులు ఇచ్చేందుకు సన్నాహం!
- లక్ష మొక్కలు నాటడమే ధ్యేయం
- ఛైర్‌పర్సన్ చెంచుకుమారి

చిలకలూరిపేట అర్బన్ : వాడవాడలా పచ్చదనం పెంపొందించడమే లక్ష్యంగా మిషన్ హరితాంధ్రప్రదేశ్‌ను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి అన్నారు. స్థానిక చార్లెస్ కాన్వెంట్‌లో శనివారం వనం- మనం కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఆమె విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయానికి అనుగుణంగా ఆకుపచ్చని హరితాంధ్రప్రదేశ్ సాధించాలంటే ప్రజలందరి సహకారం అవసరమన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో లక్ష మొక్కలు నాటాలని లక్ష్యం నిర్ణయించిందన్నారు. భవిష్యత్తులో మొక్కలు నాటి సంరక్షించిన విద్యార్థులకు 5 మార్కులు కేటాయించే విధంగా సన్నాహాలు చేస్తున్నామన్నారు. అనంతరం ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మద్ది వెంకట అప్పారావు, పాఠశాల కరస్పాండెంట్ సుభిత, హెచ్ఎం జెనిత పాల్గొన్నారు.


వనం- మనంలో భాగంగా చార్లెస్‌లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటుతున్న ఛైర్‌పర్సన్ చెంచుకుమారి

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

చిలకలూరిపేట

మున్సిపల్ ఛైర్‌పర్సన్	9849907279
మున్సిపల్ కమిషనర్	9849907278
మున్సిపల్ డీఈ	9849906585
ప్రభుత్వ ఆసుపత్రి	08647-254433
మార్కెట్‌యార్డు ఛైర్మన్	9240412306
తహసీల్దార్	9849904025
అర్బన్ సీఐ	9440796227
రూరల్ సీఐ	9440796268

ఆహారపదార్థాలు ఎమ్మార్పీకే విక్రయించాలి

చిలకలూరిపేట అర్బన్ : సినిమా థియేటర్లలో ఆహారపదార్థాలను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సివిల్ సప్లయి డీటీ పోలా నాగేశ్వరరావు హెచ్చరించారు. శనివారం పట్టణంలోని కేఆర్ కాంప్లెక్స్ థియేటర్లలోని క్యాంటిన్‌లను తనిఖీ చేశారు. తినుబండారాలను విక్రయిస్తున్న ధరలను ప్రేక్షకులనుంచి అడిగి తెలుసుకున్నారు. లీటర్ వాటర్ బాటిల్ రూ.30లు, 4 సమోసా, ఒక ప్యాకెట్ పాప్‌కార్న్, 250 ఎంఎల్ సాఫ్ట్ డ్రింక్ వంటి వాటిని రూ.60లకు విక్రయాలు జరుపుతున్నట్లు గుర్తించారు. ఈ విషయంపై థియేటర్ యాజమాన్యాన్ని ప్రశ్నించగా ఎమ్మార్పీ రేట్లకే తాము విక్రయాలు జరుపుతున్నట్లు తెలిపారు. కాగా థియేటర్‌లో టిక్కెట్ విక్రయాలు, అనుమతులు వంటి రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ ఆళ్ల చంద్రారెడ్డి, వీఆర్వో సురేష్, వీఆర్ఏలు పాల్గొన్నారు.


సినిమా థియేటర్‌లో వాటర్ బాటిల్ ధరలు పరిశీలిస్తున్న డీటీ పోలా నాగేశ్వరరావు

సినిమా గైడ్

కృష్ణమహల్	శమంతకమణి
విజయభాస్కర్	గౌతమ్‌నంద
కేఆర్ మినీ	నిన్నుకోరి
భాస్కర్	జబ్ హరి మీట్ సేజల్
మంగాడీలక్స్	వైరస్
శ్రీనివాసా	ఫూజీ
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	డీజే
కళామందిర్	నక్షత్రం
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	దర్శకుడు
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	నక్షత్రం

అంకితభావంతో పనిచేయాలి

చిలకలూరిపేట : ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీలు తప్పనిసరి అని ఎక్కడ చేసినా అంకితభావంతో పని చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని ఎంఈవో కె లక్ష్మి అన్నారు. మండలంలోని గంగన్నపాలెం ఎంపీపీఎస్ పాఠశాలలో బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను శనివారం ఘనంగా సత్కరించారు. పాఠశాల హెచ్ఎం కె నాగేశ్వరరావు నకరికల్లు మండలం బాలాజీనాయక్ తండాకు, ఎస్ పిచ్చమ్మ మురికిపూడికి, పి నాగరాజు నకరికల్లు మండలం పీపీ చెరువు పాఠశాలకు బదిలీ అయ్యారు. కార్యక్రమంలో సర్పంచి నళిని, హెచ్ఎం మార్గరేట్, దాత విజయభాస్కర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిన్న శివాలయంలో నవగ్రహాల వద్ద పూజల్లో భక్తులు

శని త్రయోదశి పూజలు

చిలకలూరిపేట అర్బన్ : శ్రావణ శనివారం, శని త్రయోదశిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రముఖ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ లక్ష్మీనారాయణ, కౌన్సిలర్‌లు, యార్డు డైరెక్టర్‌లు పూజలు చేశారు. శని త్రయోదశి సందర్భంగా కళామందిర్ సెంటర్‌లోని నాగేంద్రస్వామి దేవాలయంలోని నవగ్రహాలకు, చౌత్రాసెంటర్‌లోని ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలోనూ, ఎన్టీఆర్ కాలనీలోని వెంకటేశ్వరస్వామి దేవాలయాలలోనూ ప్రత్యేక పూజలు చేశారు.

గ్యాస్ సబ్సిడీ ఎత్తివేత నిర్ణయం ఉపసంహరించుకోవాలి

చిలకలూరిపేట అర్బన్ : కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్‌పై ఇచ్చే సబ్సిడీని ఎత్తివేయాలన్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు నాగభైరు రామసుబ్బాయమ్మ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. వంటగ్యాస్‌పై రాయితీ ఎత్తివేయడంతో పేద, సామాన్య కుటుంబాల వారు ఆందోళనలో పడ్డారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా ఉన్నాయంటూ మండిపడ్డారు. ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే సీపీఐ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లలిత, చంద్రమౌళి, వెంకటయ్య, చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ కార్యదర్శి సుభాని పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రామసుబ్బాయమ్మ

సమష్టి కృషితో ఇళ్ల పథకం లక్ష్యం నెరవేరుద్దాం

- చైర్‌పర్సన్, కమిషనర్
- బ్యాంకు మేనేజర్ల సమావేశం

చిలకలూరిపేట టౌన్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అందరికీ ఇళ్ల పథకం లక్ష్యాన్ని సమష్టి కృషితో పూర్తిచేద్దామని మున్సిపల్ కమిషనర్ నామా కనకారావు కోరారు. పట్టణంలో పీఎంఏవై ఎన్టీఆర్ నగర్ పేరుతో నిర్మించబోతున్న 4,512 గృహనిర్మాణాలకు సంబంధించి మున్సిపల్ చైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి అధ్యక్షతన ఆమె చాంబర్‌లో శనివారం సాయంత్రం ఏపీ టీడ్కో, లీడ్‌బ్యాంకు మేనేజర్‌తోనూ, పలు బ్యాంకుల అధికారులతోనూ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఒక్కో ఇంటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3లక్షలు చెల్లిస్తాయన్నారు. రూ.లక్ష నాలుగు విడతలలో చెల్లించాలని నిర్ణయించారన్నారు. శనివారం నాటికి 300చ.అ విభాగానికి 2,180, 365చ.అ నిర్మాణానికి 299, 430 చ.అ నిర్మాణానికి 623మంది డీడీలు అందించారన్నారు. ఆగస్టు 15 వరకు తుది గడువు ఇస్తున్నామని, డీడీలు చెల్లించాలన్నారు.

సంక్రాంతి నాటికి వెయ్యి ఇళ్ల పూర్తి : ఏపీ టీడ్కో ఎస్ఈ కోటేశ్వరరావు

నిర్మాణాలను చేపడుతున్న షాపూర్‌జి పల్లోంజి సంస్థకు ఏ విభాగంలో ఎన్ని ఇళ్లు అనే తుది నివేదిక అందించాల్సి ఉందన్నారు. నిర్మాణాలకు అచ్చులు మలేషియా నుంచి రావలసి ఉన్న నేపథ్యంలో విభాగాల వారీగా స్పష్టత వస్తే ఇళ్ల నిర్మాణం మొదలు పెడతారన్నారు. సంక్రాంతి నాటికి 1000 నిర్మాణాలను పూర్తి చేసి అందిస్తామన్నారు.

ఒక్కో బ్యాంకు శాఖకు 250 ఇళ్ల కేటాయింపు : జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ మానం సుదర్శనరావు

మొత్తం 4,512 ఇళ్ల రుణాల కోసం ప్రభుత్వం స్థానికంగా ఉన్న 18 బ్యాంకు శాఖలకు ఒక్కో శాఖకు 250 ఇళ్లకు రుణం ఇవ్వాలని తెలిపింది. రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇల్లు కేటాయిస్తున్నట్టు లబ్ధిదారునికి ఇచ్చిన ధ్రువపత్రం, అప్రూవల్ ప్లాన్, లబ్ధిదారుని కేవైసీ ఇతర వివరాలు బ్యాంకులకు అందించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏపీ టిడ్కో ఈఈ ఆదినారాయణ, టీపీవో రవికుమార్, మున్సిపల్ మేనేజర్ అమర్‌నాథ్, ఆర్వో ఫణికుమార్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులు, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ నామా కనకారావు పక్కన మున్సిపల్ ఛైర్‌పర్సన్ జి.చెంచుకుమారి

వర్షపు నీటి నిల్వ

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలో ప్రధాన రహదారులలో ప్రయాణం వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. చిన్నపాటి వర్షం కురిసిందంటే చాలు రహదారుల పక్కన నీరు నిలిచిపోతోంది. ప్రధానంగా కేబీ రోడ్డు, ఎన్ఆర్‌టీ సెంటర్‌లో అమృత్ పైలాన్ పక్కన, చిలకలూరిపేట-నరసరావుపేట రహదారుల పక్కన పరిస్థితి తీవ్రంగా ఉంది. అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఈ రహదారుల మార్జిన్లలో నీరు నిల్వ లేకుండా చూసి ఇబ్బందులు పరిష్కరించాలని పట్టణవాసులు కోరుతున్నారు.



బీఎన్‌రావు చౌదరికి వైద్యరత్న పురస్కారం



మాజీ సీఎం రోశయ్య నుంచి జ్ఞాపిక అందుకుంటున్న డాక్టర్ బీఎన్‌రావు చౌదరి

చిలకలూరిపేట : మండలంలోని కావూరు గ్రామంలో కావూరు హెల్ప్‌లైన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత హోమియో వైద్యం ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బీఎన్‌రావు చౌదరికి వైద్యరత్న పురస్కారం లభించింది. హైదరాబాద్‌కు చెందిన సుమన్‌ఆర్ట్స్ థియేటర్స్ కల్చరల్ అండ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రంగాలలోని ప్రముఖులకు పురస్కారాలను ప్రధానం చేసింది. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తమిళనాడు మాజీ గవర్నర్, ఏపీ మాజీ ముఖ్య మంత్రి కొణిజేటి రోశయ్య బీఎన్‌రావు చౌదరికి పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా బీఎన్‌రావు చౌదరిని కావూరు హెల్ప్‌లైన్ ట్రస్టు సభ్యులు, ట్రస్టుకు సహాయం అందిస్తున్న దాతలు, కావూరను గ్రామస్థులు అభినందించారు.

పిచ్చిమొక్కల ప్రాంగణం

- ఎటు చూసిన అవే దర్శనం
- 30 పడకల సామాజిక ఆస్పత్రి ఆవరణలోని పరిస్థితి ఇదీ



ప్రభుత్వ ఆసుపత్రి శవాగారం పక్కన పిచ్చిమొక్కలు



వార్డులకు మధ్యలో ఇలా..

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలో చీరాల రహదారిలో ఉన్న 30 పడకల సామాజిక ఆసుపత్రి ప్రాంగణం పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉంది. ఆసుపత్రి భవనం ఎదురు, శవాగారం పక్కన, వార్డుల వెనుకవైపు, వార్డులకు మధ్యలో, శిథిలావస్థలకు చేరిన క్వార్టర్స్ ప్రాంగణంలో పిచ్చిమొక్కలు, కంపచెట్లు గుబురుగా పెరిగాయి.

- గత ఏడాది ఆసుపత్రి ఆవరణలో ఇవే పరిస్థితులు నెలకొనడంతో వార్డులలోకి పాములు వచ్చిన సంఘటనలు అందుకు నిదర్శనం.
- మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ఇటీవల రెండుసార్లు ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు చేసి, చిన్న చిన్న సమస్యలను సత్వరమే పరిష్కరించుకోవాలని వైద్యులకు సూచించారు. ఇప్పటికైనా సమస్యలను పరిష్కరించాలని రోగులు కోరుతున్నారు.

ఆకట్టుకున్న భక్త చింతామణి నాటకం

చిలకలూరిపేట : పట్టణంలోని సీఆర్ క్లబ్ ఓపెన్ ఆడిటోరియంలో శనివారం ప్రదర్శించిన భక్తచింతామణి నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెలా సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా ఈ నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. బెల్లంకొండ కోటయ్య, త్రికోటేశ్వర నాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈ నాటకంలో బిల్వ పాత్రను కొప్పవరపు శ్రీనివాసరావు, భవానీ పాత్రను డీవీ సుబ్బారావు, చింతామణిగా నెల్లూరి భానుమతి, రాధ, చిత్రగా అశ్విని, సుబ్బిశెట్టిగా నాగండ్ల నరసింహారావు, దామోదరుడిగా షేక్ మహబూబ్, శ్రీహరిగా బెల్లంకొండ కోటయ్య పాత్రలు వేశారు. ఈ సందర్భంగా క్లబ్ సాంస్కృతిక విభాగం సభ్యులు చెరుకూరి కాంతయ్య, గోరంట్ల నారాయణలను సభ్యులు సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మద్దిలక్ష్మయ్య, పావులూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు జక్కంపూడి శ్రీనివాసరావు, కోశాధికారి నన్నపనేని వెంకట్రామయ్య, తేళ్ల సుబ్బారావు, తేలప్రోలు వీరయ్య చౌదరి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

పెదకూరపాడు: పెదకూరపాడులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం(నేడు) లలితా ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆసుపత్రి పీఆర్వో శివరత్నకుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని పెదకూరపాడు, దాని సమీప గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

పెదకూరపాడు: సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పెదకూరపాడు శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. స్థానికంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చంద్రన్నబీమా, ఎన్‌టీఆర్ వైద్యసేవ, ఎన్‌టీఆర్ ఆరోగ్యరక్ష పథకాలతో పాటు అన్ని గ్రామాలనూ అభివృద్ధి పథంలో తీసుకెళ్ళేందుకు విశేష కృషి చేస్తున్నారన్నారు. రైతులకు రుణ విముక్తి, పొదుపు సంఘాలైన ఒక్కొక్క గ్రూపుకు 1 లక్ష రూపాయలను ఉచితంగా అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. సాగునీటిని అందించేందుకు పట్టిసీమ ద్వారా డెల్టా ప్రాంతానికి నీరు అందిస్తున్నారని, ఆ నీటితో రైతులు పంటలు పండించుకుంటున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

జరుగుతున్నాయని అన్నారు. వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నా ఇసుక సీనరేజీను కూడా పక్కనపెట్టి ప్రజలకు ఉచితంగా అందించేందుకు ఇసుక పాలసీని ప్రవేశపెట్టారన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలోని ఏ రేవు నుంచి ఇసుక ట్రాక్టర్లు, లారీలు వెళ్ళినా అవి తనవే అని మాట్లాడటం దురదృష్టకరమన్నారు. ఇసుకకు సంబంధించి కలెక్టర్, ఎస్పీ, మైనింగ్ అధికారుల టీంలు పని చేస్తున్నాయని, ఈ విషయాన్ని ప్రతిపక్ష నేతలు మరిచి అసత్య ఆరోపణలు చేయటం దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ప్రజా నిర్ణయానికి అనుగుణంగా తమ ప్రభుత్వం పాలన చేస్తోందని, ఎవరి వ్యక్తిగత స్వార్థాలు పార్టీలో పని చేయవన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, వైస్ ఎంపీపీ గల్లా బాబూరావు, ఎంపీటీసీ షేక్ ముంతాజ్, టీడీపీ మండల కోశాధికారి కంచాల రమేష్, మండల నేతలు షేక్ మాబు, షేక్ రఫి, కూరపాటి వాసు ఉన్నారు.



కన్నెగండ్లలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న రామగోపాలరావు, ఆంజనేయులు, చంద్రయ్య

చంద్రయ్య సేవలు అభినందనీయం

పెదకూరపాడు: ప్రతి ఏడాదీ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించటంలో లయన్స్‌క్లబ్ సభ్యులు, పెద్దింటి చంద్రయ్య చేస్తున్న కృషి అభినందనీయమని టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు అన్నారు. మండలంలోని కన్నెగండ్లలో శనివారం సత్తెనపల్లి లయన్స్‌క్లబ్ సభ్యులు, పెద్దింటి చంద్రయ్య సహకారంతో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నోటుబుక్స్‌లను, పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెలుగు రైతు జిల్లా కార్యదర్శి బాష్యం ఆంజనేయులు మాట్లాడారు. చంద్రయ్య లాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కోరంపల్లి లక్ష్మీనర్సమ్మ, ఉపసర్పంచ్ పెద్దింటి భాస్కరరావు, పార్టీ నేతలు కోరంపల్లి నరేంద్రబాబు, నరసింహారావు, వసంతరావు, ఏటుకూరి వెంకటరత్నం, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



గోపాలరావు, బాష్యం, వెంకటరత్నంలనుజ సన్మానిస్తున్న చిత్రం

గోపాలరావు, ఆంజనేయులకు సన్మానం

పెదకూరపాడు: తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా బెల్లంకొండ రామగోపాలరావు, తెలుగు రైతు జిల్లా కార్యదర్శిగా భాష్యం ఆంజనేయులు, మండల నేతగా ఏటుకూరి వెంకటరత్నం నియామకమైన సందర్భంగా మండలంలోని కన్నెగండ్లలో శనివారం సర్పంచ్ కోరంపల్లి లక్ష్మీనర్సమ్మ వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువలతో, బొకేలతో గ్రామానికి చెందిన పార్టీ నేతలు కోరంపల్లి నరసింహారావు, నరేంద్రబాబు సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దింటి భాస్కరరావు, లయన్స్‌క్లబ్ సభ్యులు పెద్దింటి చంద్రయ్య పాల్గొన్నారు.



జానీమూన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న పెదకూరపాడు ఎంపీటీసీ ముంతాజ్‌కరిముల్లా

జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్‌కు జన్మదిన శుభాకాంక్షలు

పెదకూరపాడు: జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్‌కు పెదకూరపాడు ఎంపీటీసీ షేక్ ముంతాజ్ కరిముల్లా కలిసి పుష్పగుచ్ఛం అందించారు ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన తెలుగు మహిళలు



మాట్లాడుతున్న తెలుగు మహిళా జిల్లా కార్యదర్శి వేగుంట రాణి, సామ్రాజ్యం తదితరులు

పెదకూరపాడు: అన్న అమృతహస్తం పథకం ద్వారా గర్భిణులకు అందిస్తున్న ఆహారం ఇంటికి తీసుకెళ్ళటానికి అంగీకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జిల్లా తెలుగు మహిళా సంఘం వారు తెలిపారు. శనివారం గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో జిల్లా తెలుగు మహిళా సంఘం కార్యదర్శి వేగుంట రాణి మాట్లాడారు. ఇంటికి తీసుకెళ్లేలా అనుమతి కోసం పెదకూరపాడు శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్ళగా ఆయన సూచనమేరకు జిల్లా తెలుగు మహిళా తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ కార్యకర్తలు గత నెల 26న ముఖ్యమంత్రిని కలిసి వారికి సమస్యలు విన్నవించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ జిల్లా కన్వీనర్ కొల్లి లక్ష్మీనర్సమ్మ, చెరుకూరి సామ్రాజ్యం ఉన్నారు.



పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

పెదకూరపాడు: మండలంలోని తమ్మవరం సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారుల కేంద్రంలో 101 మంది పాల ఉత్పత్తిదారులకు 7 లక్షల రూపాయల బోనస్‌ను సంగం డెయిరీ డైరెక్టర్ వలివేటి అందించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ సంగం డెయిరీలోని పాల ఉత్పత్తిదారులకు పలు విధాలుగా చేయూతను అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ వి హరిబాబు, పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ప్రతినిధి తోట శ్రీ వెంకట వీరనాగేంద్రరావు, తోట హరిబాబు, గంటా తిరుపతిరావు పాల్గొన్నారు.

అచ్చంపేట: మండలంలోని పెదపాలెం గ్రామ సంగం డెయిరీ పాల ఉత్పత్తిదారులకు 4 లక్షల 65 వేల 152 రూపాయలు శనివారం బోనస్‌ను పంపిణీ చేశారు. సంగంలో 188 మంది సభ్యులు ఉన్నారు. సంగం డెయిరీ డైరెక్టర్ ధర్మారావు, రెంటపాళ్ళ పీసీసీ మేనేజర్ రామకృష్ణ, సూపర్‌వైజర్ గోపిరమేష్, సంఘ అధ్యక్షుడు పాటిబండ్ల వెంకట నారాయణ, సంఘ వేతన కార్యదర్శి చిరుమామిళ్ళ నరసింహారావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నేతలు

జగన్ దిష్టిబొమ్మ దహనం

● నల్లబ్యాడ్జీలతో టీడీపీ నేతల నిరసన

పెదకూరపాడు: మండలకేంద్రంలో శనివారం తెలుగుదేశం అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. తొలుత గ్రామంలో ఊరేగించి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్, తెలుగు యువత మండల అధ్యక్షుడు మక్కెన సాగర్, తెలుగురైతు జిల్లా కార్యదర్శి భాష్యం ఆంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, ఎంపీటీసీ షేక్ ముంతాజ్, తెలుగు మహిళా అధ్యక్షురాలు గంగినేని లీలావతి, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, పార్టీ మండల కోశాధికారి మంచాల రమేష్, మండల నేతలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

క్రోసూరు: పెన్షన్ల పంపిణీ తీరును ఎండీవో అనూరాధ శనివారం పరిశీలించారు. పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. మండలంలో 4,482 పెన్షన్లు ఉన్నాయని తెలిపారు. ఒక్కదొడ్లేరు, నాగవరం మినహా అన్ని గ్రామాల్లోనూ పెన్షన్ల పంపిణీ సక్రమంగానే జరుగుతోందని వెల్లడించారు. ప్రతి గ్రామంలోనూ పెన్షన్ల పంపిణీని నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలియజేశారు.



పెన్షన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎండీవో అనూరాధ

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం

తహసీల్దార్	: 9949098618
ఎస్ఐ	: 9440796269
ఎంపీడీవో	: 7032983509
ఎంఈవో	: 9110331798
వ్యవసాయాధికారి	: 8886614096
వైద్యాధికారి	: 8121943623

క్రోసూరు మండలం

ఎంపీడీవో	: 7032983498
ఎంఈవో	: 9502423782
ఎస్ఐ	: 9440796235
ఏఈఓ	: 8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	: 9440812336

అచ్చంపేట మండలం

తహసీల్దార్	: 9949098611
ఎస్ఐ	: 9440796234
ఎంపీడీవో	: 7032983482
ఎంఈవో	: 9949510703

భీమునిగుంటవాగు మరమ్మతులు సక్రమంగా చేయాలి

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లేళ్ల వెంకటప్పయ్య



వాగు మరమ్మతు పనులను పరిశీలిస్తున్న వెంకటప్పయ్య, తదితరులు

బాపట్ల టౌన్ : భీమునిగుంటవాగు మరమ్మతులు సక్రమంగా చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లేళ్ల వెంకటప్పయ్య అన్నారు. శనివారం పార్టీ శ్రేణులు, రైతులతో కలిసి ఆయన ఆ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, భీమునిగుంటవాగులో గుర్రపుడెక్కను మాత్రమే ఎక్స్‌కవేటర్లతో తీస్తున్నారన్నారు. వాగుకు ఎటువంటి మార్కింగ్ చేయకుండా, పంట భూముల్లో నుంచి వచ్చే మురుగునీరు భీమునిగుంటవాగులోకి వచ్చేందుకు తూములు ఏర్పాటుచేయకుండా, ఇరువైపులా వాగుకట్టలను పటిష్ఠపర్చకుండా పనులు చేస్తున్నారని విమర్శించారు. దీనివలన రైతులకు ఎటువంటి ప్రయోజనం లేకపోగా, బలహీనకట్టల వలన వర్షా కాలంలో వాగులోని నీరు పంటభూముల్లోకి చేరే ప్రమాదం ఉన్నదని తెలిపారు. గతంలో కూడా ఈ వాగును ఇదేవిధంగా తవ్వడం వలన రైతులు చాలా నష్టపోయారన్నారు. రైతులు పండించిన పంటలను ఇంటికి తరలించుకోవడానికి అనుకూలంగా వాగు కట్టలను వెడల్పు చేసి, పటిష్ఠపరచాలని రైతులు కోరుతున్నారు. వెంకటప్పయ్య వెంట పీసీసీ కార్యదర్శి షేక్ ఆసిఫ్‌హుస్సేన్, డీసీసీ కార్యదర్శి యాతం మోజెస్‌రాజు, నీలం కోటేశ్వరరావు, కోట వెంకటేశ్వరరెడ్డి, రైతులు తోట నాగేశ్వరరావు, తోట వండయ్య, అంగిరేకుల నాగులు, తోట గాంధీ, నర్రా అర్జున్ తదితరులు ఉన్నారు.



తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం : సర్పంచ్

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం) : తల్లిపాలతోనే బిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యమని ఖాజీపాలెం సర్పంచ్ మెండు ఇందిర అన్నారు. మండలంలోని ఖాజీపాలెం అభ్యుదయ ఉన్నత పాఠశాలలో శనివారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గూడపాటి అన్నపూర్ణ మాట్లాడుతూ, తల్లిపాలు చిన్నారులకు శ్రేష్ఠమైనవన్నారు. ప్రసవించిన గంటలోపే బిడ్డకు ముర్రుపాలు పట్టించాలన్నారు. ఆరు నెలల వరకు తల్లిపాలు, 7వ నెల నుంచి అదనపు ఆహారాన్ని బిడ్డకు తినిపించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి శ్రీలత, లక్ష్మీ, వనకుమారి, జనార్దనమ్మ, సంతోషం, అంగన్‌వాడీ చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఐరన్ బల్లల వితరణ

అల్లూరు (పిట్టలవానిపాలెం) : మండలంలోని అల్లూరు మంతెన సత్యనారాయణరాజు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం పూర్వవిద్యార్థి బిట్రా వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ బి.శివరామకృష్ణ సహాయ సహకారంతో 50వేల రూపాయల విలువ గలిగిన 30 ఐరన్ బల్లలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఉయ్యూరి వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణారావు, రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీనివాసరావు, వాసవి సేవాదళ్ జిల్లా కార్యవర్గ సభ్యులు వేమూరి శ్రీనివాసరావు, కుర్రా వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ పోలిరెడ్డి, సీఆర్పీ శ్రవంతి, విద్యార్థులు పాల్గొన్నారు.



అల్లూరు జడ్పీహెచ్ పాఠశాలకు బల్లలు అందజేస్తున్న పూర్వవిద్యార్థి వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ, తదితరులు

ఉపాధ్యాయుడు 'శనగపల్లి'కి ఘన నివాళి



బాపట్ల : ఎందరో విద్యార్థుల భవితకు బంగారు బాట వేసిన పురపాలక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు శనగపల్లి సుబ్బారావు ఆదర్శనీయుడని ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు పేర్కొన్నారు. ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో శనగపల్లి ప్రథమ వర్ధంతిని మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో శనివారం నిర్వహించారు. శనగపల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ, అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొందిన ఆయన సేవలు ఎనలేనివన్నారు. పాఠ్యాంశాలే కాకుండా విద్యార్థులు దినపత్రికలు తప్పనిసరిగా చదివేలా పటిష్ఠమైన పునాది వేశారన్నారు. అనేకమంది పేద విద్యార్థులకు చదువు చెప్పించారని తెలిపారు. కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు బి.ఆదిశేషారెడ్డి, ఉపాధ్యాయులు ఎన్.మహేశ్వరరావు, డానియేలు వి.వెంకటేశ్వర్లు, టి.వి.నారాయణ, టి.సుబ్బారావు, గద్దె ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు తల్లిపాలు శ్రేయస్కరం

* అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శేషమ్మ

కర్లపాలెం : చిన్నారులకు తప్పనిసరిగా తల్లిపాలనే ఇవ్వాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శేషమ్మ అన్నారు. మండలంలోని దిండువారిపాలెంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో కలిసి ఆమె తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మందపాటి ఎస్తేరమ్మ, మందపాటి పరమానంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పాండురంగరాజు మృతి ప్రజలకు తీరనిలోటు

మాజీ ఎమ్మెల్యే అనంతవర్మరాజు

అలకాపురం (పిట్టలవానిపాలెం) : డాక్టర్ పాండురంగరాజు మృతి ఈ ప్రాంత ప్రజలకు తీరనిలోటు అని బాపట్ల టీడీపీ మాజీ ఎమ్మెల్యే మంతెన అనంతవర్మరాజు అన్నారు. డాక్టర్ పాండురంగరాజు గుంటూరు జనరల్ ఆసుపత్రి, మాజీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించారు. పిట్టలవానిపాలెం మండలం అలకాపురం గ్రామంలోని తన స్వగ్రామంలో మృతిచెందారు. వీరు రాష్ట్రంలోని పలు జిల్లాలలో వైద్యుడిగా సేవలందించారు. గుంటూరు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహించి, ప్రజల మన్ననలు పొందారు. గుంటూరు వైద్యకళాశాలలో హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంట్‌గా పనిచేశారు. ఖాజీపాలెం డిగ్రీ కళాశాలకు కరస్పాండెంట్ సెక్రటరీగా పనిచేస్తూ ఈ ప్రాంత ప్రజలకు ఉచితంగా వైద్య సేవలను అందించి, వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. డాక్టర్ పాండురంగరాజుకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. శనివారం ఉదయం 10గంటలకు డాక్టర్ ఆయన అంత్యక్రియలను నిర్వహించారు. పలువురు ప్రముఖులు ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారిలో బాపట్ల ఏఎంసీ మాజీ డైరెక్టర్ మంతెన గంగరాజు, ఏఎంసీ చైర్మన్ గోకరాజు నరసరాజు, ఆర్‌కె ఎడ్యుకేషన్ సొసైటీ వి.రాధాకృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కిషోర్‌కుమార్, కేవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణంరాజు, డి.ఎస్.రాజు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.సుబ్బరాజు, ఎంపీపీ బొలగాని వెంకటసులోచన, టీడీపీ మండల కన్వీనర్ గోకరాజు శ్రీధర్, పెనుమత్స రవివర్మ, వేగిరాజు శివరామరాజు, అలకాపురం ఉపసర్పంచ్ మంతెన సుబ్బరాజు, కోసంపూడి వెంకటనరసరాజు, పలువురు ప్రముఖులు, నాయకులు, పరిసర గ్రామాల ప్రజలు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వంటపాత్రల పంపిణీ



మండల పరిధిలోని ముండూరుపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి వంటపాత్రలను పంపిణీ చేసినట్లు గ్రామ సర్పంచ్ ఎం.అల్లెలూయ శనివారం తెలిపారు. ఈ అంగన్‌వాడీ కేంద్రానికి రూ.5వేల విలువ కలిగిన వంటపాత్రలను పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ముక్కామల శివ, కార్యదర్శి కొండలరావు, వార్డు మెంబర్ యెహోషువా, కార్యకర్త అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు. (బాపట్ల టౌన్)

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 40, బీర: 20, బెండ: 30, టమోట: 50, దొండ: 25, దోస: 20, కాకర: 25, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 40, బీట్‌రూట్: 35, చేమ: 25, బంగాళదుంప: 17, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 33, గోరుచిక్కుడు: 25.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240



వెన్నెలకంటినగర్ సమీపంలో ఈస్ట్‌స్వాంప్ డ్రెయిన్ కట్టలను పటిష్ట పరుస్తున్న ఎక్స్‌కవేటర్, పక్కన పటిష్టపరచిన కట్ట

ఈస్ట్‌స్వాంప్ డ్రెయిన్‌కు మరమ్మతులు

బాపట్ల : ఈస్ట్‌స్వాంప్ డ్రెయిన్‌కు మరమ్మతులు చేపట్టారు. గత ఏడాది ఈస్ట్‌స్వాంప్ కట్టలు సరిగ్గా లేక వరదల సమయంలో వెన్నెలకంటినగర్ సమీపంలో గండిపడి కాలనీ మొత్తం జలదిగ్బంధంలో చిక్కుకుంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్సీ అన్నం సతీష్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయించారు. అయితే పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయించకపోవడంతో సమస్య పునరావృతం అవుతుందని వెన్నెలకంటినగర్‌వాసులు పాలకుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మరోసారి మరమ్మతులు చేశారు. గండ్లు పడే ప్రాంతాలను గుర్తించి, అక్కడ కట్టలు పటిష్టపరిచారు. ముంపు సమస్య లేకుండా చర్యలు చేపడతామని కాలనీవాసులకు తెలిపారు.



పటిష్ట చర్యలు తీసుకుంటాం

ఈస్ట్‌స్వాంప్ డ్రైన్ వల్ల వెన్నెలకంటి నగర్‌వాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం. ఎమ్మెల్సీ అన్నంసతీష్ ప్రభాకర్ సూచన మేరకు కట్టలు పటిష్ట పరిచి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాం. కట్టలు పటిష్ట పరచటం వలన పరిసరప్రాంతాల రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.

– పంగులూరి వెంకటేశ్వర్లు, డీసీ అధ్యక్షుడు

బీఎస్ఎన్ఎల్ వినియోగదారులు ఆధార్ అనుసంధానం చేయాలి

బాపట్ల : బీఎస్ఎన్ఎల్ మొబైల్ వినియోగదారులంతా తప్పనిసరిగా తమ నెంబర్‌కు ఆధార్ కార్డు అనుసంధానం చేయించుకోవాలని జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎం.రమేష్ తెలిపారు. స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయం లేదా సేల్స్ టీమ్ దగ్గర ఆధార్‌కార్డు తీసుకొచ్చి అనుసంధానం చేయించుకోవచ్చునని సూచించారు.

పేరలిలో 13 క్వార్టర్ సీసాల మద్యం స్వాధీనం

కర్లపాలెం : మండలంలోని పేరలి పంచాయతీలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కాగిత నరేష్‌ను శనివారం ఏఎస్ఐ నాగమల్లేశ్వరరావు అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు. నరేష్ నుంచి 13 మద్యం సీసాలను స్వాధీనపర్చుకున్నట్లు తెలిపారు.

మందుబాబులకు కౌన్సెలింగ్

బాపట్ల : పట్టణంలోని రైలుపేట వద్ద ఉన్న వైన్‌షాపు పరిసరాల్లో మందుబాబుల ఆగడాలు పెరిగిపోతున్నాయని ఫిర్యాదులు రావడంతో పోలీసులు స్పందించారు. పట్టణ ఎస్ఐ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది శనివారం రాత్రి వైన్‌షాపు పరిసరాల నుంచి మందుబాబులను తరిమివేశారు. మద్యం తాగి రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.

పాఠశాలలో ఉచిత వైద్యశిబిరం

బాపట్ల టౌన్ : పట్టణంలోని మామ్స్‌టచ్ ప్లేస్కూల్‌లో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణుడు పి.సురేష్ హాజరై పిల్లలను పరీక్షించారు. అవసరమైనవారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

కర్లపాలెం : సంగం డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాలకేంద్రాల పరిధిలోని పాల ఉత్పత్తిదారులకు గత సంవత్సరం కన్నా ఈ ఏడాది రూపాయి అదనంగా బోనస్ అందజేస్తున్నట్లు సంగం డెయిరీ పాలకవర్గ సభ్యుడు మరీదు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని బత్తులవారిపాలెం, పేరలిపాడు గ్రామాల పాలకేంద్రాల్లో పాలు పోసేవారికి శనివారం బోనస్ పంపిణీ చేశారు. గతం సంవత్సరం లీటర్‌కు రెండున్నర బోనస్ పంపిణీ చేయగా, ఈ ఏడాది లీటర్‌కు రూ.మూడున్నర బోనస్‌గా అందజేశామన్నారు. పేరలిపాడులో 79మందికి లక్షా 60వేల ఒక్క రూపాయి, బత్తులవారిపాలెంలో 119మందికి రూ.3,28,903 పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ అప్పికట్ల మేనేజర్ వి.వెంకటరమణనాయుడు, సూపర్‌వైజర్ ఉప్పాల సందీప్ కృష్ణ, సంఘ అధ్యక్షులు జె.శామ్యూల్‌రాజు, టి.వీరబ్రహ్మం, కార్యదర్శులు సీహెచ్.శ్రీనివాసరావు, వై.మున్నేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ పాలకవర్గ సభ్యుడు వెంకటేశ్వరరావు

జూనియర్ అసిస్టెంట్‌గా మీరాబి బాధ్యతల స్వీకారం



పిట్టలవానిపాలెం : స్థానిక మండల పరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్‌గా నూర్‌బాషా మీరాబి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన సురేష్ బదిలీపై గుంటూరు వెళ్లారు. మీరాబిని మండలపరిషత్ సిబ్బంది మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	- ఫిదా
శ్రీనివాస	- గౌతమ్‌నంద్
అలంకార్	- దండుపాళ్యం-2
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం)	- డీజె దువ్వాడ జగన్నాథమ్
విజయలక్ష్మి(ఖాజీపాలెం)	- గౌతమ్‌నంద్
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం)	- ఫిదా

ఈ దుస్థితి మనకొద్దు

● రూరల్ సీఐ సామినేని శ్రీనివాసరావు



బాపట్ల టౌన్ : రోడ్డు ప్రమాదాలు జరిగితే పరిస్థితులు ఈ విధంగా ఉంటాయని, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవగాహన కార్యక్రమాన్ని రూరల్ సీఐ సామినేని శ్రీనివాసరావు, ఎస్ఐ చల్లా సురేష్ నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌ను వాడాలని, వాహనదారుడు లైసెన్స్ కలిగిఉండి, ఇన్సూరెన్స్ చేయించుకుని ఉండాలని సూచించారు.

పీఆర్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా లక్ష్మయ్య

● జడ్పీలో ఏకగ్రీవంగా ఎన్నికలు

(ఆంధ్రజ్యోతి - గుంటూరు)

పంచాయతీరాజ్ నాల్గో తరగతి ఉద్యోగుల సంఘం అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా వి.లక్ష్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా పరిషత్ ఆవరణలో శనివారం అసోసియేషన్ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరాజులు జిల్లా ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిశీలకుడిగా వై.పోలయ్య వ్యవహరించారు. నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరాజులు ప్రకటించారు. కార్యవర్గ వివరాలు ఇలా ఉన్నాయి. అధ్యక్షుడిగా వి.లక్ష్మయ్య, అసోసియేట్ అధ్యక్షులు ఎస్‌కె మస్తాన్‌వలి, గౌరవాధ్యక్షుడిగా వై.సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా పెదమాబు సుభానీ, ప్రధాన కార్యదర్శిగా పి.ప్రకాశరావు, సంయుక్త కార్యదర్శిగా ఎస్ శ్రీనివాసరావు, ట్రెజరర్‌గా జె.నాగరాజు, కోశాధికారిగా జి.శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శిగా ఎం.రామారావు, కార్యాలయ కార్యదర్శిగా జయలలిత, కార్యవర్గ సభ్యునిగా వినోద్, మార్కెండేయులు తదితరులను ఎన్నుకున్నారు.

వ్యర్థాలు తొలగించరూ..



ఖాళీ కొబ్బరిబోండాలు, టైర్లలో నీళ్లు నిల్వ ఉండి ఉత్పత్తి అయ్యే దోమలు కుట్టడం వలన డెంగ్యూ జ్వరాలు వస్తాయని అధికారులు చెప్పడమేగాని, వాటి నిర్మూలనకు చర్యలు చేపట్టడంలేదు. నియోజకవర్గంలోని బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లోని ప్రధాన రహదారుల పక్కన ఖాళీ కొబ్బరి బొండాలు గుట్టలుగా వేసి ఉంటున్నాయి. బాపట్ల నుంచి కర్లపాలెం వెళ్ళే హైవే రోడ్డు పక్కనే అనేకచోట్ల వీటిని గుట్టలుగా వేస్తున్నారు. సంబంధిత అధికారులు వీటిని తొలగించే ప్రయత్నం చేయడంలేదు. ఇదేవిధంగా పట్టణ పరిసర ప్రాంతాలు, మండలాల్లో కూడా ఈ ఖాళీ బొండాలు దర్శనమిస్తున్నాయి. జ్వరాలు విజృంభించక ముందే అధికారులు వాటిని తొలగింపజేయాలని ప్రజలు కోరుతున్నారు. **(బాపట్ల)**

ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు సమన్వయంతో సాగాలి

● జడ్పీ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్

ఆంధ్రజ్యోతి, గుంటూరు : ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పని చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ జానీమూన్ సూచించారు. జిల్లా పరిషత్ ఆవరణలో శనివారం నాలుగో తరగతి ఉద్యోగుల సంఘ కార్యాలయం అదనపు భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు వి.లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జానీమూన్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పదవీ విరమణ వయసును 60 ఏళ్లకు పెంచినట్లు గుర్తు చేశారు. మండల, జిల్లా పరిషత్‌లో ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. నాలుగో తరగతి ఉద్యోగుల కార్యాలయ భవనానికి రూ.10 లక్షలు కేటాయిస్తున్నట్లు చెప్పారు. వైస్ చైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వ పథకాల ఫలాలు ప్రజలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. సీఈవో సోమేపల్లి వెంకటసుబ్బయ్య, డిప్యూటీ సీఈవో వసంతలక్ష్మి, ఏవో పద్మావతి, టీడీపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ చందు సాంబశివరావు, ఏపీ పీఆర్ నాలుగోతరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందరాజులు, జిల్లా అధ్యక్షుడు పోలయ్య (ప్రకాశం), వరదరాజులు (చిత్తూరు), ములగలయ్య (ప.గోదావరి), జిల్లా నాయకులు ప్రకాశరావు, మస్తాన్ వలి, సాదం శ్రీను, సుభాని, జయలక్ష్మి, మార్కండేయులు, వై.సుబ్బారావు, ఏపీపీఆర్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్, కిషోర్, కూచిపూడి మోహనరావు, మల్లేశ్వరరావు, పాల్, పూర్ణచంద్రారెడ్డి తదితరులు ప్రసంగించారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జానీమూన్, వైస్ చైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావులను ఉద్యోగ సంఘ నాయకులు శాలువాలు కప్పి సత్కరించారు.



భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ జానీమూన్, వైస్ చైర్మన్ వడ్లమూడి పూర్ణచంద్రరావు తదితరులు

అనువైన భూమి లభించకే పాలిటెక్నిక్ కళాశాల వెనిగండ్లకు ..

● ఎమ్మెల్యే నరేంద్రకుమార్

పొన్నూరుటౌన్: పొన్నూరు, చేబ్రోలు మండలాల్లో అనువైన భూమి లభించకపోవడం, భూసేకరణ సాధ్యం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను వెనిగండ్లలో ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే, సంగండెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తెలిపారు. స్థానిక నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ఐదెకరాల భూమి ఉండాలన్నారు. సొంత భవనాలు, స్థలాలు లేకపోతే రెన్యువల్ చేయకపోగా కళాశాలను వేరొక నియోజకవర్గానికి తరలించే ప్రమాదం ఉందని గుర్తించి వెనిగండ్లలోని ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేయాలని తీర్మానించినట్లు చెప్పారు. పాలిటెక్నిక్ కళాశాలను పొన్నూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలన్నదే తమ దృక్పథమని, వైసీపీ నాయకులు అనవసర రాద్ధాంతం చేయటం తగదన్నారు. వైసీపీ నాయకులు నేరుగా పార్టీ పేరుతో నిరసనలు తెలుపకుండా అఖిల పక్షం పేరుతో ముందుకు వస్తున్నారని ఆయన విమర్శించారు. నిరసన తెలిపే మేధావులు కూడా ఆలోచించాలని కోరారు. వైసీపీ నాయకులు పొన్నూరులోనే భూమి దానం ఇప్పిస్తే ఇక్కడే కళాశాల ఏర్పాటు చేయటానికి తమకు ఎలాంటి బేషజాలు లేవని, భూమి ఇప్పించాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత, ఏఎంసీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి, అహ్మద్‌ఖాన్, షేక్ బాజీసాహెబ్, షేక్ సిలార్ బాషా, షేక్ బాబ్జీ, షేక్ బాబు, పొన్నగంటి సుబ్బారావు, చలంశెట్టి సీతారామయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్రకుమార్

విద్య, ఉపాధి అవకాశాలకు ధోకా లేదు

● అమెరికా ఉన్నత విద్యామండలి మాజీ కమిషనర్ డాక్టర్ రఘు కొర్రపాటి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: అమెరికాలో విద్య, ఉపాధి అవకాశాలకు ఎటువంటి ధోకాలేదని అమెరికా ఉన్నత విద్యామండలి మాజీ కమిషనర్ డాక్టర్ రఘు కొర్రపాటి పేర్కొన్నారు. శనివారం కమ్మజన సేవాసమితి వసతి గృహంలో జరిగిన విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. అమెరికాలో ఉద్యోగావకా శాలు మెండుగా ఉన్నాయని, ట్రంప్ ప్రభావం పెద్దగా లేదంటూ వివరించారు. అయితే ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం అమెరికా వెళ్లే వారు కొద్దిపాటి జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. ఇంగ్లిష్‌పై భాషపై పట్టు సంపాదించాలన్నారు. గుంటూరు మిర్చి యార్డు చైర్మన్ మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విద్యావ్యవస్థలో తీసుకొచ్చిన మార్పుల తోనే ఈరోజు చాలామంది విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉపాధి పొందుతున్నారన్నారు. పాలకవర్గ కార్యదర్శి సామినేని కొటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల్లో పట్టుదల ఎక్కువగా ఉంటుందని, వారిలోని ప్రతిభ ను గుర్తించి, వారి భవిష్యత్తుకు మార్గదర్శకాలు రూపొందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ కొర్రపాటి హేమసుందర్, పాలకవర్గం అధ్యక్షుడు వంకాయలపాటి బలరామకృష్ణ, సభ్యులు మల్లెల హరేంద్రనాధ్‌చౌదరి, వడ్లమూడి నాగేంద్రం, సీతరామయ్య, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ రఘు కొర్రపాటి

పౌర సరఫరాల గోదాము పరిశీలించిన ట్రైనీ ఐఏఎస్

తెనాలి రూరల్ : స్థానిక పినపాడులోని పౌర సరఫరాల శాఖ గోదామును శనివారం ట్రైనీ ఐఏఎస్ స్వప్నిక్ దినకర్, ఆర్డీవో జి.నరసింహులు పరిశీలించారు. గోదాములోని బియ్యం, పంచదార ఇతర నిల్వలను క్షుణ్ణంగా పరిశీలించి స్టాక్ వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్ ఇన్‌చార్జి ఐవీ రమణ అందుబాటులో లేకపోవడంతో పిలిపించాలని ఆదేశించారు. ఉదయం 11 గంటలకు విచ్చేసిన ట్రైనీ ఐఏఎస్ మధ్యాహ్నం 2 గంటల వరకు గోదాము అంతా క్షుణ్ణంగా పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్‌కు, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన స్టాక్ వివరాల్లో తేడాలపై ఇన్‌చార్జి రమణను వివరణ అడిగారు. గోదాము అపరిశుభ్రంగా ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వస్తువుల నాణ్యత ఎలా గుర్తిస్తారని టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ స్వప్నిక్ దిన్‌కర్ మాట్లాడుతూ, శిక్షణలో భాగంగా గోదామును పరిశీలించేందుకు వచ్చినట్లు చెప్పారు. స్టాక్ రిజిస్టర్, నాణ్యత, తూకం వంటి పలు అంశాలు పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ డీఎం మంజు భార్గవి, డీఎస్‌వో యలమందరావు, డిప్యూటీ తహసీల్దార్ బాలాజీసింగ్, సీఎస్‌డీటీ మోహర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



పౌర సరఫరాల గోదాములో రిజిస్టర్ పరిశీలిస్తున్న ట్రైనీ ఐఏఎస్ స్వప్నిక్ దినకర్, చిత్రంలో ఆర్డీవో నరసింహులు

వ్యవసాయ కళాశాల
విద్యార్థుల భారీ ర్యాలీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థినులు

బాపట్ల టౌన్ : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ జారీ చేసిన జీవో నెంబర్ 64ను రద్దు చేయాలని కోరుతూ బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పట్టణంలో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐసీఏఆర్ అక్రిడేషన్ ఉన్న వ్యవసాయ కళాశాలల్లో చదివిన వారు మాత్రమే వ్యవసాయ శాఖలో ఉద్యోగాలకు అర్హులని, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు, కేరాళ రాష్ట్రాల్లో కూడా ఇదే అమలవుతోందన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో కూడా ఇదే విధానం అమల్లో ఉందని, అయితే ఐసీఏఆర్ అక్రిడేషన్ అవసరం లేదని పేర్కొంటూ తాజాగా ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జీవో విడుదల చేయడం విడ్డూరమన్నారు. నకిలీ యూనివర్సిటీల్లో చదవొద్దని ఒకవైపు చెబుతూనే మరో వైపు అలాంటి విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన వారికి ఉద్యోగాలు కల్పించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రేషన్ డీలర్ల కొత్త దందా..!



14వ రేషన్ షాపు వద్ద మహిళలను విచారిస్తున్న డీటీ

నరసరావుపేట : పట్టణంలోని కొందరు డీలర్లు కొత్త దందా షురూ చేశారు. అధికార పార్టీ అండదండలతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కార్డుదారులకు సక్రమం గా సరుకులు పంపిణీ చేయకుండా ఇబ్బంది లకు గురి చేస్తున్నారు. బియ్యం ఇచ్చేది లేదు.. కిలోకు ఆరు రూపాయలు చొప్పున డబ్బులి స్తాం పట్టుకుపోండంటూ కొందరు డీలర్లు పట్టణంలో కొత్త దందాకు తెరలేపారు. ఇదం తా బహిరంగంగా జరుగుతున్నా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తుండడం గమనార్హం. ఈ విషయమై రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ అధికారులకు లబ్ధిదారులు ఫిర్యాదులు చేస్తున్నా స్పందిస్తు న్న దాఖలాల్లేవు. శుక్రవారం 14వ నెంబర్ రేషన్ దుకాణంలో బియ్యం ఇవ్వడం లేదని, బియ్యానికి బదులు డబ్బు తీసుకెళ్లమం టున్నారని ఆంధ్రజ్యోతి కార్యాల యానికి కార్డుదారులు ఫోన్ ద్వారా తెలియజేశారు. ఆంధ్రజ్యో తి సిబ్బంది వెంటనే సంబంధిత డిప్యూటీ తహసీల్దార్‌కు సమాచా రం చేరవేశారు. ఆయన సదరు షాపు వద్దకు వచ్చి చూడగా షాపు మూసి వేసి ఉంది. అక్కడే వేచి ఉన్న మహిళలను విచారించగా సక్రమంగా బియ్యం అందటం లేదని తెలిపా రు. తాము పెదచెరువులో నివాసం ఉంటామని, పాతూరు ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలోని దుకాణంలో డీలర్ సరుకులు పంపిణీ చేస్తున్నాడని తెలిపారు. బియ్యం తీసుకొని రెండు కిలోమీటర్లు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతు న్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు అందుబాటులో షాపు ఏర్పాటు చేయాలని కోరారు. మూడు రోజుల క్రితమే తమకు స్లిప్‌లు పంపిణీ చేశాడని, బియ్యం మాత్రం ఇవ్వలేదని డీటీకి ఫిర్యాదు చేశారు. మహిళల వద్ద ఆయన స్టేట్‌మెంట్ నమోదు చేశారు. బియ్యం ఇవ్వమంటే డబ్బు తీసుకువెళ్లమంటున్నాడని మరో కార్డుదారుడు ఫిర్యాదు చేశాడు. షాపు వద్దకు వచ్చిన డీటీ పలుమార్లు సదరు డీలర్‌కు ఫోన్ చేస్తే ఆయన స్వీకరించకపోవటం గమనార్హం. షాపు వద్దకు వచ్చిన మహిళలకు కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. అలాగే 17వ నెంబర్ షాపు డీలర్ కూడా సరుకులు సక్రమంగా పంపిణీ చేయటం లేదని పలువురు మహిళ లు డీటీకి ఫిర్యాదు చేశారు. బియ్యం కోసం వస్తే షాపుకు తాళం వేసి ఉందని డీటీ కుటుంబరావుకు వివరించారు. ఇలా కొందరు డీలర్లు అధికార పార్టీ అండదండలతో బియ్యం సక్రమంగా పంపిణీ చేయకుండా కార్డుదారుల ను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. తాము పరిశీలించిన షాపుల డీలర్లపై కార్డు దారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చర్యలు తీసుకుంటామని డీటీ తెలిపారు

మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యుని పదవికి కోటా ప్రసాదు రాజీనామా

నరసరావుపేట: మునిసిపల్ కో-ఆప్షన్ సభ్యుని పదవికి కోటా దుర్గా మల్లేశ్వర ప్రసాదు రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా పత్రాన్ని కమిషనర్ ఏ భాను ప్రతాప్‌కు అందజేశారు. వృత్తిరీత్యా కొంత ఒత్తిడి పెరిగినందున కో-ఆప్షన్ సభ్యునిగా కొనసాగుటకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీంతో తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు పేర్కొన్నారు. రెండున్నరేళ్ళుగా పురపాలక సంఘానికి సేవలు అందించే అవకాశం కలిగినందుకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. కాగా ప్రసాదు రాజీనామాపై శనివారం కమిషనర్ భాను ప్రతాప్‌ను వివరణ కోరగా రాజీనామా పత్రం తనకు అందజేశారన్నారు. వచ్చే కౌన్సిల్ సమావేశంలో రాజీనామా పత్రాన్ని ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు.

చినుకుపడితే చెరువులే...

నరసరావుపేట: పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాల నిర్వహణ అధ్వానంగా ఉంది. చినుకుపడితే చాలు ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలు చెరువుల్లా మారుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున కురిసిన వర్షంతో మండల పరిషత్, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాల ఆవరణలు తటాకాల్లా మారాయి. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వర్షపు నీరు నిలిచిపోయింది. కార్యాలయాల ఆవరణను మెరక చేసుకోవటంలో అధికారులు విఫలమయ్యారు. వీరు ప్రజా సమస్యలను ఎలా పరిష్కరిస్తారని? ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయాల ఆవరణలలో వర్షపు నీరు నిలిచిపోతుండటంతో ఇక్కడికి వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తటాకాల్లా ఉన్న ఆఫీసుల ఆవరణలను మెరక చేయాలని వివిధ పనులపై కార్యాలయాలకు వచ్చే ప్రజలు కోరుతున్నారు.


పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయాల వద్ద నిలిచిన నీరు


మండల పరిషత్ కార్యాలయం వద్ద...


తహసీల్దార్ కార్యాలయం వద్ద...

ముర్రు పాలే మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకా

నరసరావుపేట టౌన్: బిడ్డ పుట్టిన అరగంట లోపు ముర్రు పాలు ఇవ్వాలని, అదే మొట్టమొదటి వ్యాధి నిరోధక టీకా అని ఐసీడీఎస్ సూపర్ వైజర్ జీ శాంత కుమారి అన్నారు. శనివారం పట్టణంలోని కంభంపాలెం, ప్రకాష్‌నగర్ -1 అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతకుమారి మాట్లాడుతూ ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, 7వ నెల నుంచి అదనపు ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కే పుల్లమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏ ఇందిర, బీ బ్లెస్సీ లూథియా, ఆయాలు మేరీ, లలితమ్మ, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఎన్ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

నరసరావుపేట టౌన్: ఎస్ఎస్ఎన్ కళాశాలలో డివిజన్ స్థాయి మెగా రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయటం ద్వారా ఎంతో మందిని ప్రాణాపాయ స్థితిలో కాపాడవచ్చన్నారు. 157 మంది విద్యార్థులు రక్తదానం చేశారని ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పీఎస్ఎస్ పాల్ కుమార్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ మెడికల్ అధికారి డాక్టర్ ఎస్ మధుసూదనరావు, డాక్టర్ ప్రభావతి, ఏవో జే రఘు స్వర్ణ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మల్లయ్య, ప్రోగ్రాం అధికారులు టీవీ శంకర్‌రెడ్డి, ఎస్ కోటేశ్వరరావు, డాక్టర్ ఏ సరళాదేవి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సాయి బాబా మందిరంలో మాజీ మంత్రి కాసు పూజలు

నరసరావుపేట టౌన్: స్థానిక సత్తెనపల్లి రోడ్డులోని శ్రీషిరిడీ సాయి బాబా మందిరంలో మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి శనివారం పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు పడి, పంటలు పండి రైతుల గృహాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఆలయ ప్రధాన పూజారి వెంకటరావు ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శేష వస్త్రాలు, చిత్రపటంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ వెంకటేశ్వరరావు, షేక్ ఖాశిం, యన్నం రవీంద్రారెడ్డి, అట్లూరి విజయకుమార్, మద్ది రామబ్రహ్మానందరావు, చక్రారెడ్డి, అంజిరెడ్డి, కేపీ రంగారావు, పొట్టి ఆంజనేయులు, చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాసవి డిగ్రీ కళాశాలలో వేదిక్ గణితంపై వర్క్ షాపు

నరసరావుపేట టౌన్: స్థానిక వాసవి డిగ్రీ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన వేదిక్ గ్రూపు రిసోర్స్ పర్సన్ రెడ్డి ప్రసాదు వేదిక్ గణితంపై ఒకరోజు వర్క్ షాపు నిర్వహించారు. పూరీ శంకరాచార్య, భారతీ తీర్థ మహరాజ్ వేదిక్ గణితంను ప్రవేశ పెట్టారని రెడ్డి ప్రసాదు తెలిపారు. ఈ పద్ధతిని అనుసరించి లెక్కలను సులభతరంగా చేయవచ్చని, కంప్యూటర్ కూడా లెక్కించలేని అంకెలను ఈ పద్ధతిలో చేయవచ్చన్నారు. 500 సంవత్సరాల క్యాలెండర్‌ను ప్రత్యేక మెమరీ పద్ధతి ద్వారా గుర్తుంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మైనీడి శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు బ్రహ్మంగారి గుడి వద్ద శ్రీనివాస కల్యాణం

నరసరావుపేట టౌన్: స్థానిక శ్రీరాంపురం బ్రహ్మంగారి గుడి వద్ద ఆదివారం సాయంత్రం 5 గంటలకు శ్రీనివాస కల్యాణ మహోత్సవం జరుగుతుందని విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు కొత్తూరి వెంకట నరసింహారావు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు విష్ణు సహస్ర నామ పారాయణం ప్రారంభ మవుతుందని, 5 గంటలకు శ్రీనివాస కల్యాణ మహోత్సవం ప్రారంభమవుతుందని తెలిపారు.

71 మంది రైతులకు జలసిరి బోర్లు మంజూరు

రొంపిచర్ల: మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీలకు 71 మంది రైతులకు తొలి దశలో ఎన్టీఆర్ జలసిరి కింద బోర్లు మంజూరైనట్లు క్లస్టర్ ఏపీడీ రామచంద్రనాథ్ శనివారం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలో 285 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 71 మందికి మంజూరయ్యాయన్నారు. రెండవ దశలో మిగిలినవి మంజూరు చేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అన్ని కాలాలలో పనులు చేయించాలని ఏపీవో ఆంజనేయరాజుకు సూచించారు. ఎస్సీ, ఎస్టీలు రూ.6 వేలు, బీసీ, ఓసీ తదితరులు రూ.25 వేలు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పేరుపై డీడీలను తీయాలన్నారు. డీడీతో పాటు చిన్న, సన్న కారు రైతు ధ్రువీకరణ పత్రాన్ని జత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట స్వామి ఉన్నారు.

ఎన్ఆర్ఈజీఎస్ క్లస్టర్ ఏపీడీ రామచంద్రనాథ్


మాట్లాడుతున్న ఏపీడీ రామచంద్రనాథ్, పక్కన ఏపీవో ఆంజనేయ రాజు

విద్యార్థులు సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్ళాలి

విజయవాడ రైల్వే సీఐ మహమ్మద్ హుస్సేన్

నరసరావుపేట రూరల్: విద్యార్థులు సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్ళాలని రైల్వే సీఐ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవాలని, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మూర్తిరావు ఖోకలే, కరస్పాండెంట్ షేక్ కరీం మొహిద్దీన్, ఎండీ మస్తాన్ షరీఫ్, వైస్ ప్రిన్సిపల్ సయ్యద్ ఖాశిం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎన్‌వీఆర్ బోసు, షేక్ ముజీర్, విద్యార్థులు పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ సదాశివరెడ్డి

రావిపాడులో 125 మందికి వైద్య పరీక్షలు

నరసరావుపేట రూరల్: మండలంలోని రావిపాడు నిర్మల బాలుర ఉన్నత పాఠశాలలో బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించారు. 80 మంది మగ, 85 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారిలో 20 మందికి అల్ట్రాసౌండ్ పరీక్షలు, 15 మందికి మెమోగ్రాఫ్, 25 మందికి ఎక్స్‌రేలు, 29 మందికి పెప్సామీర్ పరీక్షలు నిర్వహించారు. క్యాంప్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సదాశివరెడ్డి, డాక్టర్ రవి శంకర్, డాక్టర్ చండీప్రియ, డాక్టర్ శ్రావణ కుమారి, డాక్టర్ సూర్య ప్రకాష్, డాక్టర్ కిరణ్‌లు వైద్య సేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కో-ఆర్డినేటర్ మందాడి రవి, కన్యదార రాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్**: 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాథం
విజేత	దర్శకుడు
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	నిన్నుకోరి
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	గౌతమ్‌నంద

నరసరావుపేట — కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:50, బెండ:30, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:60, క్యారెట్:80, బంగాళదుంప:30, దోస:25, దొండ:30, క్యాబేజీ:30, కాకర:50, బీట్‌రూట్:50, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:50, సొరకాయ(1):15, ములక్కాయ(1):రూ.10

25 చుక్కల భూములకు దరఖాస్తులు

ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాద్ గ్రామ పంచాయతీలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో 25 మంది రైతులు చుక్కల భూములపై దరఖాస్తులను తహసీల్దార్ ఏ పార్దసారథికి అందజేశారు. ఎంపీయూపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తహసీల్దార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌వో చిన బ్రహ్మయ్య, కార్యదర్శి విష్ణు, కటికల రామకోటేశ్వరరావు, శానం కోటేశ్వరరావు, జెట్టి సుమంత్, జయ్యంద్ రబ్బానీ తదితర టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాగ్దేవి డిగ్రీ కళాశాలలో రక్తదానం

నరసరావుపేట టౌన్: వాగ్దేవి డిగ్రీ కళాశాల రోటరాక్ట్ క్లబ్ విద్యార్థులు వీ హర్షవర్దన్ రెడ్డి, వీ సుధాకరరెడ్డి, ఆర్ విజయ్‌లు రక్తదానం చేశారని ప్రిన్సిపల్ సూదా సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేగుళ్ళ కుమారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఆదుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కే రామకోటేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, పీ కృష్ణారావు, ఈ కృష్ణ కిషోర్ తదితరులు అభినందించారు.

'హర్డ్' కళాశాలలో విద్యార్థులకు దంత పరీక్షలు

నరసరావుపేట టౌన్: స్థానిక హర్డ్ జూనియర్ కళాశాలలో గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల హాస్పటల్ శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించింది. మూడు వందల మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు చేశారు. వైద్యులు ఆర్ శ్రీనివాస్, ధన ప్రకాష్, శశి ప్రియాంక తదితరులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందజేశారు.

ఇందిరమ్మ కాలనీలో ఇంటి స్థలాల సర్వే

నకరికల్లు: నకరికల్లు ఇందిరమ్మ కాలనీలో ఆక్రమణలు, పట్టాల బదిలీల, నకిలీ పట్టాలపై వచ్చిన ఫిర్యాదులపై శనివారం నరసరావుపేట ఆర్డీవో గంధం రవీంద్ర ఆదేశాలతో సర్వే చేపట్టారు. మండలంలోని రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు, నరసరావుపేట డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ పానకాల శర్మతో పాటు, నకరికల్లు, రొంపిచర్ల, ఈపూరు సర్వేయర్లు వీరికి సహాయంగా లైసెన్స్‌డ్ సర్వేయర్లు సర్వేలో పాల్గొన్నారు.

7వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు

నరసరావుపేట టౌన్: స్థానిక ఏంజల్ టాకీస్ సెంటర్‌లో నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు శనివారం 7వ రోజుకు చేరుకున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయాలని బూదాల బాబూరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోనుగుంట్ల భాస్కరరావు, వర్ల చిరంజీవి, దాసరి శ్రీను, రామకృష్ణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ ప్రదేశాలపై పోలీసుల ఆరా

సెల్లార్ల వినియోగంపై ఎస్ఐ ఉజ్వల్ తనిఖీ

నరసరావుపేట లీగల్: పట్టణ ట్రాఫిక్ పోలీసులు పలు చోట్ల పార్కింగ్ ప్రదేశాలపై ఆరా తీశారు. పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి న్యాయ స్థానాలు స్పందించి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు మెరుగైన ఫలితాలను అందిస్తున్నాయి. పల్నాడు రోడ్డు, పాతూరు రోడ్డులకు మధ్యలో ఉన్న మూడు వీధుల్లో నెలకొన్న వైద్యశాలల వద్ద ట్రాఫిక్ సమస్యను ఏ అధికారి పరిష్కరించ లేకపోయారు. నూతనంగా ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఉజ్వల్ శనివారం పై మూడు వీధుల్లో సిబ్బందితో తిరిగి ఆస్పత్రి సిబ్బందికి పార్కింగ్‌పై కచ్చితమైన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఓ వైద్యశాలలో ట్రాఫిక్ సమస్య గురించి ప్రశ్నించగా ఆస్పత్రి సిబ్బంది పార్కింగ్ స్థలం పక్కన ఉందని తెలిపారు. ఆ స్థలం తాళాలు వేసి ఉండటంతో ఎస్ఐ తాళాలను తీయించారు. ఆ స్థలంలో రోగులు కూర్చోవటానికి కుర్చీలు, బల్లలు, రిసెప్షన్ కౌంటర్లు ఉన్నాయి. దీంతో ఎస్ఐ ఇదేమి పార్కింగ్ స్థలం అని ప్రశ్నించారు. వీటిని మార్చి త్వరలో పార్కింగ్ ప్లేస్‌గా ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. అదే ఆస్పత్రిలో సెల్లార్‌లో మెడికల్ షాపు తాళం వేసి ఉండటాన్ని గమనించారు. దానిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. సరైన స్పందన లేని నేపథ్యంలో చట్టపరంగా ఎవరిపైన అయినా తగు చర్యలు తీసుకోవటం జరగుతుందని ఎస్ఐ ఉజ్వల్ ఈ సందర్భంగా హెచ్చరించారు.


ఆస్పత్రి సిబ్బందిని పార్కింగ్ ప్రదేశంపై ప్రశ్నిస్తున్న ఎస్ఐ ఉజ్వల్

7న త్రికోటేశ్వరుని ఆలయం మూసివేత

నరసరావుపేట టౌన్: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం కోటప్పకొండలోని త్రికోటేశ్వరుని ఆలయం ఉదయం 11:45 గంటలకు మూసివేస్తామని ఈవో డీ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 8వ తేదీన 9 గంటలకు సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి స్వామివారి దర్శనం, పూజా కార్యక్రమాలు యధావిధిగా ఉంటాయన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌లో తల్లిపాల విశిష్టతపై అవగాహన

నరసరావుపేట టౌన్: స్థానిక రామిరెడ్డిపేట అర్బన్ హెల్త్ సెంటర్‌లో పీఎన్‌సీకేఆర్ నర్సింగ్ కళాశాల విద్యార్థులు తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. నాటిక, పోస్టర్లు, వీడియోలు, బొమ్మల ద్వారా తల్లిపాల విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ షమీమా తల్లిపాలలోని పోషక విలువలు, వాటి విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ పీ శ్రీనివాస ప్రసాదు, ప్రిన్సిపల్ బీ గోపీనాథ్, జీ కిరణ్మయి, కరుణ, తేజ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి జీ వందన్ రాజు తదితరులు పాల్గొన్నారు.


తల్లిపాల వారోత్సవాలలో మాట్లాడుతున్న డాక్టర్ షమీమా

ఆమె మాట్లాడుతూ ముర్రు పాలు పుట్టిన బిడ్డకు గంటలోపు ఇవ్వాలని ఆమెకు చెప్పారు. తల్లిపాలు అమృతం లాంటివని, ప్రతితల్లి బిడ్డకు పాలు ఇవ్వాలని ఆమె సూచించారు. అదే విధంగా అమీనాబాద్‌లో సూపర్ వైజర్ కృష్ణవేణి ఆధ్వర్యంలో వారోత్సవాలు నిర్వహించారు. అంతేగాక పొనుగుపాడు గ్రామంలో సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో వారోత్సవాలను జరిపారు. ఆయా కార్యక్రమాలలో ఆయా గ్రామాల అంగన్ వాడీ కార్యకర్తలు, ఆయాలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఫిరంగిపురంలో...

ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని ప్రకాశం పంతులు నగర్‌లో ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎంవీ రత్నం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో


కండ్లగుంటలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నఅంగన్‌వాడీలు

కండ్లగుంటలో...

కండ్లగుంట (నకరికల్లు): తల్లిపాలతో బిడ్డకు వ్యాధినిరోధక శక్తి పెంపొందుతుందని కండ్లగుంట అంగన్‌వాడీ కార్యకర్త జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని కండ్లగుంట గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అన్న అమృతహస్తం పథకం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

మక్కెన చిన రామయ్య మృతికి కాసు సంతాపం

నరసరావుపేట టౌన్: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కెన మల్లిఖార్జునరావు తండ్రి మక్కెన చిన రామయ్య మృతి పట్ల సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి కాసు వెంకట కృష్ణారెడ్డి శనివారం సంతాపం తెలియజేశారు. కాంగ్రెస్‌తో, కాసు కుటుంబంతో చినరామయ్యకు అనేక సంవత్సరాల అనుబంధం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా మక్కెన మల్లిఖార్జునరావుకు, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పది టిక్కీల రేషన్ బియ్యం పట్టివేత

రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో నాగేశ్వరరావు అనే వ్యక్తి ఇంట్లో ఉంచిన 10 టిక్కీల రేషన్ బియ్యాన్ని రొంపిచర్ల పోలీసలు శనివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అజ్ఞాత వ్యక్తుల సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి ఇంట్లో ఎస్ఐ ప్రకాశరావు సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గుర్తించిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాగేశ్వరరావు ఇంటింటికి తిరిగి బియ్యం సేకరించి కోళ్ల ఫారలకు అమ్ముతున్నట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం: గోదా రమేష్

నరసరావుపేట టౌన్: దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్ అన్నారు. శనివారం అరండల్‌పేటలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గుజరాత్‌లో దళిత భార్య, భర్తలను నగ్నంగా గ్రామంలో ఊరేగించటం, పీఎం మోడీ స్వస్థలమైన గుజరాత్‌లో ఈ సంఘటన జరగటం బాధాకరం అన్నారు. ఓటు బ్యాంక్ ద్వారా దళితులు ప్రభుత్వాలకు తగిన బుద్ది చెప్పాలన్నారు. ఈ సమావేశంలో హుస్సేన్, అమ్మా జిలానీ, బాషా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.


దేచవరంలో గ్రామ దేవతలకు జలాభిషేకంచేసేందుకు బిందెలతో నీళ్లు తెస్తున్న భక్తులు

గ్రామ దేవతలకు జలాభిషేకం

దేచవరం (నకరికల్లు): వానలు కురవాలి.. పంటలు పండాలి.. గ్రామ సీమలు కళకళలాడాలి అని కోరుతూ మండలంలోని దేచవరం గ్రామ ప్రజలు శనివారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మూడు రోజులు ఈ విధంగా చేయడం ఆనవాయితీగా వస్తుందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు భవనం రాఘవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొండా వెంకటేశ్వరరెడ్డి, నకరికల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు దొండేటి కోటిరెడ్డి, దొడ్డా శ్రీధర్‌రెడ్డి, వై వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సన్మానం

రూపెనగుంట్ల (నకరికల్లు): రూపెనగుంట్ల ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులతో పాటు, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయులు ఇక్కడ ప్రజల మనసుల్లో మంచి స్థానం సంపాదించారని ఎంఈవో మన్నెం రామారావు అన్నారు. శనివారం మండలంలోని రూపెనగుంట్ల ప్రాథమికోన్నత పాఠశాల నుండి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సభలో ఎంఈవో మన్నెం రామారావు పాల్గొని మాట్లాడారు. బదిలీపై వెళుతున్న యూపీ ప్రధానోపాధ్యాయుడు జీఎస్‌కే కరీముల్లా, బీఎస్ఎల్ రాజు, ఎం స్వామి, వీ అనూరాధ, టి భారతిలను సోము రంగారావు, సర్పంచ్ మందా దానియేల్ ఎంపీటీసీ సభ్యుడు కటికల పుల్లయ్య, విద్యాకమిటీ చైర్మన్ రావినూతల విజయలక్ష్మి, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. విద్యారంగంలో వారు చేసిన సేవలను, పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కేపీసీ జవహర్‌లాల్, ఉపాధ్యాయులు జీసీహెచ్ శ్రీనివాసరావు, కే ధనలక్ష్మి, ఎం విక్రమ్‌సింగ్‌లు పాల్గొన్నారు.

పార్కింగ్ ప్రదేశాలపై పోలీసుల ఆరా

సెల్లార్ల వినియోగంపై ఎస్ఐ ఉజ్వల్ తనిఖీ

నరసరావుపేట లీగల్: పట్టణ ట్రాఫిక్ పోలీసులు పలు చోట్ల పార్కింగ్ ప్రదేశాలపై ఆరా తీశారు. పట్టణంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి న్యాయ స్థానాలు స్పందించి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు మెరుగైన ఫలితాలను అందిస్తున్నాయి. పల్నాడు రోడ్డు, పాతూరు రోడ్డులకు మధ్యలో ఉన్న మూడు వీధుల్లో నెలకొన్న వైద్యశాలల వద్ద ట్రాఫిక్ సమస్యను ఏ అధికారి పరిష్కరించ లేకపోయారు. నూతనంగా ట్రాఫిక్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఉజ్వల్ శనివారం పై మూడు వీధుల్లో సిబ్బందితో తిరిగి ఆస్పత్రి సిబ్బందికి పార్కింగ్‌పై కచ్చితమైన చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. ఓ వైద్యశాలలో ట్రాఫిక్ సమస్య గురించి ప్రశ్నించగా ఆస్పత్రి సిబ్బంది పార్కింగ్ స్థలం పక్కన ఉందని తెలిపారు. ఆ స్థలం తాళాలు వేసి ఉండటంతో ఎస్ఐ తాళాలను తీయించారు. ఆ స్థలంలో రోగులు కూర్చోవటానికి కుర్చీలు, బల్లలు, రిసెప్షన్ కౌంటర్లు ఉన్నాయి. దీంతో ఎస్ఐ ఇదేమి పార్కింగ్ స్థలం అని ప్రశ్నించారు. వీటిని మార్చి త్వరలో పార్కింగ్ ప్లేస్‌గా ఏర్పాటు చేయాలని ఆయన సిబ్బందికి సూచించారు. అదే ఆస్పత్రిలో సెల్లార్‌లో మెడికల్ షాపు తాళం వేసి ఉండటాన్ని గమనించారు. దానిపై కూడా తగు చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సిబ్బందికి సూచించారు. సరైన స్పందన లేని నేపథ్యంలో చట్టపరంగా ఎవరిపైన అయినా తగు చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఎస్ఐ ఉజ్వల్ ఈ సందర్భంగా హెచ్చరించారు.


ఆస్పత్రి సిబ్బందిని పార్కింగ్ ప్రదేశంపై ప్రశ్నిస్తున్న ఎస్ఐ ఉజ్వల్

25 చుక్కల భూములకు దరఖాస్తులు

ఫిరంగిపురం: మండలంలోని అమీనాబాద్ గ్రామ పంచాయతీలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. సదస్సులో 25 మంది రైతులు చుక్కల భూములపై దరఖాస్తులను తహసీల్దార్ ఏ పార్ధసారథికి అందజేశారు. ఎంపీయూపీ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తహసీల్దార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చిన బ్రహ్మయ్య, కార్యదర్శి విష్ణు, కటికల రామకోటేశ్వరరావు, శానం కోటేశ్వరరావు, జెట్టి సుమంత్, జయ్యంద్ రబ్బానీ తదితర టీడీపీ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వాగ్దేవి డిగ్రీ కళాశాలలో రక్తదానం

నరసరావుపేట టౌన్: వాగ్దేవి డిగ్రీ కళాశాల రోటరాక్ట్ క్లబ్ విద్యార్థులు వీ హర్షవర్దన్ రెడ్డి, వీ సుధాకరరెడ్డి, ఆర్ విజయ్‌లు రక్తదానం చేశారని ప్రిన్సిపల్ సూదా సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రేగుళ్ళ కుమారికి అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి ఆదుకున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, డైరెక్టర్లు కే రామకోటేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, పీ కృష్ణారావు, ఈ కృష్ణ కిషోర్ తదితరులు అభినందించారు.

పది టిక్కీల రేషన్ బియ్యం పట్టివేత

రొంపిచర్ల: మండలంలోని మాచవరం గ్రామంలో నాగేశ్వరరావు అనే వ్యక్తి ఇంట్లో ఉంచిన 10 టిక్కీల రేషన్ బియ్యాన్ని రొంపిచర్ల పోలీసలు శనివారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అజ్ఞాత వ్యక్తుల సమాచారం మేరకు గ్రామానికి వెళ్లి ఇంట్లో ఎస్ఐ ప్రకాశరావు సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గుర్తించిన బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నాగేశ్వరరావు ఇంటింటికి తిరిగి బియ్యం సేకరించి కోళ్ల ఫారలకు అమ్ముతున్నట్లు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం: గోదా రమేష్

నరసరావుపేట టౌన్: దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోదా రమేష్ కుమార్ అన్నారు. శనివారం అరండల్‌పేటలోని కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గుజరాత్‌లో దళిత భార్య, భర్తలను నగ్నంగా గ్రామంలో ఊరేగించటం, పీఎం మోడీ స్వస్థలమైన గుజరాత్‌లో ఈ సంఘటన జరగటం బాధాకరం అన్నారు. ఓటు బ్యాంక్ ద్వారా దళితులు ప్రభుత్వాలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశంలో హుస్సేన్, అమ్మా జిలానీ, బాషా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

7న త్రికోటేశ్వరుని ఆలయం మూసివేత

నరసరావుపేట టౌన్: సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా సోమవారం కోటప్పకొండలోని త్రికోటేశ్వరుని ఆలయం ఉదయం 11:45 గంటలకు మూసివేస్తామని ఈవో డీ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరిగి 8వ తేదీన 9 గంటలకు సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించి స్వామివారి దర్శనం, పూజా కార్యక్రమాలు యధావిధిగా ఉంటాయన్నారు.

'హర్డ్' కళాశాలలో 300 విద్యార్థులకు దంత పరీక్షలు

నరసరావుపేట టౌన్: స్థానిక హర్డ్ జూనియర్ కళాశాలలో గుంటూరు సిబార్ దంత వైద్య కళాశాల హాస్పటల్ శనివారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించింది. మూడు వందల మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి చికిత్సలు చేశారు. వైద్యులు ఆర్ శ్రీనివాస్, ధన ప్రకాష్, శశి ప్రియాంక తదితరులు వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అంద జేశారు.

ఇందిరమ్మ కాలనీలో ఇంటి స్థలాల సర్వే

నకరికల్లు: నకరికల్లు ఇందిరమ్మ కాలనీలో ఆక్రమణలు, పట్టాల బదిలీల, నకిలీ పట్టాలపై వచ్చిన ఫిర్యాదులపై శనివారం నరసరావుపేట ఆర్డీవో గంధం రవీంద్ర ఆదేశాలతో సర్వే చేపట్టారు. మండలంలోని రెవెన్యూ అధికారులు, గ్రామ సహాయకులు, నరసరావుపేట డివిజనల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ పానకాల శర్మతో పాటు, నకరికల్లు, రొంపిచర్ల, ఈపూరు సర్వేయర్లు వీరికి సహాయంగా లైసెన్స్‌డ్ సర్వేయర్లు సర్వేలో పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

దేచవరం (నకరికల్లు): వానలు కురవాలి.. పంటలు పండాలి.. గ్రామ సీమలు కళకళలాడాలి అని కోరుతూ మండలంలోని దేచవరం గ్రామ ప్రజలు శనివారం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మూడు రోజులు ఈ విధంగా చేయడం ఆనవాయితీగా వస్తుందని మాజీ జడ్పీటీసీ సభ్యుడు భవనం రాఘవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు కొండా వెంకటేశ్వరరెడ్డి, నకరికల్లు పీఏసీఎస్ అధ్యక్షుడు దొండేటి కోటిరెడ్డి, దొడ్డా శ్రీధర్‌రెడ్డి, యేరువ వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


దేచవరంలో గ్రామ దేవతలకు జలాభిషేకంచేసేందుకు బిందెలతో నీళ్లు తెస్తున్న భక్తులు

టీడీపీ నాయకుడి మృతికి సంతాపం

క్రోసూరు: మండలంలోని 88 తాళ్ళూరులో శనివారం మరణించిన తెలుగుదేశం పార్టీ నాయకులు రాయపాటి చిన్న కోటేశ్వరరావు మృతికి పలువురు ఆ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు గొట్టె ముక్కల బలరామకృష్ణరాజు, మండల అధ్యక్షుడు కూరపాటి సైదా, పార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నలజాల సదాశివరావు సంతాపం తెలిపారు.

నల్లబ్యాడ్జీలతో సీపీఐ నిరసన



గ్యాస్ సబ్సిడీ రద్దుకు వ్యతిరేకంగా సీపీఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న చిత్రం

అచ్చంపేట: మండల కేంద్రమైన అచ్చంపేటలో గ్యాస్ సబ్సిడీ రద్దు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి గున్నా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి నెలా గ్యాస్‌పై 4 రూపాయలు పెంచటం, సబ్సిడీ రద్దు చేయటం వల్ల పేద, మధ్య తరగతి ప్రజలపై భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టీ పేరుతో ప్రజలపై భారం వేసిందన్నారు. నేడు గ్యాస్‌పై సబ్సిడీ ఎత్తివేయాలనే ఆలోచన సరికాదన్నారు. నిరసనలో సిపిఐ నాయకులు సంపంగుల ఏడుకొండలు, మల్లెల నాగేశ్వరరావు, గిరిబాబు, బత్తుల సుబ్బారావు, నర్రా మహేష్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

క్రోసూరు: స్థానిక ఉర్దూ పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న జీఎం సుభాని, షేక్ జావీదులను మసీదు యాజమాన్యం వారు ఘనంగా సత్కరించారు. విప్పర్ల స్పెషల్ ఎలిమెంటరీ పాఠశాల నుంచి బదిలీపై వెళుతున్న ధర్మారావు, శివకుమారిలనూ కూడా గ్రామపెద్దలు సత్కరించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొండవీటి లత శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ బెల్లంకొండ వెంకటకృష్ణ, విద్యాకమిటీ ఛైర్మన్ చిలకా ఏసుపాదం పాల్గొన్నారు.

అచ్చంపేట: మండలంలోని కొత్తపల్లి యూపీ పాఠశాల ఉపాధ్యాయులు ప్రేమ్‌కుమార్, టీవీఎస్ చలపతిరావు పాఠశాల నుంచి బదిలీ అయ్యారు. కొత్తపల్లిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుడు ఏవీ రమణ, పూర్ణలను పాఠశాల సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పూలమాలలతోనూ, దుశ్శాలువలతోనూ సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మేరీసునీత, సర్పంచ్ మేకల శ్రీనివాసరావు, స్నేహహస్తాల ఫౌండేషన్ ప్రతినిధి కరిముల్లా బాబు పాల్గొన్నారు. మండలంలోని మాదిపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులైన ఎన్ బాబు, రాజ్యలక్ష్మీ, పీవీ చందన బదిలీపై వెళుతున్న సందర్భంగా అభినందన సభ జరిగింది. అభినందన సభలో గ్రామసర్పంచ్ పాతూరి రత్నం, పాఠశాల కమిటీ ఛైర్మన్ ఎస్‌కె కరిముల్లా, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె రంజాన్, ఎస్‌కె లాలూ, ఎస్‌కె గని పాల్గొన్నారు.

అన్న సంజీవని మెడికల్ షాపునకు దరఖాస్తుల ఆహ్వానం

క్రోసూరు: స్థానికంగా అన్న సంజీవని పథకం కింద ఏర్పాటు చేసిన మెడికల్ షాపు నిర్వహణకు దరఖాస్తు చేసుకోవాలని వెలుగు కార్యాలయ ఏపీఎం షేక్ సలీం శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బీ-ఫార్మసీ, డీ-ఫార్మసీ అర్హత ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సోమవారం ఉదయం 10 గంటలకు మండల సమాఖ్య కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

9న కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన

క్రోసూరు: క్యాప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 9న కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహనా సదస్సు నిర్వహి స్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు నర్రా పిచ్చయ్యచౌదరి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు శివాలయం ఆవరణలో సదస్సు ఉంటోందని పేర్కొన్నారు. సత్తెనపల్లి లేబర్ ఆఫీసర్ సదస్సుకు హాజరవుతారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు దానికి అనుబంధంగా ఉన్న అన్ని వర్గాల కార్మికులు సదస్సుకు హాజరుకావాలని కోరారు.

చెరుకుంపాలెంకు రోడ్లు మంజూరు చేయరూ..

అచ్చంపేట: మండలంలోని చెరుకుంపాలెం గ్రామంలో అంతర్గత రోడ్లు, సీసీ రోడ్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్‌కు గ్రామస్థులు విన్నవించారు. శనివారం గుంటూరులోని పెదకూరపాడు ఎమ్మెల్యే డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్‌కు గ్రామ అభివృద్ధిపై వారు వివరించారు. వాటి మంజూరుకు చేస్తానని హామి ఇచినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలసిన వారిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు పోట్ల శ్రీను, మేదరమెట్ల సత్యం పాల్గొన్నారు.

గ్రామాల్లో గ్రామసభలు



మండలంలోని పాటిబండ్ల, జలాలపురం, ముస్సాపురంలో శనివారం గృహ నిర్మాణశాఖ ఆధ్వర్యంలో గ్రామసభలు జరిగాయి. సభల్లో పాల్గొన్న హౌసింగ్ ఏఈ ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ గృహాలు మంజూరైన వారు నిర్మాణాలను ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి రమేష్, మీరయ్య ఉన్నారు.

- పెదకూరపాడు



పెదకూరపాడులో పైపులైన్లను పరిశీలిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ

పైపులైన్ల పరిశీలన

పెదకూరపాడు: స్థానిక ముస్లిం ఏరియాలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్న సమాచారం మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ రామకృష్ణ, సిబ్బందితో కలిసి పైపులైన్లను పరిశీలించారు. పెదకూరపాడు శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్‌తో స్థానిక ముస్లిం పెద్దలు షేక్ మాబు, షేక్ పప్పు తాగునీటితో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శనివారం డీఈతో ఎమ్మెల్యే కొమ్మాలపాటి మాట్లాడారు. స్పందించిన ఆయన వెంటనే పెదకూరపాడులోని ముస్లిం ఏరియాలో పైపులైన్లను పరిశీలించారు. నీటికి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అవసరమైతే ట్యాంక్‌ను నిర్మిస్తామన్నారు. ఆయన వెంట సత్యవతి, శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ ముంతాజ్ ఉన్నారు.



భారీ వర్షానికి కళకళలాడుతున్న పత్తిచేను

వర్షంతో పత్తికి జీవం

క్రోసూరు: మండలంలో శనివారం ఉదయం 4 గంటల నుంచి కురిసిన భారీ వర్షం వల్ల పత్తి పొలాలు జీవం పోసుకున్నాయి. 10 రోజులుగా తీవ్రమైన ఎండలతో సతమతమవుతున్న ప్రజానీకం వర్షంతో ఉపశమనం పొందారు. పొలాలకు నీరులేక పత్తి ఎండిపోయే దశకు వచ్చిన తరుణంలో కురిసిన భారీ వర్షం పొలాలకు జీవం పోసిందని రైతులు చెబుతున్నారు. మొత్తంమీద కురిసిన భారీ వర్షం రైతులను ఆనందంలో ముంచెత్తింది.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ఎన్నికపై హర్షం

అచ్చంపేట: మండలంలోని వేల్పూరులో వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతిగా గెలవటంపై బీజేపీ, టీడీపీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం గ్రామంలో స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు జువ్వా మంగయ్య, పమిడి నరసింహారావు, టీడీపీ నాయకులు పొన్నెకంటి వెంకయ్య, వెంకటరావు, నల్లపాటి సీతారామయ్య, ఆమంచి రవికుమార్ తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

తల్లిపాలే పిల్లలకు శ్రేష్టదాయకం



బలుసుపాడులో..

పెదకూరపాడు: తల్లిపాలు పిల్లలకు శ్రేష్టదాయకమని గారపాడు గ్రామసర్పంచ్ గణేష్ మాధవరావు అన్నారు. మండలంలోని గారపాడు అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడా రు. డబ్బా పాలవల్ల పిల్లలు అనారోగ్యం పా లయ్యే అవకాశం ఉందన్నారు. ఏఎన్‌ఎం సుజాత మాట్లాడుతూ తల్లిపాలు అమృతం వంటివని, పిల్లలకు వాటినే తాగించాలని అన్నారు.

● మండలంలోని బలుసుపాడులో తల్లిపాల వారోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల విశిష్టతను అంగన్‌వాడీ కార్యకర్తలు కె విజయరాణి, డి కోటేశ్వరమ్మ వివరించారు.



గారపాడులో..

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహారదీక్షలు



తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్ననాయకులు

అచ్చంపేట: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ రిలే నిరాహార దీక్ష శనివారం నాటికి 14వ రోజుకు చేరింది. ఈ దీక్షలో మండల అధ్యక్షుడు సందెపోగు నాగేశ్వరరావు, తుడుం రమేష్, కె బాలస్వామి, తుడుం విజయ్, తాళ్ళూరి చిన్న రోశయ్య, తుడుం వెంకయ్య, రుద్రపోగు దావీద్, వసంతరావు, మైతేయ్య, మోషేతో పాటు ఎస్సీ ఉపకులాలకు చెందిన లక్ష్మి పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దహనం



ఆంజనేయుని విగ్రహం సెంటర్‌లో సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వైసీపీ నాయకులు

అచ్చంపేట: మండల కేంద్రంలోని ఆంజనేయుని విగ్రహం సెంటర్‌లో వైసీపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిష్టిబొమ్మను దహనం చేశారు. సీఎం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ సందెపోగు సత్యం, సాయిరెడ్డి, చిలుకా వెంకటరావు, అంబటి నారాయణ, అనుముల సాంబిరెడ్డి, సీహెచ్ శ్రీకాంత్, ఆలపాటి కృష్ణబాబు, ఎస్‌కె నాగులు పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ఎన్నికపై హర్షం

చేబ్రోలు: భారతదేశ 13వ ఉప రాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు శనివారం తన సమీప ప్రత్యర్థి గోపాలకృష్ణగాంధీపై విజయం సాధించటంతో చేబ్రోలు మండల భారతీయ జనతా పార్టీ నాయకులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దేశానికి మహోన్నతమైన గొప్పవ్యక్తి ముప్పవరపు వెంకయ్యనాయుడు ఎన్నిక కావడం అభినందనీయమని జిల్లా బీజేపీ కిసాన్ మోర్చ ప్రధాన కార్యదర్శి దానబోయిన శివయ్య, చేబ్రోలు మండల బీజేపీ అధ్యక్షుడు పెదప్రోలు సతీష్ కొనియాడారు.

మున్సిపల్ పార్కుల్లో సౌకర్యాలు కరువు

● 70 వేల జనాభాకు సరిపడా లేని పార్కులు ● గార్డెన్‌ల నిర్వహణకు నిధులు నిల్ ● పిల్లలకు ఏర్పాటుచేయని ఆట వస్తువులు



అంబేడ్కర్‌కాలనీ మున్సిపల్ పార్కులో గడ్డి మేస్తున్న పశువులు

పొన్నూరు: పురపాలక సంఘం పరిధిలో ఉన్న నాలుగు పార్కుల్లో అరకొర సౌకర్యాలు, వసతులతో కునారిల్లుతున్నాయి. పట్టణంలో ఉన్న 70 వేల జనాభాకు సరిపడా మున్సిపల్ పార్కులు ఏర్పాటు చేయకపోవటంతో పట్టణ ప్రజలు సర్వత్రా నిరసన వ్యక్తం చేస్తున్నారు. అరకొరగా ఉన్న మున్సిపల్ పార్కుల్లో పిల్లల మానసిక ఉల్లాసం, ఆహ్లాదం కోసం ఆట వస్తువులు ఏర్పాటుచేయలేదు. పేరుకు మాత్రం గార్డెన్‌లు ఉన్నాయి. పార్కుల నిర్వహణ నామమాత్రంగానే ఉంది. పట్టణ ప్రజల నుంచి ఇంటి పన్నులు ఏడాదిలో రెండు దఫాలు కోట్లాది రూపాయలు చెల్లింపులు జరుగుతున్నాయి. అయినప్పటికీ పట్టణ ప్రజలకు ఆహ్లాదం, మానసిక ప్రశాంతత కోసం ఆయా వార్డుల్లో జనావాసాలు ఉన్న ప్రాంతాల్లో మున్సిపల్ లేఅవుట్లలో పార్కులు ఏర్పాటుచేయాల్సిఉంది. పార్కులలో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులకు కూడా ఏర్పాట్లు చేయాల్సి ఉంది. పట్టణంలోని శాంతినగర్ మున్సిపల్ పార్కులో గత నెల రోజుల నుంచి వాచ్‌మన్‌ను వేరొక చోటుకు బదిలీచేశారు. దీంతో మున్సిపల్ పార్కుల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగి విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అంబేడ్కర్‌నగర్ పార్కులో వాచ్‌మన్ సరైన అజయాయిషీ లేకపోవటంతో పశవులు సంచరిస్తున్నాయి. ఈ పార్కులో ఏర్పాటుచేసిన జారుడు బల్ల, రాట్నం తుప్పుపట్టి మరమ్మతులకు చేరాయి. విద్యానగర్, పాతపొన్నూరు, వడ్డిముక్కల రోడ్డులోని అంబేడ్కర్ నగర్‌లోని పార్కుల్లో పిల్లలు ఆడుకునే ఆటవస్తువులు ఏర్పాటుచేయలేదు. మున్సిపల్ పార్కులపై అధికారులు వాటిపై తగిన శ్రద్ధ చూపకపోవటంతో నిర్వహణ లోపిస్తుంది. విద్యానగర్ మున్సిపల్ పార్కులో లైట్లు సక్రమంగా వెలగటం లేదు. పార్కులో చీకటి రాజ్యమేలుతుంది. సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకుని పట్టణంలో పార్కుల్లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు, వసతులు ఏర్పాటు పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు. పార్కులు లేని వార్డుల్లో కొత్తగా పార్కు నిర్మాణం చేపట్టాలని పట్టణ ప్రజలు ఎప్పటి నుంచో విన్నవిస్తున్నారు.



విద్యానగర్ పార్కులో వెలగని లైట్లు





శాంతినగర్ గార్డెన్‌లో తుప్పుపట్టిన జారుడు బల్ల, ఏపుగా పెరిగిన పిచ్చిమొక్కలు

పార్కుల అభివృద్ధి నిర్వహణకు ప్రతిపాదనలు



పట్టణంలో ఉన్న పార్కుల నిర్వహణకు ప్రతిపాదనలు తయారుచేస్తున్నాం. పార్కుల సుందరీకరణ, ఆట వస్తువుల ఏర్పాటుకు అంచనాలు తయారు చేస్తున్నాం. మున్సిపల్ కౌన్సిల్ అనుమతి పొందగానే పార్కుల అభివృద్ధికి చర్యలు చేపడతాం. **- టి.వి.రంగారావు, కమిషనర్, పొన్నూరు.**

నేడు ఇళ్ల లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాల పంపిణీ

పొన్నూరుటౌన్: నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు హౌస్ ఫర్ ఆల్ స్కీమ్ లబ్ధిదారులకు ఇళ్ళ మంజూరు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ 2,368 మంది నిరుపేద మధ్య తరగతి ప్రజలకు హౌస్‌ఫర్‌ఆల్ స్కీమ్ కింద గృహాలు మూడు విభాగాల్లో మంజూరైనట్లు చెప్పారు. లబ్ధిదారులు స్వయంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌కు విచ్చేసి ధ్రువీకరణ పత్రాలను స్వీకరించవలసిందిగా కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సజ్జా హేమలత మాట్లాడుతూ ధ్రువీకరణ పత్రాలు పొందిన లబ్ధిదారులు ఆగస్టు 15 తేదీలోగా తప్పనిసరిగా కేటగిరీలో పేర్కొన్న లబ్ధిదారుల వాటా వాయిదా సొమ్మును డీడీల రూపంలో పురపాలక సంఘంలో అందచేయాల్సిందిగా సూచించారు. లబ్ధిదారుల ఎంపికను పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు. ధ్రువీకరణ పత్రాలు పొందటానికి ప్రతి లబ్ధిదారులు హాజరుకావాలని చైర్‌పర్సన్ హేమలత కోరారు.

కనకదుర్గా భవానీ ఆలయ కమిటీ ఎన్నిక

పొన్నూరుటౌన్: పట్టణ శివారులోని శ్రీకనకదుర్గ భవానీ ఆలయ ట్రస్ట్ కమిటీ ఎన్నిక శనివారం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా రామిశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా తూనుగుంట్ల జానకిరామ్, కార్యదర్శిగా జవ్వాజి వెంకటసత్యనారాయణ, సంయుక్త కార్యదర్శిగా కత్తుల వెంకటసుబ్బారావు, కోశాధికారిగా సూరిశెట్టి కరుణకుమార్, సలహా సంఘం సభ్యుడిగా పి.శివరామకృష్ణ, గడ్డం వెంకట్రావులు ఎన్నికైనట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

మెగా జాబ్‌మేళాలో 40 మందికి ఉద్యోగాలు



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో బాలాజీ డిగ్రీ కళాశాల అధ్యాపకులు

పొన్నూరు: స్థానిక నిడుబ్రోలు జడ్పీ హైస్కూల్‌లో ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ధూళిపాళ్ళ ఎకనమిక్ అండ్ రూరల్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో బాలాజీ డిగ్రీ కళాశాల విద్యార్థులు 40 మంది ఉద్యోగాలు సాధించారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైనట్లు బాలాజీ ప్రిన్సిపాల్ జెఎస్‌ఎల్‌ఎన్.రమణ శనివారం విలేకరులకు తెలిపారు. విద్యతో పాటు ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణను తమ కళాశాలలో అందిస్తున్నామన్నారు. కృషి, పట్టుదల, అంకితభావంతో లక్ష్యాన్ని సాధించి ఉద్యోగాలు పొందిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రమణ, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు.

అప్రమత్తతతోనే ప్రాణ, ఆస్తి, నష్ట నివారణ



ప్రథమ చికిత్సలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పొన్నూరుటౌన్: అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అప్రమత్తంగా వ్యవహరించటం వల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించవచ్చని అగ్నిమాపక శాఖ అధికారి బి.సుబ్బారావు అన్నారు. మండల పరిధిలోని పచ్చల తాడిపర్రు గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం విద్యార్థులకు అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను ఆర్పటం, ప్రమాదాల్లో చిక్కుకున్న వ్యక్తులను తరలించటం వంటి అంశాలపై విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా అవగాహన కల్పించారు. ప్రమాదంలో చిక్కుక్కున్న వ్యక్తులకు అందించాల్సిన ప్రథమ చికిత్స, మంటలను ఆర్పే పద్ధతుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అగ్నిమాపకశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

చేబ్రోలు: మండలంలోని కొత్తరెడ్డిపాలెం గ్రామంలో శనివారం చేబ్రోలు ఎస్సై వి.బాబూరావు ఆధ్వర్యంలో పేకాట స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఎనిమిది మంది పేకాట రాయుళ్ళను అరెస్ట్ చేసి రూ. 3770 నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. వీరిని సోమవారం కోర్టుకు హాజరుపర్చనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై బాబూరావు మాట్లాడుతూ చేబ్రోలు మండలంలో పేకాట, కోడిపందాలు గ్రామాల్లో, గుట్కాలు, రాజా ఖైనీలు వంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జగన్ బహిరంగ సభపై టీడీపీ శ్రేణుల్లో వణుకు : వైసీపీ

పొన్నూరు: నంద్యాల ఉప ఎన్నికల ప్ర చారం భాగంగా జరిగిన ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బహిరంగ సభ విజయవంతంపై తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో వణు కు మొదలైందని వైసీపీ స్థానిక సంస్థల విభాగం జిల్లా అధ్యక్షుడు బొనిగల వేణుప్రసాద్ అన్నారు. పొన్నూరులో శనివారం ఏర్పా టుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభలో జగన్ చేసిన ప్రసంగానికి ద్వంద్వ అర్థాలు తీస్తూ టీడీపీ నాయకులు అవాకులు, చవాకులు పేలుతున్నారని దుయ్యబట్టారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేరా సుబ్బయ్య మాట్లాడుతూ గతంలో చంద్రబాబునాయుడు ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని చేసిన వ్యాఖ్యలపై వారు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. సమావేశంలో వైసీపీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి బొనిగల రాజారావు, బోయిన శివనాగరాజు, షేక్ సుల్తాన్, షేక్ నాజర్, బొద్దులూరి రంగారావు, నామా డేవిడ్, పిల్లి విజయకుమార్, జె.లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

తప్పిపోయిన వృద్ధురాలు



బుచ్చి వెంకాయమ్మ

పొన్నూరు: పట్టణంలోని 31 వార్డు సాంబశివనగర్‌కు చెందిన 75 సంవత్సరాలు వయస్సు గల బుచ్చి వెంకాయమ్మ అనే వృద్ధురాలు మతిస్థిమితం లేక తప్పిపోయినట్లు ఆమె కుమారుడు బుచ్చి కోటేశ్వరరావు శనివారం స్థానిక అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గత నెల 28 తేదీన ఇంట్లో నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాలేదని పేర్కొన్నాడు. అప్పటి నుంచి బంధువుల ఇళ్ళ వద్ద పొన్నూరు పట్టణంలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదని తెలిపారు. ఈ మేరకు స్థానిక అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు ఉచిత దంత వైద్య పరీక్షలు



విద్యార్థులకు వైద్య పరీక్షలు చేస్తున్న దంత వైద్యులు

పొన్నూరు: తక్కెళ్ళపాడు సిబార్ డెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో స్థానిక ఇండో స్కూల్ విద్యార్థులు 300 మందికి పిల్లల విభాగం డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి టూత్‌బ్రష్‌లు, క్లోజప్, కోల్గేట్, పెప్సోడెంట్ టూత్‌పేస్టులు పంపిణీ చేశారు. ఈ దంత శిబిరంలో సిబార్ ఆసుపత్రి దంత వైద్యులు కె.పూజిత, కె.భారతి, కె.నందకిషోర్, కె.శ్రీలక్ష్మి, కె.రాధిక, కె.ప్రత్యూష, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని విద్యార్థులకు వైద్య సేవలు అందించారు. ఇండో స్కూల్ డైరెక్టర్ టి.సాంబశివరావు, మిలీనియం స్కూల్ హెచ్‌ఎం టి.వాసు తదితరులు దంత వైద్యశిబిరంలో పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	గౌతమనంద
పీవీఎస్	శమంతకమణి
శ్రీనివాస	దువ్వాడ జగన్నాధం
సుబ్బరాయ	నక్షత్రం

ప్రత్తిపాడు వార్తలు



సమావేశంలో ప్రసంగిస్తున్న డాక్టర్ మలినేని పెరుమాళ్లు

మలినేనిలో అమెరికా విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన సదస్సు

వట్టిచెరుకూరు: మండలంలోని మలినేని పెరుమాళ్ళ, మలినేని లక్ష్మయ్య ఇంజనీరింగ్ విద్య సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ప్రతినిధులు మన్నవ మోహనకృష్ణ, మదాడి శ్రీహరి, మెంటా శ్రీనివాస్ అమెరికాలో ఉన్నత చదువులు, ఉద్యోగాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు కళాశాల పాలకమండలి ఉపాధ్యక్షుడు డాక్టర్ మలినేని పెరుమాళ్లు అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ అమెరికాలో ఉద్యోగావకాశాలు, ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ సదస్సు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వ్యాపారవేత్త మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ పై చదువులకు అమెరికా వంటి దేశాలకు వెళ్లదల్చిన విద్యార్థులకు సరైన విశ్వవిద్యాలయ ఎంపిక, వీసా కోసం తయారు చేయాల్సిన పత్రాలను ఎలా రూపొందించుకోవాలో ఇంటర్వ్యూ సందర్భంలో పాటించాల్సిన సునిశిత విషయాలను, వెళ్లిన తరువాత జరిగే ప్రక్రియలో ఇమిగ్రేషన్ అధికారుల ప్రశ్నలకు ఎలా సమాధానం చెప్పాలి తదితర విషయాలను విపులీకరించారు. ఈ మేరకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) తెలుగు విద్యార్థులకు ఉచిత ఇన్సూరెన్స్ పథకాన్ని, ఇబ్బందుల్లో ఉన్న తెలుగు విద్యార్థులకు 24 గంటల హెల్ప్‌లైన్ ద్వారా చేస్తున్న సేవలను, మన దేశంలో విద్యావ్యాప్తికి, ఆరోగ్య పరిరక్షణకు వ్యాపార అభివృద్ధికి చేస్తున్న సేవలను వివరించారు. ఈ సదస్సులో కళాశాల డైరెక్టర్ డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జెట్టి అప్పారావు, ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ పోపూరి రమేష్‌బాబు, అకడమిక్ అడ్వైజర్ జంపని కిషోర్‌బాబు, సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలూరి సుబ్రహ్మణ్యం, తదితరులు ప్రసంగించారు. కళాశాల ఉపాధి కల్పన విభాగం అధికారి హేమా చౌదరి, సురేంద్ర బెనర్జి, కార్యక్రమ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ముద్రగడకు సంఘీభావంగా పాలాభిషేకం

పొన్నూరు: మాజీ మంత్రి ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా స్థానిక తెలగపాలెం రామమందిరం వద్ద బాపూజీ, సుభాష్‌చంద్రబోస్ విగ్రహాలకు శనివారం పట్టణ కాపు నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. స్థానిక కాపు నాయకులు ప్లకార్డులు చేబూని ప్రభుత్వం ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రపై ఆంక్షలు పెట్టడం అప్రజాస్వామ్యమన్నారు. కార్యక్రమంలో పట్టణ కాపు నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, బోయిన శివనాగరాజు, దేగల శ్రీరామ్మూర్తి, అమిరినేని సాంబశివరావు, జక్కా శ్రీనివాస్, తోట కోటేశ్వరరావు, నున్నా శ్రీనివాసరావు, యన్నం ప్రవీణ్, యరసాని నాగేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, అల్లం సాంబశివరావు, దేగల లక్ష్మీనారాయణ, విశ్వంశెట్టి పవన్, వడ్రాణం కోటేశ్వరరావు పాల్గొన్నారు.



గాంధీజీ, సుభాస్ చంద్రబోస్ విగ్రహాలకు పాలాభిషేకం చేస్తున్న కాపు నాయకులు

తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష : సీడీపీవో

ప్రత్తిపాడు: తల్లిపాలు బిడ్డకు శ్రీరామ రక్ష అని ప్రత్తిపాడు ఐసీడీఎస్ సీడీపీవో ఝాన్సీ అన్నారు. ప్రత్తిపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు మండలాల పరిధిలో తల్లిపాలపై శనివారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు వ్యాధి నిరోధకంగా పని చేస్తుందన్నారు. అంతేకాకుండా బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు అందివ్వాలన్నారు.

బిడ్డలకు పాలు ఇచ్చే విషయంలో తల్లులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొంత మంది తల్లులు పిల్లలకు పాలు ఇచ్చే విషయంలో పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, అంతే కాకుండా పాలు ఇస్తే సౌందర్యం దెబ్బతింటుందనే భావనలో డబ్బా పాలు పడుతున్నారన్నారు. అలాంటి అపోహలు మాని బిడ్డ ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు ఇవ్వాలని సీడీపీవో సూచించారు. తల్లిపాలు తాగిన శిశువుల్లో యాంటిబాడిస్ వృద్ధి చెంది ఇన్‌ఫెక్షన్లు, నిమోనియా, డయేరియా వంటి వ్యాధులు సోకవన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారిలో తల్లిపాల విశిష్టతను తెలియజేసే విధంగా నినాదాలు చేస్తూ ర్యాలీతో పాటు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు పద్మజ, వాణి, విజయరాణి, ప్రత్తిపాడు, పెదనందిపాడు, వట్టిచెరుకూరు మండలాల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వల్లూరులో...

కాకుమాను: పసి పిల్లలకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని, అమృతంతో సమానమని అంగన్‌వాడీ కార్యకర్త ప్రేమలత అన్నారు. మండల పరిధిలోని వల్లూరులో శనివారం తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తల్లిపాలతో పిల్లలు దృఢంగా, బలిష్టంగా తయారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి, సుబ్బలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడులో మానవహారం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు



వల్లూరులో తల్లిపాల ప్రాముఖ్యతను తెలియచేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్త

ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి : ఎంపీపీ

వట్టిచెరుకూరు: ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని వట్టిచెరుకూరు ఎంపీపీ గోవిదేశి శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణం సత్వరమే పూర్తి చేయించాల్సిన బాధ్యతలను కార్యదర్శులు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులు చేసినా నగదు ఖాతాల్లో జమ కావడంలేదని సర్పంచ్‌లు ఎంపీడీవో సుధాకర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన స్పందిస్తూ నిధుల కొరత లేదని, ఎక్కడ పెండింగ్ ఉందో పరిశీలించి వెంటనే వారి వారి ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. తహసీల్దార్ రాములు నాయక్ మాట్లాడుతూ పనుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. మండల అభి వృద్ధిలో, ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు.

బూత్ కమిటీల నిర్మాణం వేగవంతం చేయాలి

చేబ్రోలు: గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ బూత్ కమిటీల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆదేశాలు జారీ చేశారు. చేబ్రోలు మండల టీడీపీ కార్యాలయంలో శనివారం బూత్‌కమిటీ నిర్మాణంపై పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రతి నెల 9వ తేదీ గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించాలని కోరారు. మూడేళ్ళకాలంలో గ్రామాలవారీగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, రానున్న రెండేళ్ళకాలంలో పార్టీ పరంగా చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి పార్టీని మరింత బలోపేతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన బాధ్యత గ్రామపార్టీ అధ్యక్షులదేనన్నారు. నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జగన్ తన నేర ప్రవృత్తి బయటపడిందని, వైసీపీ అధ్యక్షుడిగా జగన్ రాజీనామా చేయాలని, జగన్‌పై సుమోటోగా ఎన్నికల అధికారులకు ప్రభుత్వ పరంగా ఫిర్యాదు చేస్తామన్నారు. చేబ్రోలు పార్టీ కార్యాలయంలో సుద్దపల్లి గ్రామానికి చెందిన మైలా చెంచయ్య, కొత్తరెడ్డిపాలెం గ్రామానికి చెందిన గాదె సత్యనారాయణమ్మలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద వృద్ధులకు రూ.17 వేల చెక్కులను అందించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు, చేబ్రోలు గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు వణుకూరి కొండారెడ్డి, కొక్కిలిగడ్డ సునీల్, బండెల రాంబాబు, వెలినేని వెంకటసుబ్బయ్య, మండలనేని శ్రీనివాస్, కస్తూర్‌రాజు, రాజశేఖర్, మేడా శ్రీను, యలవర్తి రామకృష్ణ, మన్నవ వెంకటేశ్వరరావు, మహిమదాసు, గట్టుపల్లి శ్రీనివాసరావు, చంటి, కేశవరెడ్డి, సుభానీ, కరిముల్లా, కగ్గా శ్రీను, పేరయ్య, రవి, షేక్ షహెన్‌షా, రషీద్ పాల్గొన్నారు.

బెల్టు షాపులపై సమాచారం ఇవ్వండి : ఎక్సైజ్ సీఐ

పెదనందిపాడు: గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించినట్లు తెలిస్తే సమాచారం తెలియచేయాలని ఎక్సైజ్ శాఖ సీఐ సుకన్య తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామాల్లో మద్యం నిషేధాన్ని ప్రజలతో పాటు అధికారులు కూడా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఎక్కడైనా మద్యం అమ్మకాలు జరిపినట్లు తెలిస్తే వెంటనే కార్యాలయానికి తెలియచేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.మోహన్‌రావు, ఎస్సై సిహెచ్ సింగయ్య, ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

ఇళ్లల్లో సోదాలు

మండల పరిధిలోని పాలపర్రు, అన్నవరం, ఉప్పలపాడులోని దావీదు, అంజయ్య, తాళ్ళమ్మ, లూథర్‌పాల్ గృహాల్లో శనివారం ఎక్సైజ్ శాఖ సిఐ సుకన్య సోదాలు నిర్వహించారు. మద్యం అమ్మకాలు జరిపితే కేసు నమోదు చేస్తామని తెలిపారు. మండల పరి ధిలోని ఎబిపాలెం, అన్నపర్రు, ఉప్పలపాడుకు చెందిన నా సరయ్య, సామ్రాజ్యం, లూథర్‌పాల్, తిరుపతయ్య, మల్లేశ్వర్‌ప్రసాద్‌లపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు.



ఇళ్లల్లో సోదాలు నిర్వహిస్తున్న ఎక్సైజ్ సీఐ సుకన్య

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి అందజేత

కాకుమాను: మండల పరిధి అప్పాపురంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.15 వేల విలువైన వంట సామగ్రి సర్పంచి కొల్లా సామ్రాజ్యం అందచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంచాయతీ నిధులతో సామగ్రి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి జనార్ధనరాజు, అంగన్‌వాడీ టీచర్లు ఎస్తేరు, జయలక్ష్మీకుమారి, నాగలక్ష్మి, సిబ్బంది సుబ్బారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరాహార దీక్ష

ప్రత్తిపాడు: ఎస్సీ వర్గీకరణ కోరుతూ ఎమ్మార్పీఎస్ చేస్తున్న రిలే నిరాహార దీక్షలు శనివారంకు పన్నెండవ రోజుకు చేరాయి. ప్రత్తిపాడు బస్టాండు సెంటర్‌లో జగ్జీవన్ విగ్రహం పక్కన రోజుకో తీరుగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా మోకాళ్ళపై నిలబడి ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా నినాదాలు చేశారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో ప్రభుత్వం తాత్సారం చేస్తుందని, ఈ పార్లమెంటు సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టకపోతే మాదిగల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కారసాల చిట్టిబాబు, వెల్లటూరి విశ్వేశ్వరరావు, కే.వీరరాఘవరావు, పి.వరయ్య, చీలి పేరయ్య, దానియేలు, లూర్థురాజు తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిలుచుని నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెదనందిపాడులో...

పెదనందిపాడు: స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు శనివారంతో పదో రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ సమావేశాల్లో వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

పెనుమూడి ఇసుక రీచ్‌కు అనుమతులు లేవు: ఇన్‌చార్జి సీఐ

రేపల్లె: మండలంలోని పెనుమూడి ఇసుకరీచ్‌కి ఎలాంటి అనుమతులు రాలేదని, రేవువద్ద ఇసుక తోడితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇన్‌ఛార్జి రూరల్ సీఐ పీవీ ఆంజనేయులు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం తహసీల్దారు రమణ కుమారి ఇసుక రీచ్‌కి అనుమతులు లభించినట్లు తెలిపారని, అయితే ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదని పేర్కొన్నారు. ఆ రేవులో ఇసుకను ఎవరూ తవ్వరాదని, ఏవరైన ఇసుక తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని చెప్పారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె: మెప్మా, డ్వాక్రాల సహకారంతో మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలోని ఓపెన్ థియేటర్ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఛైర్మన్ తాడివాక శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అనగాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో మెప్మా, డ్వాక్రా, అంగన్‌వాడీలను ఏర్పాటు చేసిందన్నారు. మహిళా సాధికారత కోసమే ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి వారికి తోడ్పాటును అందిస్తోందన్నారు. మారుతున్న కాలానుగుణంగా కూడా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే ఆ కుటుంబం సుఖసంతోషాలతో ఉంటుందన్నారు. మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్స్‌లో బ్యాగ్‌లు, వివిధ రకాల పిండి వంటలు, క్యాండిల్స్, పచ్చళ్ళు, జున్ను, పిల్లలకు ఉపయోగపడే ఆట వస్తువు ఏర్పాటు చేశారు. వీటిని పరిశీలించి మెప్మా సిబ్బంది అభినందనలు తెలిపారు. మహిళలకు లక్ష రూపాయల దగ్గర్నుంచి 20 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం లోన్లు రూపేణా అందిస్తోందని, డ్వాక్రా, మెప్మా సంఘాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో కూచినపూడి మార్కెట్ యార్డు ఛైర్మన్ పంతాని మురళీధరరావు, కమిషనర్ మారుతీదివాకర్, వైస్ ఛైర్మన్ టీకేవీ గుప్త, కౌన్సిలర్లు జీపీ రామారావు, గుర్రం విజయలక్ష్మి, దేవరకొండ సావిత్ర, షేక్ ఖాదర్ బాషా, అంతిరాజులు యశోద, నాయకులు గూడపాటి శ్రీనివాసరావు, యలవర్తి శ్రీలక్ష్మి, దున్నా జయప్రద, తదితరులు పాల్గొన్నారు.



జ్యూట్‌బ్యాగ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఛైర్మన్ శ్రీనివాసరావు



స్కూల్ యాజమాన్యానికి కిట్‌లను పంపిణీ చేస్తున్న తహసీల్దారు, ఎంపీడీవో, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంఈవో తదితరులు

పాఠశాలలకు ఆరోగ్య పరిరక్షణ కిట్లు అందజేత

రేపల్లె: తిరుపతికి చెందిన ఏజీఎస్ సంస్థ స్వచ్ఛ భారత్‌లో భాగంగా విద్యార్థులకు వివిధ రకాల కిట్‌లను అందించడం అభినందనీయమని ఎంపీపీ కారుమూరు జ్యోతి అన్నారు. శనివారం ఎంఈవో కార్యాలయంలో తిరుపతికి చెందిన ఏజీఎస్ ఆర్గనైజేషన్, డెటాల్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకై కిట్‌లను అందించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నియోజకవర్గంలోని 30 పాఠశాలలకు ఈ స్వచ్ఛంద సంస్థ స్వచ్ఛ భారత్, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు టవల్స్, బక్కెట్లు, సబ్బులు, డెట్టాల్, దుప్పట్ల కిట్‌లను పంపిణీ చేశారు. ఏజీఎస్ సంస్థ డైరెక్టర్ బద్రీనారాయణ మాట్లాడుతూ వెనుకబడిన నియోజకవర్గమైన రేపల్లెలో విద్యార్థులకు చేయూతనివ్వాలనే ఆలోచనతో ఈ సేవా కార్యక్రమాలను చేస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కాగితాల సుబ్బారావు, ఎంపీడీవో శోభారాణి, తహసీల్దారు రమణకుమారి, ఎంఈవో నవీన్‌కుమార్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి: ఎమ్మెల్యే అనగాని

రేపల్లె: కాలుష్య కోరల్లో చిక్కుకున్న రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రతిఒక్కరు మొక్కలను నాటాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో పెనుమూడి రోడ్డులోని పట్టణ ముఖద్వారం వద్ద మనం మనం కార్యక్రమంలో భాగంగా వెయ్యి మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే తరాలవారు సుఖసంతోషాలతో ఉండాలంటే పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు నడుంబిగించాలని సూచించారు. పట్టణంలో నాలుగు ప్రధాన రహదారుల ముఖద్వారాలు వద్ద మొక్కలను నాటించాలని అధికారులకు సూచించారు. తప్పనిసరిగా మొక్కలకు ట్రీగార్డ్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్మన్ టి.కె.వి.గుప్త, కూచినపూడి మార్కెట్ యార్డు ఛైర్మన్ పంతాని మురళీధరరావు, కౌన్సిలర్లు జీపీ రామారావు, దేవగిరి రంగారావు, పాల్గొన్నారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణాల్లో ప్రమాణాలు పాటించాలి: తహసీల్దార్

భట్టిప్రోలు: ఎన్టీఆర్ గృహ నిర్మాణాల్లో ప్రమాణాలు పాటించకపోతే బిల్లులు నిలుపుదల చేయడం జరుగుతుందని తహశీల్దారు కె.ఎల్.ప్రసాద్, ఎంపీడీవో గుమ్మడి సాంబశివరావు తెలిపారు. గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో మండలంలోని వెల్లటూరు, పెదపులివర్రు గ్రామాల్లో రెండు బృందాలుగా ఏర్పడి శనివారం సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు కొలతలు తప్పనిసరిగా పాటించాలని, లేకుంటే బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన గృహాల లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. బిల్లుల్లో జాప్యంపై లబ్ధిదారులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.

జగన్ దిష్టిబొమ్మ దహనం

భట్టిప్రోలు: సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను మండల కేంద్రం భట్టిప్రోలు మార్కెట్ యార్డు సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం టీడీపీ నాయకులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనరు యర్రంశెట్టి కర్ణశ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎంపీపీ వాకా సుధ, జడ్పీటీసీ సభ్యురాలు బండారు కుమారి, వైస్ ఎంపీపీ కనపర్తి సుందరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద అన్నదానం

నగరం: ప్రతి శనివారం శ్రీలక్ష్మిపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద అన్నసంతర్పణ నిర్వహిస్తున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు, సాగునీటి సంఘం అధ్యక్షుడు వెలగపూడి శ్రీమన్నారాయణ తెలిపారు. శ్రావణమాసంలో భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి దర్శించేందుకు వీలుగా ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో డాక్టర్ ఎ.రాఘవులు, సూరిరెడ్డి, శ్రీనివాసమారుతి, బి.సుందరయ్య, సురేష్ అన్నదానానికి ఆర్థిక సాయం చేశారు.

కార్యక్రమంలో కమిటీ సభ్యులు వై బాబావలియాదవ్, మట్టా శ్రీనివాసరావు, అంకమ్మరావు, వి సుబ్బారావు, యు ఏడుకొండలు, వై చింతారావు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీకృషా	శమంతకమణి
బసవేశ్వర	ఫిదా

హత్య కేసులో నిందితుడు అరెస్టు

రేపల్లె: కూలీ డబ్బుల విషయంలో ఘర్షణపడి మొద్దుతో ఓ వ్యక్తిపై దాడి చేసి అతని మృతికి కారణమైన నిందితుడిని పోలీసులు శనివారం అరెస్టు చేశారు. రేపల్లె రూరల్ సీఐ పి.వి.ఆంజనేయులు కేసు వివరాలను తెలియజేస్తూ నిజాంపట్నం మండలం అచ్యుతపురం గ్రామంలో గత నెల 30వ తేదీన కొపనాతి నాగూర్, చింతా కోటేశ్వరరావుల మధ్య కూలీ నగదు పంపిణీ విషయంలో ఘర్షణ జరిగింది. దీంతో కొపనాతి నాగూర్, చింతా కోటేశ్వరరావును చీమతుమ్మ మొద్దతో కొట్టి గాయపర్చగా, 31వ తేదీన గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ కోటేశ్వరరావు మృతిచెందాడు. కోటేశ్వరరావు అన్న కుమారుడు చింతా శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కొపనాతి నాగూర్‌పై కేసు నమోదు చేశామని, శనివారం నిందితుడిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు సీఐ చెప్పారు.



అరెస్టయిన నిందితుడి వివరాలు చెబుతున్న రూరల్ సీఐ ఆంజనేయులు

పంట కాల్వల గండ్లు పూడ్చివేత



గండిపి పూడుస్తున్న పొక్లెయినర్

నగరం: మండలంలోని వెల్లటూరు, ముత్తుపల్లి, నగరం సాగునీటి కాల్వపై ఉన్న గండ్లను శనివారం ఇరిగేషన్ అధికారులు పూడ్పించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ సువర్చల రైతులతో మాట్లాడారు. సాగునీటి ప్రవాహానికి ఎటువంటి అంతరాయం కల్పించినా సహించేది లేదని ఇరిగేషన్ ఏఈ సువర్చల అన్నారు. నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు వి.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ కాల్వల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. కాల్వల్లో నీటి ప్రవాహానికి అంతరాయం కలిగించటమంటే పంటలను పాడుచేసుకోవటమేనని అన్నారు. కార్యక్రమంలో రైతులు, నీటి పారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

మత్స్యకారుని కుటుంబానికి సాయం

రేపల్లె: మండలంలోని మోళ్లగుంట గ్రామానికి చెందిన శ్రీరాములు వేటకు వెళ్లి ప్రమాదవశాత్తూ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా మత్స్యకారుని కుటుంబానికి మత్స్యశాఖ ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ చెక్కును ఆ కుటుంబానికి శనివారం ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పి.మురళీధరరావు, మత్స్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

గుడిపూడి, పెదమక్కెన(సత్తెనపల్లిరూరల్): మండలంలోని గుడిపూడి, పెదమక్కెన గ్రామాల్లోని రేషన్‌షాపులలో సీఎస్‌డీటీ బి.బాలకృష్ణ శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు.

స్టాక్, స్టాక్ రిజిష్టర్‌ను, ఈ-పోస్ యంత్రాన్ని పరిశీలించారు. రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్డుదారులకు సక్రమంగా సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రతి రోజూ సమయానికి షాపులను తెరవాలని, స్టాక్ బోర్డు, ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు.



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి అయ్యన్నపాత్రుడు

సత్తెనపల్లి: రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావులు అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో 267 డ్వాక్రా గ్రూపులకు రూ.10 కోట్ల 76 లక్షల బ్యాంక్ లింకేజి రుణాల చెక్కును, శ్రీనిధి కింద 79 గ్రూపులకు రూ.5 కోట్ల 76 లక్షల రుణాల చెక్కును వారు అందించారు.

ఎస్సీ సబ్ ప్లాన్ కింద 396 మందికి రూ.కోటి 68 లక్షల రుణాన్ని అందించారు. చంద్రన్న బీమా కింద 10 మంది లబ్ధిదారులకు రూ.26 లక్షల 15 వేల చెక్కులను అందించారు. అనంతరం గేదెలను కూడా లబ్ధిదారులకు అందించారు. టీడీపీ నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరాం వినతిమేరకు నరసరావుపేట రోడ్డు నుంచి సత్తెనపల్లి వచ్చే రోడ్డు మార్గంలో హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.8 కోట్ల నిధులు మంజూరు చేస్తున్నట్లు మంత్రి అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. మంత్రిని డాక్టర్ కోడెల శివరాం పూలమాలలు, దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. విదేశీ విద్యకు ఎంపికైన నకరికల్లుకు చెందిన ఆయేషాకు మైనార్టీ సంక్షేమశాఖ తరపున రూ.10 లక్షల చెక్కును మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, స్పీకర్ కోడెల శివప్రసాదరావులు అందించారు. దుల్హన్ పథకం కింద 33 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున రూ.16 లక్షల 50 వేల చెక్కులను వారు అందించారు. మౌజన్, ఇమాంలకు గౌరవ వేతనం కింద 32 మందికి రూ.15 లక్షల 68 వేల చెక్కులను అందించారు. ముందుగా మార్కెట్‌యార్డులో ఉన్న మినీ భూసార పరీక్షా కేంద్రాన్ని వారు పరిశీలించారు. రైతులకు రాయితీపై విత్తనాలను అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కమిషన్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరాం, ఆర్ అండ్ బి ఎస్ఈ రాఘవేంద్రరావు, మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, డిఆర్‌డిఏ, వెలుగు పిడి హబీబ్‌బాషా, జెసి శుక్లా, కమీషనర్ శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు కమిటీ మాజీ చైర్మన్ ఆళ్ళ సాంబయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, ఎంపీపీలు బొర్రా కోటేశ్వరరావు, ఉమాదేవి, లక్ష్మీబాయి, ఎంపీడీవో పద్మాకర్, తహసీల్దార్ శంకరబాబు, జిల్లా రిజిస్ట్రార్ బాలస్వామి, స్థానిక రిజిస్ట్రార్ ప్రసాదరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చౌటా శ్రీనివాసరావు, నాయకులు కోమటినేని శ్రీనివాసరావు, భీమినేని వందనాదేవి, మక్కపాటి రామచంద్రరావు, కోయ లక్ష్మయ్య, నలబోతు పాపారావు, పూజల వెంకటకోటయ్య, అంకాళ్ళ ప్రభుదాసు, రావిపాటి మధుబాబు, అంచుల నరసింహారావు, బచ్చు మనోహర్, గుజ్జర్లపూడి సతీష్, పోట్ల ఆంజనేయులు, మార్కెట్ రాజు, కందిమళ్ళ రజని, రాతంశెట్టి మహాలక్ష్మీ, గంటా వెంకయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, సయ్యద్ పెదకరిముల్లా, మస్తాన్‌వలి, రాంబోబుడే, నూర్‌బాషా జాన్‌బాబు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న మంత్రి అయ్యన్నపాత్రుడు



లబ్ధిదారులకు గేదెలను పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల, మంత్రి అయ్యన్నపాత్రుడు

ముళ్ళ పొదలతో విద్యార్థుల ఇబ్బందులు

పెదమక్కెన(సత్తెనపల్లిరూరల్): మండలంలోని పెదమక్కెన ఎస్సీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చిచెట్లు, ముళ్ళచెట్ల పొదలతో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్పుడప్పుడు ముళ్ళ పొదల్లో నుంచి పాములు, విష పురుగులు వస్తున్నాయి.

విద్యార్థులు ఆడుకొ నే సమయంలో వీటి నుంచి ప్రమాదం పొంచి ఉంది. ఆవరణలో పొదలు ఉండటం వల్ల దో మలు కూడా వృద్ధిచెందుతున్నాయి. అంతేకా క పాఠశాల వెనుక పశువులను కట్టివేస్తున్నారు. పశువుల మల, మూత్రం దుర్వాసనతో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా అల్లాడుతున్నారు. పశువులను కట్టివేయవద్దని ఉపాధ్యాయులు ఎన్నిసార్లు చెప్పినా ప్రజ లు పెడచెవిన పెడుతున్నారు. దోమలు, దు ర్వాసన వల్ల ఏ రోగాలు వస్తాయోనని విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆవరణలో ఉన్న పిచ్చిచెట్లను తొలగించాలని, పాఠశాల వెనుక పశువులు కట్టివేయకుండా చూడాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.



పెదమక్కెన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చిచెట్లు

'పోలీసులను మభ్యపెట్టి తప్పుడు ఫిర్యాదు చేశారు'

సత్తెనపల్లి: సూర్యదేవర శ్రీనివాసరావు, మక్కపాటి చంద్రశేఖరరావు, యెల్లినేడి కోటేశ్వరరావు పట్టణ పోలీసులను మభ్యపెట్టి తమపై తప్పుడు ఫిర్యాదు చేశారని ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి మక్కెన పద్మజ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సొసైటీకి సంబంధించిన విద్యాసంస్థల విషయంలో తాను కోర్టును ఆశ్రయించామన్నారు. ఈ విషయంలో వారు తమపై భౌతిక దాడులకు తెగబడగా, తాము ఈ నెల 2వ తేదీన పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. వారు కూడా తమపై ఫిర్యాదు చేయటంతో పోలీసులు వారికి సహకరించి తమపై కేసు నమోదు చేశారన్నారు. దీనివల్ల మా పరువుతీసి మానసిక ఇబ్బందులకు గురిచేశారన్నారు. పట్టణ సీఐ సాంబశివరావును వివరణ కోరగా వెలినేడి కోటేశ్వరరావు ఫిర్యాదుమేరకు విచారించి కేసు నమోదు చేశామన్నారు.

భవిష్య కాలేజిలో ఫ్రెషర్స్‌డే వేడుకలు

సత్తెనపల్లి: పట్టణంలోని భవిష్య కాలేజిలో శనివారం ఫ్రెషర్స్‌డే వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న కళాశాల కార్యదర్శి ఐ.శ్రీధర్, ఎస్‌బీజీ కాలేజి కార్యదర్శి మట్టా సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు, జూనియర్లతో స్నేహభావం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబశివరావు, ఫకీరారెడ్డి, మాధవరావు, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ముప్పాళ్ళ: మండలంలోని ముప్పాళ్ళ హైస్కూల్ క్రీడా ప్రాంగణం వద్ద ప్రధాన రోడ్డుపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనటంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం జరిగింది. నాదెండ్ల మండలం గురుజవోలు గ్రామానికి చెందిన బుల్లియ్య ద్విచక్రవాహనంపై సత్తెనపల్లి వైపు వస్తుండగా ముందు టైరు పంక్చర్ అయి వాహనం అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నాడు. ప్రమాదంలో బుల్లియ్యకు తీవ్ర గాయాలయ్యాయి. ముప్పాళ్ళ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని 108 వాహనంలో ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. 108 వాహనం ప్రమాదం జరిగిన గంట తర్వాత రావటంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మీ టాకీస్	గౌతమ్‌నంద
ఈశ్వరసాయి	నిన్నుకోరి
సాయికృష్ణ	ఫిదా
నాజ్(పేరేచర్ల)	గౌతమ్‌నంద

ఎన్నికల వాగ్దానాల అమలులో విఫలం : వైసీపీ

సత్తెనపల్లి: ఎన్నికల వా గ్దానాలను అమలు చేయటం లో ముఖ్యమంత్రి నారా చం ద్రబాబునాయుడు విఫలమయ్యారని వైసీపీ నేతలు అన్నారు. వైసీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇచ్చిన వాగ్దానాలను అమలుచేయని చంద్రబాబును ప్రజలు నడిరోడ్డుమీద నిలదీయాలని జగన్ పిలుపునిచ్చారన్నారు. శాసనసభలో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, మంత్రి అచ్చయ్యనాయుడు అసభ్యకరంగా మాట్లాడినా ఎటువం టి చర్యలు తీసుకోలేదన్నారు. టీడీపీ నాయకులకు నిజంగా నైతిక విలువలు ఉంటే టీడీపీలో చేరిన 20 మంది ఎమ్మెల్యేలను, నలుగురు మంత్రులను రాజీనామా చేయించి తమ విలువలను చాటుకోవాలని అన్నారు. సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా, నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, అచ్యుత శివప్రసాద్, వల్లెం నరసింహారావు, బలిజేపల్లి సురేష్‌కుమార్, కల్లం వీరభాస్కరరెడ్డి తదితరులు ఉన్నారు.

నారాయణ పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

సత్తెనపల్లి: పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించారు. పోషకాహార సమావేశం కూడా నిర్వహించారు. 1 నుంచి 5వ తరగతి విద్యార్థులు వివిధ వేషధారణలు ధరించి పోటీలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాని, పాఠశాల డీన్ నరసింహారెడ్డి, జ్యోతి, నజీర్, విద్యార్థులు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.



నారాయణ స్కూల్లో జరిగిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు



మార్కెట్‌యార్డు ఆవరణలో జరిగిన సభలో ముస్లిం విద్యార్థినికి చదువుకునేందుకు రూ.10 లక్షల చెక్కును అందించిన మంత్రి అయ్యన్నపాత్రుడు, స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు.-**సత్తెనపల్లి**.

సమాజాభివృద్ధిలో అంగన్‌వాడీల పాత్ర ప్రశంసనీయం


అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకు వంట పాత్రలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రావణకుమార్

మేడికొండూరు: సమాజాభివృద్ధిలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, కార్యకర్తల పాత్ర ప్రశంసనీయమని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణకుమార్ చెప్పారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. సభకు ఎంపీపీ మసీదు షలీమాబి అధ్యక్షత వహించారు. సభ లో ఎమ్మెల్యే శ్రావణకుమార్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ సిబ్బంది తమ పరిధిలోని గర్భిణులకు తల్లి పాల ప్రాముఖ్యతను వివరించాలని తెలిపా రు. శిశువుకు తల్లి పాలు ఇవ్వడం వల్ల వారి శరీర సౌందర్యం ఏమాత్రం తగ్గదనే విషయాన్ని మహిళలు గుర్తించాలని, తల్లిపాలు తాగిన శిశువులో వ్యాధి నిరోధక శక్తి పెరిగి అనారోగ్యం భారిన పడకుండా ఉంటారని అన్నారు. గర్భిణీ సమయంలో సరైన వ్యాయామం, ఆహార నియమాలను పాటించే విధంగా అంగన్‌వాడీ కార్యకర్తలు దృష్టి సారించాలని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునీకరించి మంచినీటి సౌకర్యం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారని, ప్రతి పంచాయతీ నుంచి రూ.5 వేల వంట పాత్రలను ఏర్పాటు చేసేందుకు పంచాయితీ రాజ్ శాఖా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారని వివరించారు. సహజ మరణానికి రూ.2 లక్షలు చంద్రన్న బీమా ద్వారా ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. అనంతరం ప్రమాద బాధితులకు చంద్రన్న బీమా పథకం కింద మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే శ్రావణకుమార్ లబ్ధిదారులకు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులకు వంట పాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేడికొండూరు జడ్పీటీసీ గుంటుపల్లి సాంబశివరావు, మాజీ సభ్యుడు పాములపాటి శివన్నారాయణ, మాజీ ఎంపీపీ మొక్కల సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షుడు మల్లిపెద్ది రమేష్, మాజీ అధ్యక్షుడు నార్నె శ్రీనివాసరావు, ఎంపీడీవో కరణం పద్మశ్రీ, ఏసీడీపీవో మాణిక్యరావు, ఏపీఎం బచ్చుల రాజు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తున్న సీఎం

● స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు


అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

రెంటపాళ్ళ, గోగులపాడు(సత్తెనపల్లిరూరల్): కుల, మతాలు, పార్టీలకు అతీతంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమానంగా అభివృద్ధి చేస్తున్నారని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు చెప్పారు. మండలంలోని రెంటపాళ్ళ, గోగులుపాడు గ్రామాల్లో శనివారం రాత్రి పలు అభివృద్ధి పనుల ప్రారంభం, భూమిపూజ కార్యక్రమంలో స్పీకర్ పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్క పేదకు ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవటంలో రెంటపాళ్ళ గ్రామం ముందుందన్నారు. రెంటపాళ్ళ హైస్కూల్‌కు ప్రహరీగోడ కావాలని స్పీకర్‌ను టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు కోరగా, ప్రహరీగోడ మంజూరుకు ప్రయత్నిస్తానని స్పీకర్ చెప్పారు. రెంటపాళ్ళ హైస్కూల్ ఆవరణలో రూ.30 లక్షలతో నిర్మించిన 4 అదనపు తరగతి గదులను, రూ.18 లక్షలతో నిర్మించిన రెండు సీసీ రోడ్లను, గోగులపాడులో రూ.20 లక్షలతో నిర్మించిన రెండు సీసీరోడ్లను స్పీకర్ ప్రారంభించారు. రెంటపాళ్ళ, గోగులపాడులో ఒక్కొక్కటి రూ.7 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ కేంద్రాలకు, ఎన్టీఆర్ హౌసింగ్, గ్రామీణ హౌసింగ్‌కు స్పీకర్ భూమి పూజ చేశారు. దుల్హన్ పథకం కింద షేక్ బాజీ, నసీమలకు ఒక్కొక్కరికి రూ.50 వేల చెక్కులను, చంద్రన్న బీమా పథకం కింద మృతుని భార్య చల్లా రమణకు రూ.4 లక్షల 95 వేల చెక్కును స్పీకర్ అందజేశారు. గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందించారు. గ్రామాలకు వచ్చిన స్పీకర్‌కు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనస్వాగతం లభించింది. కార్యక్రమంలో ఎంపీపీ బొర్రా కోటేశ్వరరావు, సర్పంచ్‌లు మక్కపాటి శ్యామల, వేదులాపురపు అన్నపూర్ణమ్మ, ఉప సర్పంచ్ ఏకుల రవిబాబు, ఎంపీటీసీ కోట విజయకుమారి, పార్టీ నేతలు ఆళ్ళ సాంబయ్య, కొనికినేని సత్యనారాయణ, కోట వీరాంజనేయులు, బాదరబోయిన వెంకటరావు, భీమినేని వందనాదేవి, మక్కపాటి భాస్కర్, బండారుపల్లి నరసింహారావు, తోట శ్రీను, కోటిరెడ్డి, గంగూరి వెంకటరావు, వేదులాపురపు వీరాంజనేయులు, చన్నమల్లు వెంకయ్య, కొదమల కోటేశ్వరరావు, షేక్ పెదమాబు, అచ్చి శ్రీను, చెన్నమల్లు మోహన్ బాబు, నాగేశ్వరరావు, శ్రీను, తొరటి వెంకటరావు, మక్కపాటి రవిచంద్ర, వక్కంటి అజయ్, పీఆర్‌డీఈ మల్లికార్జునరావు, ఏఈ జగన్మోహన్‌రెడ్డి, హౌసింగ్ డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ సుబ్బారావు, ఈవోపీఆర్డీ వెంగళరావు, హైస్కూల్ హెచ్‌ఎం బసవరాజు, విద్యా కమిటీ చైర్మన్ ఓర్సు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ముప్పాళ్ళ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న దీక్షలు రెండో రోజుకు చేరాయి. ఎస్సీ వర్గీకరణ చేయకపోవటం వల్ల మాదిగలు వెనుకబాటుతనానికి గురవుతున్నారని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి అశోక్‌బాబు అన్నారు. ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. దీక్షలో గర్నెపూడి చిన్నమార్కు, కందుల మనోజ్ పాల్గొన్నారు.

6న ఉచిత మెగా వైద్య శిబిరం

సత్తెనపల్లి: లయన్స్ క్లబ్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో, మానవతా ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 6వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శాలివాహననగర్ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మోదుగుల వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. డాక్టర్ పూనాటి విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.


బ్రిడ్జి నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న పంచాయితీరాజ్ ఏఈ అజయ్‌కుమార్

శరవేగంగా బ్రిడ్జి నిర్మాణం

ముప్పాళ్ళ: మండలంలోని మాదల గ్రామంలో బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. మండలంలో కురిసిన భారీ వర్షాలకు మాదల గ్రామంలోని బ్రిడ్జి కూలిపోయింది. స్థానిక నాయకులు బ్రిడ్జిని నిర్మించాలని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావును కోరారు. స్పందించిన సభాపతి నిధులను మంజూరుచేసి వెంటనే నిర్మించాలని నాయకులను ఆదేశించారు. దీంతో బ్రిడ్జి నిర్మాణపు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పంచాయతీరాజ్ ఏఈ అజయ్‌కుమార్ నిర్మాణపు పనులను పరిశీలించారు. ఆయన వెంట ఉప ఎంపీపీ మధుబాబు, ఎంపీటీసీ యలమందరావు, కోటయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఉన్నారు.

బిడ్డకు ఆరు నెలలపాటు తల్లిపాలు ఇవ్వాలి


దమ్మాలపాడులో తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ముప్పాళ్ళ: ఆరు నెలలపాటు బిడ్డలకు తల్లిపాలు ఇవ్వాలని, అప్పుడే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని రాజుపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు అదనపు సీడీపీవో ఇందిర అన్నారు. మండలంలోని దమ్మాలపాడులో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు, కిషోర బాలికలకు శనివారం అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీడీపీవో ఇందిర మాట్లాడుతూ బిడ్డకు పాలు ఇవ్వటం తల్లికి కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తల్లిపాలు తాగే పిల్లలకు ఇన్‌ఫెక్షన్లు దరిచేరవన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడే పాలు, పోషకాహారాన్ని తీసుకోవటం వల్ల ఆరోగ్యవంతమైన బిడ్డలు పుడతారని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పీటర్‌డానియేన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షరభారత్ కేంద్రాల్లో కుట్టుశిక్షణ: ఎంపీడీవో రాధాకృష్ణ

వినుకొండ రూరల్: సాక్షరభారత్ కేంద్రాల్లో కుట్టుశిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ తెలిపారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గ్రామ సమన్వయకర్తల సమీక్ష సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రాధాకృష్ణ మాట్లాడుతూ సాక్షరభారత్ కేంద్రాలను సమయానుకూలంగా నిర్వహించాలని సూచించారు. మహిళలందరూ కుట్టు శిక్షణా కేంద్రాన్ని ఉపయోగించుకొని స్వయం ఉపాధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీవో ప్రభాకర్, గ్రామసమన్వయకర్తలు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి



గోసంరక్షణశాలను ప్రారంభిస్తున్న పట్టణ పురప్రముఖులు

వినుకొండ: పాఠశాల అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం కావాలని సరస్వతి శిశుమందిర్ ప్రిన్సిపాల్ పి.ప్రకాశ్ తెలిపారు. స్థానిక తిమ్మాయిపాలెం రోడ్డులోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ బంధువుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించి వారికి మార్గదర్శకాలు సూచించాలన్నారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి డిజిట్ క్లాస్ రూమ్‌ను ఏర్పాటు చేస్తున్న ఎన్ఆర్ఐ సన్నిధి రాజేంద్రప్రసాద్‌ను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో గోశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పూర్వపువిద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న వైస్ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు

వినుకొండ: ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక 18వ వార్డులోని ప్రభుత్వ ఆస్పత్రి వెనుక వనం-మనం, దోమలపై దండయాత్రపై కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షించడమే కాకుండా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ప్రభుత్వం తరపున పండ్ల మొక్కలైన జామ, నిమ్మ, ఉసిరి, బాదం అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్, పాఠశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్యస్కూల్లో మ్యాథ్స్ క్లబ్ ప్రారంభం

వినుకొండరూరల్: కారంపూడి రోడ్డులోని శ్రీచైతన్య స్కూల్లో మ్యాథ్స్ క్లబ్‌ను శనివారం విశ్రాంత ఎంఈవో శ్రీరామ్మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాథ్స్ అంటే విద్యార్థుల్లో భయం పోగొట్టే విధంగా ప్రోగ్రామ్స్‌ను రూపొందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏజీఎం డాక్టర్ అంజయ్య, ఆరె పెద్దిరెడ్డి, డీన్ నరేష్, శ్రీదేవి, అనిల్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాహుబలి-2 100 రోజుల వేడుకలు

వినుకొండ: బాహుబలి -2 సినిమా విడుదలై 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక అరుణా థియేటర్‌లో వేడుకలను థియేటర్ యాజమాన్యం వీసీహెచ్ అయ్యపరెడ్డి, ప్రభాస్‌ఫ్యాన్స్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.



కేక్ కట్ చేస్తున్న అభిమానులు

పేదల సంక్షేమానికి కట్టుబడిన ప్రభుత్వం

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ : పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గస్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేదప్రజల సంక్షేమం కోసం నాలుగు తీర్మానాలను ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవీ మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు పిలుపు మేరకు సెప్టెంబరు 1వ తేదీ నుంచి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ జయప్రదం చేయాలన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు, బంజరు, పోరంబోకు భూములు, రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటించాలన్నారు. 2014 సంవత్సరం నుంచి నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు నిర్మించిన 3500 గృహాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరు చేసేవిధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా సీఎం చంద్రబాబునాయుడును ప్రతిపక్షనాయకుడు జగన్మోహన్‌రెడ్డి నడిరోడ్డుపై కాల్చాలని మాట్లాడటం తీవ్రంగా ఖండించాలని, దీనిపై చట్టపరంగా చర్యలు తీసుకొని రాజకీయాలకు జగన్‌ను అనర్హునిగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల అధ్యక్షులు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవగ్రహ పూజ

వినుకొండ: స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే జీవీ ఆం జనేయులు నవగ్రహాలకు పూజలు నిర్వహించారు.



100 పడకల ఆసుపత్రి చేయాలి : సీపీఐ

వినుకొండ: ప్రభుత్వాసుపత్రిని 100పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మారుతివరప్రసాద్ అన్నారు. వినుకొండ ప్రభుత్వాసుపత్రిని సీపీఐ నాయకులు శనివారం సందర్శించారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మౌలికసదుపాయాలు ఏమాత్రం సరిపోవడం లేద ని, పూర్తిగా అధ్వానంగా తయారైందని, అత్యవసర కేసులు వచ్చినప్పుడు వైద్యులు గుంటూరు లేదా ప్రైవేటు హాస్పటల్స్‌కు అన్నారు. గర్భిణులకు సరైన కరెంటు వసతి కలిగిన ఆపరేషన్ థియేటర్ లేదని, దీనివల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు స్పందించి 100పడకల ఆసుపత్రిగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు బూదాల శ్రీనివాసరావు, బండి కోటయ్య, పి. వెంకటేశ్వర్లు, సుబ్బారావు, సాగర్‌బాబు, కె.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మారుతివరప్రసాద్

ఉపాధ్యాయులకు సన్మానం

బొల్లాపల్లి: మండలపరిధి వెల్లటూరు చెంచుకాలనీలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న నలుగురు ఉపాధ్యాయులు బి.గోవిందునాయక్, ఎస్‌వీ నారాయణ, ఎస్‌కె. మునీషాబేగం, పర్మిలను శనివారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలూనాయక్, విద్యా కమిటీ చైర్మన్ పరమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మేళ్లవాగు వీఆర్వోగా సుధీర్

బొల్లాపల్లి: మండలంలోని మేళ్లవాగు వీఆర్వోగా సుధీర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో గరికపాడు వీఆర్వో చంద్రబాబు మేళ్లవాగు ఇన్‌చార్జ్ వీఆర్వోగా బాధ్యతలు నిర్వహించారు.

చుక్కల భూముల రైతులు 10 లోపు దరఖాస్తు చేసుకోవాలి

తహసీల్దార్ కోటేశ్వరరావు

శావల్యాపురం: చుక్కల భూముల్లో ఉన్న రైతులు ఈ నెల 10లోపు రెవెన్యూ సిబ్బందికి దరఖాస్తులు అందజేయాలని తహసీల్దార్ కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని ముండ్రువారిపాలెం, చినకంచర్ల గ్రామాల్లో శనివారం చుక్కలభూములపై గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కోటేశ్వరరావు రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆర్‌హెచ్ హోల్డింగ్స్, ఈసీ, 1బీ అడంగల్, పట్టాదారు పాస్‌పుస్తకం, రిజిస్ట్రేషన్ పత్రాలతో ఫారం-3 పూర్తి చేసి దరఖాస్తులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వడ్లమూడి వెంకటకోటయ్య, మర్రి వెంకటేశ్వర్లు, డీటీ పుల్లారావు, ఆర్ఐ శంకరరావు, వీఆర్వో వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

వినుకొండరూరల్: ఆర్ఎస్ఆర్‌లో చుక్కల భూములు ఉన్న రైతులు సంబంధిత పత్రాలతో మీసేవలో దరఖాస్తు చేసుకునేలా రెవెన్యూ సిబ్బంది అవగాహన కల్పించాలని తహసీల్దార్ శివనాగిరెడ్డి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం చుక్కల భూములపై గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మురళీధర్‌రావు, వీఆర్వోలు శంకరప్రసాద్, అప్పారావు, లక్ష్మీనారాయణ, వి.వి.ప్రసాద్ తదితరులున్నారు.

పువ్వాడ గ్రామంలో...

నూజెండ్ల: మండలంలోని పువ్వాడ గ్రామంలో శనివారం చుక్కల భూముల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులు గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా డీటీ పి.నాసరయ్య మాట్లాడుతూ రెవెన్యూ గ్రామసభల్లో చుక్కల భూముల పరిష్కారానికి రైతులు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ములకలూరు





ముండ్రువారిపాలెంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న తహసీల్దార్ కోటేశ్వరరావు, పువ్వాడలో దరఖాస్తులను స్వీకరిస్తున్న డీటీ నాసరయ్య

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

వినుకొండ: స్థానిక శ్రీనివాసనగర్‌లో వేంచేసి ఉన్న అలివేలుమంగపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామికి వసంతోత్సవాన్ని నిర్వహించి తదుపరి చక్ర స్నానం, పూర్ణాహుతి, నీరాజనం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణను చేపట్టి, స్వామిని రథంపై దేవాలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించారు. పవళింపు సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు రెడ్డి బంగారయ్య, ద్రోణాదుల వెంకటప్పారావు, రామకోటేశ్వరరావు, నరసింహాచారి, కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులను రైతులకు తెలియజేయాలి

● లాంఫాం ప్రిన్సిపల్ శాస్త్రవేత్త ప్రసాద్

వినుకొండరూరల్: సమగ్ర సస్యరక్షణ పద్ధతులను రైతులకు తెలియజేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మల్చాలని లాంఫాం ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ జి.ఎం.వి. ప్రసాద్ తెలిపారు. మండలంలోని నరగాయపాలెం, నూజెండ్ల మండలంలోని ములకలూరు, కొండలరాయుని పాలెం, ఈపూరు మండలంలోని కొండ్రముట్ల గ్రామాల్లోని పత్తి, మినుము, పెసర, కంది పంటలను శనివారం పరిశీలించారు. అనంతరం మార్కెట్‌యార్డులో ఎంపీఈవోలకు పంటలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.ఎం.వి. ప్రసాద్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా పత్తి పంట బెట్టకు వచ్చి రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, పచ్చదోమ, తామర పురుగుల ఉధృతి ఎక్కువై పంట నాశనం అవుతుందని అన్నారు. నివారణకు ఎకరాకు 10 జిగురు పూసిన పసుపురంగు అట్టలు పెట్టాలని, వాటి ఉధృతిని బట్టి ఎకరాకి ఎస్పేట్ 300గ్రాములు లేదా మోనోక్రోటోపాస్ 300ఎం.ఎల్. ఎకరానికి పిచికారి చేయాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్. భారతి మాట్లాడుతూ నియోజకవర్గంలో చౌడు భూములు అధికంగా ఉన్నాయని, నివారణకు పొలంలో పచ్చిరొట్ట విత్తనాలైన జిలుగు, జనుము, పెసర పంటలను వేసి భూమిలో కలియదున్నడం ద్వారా నేలసారవంతమవుతుందన్నారు. పొలాల్లో యూరియా వేసిన పుడల్లా, పొటాషియంను కలిపి వాడాలన్నారు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి వర్మికంపోస్టు, నాడెడ్‌కంపోస్టు ఎరువులను వాడటం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో లాంఫాం శాస్త్రవేత్తలు వై.సతీష్, ఐ.ఉషారాణి, ఏడీఏ లక్ష్మి, ఏవోలు సుబ్బారావు, అమీర్‌రెడ్డి, ఎంపీఈవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లాంఫాం ప్రిన్సిపల్ శాస్త్రవేత్త ప్రసాద్

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

ఈపూరు : మండలంలోని అంగలూరు, శ్రీనగర్ గ్రామాల్లోని సంగండెయిరీ పాల ఉత్పత్తిదారులకు శనివారం బోనస్ పంపిణీ చేశారు. అంగలూరులో 40మంది ఉత్పత్తిదారులకు రూ.1.40లక్షలు, శ్రీనగర్‌లో 13 మందికి రూ.1.81లక్షలు బోనస్‌ను వినుకొండ పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు అందజేశారు. అత్యధికంగా రూ.70,749లు బోనస్‌ను శ్రీనగర్‌కు చెందిన బొట్టు వెంకటరెడ్డి తీసుకున్నట్లు మేనేజర్ తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పాల కేంద్రం ప్రెసిడెంట్ అంజిబాబు, సూపర్‌వైజర్ నాగరాజు, సెక్రటరీ నర్రా హరిబాబు,పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు ప్రోత్సాహాలు

నూజెండ్ల: పాల ఉత్పత్తిదారులకు సంగం డెయిరీ ప్రోత్సాహాలు అందజేస్తుందని వినుకొండ సంగం డెయిరీ మేనేజర్ వై. యోగేశ్వరరావు అన్నారు. మండలంలోని తిమ్మాపురం, గాంధీనగర్ గ్రామాల్లో శుక్రవారం రాత్రి పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లీటరు పాలకు రూ.3.50పైసలు బోనస్‌గా అందించడం సంగం డెయిరీకే సాధ్యమన్నారు. మండలంలో రూ.93,38,997 బోనస్‌గా అందజేయనున్నామన్నారు. తిమ్మాపురం, గాంధీనగర్ గ్రామాల్లో 70మందికి రూ.4,75,335 బోనస్‌గా అందించారు. ఈ కార్యక్రమంలో సంగండెయిరీ డైరెక్టర్ గంగినేని హనుమంతరావు, పాల సేకరణ కేంద్రం అధ్యక్షులు పి.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎ.సీతమ్మ, సెక్రటరీలు ఎం.సుబ్బారెడ్డి, పి.వి.సుబ్బారావు, సూపర్‌వైజర్ పి.వేణుగోపి, మాజీ ఎంపీపీ ఎస్. ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





ఈపూరు/నూజెండ్ల: పాల ఉత్పత్తిదారులకు బోనస్‌పంపిణీ చేస్తున్న మేనేజర్ యలవర్తి యోగేశ్వరరావు

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ చైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238

తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం: సీడీపీవో



ర్యాలీ నిర్వహిస్తున్న సీడీపీవో అంగన్‌వాడీ కార్యకర్తలు

ఈపూరు: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం ఈపూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ఈపూరులో ర్యాలీ నిర్వహించారు. ప్రధానసెంటర్‌లో మానవహారంగా ఏర్పడి తల్లిపాల ప్రాముఖ్యత గురించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో కె.ప్రవీణ, సూపర్‌వైజర్లు రమాదేవి, పద్మజారాణి, శివనాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు. అనంతరంఐసీడీఎస్ కార్యాలయంలో గర్భిణులు, బాలింతలకు పోషకాహారం గురించి వివరించారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై
జగన్ ప్రకటన హర్షణీయం

వినుకొండరూరల్: ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు జగన్ కృషి చేస్తాననడం అభినందనీయమని ఆర్యవైశ్య సంఘం నాయకులు తెలిపారు. స్థానిక ఆర్యవైశ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు రాజేష్ ఖన్నా, మండవ కిరణ్, పులిపాటి రామారావు, కొత్త మాసు శివ, చందోలు అంజి, కొమిరిశెట్టి రామారావు, యక్కల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతూ
ఆర్యవైశ్య సంఘం నాయకులు

వెంకయ్యనాయుడు తెలుగుజాతికి గర్వకారణం: ఎంపీ రాయపాటి

గుంటూరు, ఆంధ్రజ్యోతి: సాధారణ రైతు కుటుంబంలో జన్మించి విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో నాయకుడిగా అంచెలంచెలుగా ఎదిగి ఉపరాష్ట్రపతిగా పదవి ఎన్నికవటం తెలుగు జాతి అదృష్టంగా భావిస్తున్నట్లు నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు రాయపాటి సాంబశివరావు పేర్కొన్నారు. వెంకయ్యను ఢిల్లీలో కలిసిన ఆయన శాలువా, పూలుకల దండతో సత్కరించారు. ఈ సందర్భంగా రాయపాటి మాట్లాడుతూ వెంకయ్య ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్, రాజమండ్రి ఎంపీ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఢిల్లీలో వెంకయ్యను సత్కరిస్తున్న ఎంపీలు

పాఠశాల పరిశీలన

నూజెండ్ల: మండలంలోని మారెళ్లవారి పాలెం ప్రాథమిక పాఠశాలను ఇన్‌చార్జ్ ఎంఈవో ఎం. సాంబశివరావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రికార్డులు, పిల్లల హాజరు, శక్తిసామర్థ్యాలు తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన, సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎం.వి.గ్రేస్‌కుమారి తదితరులు ఉన్నారు.

పొలాల పరిశీలన

నూజెండ్ల: మండలంలోని ములకలూరు, కొండలరాయునిపాలెం గ్రామంలో లాంఫాం శాస్త్రవేత్తలు శనివారం పంటపొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి, పెసర, కంది తదితర పంటలను పరిశీలించారు. రైతులకు సూచనలు చేశారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మొక్కలు బెట్టను తట్టుకునేందుకు 19:19:19 లేదా యూరియా 1:1, లేక పొటాషియం నైట్రేట్ ఎకరాకు 1 కేజీ పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు సూచించారు. తద్వారా 7 నుంచి 10 రోజుల వరకు పైర్లు బెట్టకు రాకుండా కాపాడబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ లక్ష్మి, శాస్త్రవేత్తలు జి.ఎం.వి.ప్రసాద్, ఎస్.భరత్, వై.సతీష్, ఐ.ఉషారాణి, ఏవోలు అమీర్‌రెడ్డి, హరిప్రసాద్, ఆత్మబీపీఎం వెంకటేశ్వర్‌రావు, ఏఈవోలు, ఎంపీఈవోలు తదితరులున్నారు.

ప్రతిఒక్కరికి ఉపాధి పనులు కల్పిస్తాం : ఎంపీడీవో

వినుకొండరూరల్: మండలంలో ప్రతిఒక్కరికి ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించడం జరుగుతుందని ఎంపీడీవో ఎ.రాధాకృష్ణ తెలిపారు. మండలంలోని విఠంరాజుపల్లిలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ పనులు ఉన్నప్పటికీ ఉదయం, సాయంత్రం వేళల్లో ఉపాధి పనులకు హాజరుకావాలన్నారు. అనంతరం వ్యర్థ పదార్థాల నిర్వాహణ కేంద్రానికి స్థలాన్ని పరిశీలించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఏపీవో కోటయ్యనాయక్, ఎంసీవో ప్రభాకర్, గ్రామసర్పంచ్ విజయ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను విమర్శించే హక్కు టీడీపీకి లేదు: బొల్లా

వినుకొండ: జగన్‌ను విమర్శించే నైతిక హక్కు టీడీపీ నాయకులకు లేదని వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా జగన్ చేసిన ప్రసంగాన్ని టీడీపీ నాయకులు అనుకూలంగా మల్చుకొని విషప్రచారం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఈపూరు మండలంలో 55మంది రైతుల పేర్లతో మిర్చి బాండ్లు పట్టించుకొని డబ్బులు సంపాదించారన్నారు. నియోజకవర్గంలో యథేచ్ఛగా బెల్టు షాపులు నిర్వహిస్తున్నా అధికారులు నిమ్మకునీరెత్తినట్లుగా ఉన్నారని, పట్టణంలో ట్రాఫిక్ సమస్య నిరంతరం పెరుగుతుందని, సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలంచెందారన్నారు. ప్రజలకిచ్చే ప్రభుత్వ పథకాల్లో జన్మభూమి కమిటీ సభ్యుల పాత్ర పెరిగిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న
బొల్లా బ్రహ్మనాయుడు